# క్రైస్తవ ఆరాధనకు పరిచయం

shepherds
GLOBAL CLASSROOM

కాపీరైట్ © 2023 Shepherds Global Classroom
మూడవ ఎడిషన్. ISBN: 978-1-960285-00-3
ఈ వెబ్సైటులో ఉచితముగా డౌన్లోడ్ చేసుకోవచ్చు, https://www.shepherdsglobal.org/downloads

వేరుగా ప్రస్తావిస్తే తప్ప, ఈ కోర్సు Creative Commons Attribution-NonCommercial-NoDerivative International License (CC BY-NC-ND 4.0) ద్వారా అందుబాటులోనికి తేబడినది.
https://creativecommons.org/licenses/by-nc-nd/4.0/

ఈ కోర్సును ముద్రణ మరియు డిజిటల్ రూపములో కాపీ చేసి, పంచిపెట్టవచ్చుగాని, ఏ మార్పు చేర్పులు చేయకూడదు, లాభము కొరకు అమ్మకూడదు (ముద్రణ ఖర్చులను సేకరించవచ్చు). విద్యా సంస్థలు ఫీజు తీసుకొనుచున్నప్పటికీ ఈ కోర్సును ఉపయోగించవచ్చు/కాపీ చేయవచ్చు. అధిక సమాచారం కొరకు, ఈ వెబ్సైటును చూడండి www.shepherdsglobal.org/copyright

థర్డ్ పార్టీ విషయములు వాటి వాటి యజమానుల కాపీరైట్ అయ్యున్నవి మరియు పలు లైసెన్సుల క్రింద పంచబడియున్నవి.

వేరుగా సూచిస్తే తప్ప, లేఖన ఉల్లేఖనములన్నీ BSI వారు Telugu OV వెర్షన్ నుండి తీసుకొనబడినవి.

ముఖ్య రచయిత: డా. రండాల్ డి. మెక్ ఎల్విన్

# విషయములు


| | |
|---|---|
| కోర్సు అవలోకనము | 5 |
| 1. ఆరాధనను నిర్వచించుట | 7 |
| 2. దేవుడు మరియు ఆరాధకుడు | 29 |
| 3. పాత నిబంధనలో ఆరాధన | 45 |
| 4. క్రొత్త నిబంధనలో ఆరాధన | 67 |
| 5. సంఘ చరిత్రలో ఆరాధన | 89 |
| 6. ఆరాధనలో సంగీతం | 105 |
| 7. ఆరాధనలో లేఖనము మరియు ప్రార్థన | 131 |
| 8. ఆరాధన ప్రణాళికను సిద్ధపరచుట మరియు నడిపించుట | 161 |
| 9. ఇతర ప్రశ్నలు | 189 |
| 10. ఆరాధనా జీవనశైలి | 213 |
| అనుబంధం A: ఆరాధనా కూడికల ప్రణాళికలను సిద్ధపరచుటకు ఆకారములు | 226 |
| అనుబంధం B: పాటల ఎవాల్యూషన్ ఫారం | 230 |
| సిఫారసు చేయు వనరులు | 231 |
| అభ్యాసముల నివేదిక | 233 |
| ఉపయోగించబడిన లేఖనభాగములు | 234 |
| సూచిక | 237 |

# కోర్సు అవలోకనము

ఈ కోర్సు ఆరాధన యొక్క మౌలిక నియమములను పరిచయం చేస్తుంది.

మీరు సమూహముగా చదువుతుంటే, ఈ విషయములను వంతులవారిగా చదవండి. తరగతి సంభాషణ కొరకు మధ్య మధ్యలో మీరు ఆగాలి. తరగతి నాయకునిగా, అధ్యయనము చేయుచున్న విషయముల నుండి సంభాషణ దారిమళ్ళకుండా చూచుట మీ బాధ్యత. ప్రతి సంభాషణా సమయము కొరకు సమయ పరిమితిని నియమించుట సహాయకరముగా ఉంటుంది.

**సంభాషణ ప్రశ్నలు** మరియు **తరగతిలో చేయు అభ్యాసములు** యారో బులెట్ పాయింట్లతో సూచించబడినవి. వీటిని మీరు చూచినప్పుడు, తరువాత ఉన్న ప్రశ్నలను అడిగి, విద్యార్థులు జవాబును చర్చించుటకు అనుమతి ఇవ్వండి. తరగతిలోని విద్యార్థులందరు సంభాషణలో పాలుపంచుకొనునట్లు చూడండి. అవసరమైతే, మీరు విద్యార్థులను పేరు పెట్టి పిలువవచ్చు.

ఈ కోర్సులో అనేక **లేఖనభాగములు** ఉపయోగించబడినవి. తరగతిలో బిగ్గరగా చదవవలసిన వాక్యభాగములు కూడా యారో బులెట్ పాయింట్లతో సూచించబడినవి. వచనములను చూడమని విద్యార్థులను కోరండి మరియు సమూహములో వంతులవారిగా చదవమని చెప్పండి.

ప్రతి పాఠం **అభ్యాసములతో** ముగుస్తుంది. అభ్యాసములు తరువాత పాఠం సమయమునకు పూర్తిచేసి అప్పగించాలి.

ప్రతి పాఠం కొరకు ఒక **పరీక్ష** ఉంటుంది, దానిలో లేఖన కంఠస్థం కూడా ఉంటుంది. ప్రతి తరగతి యొక్క ముగింపులో, నాయకుడు ఈ ప్రశ్నలను విద్యార్థులతో కలిసి సమీక్షించవచ్చు. తదుపరి తరగతి సెషన్ ఈ ప్రశ్నల మీద పరీక్షతో ఆరంభము కావచ్చు. కోర్సు పుస్తకము, వ్రాయబడిన నోట్స్, బైబిలు, లేక తోటి విద్యార్థులను సంప్రదించకుండా పరీక్షలను వ్రాయవలసియుంటుంది. తరగతి నాయకుడు పరీక్ష జవాబుల కీని షెఫర్డ్స్ గ్లోబల్ క్లాసురూమ్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.

మొదటి పాఠములో, విద్యార్థులకు **30-దినముల ప్రాజెక్టు** ఇవ్వబడుతుంది. ఈ ప్రాజెక్టు ముగిసిన తరువాత, ప్రతి విద్యార్థి ప్రాజెక్టులో చదివిన విషయముల సారాంశం తెలుపుతూ ఒక-పేజీ రిపోర్టును వ్రాయాలి. విద్యార్థులు వారి ప్రాజెక్టు యొక్క దినచర్యను అప్పగించకూడదు.

విద్యార్థులకు **షెఫర్డ్స్ గ్లోబల్ క్లాసురూమ్ నుండి సర్టిఫికేట్ కావాలంటే**, వారు తరగతి సెషన్లకు హాజరై, అభ్యాసములను పూర్తిచేయాలి. పూర్తిచేయబడిన అభ్యాసములను వ్రాయుటకు కోర్సు ముగింపులో ఒక ఫారం ఇవ్వబడుతుంది.

## పాఠం 1

# ఆరాధనను నిర్వచించుట

### పాఠ్య ఉద్దేశ్యములు

1. ఆరాధనకు బైబిలు నిర్వచనమును కలిగియుండుట.
2. నిజమైన ఆరాధన మన జీవితములోని అన్ని కోణముల మీద ప్రభావము చూపుతుంది అని అర్థము చేసుకొనుట.
3. దేవునికి ఆమోదయోగ్యమైన ఆరాధనా విధానమును అర్థము చేసుకొనుట.
4. క్రైస్తవ జీవితములో ఆరాధన యొక్క ప్రాముఖ్యతను మెచ్చుకొనుట.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*యోహాను 4:23-24ను కంఠస్థం చేయండి.*

## పరిచయం

అది అమెరికాలో ఆదివార ఉదయము. చక్కగా వస్త్రములు ధరించిన క్రైస్తవులు అందమైన ఆలయములో ఆరాధన కొరకు కూడుకుంటారు. కీబోర్డు మరియు క్వయర్ తో కలిసి, వారు ఘనమైన కీర్తనలను పాడతారు. కానుకలు పట్టునప్పుడు ఆర్కెస్ట్రావారు మంచి వాయిద్యములు వాయిస్తారు. పాస్టర్ గారు ప్రార్థనలో నడిపించునప్పుడు ఆరాధకులు మౌనముగా ప్రార్థిస్తారు. అతను ప్రసంగము చేయునప్పుడు, పాస్టర్ గారు తన ఇంటిలో ఉన్న పెద్ద గ్రంథాలయములోని రచయితలను రచనలను ఉల్లేఖిస్తాడు. ప్రసంగము తరువాత, సంఘము వెండి బలారాధన పళ్ళెమును, వ్యక్తిగత వాఫెర్స్, మరియు వ్యక్తిగత కప్పులను ఉపయోగించి సంస్కారమును జరుపుకుంటుంది. ఇది ఆరాధన.

అది చైనాలో ఆదివార ఉదయము. మామూలు వస్త్రములు ధరించుకొనిన 30 మంది విశ్వాసులు ఒక అపార్ట్ మెంట్ లో కూడుకుంటారు. ఎలాంటి వాయిద్యములు లేకుండా వారు స్తుతి కీర్తనలు మరియు పాటలు పడతారు. నాయకురాలు ఈ మధ్యనే తన లేఖన అధ్యయనములో నేర్చుకున్న ఒక సత్యమును పంచుకుంటుంది.

విస్తరించబడిన ప్రార్థనా సమయములో, గృహ సంఘములోని సభ్యులు ఒకరి అవసరతల కొరకు ఒకరు ఒకొక్కరిగా ప్రార్థిస్తారు. ప్రార్థన తరువాత, ప్లాస్టిక్ కప్పులలో ఇవ్వబడు రొట్టె మరియు ద్రాక్షరసమును తీసుకొని సంస్కారమును జరుపుకుంటారు. ప్రజలు విడిచిపెళ్లుచుండగా, ద్వారము యొద్ద ఉన్న బుట్టలో తమ కానుకను వేసివెళ్తారు. ఆ కానుకను ప్రత్యేక అవసరతలు ఉన్నవారితో పంచుకోవడం జరుగుతుంది. ఇది ఆరాధన.

అది నైజీరియాలో ఆదివార ఉదయము. రంగురంగుల వస్త్రములు ధరించుకున్న క్రైస్తవులు ఉత్సాహకరమైన ఆరాధన కూడిక కొరకు సమావేశమవుతారు. గిటారులు, కీబోర్డులు, మరియు డ్రమ్ములతో స్తుతిఆరాధన బృందం స్క్రీన్ మీద ఉన్న పాటలలో సంఘమును నడిపిస్తుంది. ఆలయములో ముందు ఉన్న చందా పెట్టెలో సభ్యులు తమ కానుకలను వేయుచుండగా ఆ బృందం వ్యాయిధ్యములు వాయిస్తారు. ప్రసంగము చాలా ఆచరణాత్మకముగా ఉండి, సమకాలీన నైజీరియా సమాజము యొక్క అవసరతలను గూర్చి మాట్లాడునదిగా ఉంటుంది. కరచాలనం, హత్తుకొనుట, మరియు వేడుకతో కూడిక ముగుస్తుంది. ఇది ఆరాధన.

ఆరాధన అనేక రూపములను ధరిస్తుంది. ప్రతి దేశము మరియు ప్రతి సంస్కృతిలో, ఆరాధనా విధానములు భిన్నముగా ఉంటాయి. ఆరాధన ఒక ఆచరణాత్మక కూడిక మాత్రమే కాదు. వాస్తవానికి, ఆరాధన కూడిక కంటే గొప్పది; ఆరాధనలో క్రైస్తవ జీవితములోని అన్ని కోణములు భాగమైయున్నవి. ఈ పాఠములో, మనము ఆరాధనకు బైబిలు నిర్వచనమును చూద్దాము.

» యోహాను 4:1-29ని చదవండి. ఆత్మతోను సత్యముతోను ఆరాధన చేయుట అంటే ఏమిటో చర్చించండి.

## బైబిలానుసారమైన ఆరాధనలో అంశములు

ఆరాధన దేవుని యొక్క యోగ్యతను గుర్తించుట మరియు ఘనపరచుట అయ్యున్నది. అనగా దేవునికి చెందవలసిన ఘనతను ఆయనకు ఇచ్చుట అని అర్థం.

» ఆరాధనకు మూడు నిర్వచనములు క్రింద ఇవ్వబడినవి. మీకు అత్యంత అర్థవంతమైన నిర్వచనమును కంటస్థం చేయండి.

- “ఆరాధన నిత్య దేవునికి మానవుడు ఇచ్చు కొనియాడు స్పందన అయ్యున్నది.” – ఎవెలిన్ అండర్హిల్
- “ఆరాధన దేవునికి చిత్తపూర్వకముగా స్పందిస్తూ మన హృదయములను పైకెత్తుట అయ్యున్నది.” – ఫ్రాంక్లిన్ సెగ్లర్
- “ఆరాధన దేవుని సమస్తమునకు మన సమస్తముతో ఇచ్చు స్పందన అయ్యున్నది.” – వారెన్ వియర్స్బీ

## ఆరాధన అనగా గౌరవముతో అప్పగించుకొనుట

బైబిలులో “ఆరాధన” అని అనువదించబడిన ప్రాథమిక హెబ్రీ మరియు గ్రీకు పదములు దేవుని ఎదుట సాష్టాంగపడుట అను ఆలోచనను కలిగియున్నవి.[1] ఇది ఆరాధనలో వినయముతో సమర్పించుకొనుటను

1 హెబ్రీ పదము షఖః, ఇది “ఆరాధన,” “సాష్టాంగపడుట,” “క్రిందపడుట,” లేక “గౌరవము” అని అనువదించబడుతుంది. గ్రీకు పదము ప్రోస్కునియో, ఇది క్రొత్త నిబంధనలో “ఆరాధన” లేక “సాష్టాంగపడుట” అని అనువదించబడింది.

సూచిస్తుంది. సాష్టాంగపడు శారీరిక కార్యము హృదయములోని గౌరవమును ప్రతిబింబిస్తుంది. కనీసం రెండవ శతాబ్దము నుండి అయినా, ప్రార్థించునప్పుడు క్రైస్తవులు గౌరవముతో మోకాళ్ళూనారు.

ప్రకటన 4:10-11లో అపొస్తలుడైన యోహాను పరలోకములో జరిగిన ఆరాధనను చూశాడు:

> సింహాసనము మీద కూర్చొనియున్నవాని ఎదుట ఇరువదినలుగురు పెద్దలు సాష్టాంగపడి, యుగయుగములు నివసించువానిని ఆరాధించారు. వారు తమ కిరీటములను సింహాసనము ఎదుట పెట్టి ఇలా పలికారు "ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానినిబట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవు."

జయించబడిన రాజును కైసరు ఎదుటికి తీసుకొనివచ్చినప్పుడు, అతడు తన కిరీటమును కైసరు పాదముల యొద్ద పడవేసి, తగ్గింపుతో సాష్టాంగపడవలసియుండేది. కైసరు కంటే ఎక్కువ బలవంతుడు మరియు యోగ్యుడైన దేవుడు ఆరాధకుల యొక్క వినయముతో కూడిన సమర్పణకు అర్హుడు అని యోహాను చూపుతున్నాడు.

పాత నిబంధనలో, తిరుగుబాటుదారుల బలులను దేవుడు తిరస్కరించాడు. "ఈ ప్రజలు నోటిమాటతో నాయొద్దకు వచ్చుచున్నారు పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు గాని తమ హృదయమును నాకు దూరము చేసికొనియున్నారువారు నాయెడల చూపు భయభక్తులు మానవుల విధు లనుబట్టి వారు నేర్చుకొనినవి..." (యెషయా 29:13). బాహ్యముగా, వారు ఆరాధకుల వలె కనిపించారు; వారు సరియైన మాటలను పలికారు మరియు సరియైన ఆచారములను పాటించారు. అంతరంగములో, వారి హృదయములు దేవునికి దూరముగా ఉన్నవి. నిజమైన ఆరాధన హృదయపూర్వకముగా గౌరవముతో సమర్పించుకొనుట అయ్యున్నది.


ఇదే సత్యమును క్రొత్త నిబంధనలో కూడా చూడవచ్చు. సమరయ స్త్రీ భౌతిక ఆరాధనా స్థానమును గూర్చి వాదించింది, యెరూషలేము వెర్సెస్ గెరిజీము పర్వతము. యేసు ఆరాధనకు ఆత్మీయ స్థలమైన హృదయమును గూర్చి మాట్లాడాడు. "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను" (యోహాను 4:24). నిజమైన ఆరాధనలో దేవునికి సమర్పణ అవసరమైయున్నది.

నిజమైన ఆరాధన ఆరాధించబడుతున్నవానిని గౌరవిస్తుంది. కొన్ని సంఘాలలో, దేవునికి చెందవలసిన గౌరవమును గుర్తించుటలో ఆరాధన విఫలమవుతుంది. తదుపరి నిర్వచనములో మనము చూడబోవుచున్నట్లు, ఆరాధనలో వేడుక భాగమైయున్నది, కాని ఆరాధన దేవుని గౌరవిస్తుంది కూడా. అంటే ఒకే ఆరాధనా విధానము సరియైనది అని కాదు. అయినప్పటికీ, మన ఆరాధనా విధానములను నిర్ణయించుకొనుచుండగా, "నేను ఆరాధించు దేవునికి నేను గౌరవమును చూపుచున్నానా?" అని మనము ప్రశ్నించాలి.

## ఆరాధన అనగా సేవ

> కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది (రోమా 12:1).

ఈ వచనము మన గౌరవముతో కూడిన సమర్పణను అనుదిన జీవితముతో అనుసంధానము చేస్తుంది. మనలను మనము సజీవయాగములుగా సమర్పించుకొనుచుండగానే, మన కూడిక, లేక ఆరాధన దేవునికి అంగీకార యోగ్యమవుతుంది. సంఘము తరచుగా కలుసుకొనుట ప్రాముఖ్యమైయున్నది; ఆదిమ సంఘము సామూహిక ఆరాధనకు విలువనిచ్చింది.[2] అయితే, ప్రజల కూడిక ముగిసిన తరువాత ఆరాధన అయిపోదు. నిజమైన ఆరాధన జీవితములోని ప్రతి భాగము మీద ప్రభావము చూపుతుంది.




## ఆరాధన అంటే స్తుతించుట

స్తుతి అను పదము కీర్తనలు గ్రంథములో 130 కంటే ఎక్కువసార్లు ఉపయోగించబడింది. మూడు హెబ్రీ పదములు “స్తుతి” అని అనువదించబడతాయి. మొదటి పదము, *హలాల్*, వేడుక చేసుకొనుట లేక అతిశయపడుట అను అర్థమునిస్తుంది. రెండవ పదము, *యాదా* అనగా స్తుతించుట, కృతజ్ఞతలు తెలుపుట, లేక ఒప్పుకొనుట. మూడవ పదము, *జమర* అనగా “పాడుట” లేక “స్తోత్రములు పాడుట” అని అర్థము.

ఈ పదములు, ముఖ్యముగా *హలాల్* అను పదము ఆరాధనలోని ఆనందమును సూచిస్తాయి. ఒక వ్యక్తి ఎదుట అతిశయపడుట కొరకు ఒక యూదుడు *హలాల్* అను పదమును ఉపయోగిస్తాడు. ఆరాధనలో, మనము దేవుని గూర్చి అతిశయములు పలుకుతాము; ఆరాధనలో, ఆయన మంచితనమును మనము వేడుకచేసుకుంటాము; ఆరాధనలో, మనము దేవుని మంచితనములో ఆనందిస్తాము.

నిజమైన ఆరాధకులు దేవుని గౌరవిస్తారు; అయితే, నిజమైన ఆరాధన దేవుని వేడుకగా జరుపుకుంటుంది కూడ! ఆరాధనలో, మనము దేవుని మంచితనమునందు ఆనందిస్తాము. 6వ పాఠములో, ఆరాధనలో సంగీతము యొక్క భూమికను గూర్చి మనము అధ్యయనం చేస్తాము. ఆరాధనలో సంగీతం ప్రాముఖ్యమైయున్నది, ఎందుకంటే వేడుకలో మరియు దేవుని స్తుతించుటలో సంఘము పాలుపంచుకొనుటకు అది ఒక మార్గమును అందిస్తుంది.

## ఆరాధన అంటే సహాయము చేయుట

ఆరాధన అంటే దేవునికి మానవునికి మధ్య సహవాసము. ఆరాధనలో అరాధకుల మధ్య సహవాసము కూడా భాగమైయుంటుంది. సహవాసము లేక పంచుకొనుట అను అర్థముగల గ్రీకు పదమైన *కోయినోనియా* ఆరాధనా నేపథ్యములో తరచుగా ఉపయోగించబడుతుంది. క్రైస్తవులు అపొస్తలుల బోధ మరియు సహవాసమునకు *కోయినోనియా*, రొట్టె విరచుట మరియు ప్రార్థనలకు (అపొ. 2:42) తమను తాము అంకితం చేసుకున్నారు. విశ్వాసులముగా మనము దేవుని కుమారుడైన, మన ప్రభువైన యేసు క్రీస్తుతో సహవాసములోనికి (*కోయినోనియా*) పిలువబడ్డాము (1 కొరింథీ. 1:9).

2 హెబ్రీ 10:25 వంటి వాక్యభాగములలో సామూహిక ఆరాధన **ఆజ్ఞాపించబడింది**. అపొ. 2:46-47 వంటి వాక్యభాగములలో సామూహిక ఆరాధన **ఊహించబడింది**.

సహవాసముగా ఆరాధనను అర్థము చేసుకొనుటకు మాదిరి త్రిత్వము. త్రిత్వములోని సభ్యులు ఒకరితో ఒకరు సహవాసములో ఉన్న విధముగానే, మనము కూడా ఆరాధనలో దేవునితో మరియు ఒకరితో ఒకరము సంబంధము కలిగియున్నాము. భూలోక ఆరాధనను నిత్య త్రిత్వముతో అనుసంధానము చేయు ఆశీర్వచనములో, పౌలు ఇలా వ్రాశాడు, "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడై యుండును గాక" (2 కొరింథీ 13:14). మనము క్రీస్తుతో ఐక్యముగా ఉన్న విధముగానే, ఆత్మ ద్వారా మనము తండ్రితో కుమారుని యొక్క సహవాసములో పాలుపంచుకుంటాము. [3] ఆరాధనలో, మనము త్రిత్వములోని ఘనమైన సహవాసమును అనుభవిస్తాము. మన భూలోక ఆరాధన త్రిత్వములోగల పరిపూర్ణమైన సహవాసము యొక్క మాదిరిని అనుసరిస్తుంది.

త్రిత్వ ఆరాధన క్రియలుగాక కృప యొక్క అనుభవము అయ్యున్నది. మన ప్రధాన యాజకుడైన యేసు క్రీస్తు ద్వారా ఆరాధన సాధ్యము చేయబడింది. ఆయన మన అయోగ్యమైన ఆరాధనను తీసుకొని, దానిని శుద్ధిచేసి, తండ్రి ఎదుట మచ్చయైనను, ముడత అయినను లేకుండా అందిస్తాడు. యేసు కొరకు మన ఆరాధనను తండ్రి స్వీకరిస్తాడు, మరియు ఆత్మయందు ఆయన జీవితములో మనము యేసుతో ఐక్యమైయున్నాము.


మన ఆరాధన దేవుని కటాక్షమును సంపాదిస్తుంది కాబట్టి మనము ఆరాధించుట లేదుగాని, దేవునితో సహవాసములో పాలుపంచుకొనుటకు కృప ద్వారా మనకు ధన్యత ఇవ్వబడినది.

నేడు మన పరిమిత *కోయినోనియా* (ఆరాధనలో దేవునితో సహవాసము **మరియు** ఇతర విశ్వాసులతో సహవాసము) పరలోకములో ఆరాధనకు ముందురుచిగా ఉన్నది. ఆరాధకులముగా, భూమి మీద ఆరాధన నిత్య ఆరాధనకు అభ్యాసముగా ఉన్నది కాబట్టి మనము మన తోటి విశ్వాసులతో సహవాసమును కోరతాము.

## ఆరాధనలో జీవితమంతా భాగమైయున్నది

క్రొత్త నిబంధనలో ఆరాధన కొరకు ఉపయోగించబడిన మరియొక పదము కొన్నిసార్లు "భక్తి" అని అనువదించబడుతుంది: [4]

> ఎవడైనను నోటికి కళ్లెము పెట్టుకొనక తన హృదయమును మోసపరచుకొనుచు భక్తిగలవాడనని అనుకొనినయెడల వాని భక్తి వ్యర్థమే. తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమునైన **భక్తి** యేదనగా–దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే (యాకోబు 1:26-27).




---

3 James B. Torrance, *Worship, Community, and the Triune God of Grace* (Downers Grove: InterVarsity Press, 1996), 20-21

4 గ్రీకు పదము సాధారణంగా ఆరాధనలోని బాహ్య విషయములను సూచిస్తుంది: అపో. 26:5, కొలస్సీ. 2:18; మరియు యాకోబు 1:26-27.

ఆరాధన కేవలం ఆదివారము ఉదయమున జరుగునది మాత్రమే కాదు అని ఈ మాట చూపుతుంది. బైబిలు ఆరాధనలో జీవితము అంతా భాగమైయున్నది. ఆరాధన కూడిక ఆరాధన యొక్క గురిగల వ్యక్తీకరణ అయ్యున్నది, కానీ ఆరాధనా కూడిక దానంతట అదే చాలాదు. మనము ఆరాధనా జీవనశైలిని కలిగియుండాలి. మన వారపు సామూహిక ఆరాధన మన అనుదిన జీవితములో కనిపించాలి.

నిజమైన ఆరాధన దేవునికి అనుదిన సమర్పణలో కనిపిస్తుంది. నేను ఆదివారము నాడు స్తుతి పాటలు పడుతూ, సోమవారము నా నాలుకను కాయుటలో విఫలమైతే, నా ఆరాధన అసంపూర్ణమైనది. పవిత్రమైన మరియు నిష్కళంకమైన ఆరాధనలో ఆచరణాత్మక సేవ (అనాధలు మరియు విధవరాండ్రను పరామర్శించుట) మరియు అనుదిన విధేయత (లోకములోని మలినము తాకకుండా ఒక వ్యక్తి తనను తాను భద్రపరచుకొనుట) భాగమైయున్నవి.

యెషయా 6వ అధ్యాయములో, దేవుడు తన సింహాసనము మీద కూర్చొనియున్న దర్శనమును ప్రవక్త చూశాడు. ఒక ప్రవక్తగా యెషయా యొక్క సేవ ఈ అనుభవము ద్వారా మార్చుచెందింది. దేవుడు ఇలా అడుగుటను యెషయా విన్నాడు, “నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను—చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుము” (యెషయా 6:8). నిజమైన ఆరాధన మన జీవితమును మార్చుతుంది మరియు మనలను ఆశగల ప్రభావవంతమైన దేవుని సేవకులనుగా చేస్తుంది.

» మలకీ 1:6-9, 1 సమూ.13:8-14, లేవీ. 10:1-3, మరియు అపొ. 5:1-11లను చదవండి. ఆరాధనను గూర్చి ఈ లేఖనములు ఏమి బోధిస్తాయి?

## ఆరాధన ఎందుకు ప్రాముఖ్యమైయున్నది?

ఏ. డబ్ల్యు టోజర్ ఆరాధనను ఆధునిక సంఘములో “కనిపించని వజ్రం” అని పిలచాడు. మనకు ప్రసంగం ఎలా చేయాలో తెలుసు, సువార్త ప్రకటించుట తెలుసు, సహవాసము చేయుట తెలుసు అని అతడు అన్నాడు. అయితే, మన బలములన్నిటి మధ్య, మనము చాలాసార్లు ఆరాధన చేయుటలో విఫలమవుతాము. మనము ప్రసంగీకుడు ప్రసంగించుటను చూస్తాము; మనము క్వయర్ స్తుతి ఆరాధన బృందం, లేక సోలో పాటలను వింటాం; కానుకల సమయములో ధనమును ఇస్తాం. కాని నిజమైన ఆరాధన చేయు విషయములో మనము చాలాసార్లు విఫలమవుతాము; నిజమైన ఆరాధనకు ప్రత్యామ్నాయముగా కార్యకలాపాలకు అనుమతినిస్తాం.

ఆరాధన దేవునికి ప్రాముఖ్యమైయున్నది కాబట్టి మనకు ప్రాముఖ్యమైయుండాలి.

» దేవుడు ఆరాధనకు ఇచ్చు ప్రాముఖ్యతను చూచుటకు నిర్గమ. 20:1-5ను చదవండి.

మొదటి రెండు ఆజ్ఞలు ఆరాధనకు సంబంధించినవి. మొదటి ఆజ్ఞ **మనము ఆరాధించువానిని గూర్చి** చెబుతుంది. “నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు” (నిర్గమకాండము 20:3). రెండవ ఆజ్ఞ **ఎలా ఆరాధన** చేయాలో చెబుతుంది. “పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు” (నిర్గమకాండము 20:4). తరువాత నిర్గమకాండము 20వ అధ్యాయము యొక్క చివరి వచనములలో, దేవుడు ఆరాధనకు ఆధారమైనవానిని

గూర్చి మాట్లాడుతున్నాడు. వారు బలిపీఠములు ఎలా కట్టాలో, గౌరవనీయమైన రీతిలో బలిపీఠమును ఎలా ఆశ్రయించాలో ఈ వచనములు ఇశ్రాయేలుకు బోధిస్తాయి.

» నిర్గమ. 20:23-26ను చదవండి. ఆరాధన దేవునికి ప్రాముఖ్యమైయున్నది!

ఆరాధన లేఖనములో కీలకమైన పాత్రను పోషిస్తుంది. నిర్గమకాండము మరియు లేవియకాండము ఇశ్రాయేలు యొక్క ఆరాధనకు విశేషమైన సూచనలను ఇస్తాయి. కీర్తనలు ఆరాధన కొరకు ఒక పాటల పుస్తకమును అందిస్తాయి. సువార్తలలో, యేసును ఆరాధించుటకు ప్రజలు పడివచ్చుటను మనము చూస్తాము.

» మత్తయి 2:11, మత్తయి 8:2, మత్తయి 9:18, మత్తయి 14:33, మత్తయి 15:25, మత్తయి 28:17ను చదవండి.

అపొస్తలుల కార్యములలో, సంఘము ఆరాధన కొరకు కూడుకుంటుంది. [5] తన పత్రికలలో, సంఘములోని ఆరాధనా ఆచారములను గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు (1 కొరింథీ. 11 మరియు 1 తిమోతి 2). దేవుని సింహాసనమందు ఇప్పటికే జరుగుతున్న ఆరాధనను గూర్చి అవగాహనను పొందునట్లు పరలోకములోనికి చూచుటకు ప్రకటన గ్రంథము మనకు అవకాశమునిస్తుంది (ప్రకటన 4-5). ఆరాధన దేవునికి ప్రాముఖ్యమైయున్నది.

## ఆరాధనలో మనము దేవుని చూస్తాము కాబట్టి ఆరాధన ప్రాముఖ్యమైయున్నది

» యెషయా 6:1-8ని చదవండి. దేవాలయములో యెషయా యొక్క అనుభవమును చర్చించండి.

యెషయా 6వ అధ్యాయము ఆరాధనకు ఒక ప్రాముఖ్యమైన బైబిలు చిత్రమును అందిస్తుంది. ఆరాధనలో మనము దేవుని చూస్తాము అని అది చెబుతుంది. దేవాలయములో, ప్రభువు హెచ్చించబడియుండుటను యెషయా చూశాడు.

ఈ సత్యము లేఖనము అంతటిలో పునరావృతం చేయబడింది. ప్రభువు దినమున అతడు ఆరాధించుచుండగా, యోహాను తన పరలోక దర్శనములను చూశాడు (ప్రకటన 1:10). పౌలు సీలలు ప్రార్థన మరియు పాటలతో ఆరాధించినప్పుడు, దేవుడు తన శక్తిని బయలుపరచాడు (అపొ. 16:25-26). దావీదు శ్రమలను అనుభవించాడు కాబట్టి ఇలా కేకలు వేశాడు, "నా దేవా నా దేవా, నీవు నన్నేల విడనాడితివి?" (కీర్తనలు 22:1). తన శ్రమల మధ్యలో, ఆరాధన మరియు స్తుతుల ద్వారా దావీదు దేవుని చూశాడు; "నీవు ఇశ్రాయేలుచేయు స్తోత్రములమీద ఆసీనుడవై యున్నావు" (కీర్తనలు 22:3). ఆరాధనలో, మనము దేవుని చూస్తాము.

---

5 ఆరంభ క్రైస్తవులు దేవాలయము మరియు సమాజ మందిరములో ఆరాధన చేయుటను కొనసాగించారు (అపొ. 2:46-47, అపొ.3:1-11, అపొ.5:12, 21, 42). అంతేగాక, ప్రార్థన, బోధనా, మరియు సహవాసము కొరకు క్రైస్తవులు గృహములలో కూడుకునేవారు. ఇవన్నీ ఆరాధనలోని అంశములైయున్నవి (అపొ. 2:46-47, అపొ. 4:31, అపొ. 5:42).

## ఆరాధనలో మనలను మనము చూచుకొని, మార్పుచెందుతాము కాబట్టి ఆరాధన ప్రాముఖ్యమైయున్నది

దేవాలయములో, యెషయా ఆసీనుడైయున్న ప్రభువును మాత్రమే చూడలేదుగాని, తనను తాను చూచుకున్నాడు. యెషయా ఆయన సింహాసనము మీద కూర్చొనియున్న దేవుని చూచినప్పుడు, ఇలా అరచాడు, "అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను..." (యెషయా 6:5). నిజమైన ఆరాధన దేవుడు చూచునట్లు మనలను మనము చూచుకొనుటకు అవకాశం ఇస్తుంది.

ఇందువలనే సాంప్రదాయికముగా సాహిత్యములలో ఒప్పుకోలు ప్రార్థనలు చేర్చబడినవి. ఒప్పుకోలు ప్రార్థన ఇలా చెప్పదు, "మేము దేవుని ధర్మశాస్త్రమునకు విరోధముగా తిరుగుబాటు చేసి, మనఃపూర్వకముగా పాపము చేసితిమి." ఒప్పుకోలు ప్రార్థన దీనిని గుర్తిస్తుంది, "పరిశుద్ధుడైన దేవుని యొక్క పరిపూర్ణ పవిత్రతను పరిగణించినప్పుడు అత్యంత శుద్ధమైన మానవ హృదయము కూడా అపవిత్రమైనదే. మనము తరచుగా దేవుని కృప యొక్క అవసరతలో నిలిచియుంటాము."

ఆరాధనలో, పరిశుద్ధుడైన దేవుని కన్నుల ద్వారా మనలను మనము చూచుకుంటాము. ఆరాధనను ప్రక్కన పెడితే, ఈ దృశ్యం భయానకమైన అనుభవముగా ఉంటుంది. అయితే, మనము ఇప్పటికే దేవుని చూశాము కాబట్టి, శుద్ధిపొందాను కాబట్టి, ఖండించబడము. మనము దేవుని మరియు ఆయన కృపను చూచియున్నాము కాబట్టి, మనలను మనము నిజాయితీగా చూచుకుంటాము, ఆయన మనకు అవసరమని ఒప్పుకుంటాము, మన జీవితములలో ఆయన కృపను కోరతాము.

ఆరాధన మనలను బయలుపరుస్తుంది, కాని అది మనలను కనుగొనిన విధముగానే విడిచిపెట్టదు. దేవుని పవిత్రత వెలుగులో, యెషయా తాను అపవిత్రుడను అని చూడగలిగాడు. అయితే, నిస్సహాయతను కలిగించుటకు బదులుగా, ఆరాధన మార్పును కలిగించింది.

> అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠముమీదనుండి కారుతో తీసిన నిప్పును చేతపట్టుకొని నాయొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించి —ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగి పోయెను అనెను (యెషయా 6:6-7).

పరిశుద్ధుడైన దేవుని ఎదుర్కొనుట ద్వారా యెషయా మార్పుచెందాడు.

నిజమైన ఆరాధన ఆరాధికులను మార్చుతుంది – దేవాలయములో యెషయా, బావి యొద్ద సమరయ స్త్రీ, రూపాంతర కొండ మీద శిష్యులు. దేవుని కలుసుకొనుట ఆరాధకులను మార్చివేస్తుంది.

## ఆరాధనలో మనము మన లోకమును చూస్తాము కాబట్టి అది ప్రాముఖ్యమైయున్నది

ఆరాధనలో, యెషయా దేవుని చూశాడు; తనను తాను చూచుకున్నాడు; లోకము యొక్క అవసరతలను చూశాడు. "అపవిత్రమైన పెదవులుగల జనులమధ్యను నివసించువాడను" (యెషయా 6:5). దీనికి స్పందనగా, అతడు ఇలా అన్నాడు, "నేనున్నాను, నన్ను పంపుము" (యెషయా 6:8). ఆరాధనలో మనము అవసరతలో ఉన్న లోకమునకు ప్రభావవంతమైన సేవ చేయుటకు సిద్ధపరచబడతాము.

> **"ఆరాధించుటకు రండి – సేవించుటకు వెళ్లండి"**
>
> సంఘు ద్వారము పైభాగములో వ్రాయబడిన మాటలు

ఇంతకుముందు, నిజమైన ఆరాధన జీవితమంతటి మీద ప్రభావము చూపుతుంది అని మనము చూశాము. కొన్ని సంఘములు ఆరాధన మరియు సువార్త ప్రకటనను వేరుచేస్తాయి. వారు ఇలా అంటారు, "మా సంఘము యొక్క దృష్టి సువార్త ప్రకటన మీద ఉన్నది. ఇతర సంఘములు ఆఆరాధన మీద దృష్టిపెట్టవచ్చు." లేక ఇలా అంటారు, "ఆరాధన మా లక్ష్యం. సువార్త ప్రకటన మరియు మిషన్ ను ఇతరులు చేయండి." ఇది ఆరాధనను అపార్థము చేసుకున్నట్లు చూపుతుంది. ఆరాధనలో, మన లోకము యొక్క అవసరతలను మనకు చూపుటకు దేవునికి అనుమతినిస్తాము. నిజమైన ఆరాధన సువార్త ప్రకటనకు దారితీస్తుంది.

నిజమైన ఆరాధన యెషయా యొక్క అవసరతను బయలుపరచింది – మరియు అతడు ఆరాధన ద్వారా మార్పుచెందాడు. నిజమైన ఆరాధన యెషయా నివసించుచున్న లోకములోని అవసరతను బయలుపరచింది – మరియు అతడు లోకమును మార్చుటకు తనను తాను అప్పగించుకున్నాడు. ఆరాధనలో, మన లోకమును సేవించుటకు ఒక ఆసక్తిని మనము పొందుకుంటాము. నిజమైన ఆరాధనకు అవసరమైన జవాబు, "నేనున్నాను! నన్ను పంపుము."

మిషనరీలు కావాలని కోరువారిని ఆస్వాల్డ్ ఛాంబర్స్ హెచ్చరించాడు, "మీరు అనుదిన సందర్భములలో ఆరాధించకపోతే, దేవుని కార్యములో పాలుపంచుకొనునప్పుడు, మీకు మీరు నిరుపయోగముగా మారుట మాత్రమేగాక, మీ చుట్టూ ఉన్నవారికి కూడా ఆటంకముగా మారిపోతారు."[6]

ప్రభావవంతమైన పరిచర్యకు సిద్ధపాటుగా ఆరాధన యొక్క ప్రాముఖ్యతను ఛాంబర్స్ గుర్తించాడు. ఆరాధనలో, దేవుడు మన చుట్టూ ఉన్న లోకము యొక్క అవసరతలను బయలుపరచి, ఆ అవసరతలను తీర్చుటకు మనలను సిద్ధపరుస్తాడు.

## ఆరాధన ప్రాముఖ్యమైయున్నది, ఎందుకంటే ఆరాధించుటలో విఫలమగుట మనలను దేవునికి దూరము చేస్తుంది

» రోమా. 1:18-25ను చదవండి. అబద్ధ ఆరాధన మరియు పాపము మధ్య ఉన్న సంబంధము ఏమిటి?

6 Oswald Chambers, *My Utmost for His Highest*, (September 10 entry). Retrieved from https://utmost.org/missionary-weapons-1/ on July 21, 2020.

రోమా పత్రిక యొక్క ఆరంభములో, దేవుని ఎదుట మానవుడు ఖండించబడినవానిగా ఎందుకు నిలువబడియున్నాడో పౌలు చూపుతాడు. మానవుని యొక్క పతనమైన స్థితి నిజమైన దేవుని ఆరాధించుటకు నిరాకరించుటకు ఫలితమని అతడు చూపుతాడు. రోమా. 1:21-25లో పౌలు ఇలా వర్ణిస్తాడు:

1. వారు దేవుని ఆరాధించలేదు. "మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచ లేదు" (రోమా 1:21). "అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి" (రోమా 1:25).

2. ఫలితంగా, "...తమ వాదములయందు వ్యర్థులైరి. వారి అవివేకహృదయము అంధ కారమయమాయెను; తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు, పక్షులయొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమాస్వరూపముగా మార్చిరి" (రోమా 1:21-23).

3. దీనికి తీర్పుగా, "ఈ హేతువుచేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమానపరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను" (రోమా 1:24)

మానవాళి మూర్ఖత్వము, భ్రష్టత్వము, మరియు వ్యామోహములోనికి పడిపోవుట, దేవుని ఆరాధించుటకు ప్రజలు నిరాకరించుటకు ఫలితమైయున్నదని పౌలు చూపాడు. వారు దేవుని ఆరాధించలేదు; వారు సృష్టికర్తకు బదులుగా సృష్టిని ఆరాధించారు మరియు పూజించారు.

ప్రతి ఒక్కరు ఆరాధిస్తారు. క్రైస్తవులు దేవుని ఆరాధిస్తారు. ముస్లింలు అల్లాహ్ ను ఆరాధిస్తారు. నాస్తికులు తమ జ్ఞానమును ఆరాధిస్తారు. మనము సృష్టికర్తను ఆరాధించుటకు నిరాకరిస్తే, సృష్టిని ఆరాధిస్తాము.

ఆరాధన ప్రాముఖ్యమైయున్నది. నిజమైన దేవుని యొక్క నిజమైన ఆరాధన మనలను ఆయన స్వరూపములోనికి మార్చుతుంది. అబద్ధ దేవతను ఆరాధించుట మనలను ఆ దేవత రూపములోనికి మార్చుతుంది. మనము ఎవరిని ఆరాదిస్తామో వారి వలె మారిపోతాము.

## ఆరాధన యొక్క మూడు లక్ష్యములు

మర్వ డాన్ నిజమైన ఆరాధన యొక్క మూడు లక్ష్యములను గుర్తించాడు. [7] ఆరాధనలో, మనము:

**1. ఆరాధనలో, మనము దేవుని ఎదుర్కొంటాము.**

మనలను దేవుని యొద్దకు నడిపించని ఏ ఆరాధన అయినా, నిజమైన ఆరాధన కాదు. అనగా ప్రతి ఆరాధనా కూడిక భావనాత్మకముగా లేక నాటకీయముగా ఉండాలని కాదు. అలాగే ప్రతి కూడికకు ఆరాధన అనునది ఆరంభ అంశముగా ఉండాలని కూడా కాదు. అయితే ప్రతి కూడికలో, మనలను మనము దేవుని సన్నిధిలో కనుగొనాలి. అది ప్రసంగములో నేర్చుకున్న సత్యము ద్వారా కావచ్చుల దేవుని వాక్యమును అధ్యయనము చేయుట ద్వారా

---

7 Marva Dawn, *Reaching Out Without Dumbing Down* (Grand Rapids: Eerdmans, 1995)

కావచ్చు; దేవుని మహిమపరచు పాట ద్వారా కావచ్చు; దేవునితో మన నడకలో నూతన శక్తిని పొందుకొను ప్రార్థనా సమయలో కావచ్చు. ఏదో ఒక విధముగా, ప్రతి కూడిక మనము దేవుని కలుసుకొనునట్లు చేయాలి.

**2. ఆరాధనలో, మనము క్రైస్తవ ప్రవర్తనను అలవరచుకుంటాము.**

ఆరాధనలో, మనలను మనము చూచుకొని, మార్పుచెందుతాము. ఆరాధనలో, మన క్రైస్తవ ప్రవర్తనను రూపుదిద్దు సత్యములను నేర్చుకుంటాము. మనము దేవుని ఆరాధించుచుండగా, మన స్వభావము మరి ఎక్కువగా ఆయన స్వరూపములోనికి మార్చబడుతుంది. మనము ఆరాధించు విధముగా మనము మార్పుచెందుతాము.

**3. ఆరాధనలో, మనము క్రైస్తవ సమాజమును కడతాము.**

ఆరాధనలో, మన చుట్టూ ఉన్న లోకమును మనము చూసి, లోకములోని అవసరతలను తీర్చుటకు మనలను మనము సమర్పించుకుంటాము. మనం ఇలా చేయుచుండగా, సంఘము కట్టబడుతుంది, శిరస్సుయైన క్రీస్తు వలె ప్రతి విధముగా విశ్వాసులు ఎదుగుతారు (ఎఫెసీ. 4:15). నిజమైన ఆరాధన నిజమైన క్రైస్తవ సమాజమును కట్టుటకు సాధనమైయున్నది.

## దేవునికి ఏ విధమైన ఆరాధన అంగీకారయోగ్యమైనది?

» ఏ విధమైన ఆరాధనను దేవుడు అంగీకరిస్తాడని మీరు భావించుచున్నారు?

నిజమైన ఆరాధకులు ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధిస్తారని యేసు సమరయ స్త్రీకి చెప్పాడు (యోహాను 4:23-24). దేవునికి అంగీకారమైన నిజమైన ఆరాధన ఉన్నది; దేవునికి అంగీకారము కాని అబద్ధ ఆరాధన కూడా ఉన్నదని ఇది సూచిస్తుంది.[8]

ఆరాధనను నడిపించువారు చాలాసార్లు ఇలా అడుగుతారు, "మా ఆరాధన సంఘమును కదిలించిందా? ప్రజలు ఆస్వాదించు విధానములో మా శైలి ఉన్నదా?" దీనికంటే ప్రాముఖ్యమైన ప్రశ్నలు ఇవి అని లేఖనములు చూపుతాయి, "మా ఆరాధన దేవుని మహిమపరచిందా? ఆయన కోరు విధముగా మేము దేవుని ఆరాధించామా? మా ఆరాధనను ఆయన అంగీకరిస్తాడా?"

## దేవుడు తిరస్కరించు ఆరాధన

### అవివేకముతో చేయు ఆరాధనను దేవుడు స్వీకరించడు.

ఆమె ఎవరిని ఆరాధించినదో సమరయ స్త్రీకి తెలియదు (యోహాను 4:22). ఏథెన్సులో, తెలియబడని దేవుని ఆరాధించిన ప్రజలను పౌలు చూశాడు (అపొ. 17:23).

---

8 ఈ భాగాములోని కొంత భాగము ఈ పుస్తకము నుండి సేకరించబడింది, David Jeremiah. *Worship*. (CA: Turning Point Outreach, 1995), 20-24.

2వ పాఠములో, మనము ఆరాధించు దేవుని యొక్క స్వభావమును గూర్చి మనము అధ్యయనం చేస్తాము. మనకు దేవుడు నిజముగా తెలియనప్పుడు, మనము అవివేకముగా ఆరాధిస్తాము; అది తెలియబడని దేవుని ఆరాధన అవుతుంది. మనము సాహిత్యములో ఉన్న విషయములను పాటిస్తాము,[9] కాని మన ఆరాధన తెలియబడని దేవుని ఆరాధన అవుతుంది. ఆరాధన దేవుని యొక్క స్వభావమును ఆరాధకునికి బయలుపరచాలి. దేవుని గుణములను గూర్చి మాట్లాడు పాటలను మనము పాడాలి; దేవుని సత్యమును మాట్లాడు లేఖనములను మనము చదవాలి; దేవుని స్వభావమును బయలుపరచు ప్రసంగములను మనము చేయాలి. తెలియబడని దేవుని ఆరాధనను మనము అంగీకరించకూడదు.

## విగ్రహారాధిక ఆరాధనను దేవుడు అంగీకరించడు.

జీవితములోని ఏ అంశములోనైనా ఉన్నతమైన అధికారముగా దేవుకి చెందిన సరియైన స్థానమును తీసుకొను ప్రతిది విగ్రహము అవుతుంది. లోకములోని కొన్ని చోట్ల, విగ్రహములు అన్య దేవతల యొక్క బొమ్మలు. లోకములోని మరికొన్ని చోట్ల, ఉద్యోగములు, బ్యాంకు ఖాతాలు, ఇండ్లు, మరియు వినోదం విగ్రహములు. మన జీవితములో దేవునికి చెందవలసిన స్థానము తీసుకొను ప్రతిది విగ్రహమే. ఆదివారము మనము సంఘమునకు వెళ్తూ, మన అనుదిన జీవితములలో అంతిమ అధికారముగా ఉండుటకు మరొకదానికి అనుమతి ఇస్తే అది విగ్రహమవుతుంది.

## దోషపూరితమైన ఆరాధనను దేవుడు స్వీకరించడు.

» దోషపూరితమైన ఆరాధనకు కొన్ని ఉదాహరణలు ఇవి.

ఇశ్రాయేలు యొక్క ఆరాధన దేవునికి కోపము పుట్టిస్తుంది అని ప్రవక్తయైన మలాకీ హెచ్చరించాడు. "మేము దేవునికి ఎలా కోపము పుట్టించితిమి" అని వారు అడుగగా, మలాకీ ఇలా స్పందించాడు,

> "గ్రుడ్డిదానిని తీసికొని బలిగా అర్పించినయెడల అది దోషముకాదా? కుంటిదానినైనను రోగముగలదానినైనను అర్పించినయెడల అది దోషముకాదా? అట్టివాటిని నీ యధికారికి నీవిచ్చినయెడల అతడు నీకు దయచూపునా? నిన్ను అంగీకరించునా? అని సైన్యములకు అధిపతియగు యెహోవా అడుగుచున్నాడు" (మలాకీ 1:8).

వారి రాష్ట్ర గవర్నర్ కు బహుమతిగా వారు ఎన్నడును ఒక కుంటి జంతువును తీసుకొనివెళ్లరు, కాని సర్వసృష్టికి సర్వాధికారియైన దేవుని యొద్ద అర్పించుటకు మాత్రం కుంటి జంతువులను తీసుకొనివచ్చారు.

---

9 సాహిత్యము లేక లిటర్జి అనునది బహిరంగ ఆరాధనలో అనుసరించు ప్రణాళిక అయ్యున్నది. సాహిత్యము వ్రాయబడిన సూచనలతో చాలా క్రమముగా ఉండవచ్చు. ఆరాధకుల కొరకు ఏ విధమైన వ్రాతపూర్వక సూచనలు లేకుండా అది అనధికారికముగా కూడా ఉండవచ్చు. ఈ కోర్సులో, "సాహిత్యము" లేక "లిటర్జి" అను పదము ప్రతి విధమైన ఆరాధనా ప్రణాళికను సూచిస్తుంది. కొందరు ప్రతి విధమైన సాహిత్యమును విమర్శిస్తారు, మరియు ప్రణాళికగల ఆరాధన నిజమైన ఆరాధన కాదు అని చెబుతారు. "సాహిత్యము" అను పదమును మనము చాలా సాధారణ భావనలో ఉపయోగిద్దాము. ప్రణాళిక గల ఆరాధన ఖాళీగా కూడా ఉండవచ్చు, లేక దేవుని సన్నిధితో నింపబడి కూడా ఉండవచ్చు.

దెవుడూ హృదయమును చూచువాడు కాబట్టి ఆరాధన యొక్క బాహ్య విషయములు ప్రాముఖ్యమైనవి కావని కొందరు నమ్ముతారు. దేవుడు హృదయమును చూచువాడు అను మాట నిజమే. అయితే, ఆరాధన యొక్క బాహ్య విషయములు దేవునికి ప్రాముఖ్యమైయున్నవి అని లేఖనము అంతా స్పష్టము చేస్తుంది. ఆరాధన కొరకు దేవుడిచ్చిన అర్హతలు నిర్గమకాండము మరియు లేవీయకాండములో వివరించబడియున్నవి. మందిరమును గూర్చి ఖచ్చితమైన హెచ్చరికలు ఇవ్వబడినవి. యాజకులు ధరించవలసిన వస్త్రములను గూర్చి దేవుడు వివరముగా హెచ్చరించాడు. నిర్గమ. 39-40లో, "యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టు" అను మాట ఇశ్రాయేలు యొక్క విధేయతను చూపుటకు 13 సార్లు పునరావృతమవుతుంది. ఆరాధనలోని విశేషతల మీద దేవుడు దృష్టిపెట్టాడు. ఇశ్రాయేలు ఉత్తమమైన దానిని ఇవ్వాలని దేవుడు కోరాడు.

ఉత్తమమైనదాని కంటే తక్కువ మనము అర్పించినప్పుడు దేవునికి దోషపూరితమైన ఆరాధనను అర్పిస్తాము. ఇప్పుడు మనము దేవునికి జంతువుల బలులను తీసుకొనిరానప్పటికీ, ఈ నియమములు ఇప్పటికీ ప్రాముఖ్యమైయున్నవి. మలాకీలో అడుగబడిన ప్రశ్నలు నేడు మన ఆరాధనను గూర్చి మనము అడగవలసిన ప్రశ్నలను సూచిస్తాయి.

- **పాస్టర్లు**: "ఒకవేళ ప్రజలలో గవర్నర్ గారు ఉంటే నేను ప్రసంగమును ఇంకా భిన్నముగా సిద్ధపరుస్తానా? నేను దేవునికి కుంటి అర్పణను అర్పించుచున్నానా?"
- **సంగీతకారులు**: "ఒక ప్రసిద్ధిగాంచిన సంగీతకారుని ఎదుట నేను భిన్నముగా అభ్యసిస్తానా? నేను దేవునికి కుంటి అర్పణను అర్పించుచున్నానా?"
- **సామాన్య విశ్వాసులు**: "ఒకవేళ దేశ అధ్యక్షుడు మాట్లాడుతుంటే నేను ప్రసంగమును ఇంకా జాగ్రత్తగా వింటానా? నేను దేవునికి కుంటి అర్పణను అర్పించుచున్నానా?"

### దేవుడు అహంకారముతో కూడిన ఆరాధనను అంగీకరించడు.

మన ఉత్తమ అర్పణల కంటే తక్కువైన అర్పణలను దేవుడు స్వీకరించడు. అయితే, మనము నివారించవలసిన ఒక వ్యతిరేక అపాయము ఉన్నది. గర్వము మరియు అహంకార హృదయము అర్పించు అర్పణలను కూడా దేవుడు అంగీకరించడు. మనము ఉత్తమమైన దానిని దేవుని యొద్దకు అర్పించినప్పటికీ, మనము అర్పించు ఏదియు నిజముగా దేవునికి యోగ్యమైనది కాదు అని మనము గుర్తించాలి. మనము అర్పించు ఉత్తమమైన అర్పణ దేవుని యోగ్యతకు చిన్న గుర్తుంపు మాత్రమే. మనము దేవుని సన్నిధికి వినయముతో రావాలిగాని, గర్వము మరియు స్వాభిమాన వైఖరితో రాకూడదు.

## దేవుడు అంగీకరించు ఆరాధన

దేవుడు ఆరాధనలోని ఈ గుణములను అంగీకరించకపోతే, ఆయన ఆరాధనలో దేనిని అంగీకరిస్తాడు?

### యుక్తమైన ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుంది.

యెషయా 6 వలె, ప్రకటన 4వ అధ్యాయము కూడా పరలోక ద్వారమును తెరుస్తుంది. ప్రకటన 4లో, ఆరాధకుల యొక్క దృష్టి సింహాసనము మీద కూర్చొనియున్నవాని మీద ఉన్నది. నిజమైన ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుంది. నిజమైన ఆరాధన ఆరాధనకు యోగ్యునిగా దేవుని మీద దృష్టిపెడుతుంది.

### యుక్తమైన ఆరాధన దేవునికి చెందవలసిన మహిమను చెల్లిస్తుంది

కీర్తనలు 96:7-8 ఆరాధన యొక్క ఉద్దేశ్యమును తెలియజేస్తుంది:

> జనముల కుటుంబములారా, యెహోవాకు చెల్లించుడి మహిమబలములు యెహోవాకు చెల్లించుడి. యెహోవా నామమునకు తగిన మహిమ ఆయనకు చెల్లించుడి నైవేద్యము తీసికొని ఆయన ఆవరణములలోనికి రండి.

ఆరాధన దేవునికి చెందవలసిన మహిమను ఇస్తుంది. మనము పాడు పాటలు, రేపు భావనలు, లేక వీక్షకుల నుండి మనము పొందు ప్రతిస్పందనతో నిమిత్తం లేకుండా, దేవునికి మహిమను చెల్లించని ఆరాధన దాని యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటలో విఫలమవుతుంది.

ఆరాధన యొక్క ఉద్దేశ్యము నా కొరకు ఆశీర్వాదముఉ సంపాదించుకొనుట కాదు; దేవునికి మహిమను మరియు ఘనతను చెల్లించుట ఆరాధన యొక్క ఉద్దేశ్యమైయున్నది. మనము ఆరాధించుచుండగా, మనము తరచుగా దీవించబడతాము – కాని మన ఆశీర్వాదము ఆరాధనకు హేతువుగా ఉండకూడదు. ఆరాధనకు హేతువు దేవుని ఘనపరచుట.

ఆరాధన యొక్క ఉద్దేశ్యమును అర్థము చేసుకొనుట ఆరాధనను గూర్చి మనము తరచుగా అడుగు ప్రశ్నను మార్చుతుంది. "నేటి ఆరాధనను నేను ఆనందించానా?" అని అడుగుటకు బదులుగా, "నేటి ఆరాధన దేవుని మహిమపరచిందా?" అని అడుగుతాము. ఆరాధన యొక్క ఉద్దేశ్యమును మనము మరింత ఉత్తమముగా అర్థము చేసుకొనుచుండగా, మనము మన గురిని స్వయము మీద నుండి దేవుని మీదికి మార్చుతాము.

### ఆత్మతోను సత్యముతోను ఆరాధించుట యుక్తమైన ఆరాధన.

యోహాను 4లో సమరయ స్త్రీతో యేసు చేసిన సంభాషణలో, దేవుని ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను అని ఆయన ఆమెకు చెప్పాడు (యోహాను 4:24). ఇది ఆరాధనకు సరియైన క్రమము.

సాధారణంగా మనము ఆరాధనా పద్ధతులను చర్చించునప్పుడు, మనము సంగీత శైలులను, సాహిత్య క్రమమును, మరియు ఇతర విధానములను చర్చిస్తాము. క్రొత్త నిబంధన సంఘములో ఆరాధనా అలవాట్లను గూర్చి విస్తారమైన వివరములు లేకపోవుట వలన కొందరు విసుగుచెందుతారు. క్రొత్త నిబంధన

- **వారు కీర్తనలు పాడారని మనకు తెలుసు.** వారు ఏ ఆలాపనలు ఉపయోగించారో మనకు తెలియదు; వారు ఉపయోగించిన వాయిద్యములు మనకు తెలియదు; వారు ఏ క్రొత్త పాటలు పాడారో మనకు తెలియదు.

- **వారు ప్రార్థించారని మనకు తెలుసు.** వారు బిగ్గరగా ప్రార్థించారో, చిన్న సమూహములలో ప్రార్థించారో, లేక ఒక వ్యక్తి ప్రార్థనలో నడిపించాడో మనకు తెలియదు. వారు వ్రాయబడిన ప్రార్థనలను (కీర్తనలు) ఉపయోగించారో లేక అప్పటికప్పుడే మాటల ద్వారా ప్రార్థించారో మనకు తెలియదు.
- **వారు ప్రసంగించారని మనకు తెలుసు.** వారు ఎంత సేపు ప్రసంగించారో మనకు తెలియదు, వారు ఏ ప్రసంగ శైలిని ఉపయోగించారో, లేక ప్రతి కూడికలో ప్రసంగములు ఉండినవో లేదో మనకు తెలియదు.

క్రొత్త నిబంధన మరియు కొన్ని దశాబ్దముల తరువాత వ్రాయబడిన ఒక రచన మినహా, ఆదిమ సంఘ ఆరాధనా విధానమును గూర్చి మనకు పెద్ద సమాచారము లేదు.[10]

పండితులకు, ఈ సమాచార లేమి విసుగుపుట్టిస్తుంది. అయితే, మనము అత్యంత ప్రాముఖ్యమైనవి అని పరిగణించు విషయములను దేవుడు ప్రాముఖ్యమైనవిగా ఎంచడు అని ఇది మనకు చూపుతుంది! యేసు ఒక ఆరాధనా విధానమును చర్చించినప్పుడు, ఆయన రెండు విషయముల మీద దృష్టిపెట్టాడు: ఆత్మ మరియు సత్యము. నిజమైన ఆరాధనకు ఈ రెండు ప్రాముఖ్యమైన విషయములు.

ఆత్మతో ఆరాధన బహుశా మానవ ఆత్మను సూచిస్తుంది. ఆరాధన ఒక ఆలోచనలేని ఆచారముగా ఉండకూడదు; దానిలో ఆత్మ భాగమైయుండాలి. ఇదే నిజమైన ఆరాధన; అది మనస్సులో నుండి పుడుతుంది.

### ఆత్మతో ఆరాధన

1994లో, టొరంటోలోని విన్యార్డ్ సంఘములో ఒక ఉజ్జీవము వచ్చినప్పుడు ప్రజలు నవ్వారు, సింహముల వలె అరచారు, మరియు "కక్కుకున్నట్లు" శబ్దాలు చేశారు (భావనలను శుద్ధిచేసుకొనుటకు వాంతి చేసుకొను శబ్దాలు). "పవిత్రమైన నవ్వు" సమయములో, ప్రజలు మైకంలోనికి వెళ్లేవారు. అన్వేషకుల మనస్సులలో దేవుని వాక్యము లోతుగా పనిచేయుటకు అవకాశము ఇచ్చుట మీద దృష్టిపెట్టుటకు బదులు, "ది టొరంటో బ్లెస్సింగ్" కేవలం భావనాత్మక ప్రతిస్పందనను ఆశించింది. ఇది ఆత్మతో ఆరాధనా? ఇది నిజమైన ఆరాధనా?

సత్యముతో ఆరాధన బైబిలు బోధనకు అనుగుణంగా ఉంది. ఇది కేవలం మంచి భావన లేక భావనాత్మక ప్రతిస్పందన మాత్రమే కాదు. ఆరాధనా పాస్టర్లుగా మరియు నాయకులుగా, మన ఆరాధనలోని ప్రతి విషయమును, "ఇది నిజమైనదేనా?" అని ప్రశ్నిస్తూ విశ్లేషిస్తాము. మనము మాట్లాడు మాటలు, మనము పాడు మాటలు, మరియు మనము ప్రార్థించు మాటలు లేఖనమునకు అనుగుణంగా ఉండాలి. ఉట్టి మాటలతో దేవుడు మెప్పింపబడడు; ఆత్మతోను సత్యముతోను ఆరాధన కొరకు ఆయన వెదకుచున్నాడు (యోహాను 4:24).

---

10 *డిడాకే అనునది మొదటి శతాబ్దము చివరిలో లేక రెండవ శతాబ్దము ఆరంభములో వ్రాయబడినది. డిడాకే లో క్రైస్తవ నీతిశాస్త్రం, సంఘ ఆచారములు, మరియు సంఘ వ్యవస్థను గూర్చిన బోధనలు ఉన్నాయి.*

### సత్యముతో ఆరాధన?

ఆరాధనలో సంగీతము యొక్క ప్రాముఖ్యత ఏమిటో పాస్టర్ బిల్ కు తెలుసు. ఆయనకు పాత కీర్తనలంటే ఇష్టం, కాని ఆయన క్రొత్త పాటలను కూడా ఆహ్వానిస్తాడు. అనేక సంఘములలో ప్రఖ్యాతిగాంచిన ఒక పాట, విశ్వాసులు ఉద్దేశ్యపూర్వక పాపములో పడిపోయి తరువాత పునరుద్ధరణను కోరతారు అని బోధిస్తుంది. ఆ పాట విజయవంతమైన క్రైస్తవ జీవితమును వాగ్దానము చేయదు. ఆ పాటను వినిన తరువాత, బిల్ ఇలా అన్నాడు, "ఈ పాట లేఖనముల మీద ఆధారపడిలేదుగాని కేవలం పాట మాత్రమే. ప్రజలకు సంగీతం ఇష్టం; మాటలు అంత ప్రాముఖ్యమైనవి కావు." ఇది సత్యముతో ఆరాధనా?

## ఆరాధనలో అపాయములు: నిజమైన ఆరాధనకు ప్రత్యామ్నాయాలు

యేసు నిజమైన ఆరాధనను గూర్చి మాట్లాడాడు. ఇది నిజమైన ఆరాధన అయితే, అబద్ధ ఆరాధన కూడా ఉంది. మార్టిన్ లూథర్ చాలా సార్లు ఒక జర్మన్ సామెతను చెప్పేవాడు, "దేవుడు సంఘమును కట్టిన ప్రతిచోట, ప్రక్కనే సాతాను ఒక చాపెల్ ను కడతాడు." నిజమైన ఆరాధనకు అబద్ధ ఆలోచనలను ప్రత్యామ్నాయముగా కలిగియుండాలని మనలను ప్రోత్సహించుట సాతానుకు ఇష్టం. ఆరాధన మనము ఆరాధించు దేవుని కోరికలను అనుసరించుటకు బదులుగా సంస్కృతి యొక్క కోరికలను అనుసరించుటకు మనము చాలాసార్లు అనుమతిస్తాము. నిజమైన ఆరాధనకు కొన్ని ప్రత్యామ్నాయాలు ఏవి?

### మెక్ ఆరాధన

మెక్ ఆరాధన అనునది దేవుని సంతోషపరచుటకు బదులుగా వ్యక్తిగత సౌకర్యము మీద దృష్టిపెట్టునది. లోకములో ముప్పై ఐదు వెల మెక్ డొనాల్డ్స్ ఉన్నాయి. ప్రతి రోజు ఆరు లక్షల ఎనభై వేలమంది వినియోగదారులు మక్ డోనాల్డ్స్ లో తింటారు. దీనికి కారణం మక్ డోనాల్డ్స్ ఉత్తమమైన ఆహారమును ఇస్తుంది అని కాదు. దీనికి కారణం మక్ డొనాల్డ్స్ సౌకర్యవంతముగా, సులువుగా ఉంటుంది మరియు ఆహ్లాదకరమైన వాతావరణమును ఇస్తుంది. మెక్ ఆరాధనలో మన ముఖ్య దృష్టి సౌకర్యం, సులభం, మరియు వినోదం మీద ఉంటుంది.

మక్ డోనాల్డ్స్ మరియు మెక్ ఆరాధన రెండు సాఫల్యతను సంఖ్యల ద్వారా లెక్కిస్తాయి. "మూడు వేల కోట్ల కంటే ఎక్కువ మందికి సేవలు అందించాం" అని మక్ డోనాల్డ్స్ పొగడ్తలు పోతుంది. "గత సంవత్సరం 17 శాతం పెరిగాము." దైవికతకు బదులుగా సంఖ్యలు సాఫల్యతకు కొలతగా నిర్ధారించబడతాయి.

మెక్ ఆరాధకులకు కొన్ని కోరికలు ఉంటాయి. మెక్ ఆరాధన మంచి సంగీతమును, వినోదవంతమైన బోధకులను, మరియు ఆసక్తికరమైన ప్యాకేజ్ ను అందిస్తుంది – అంతా చాలా తక్కువ ఖర్చుతోనే. మెక్ ఆరాధన ప్రజలను ఆకర్షిస్తుంది, కాని ఆత్మీయ ఆహారము చాలాసార్లు ఖాళీగా ఉండి, ఆత్మీయ ఆరోగ్యమును పెంపొందించదు. ప్రజలను సువార్త వైపుకు ఆకర్షించుటకు ప్రయత్నించుట మంచిదే, కాని మెక్ ఆరాధన నిజమైన ఆరాధన కాదు.

## మ్యూజియం ఆరాధన

మ్యూజియంలోని వాతావరణం మక్ డోనాల్డ్స్ కంటే భిన్నముగా ఉంటుంది. మ్యూజియంలో, సంప్రదాయమును భద్రపరచుట మీద ఎక్కువ ఉద్ఘాటన ఉంటుంది. అక్కడ ఉన్న వస్తువులను చూస్తూ ప్రజలు చాలా మర్యాదగా వ్యవహరిస్తారు. ఎక్కువశాతం మ్యూజియంలు వ్యక్తిగత పాలుపంపులు మరియు సమర్పణను ఉద్ఘాటించవు. లౌవ్రే ఆర్ట్ మ్యూజియంలో మీరు వేసిన పెయింటింగ్ ను గోడ మీద పెట్టుటకు అనుమతి ఉండదు!

మ్యూజియం ఆరాధనలో, సంప్రదాయము మరియు పరంపర మీద ప్రాధమిక దృష్టి ఉంటుంది. సంఘము ఎల్లప్పుడూ పాడిన పాటలను మనము పడతాము. సంప్రదాయము పట్ల మనకున్న నిబద్ధతను బట్టి అతిశయపడతాము. అయితే దేవుడు ఆశించు వ్యక్తిగత సమర్పణను అస్సలు ఎదుర్కొనకుండానే ప్రజలు అనేక వారముల పాటు వచ్చుట సాధ్యమే. ప్రతి ఆదివారము సంఘమునకు వస్తూనే, ఎలాంటి జీవిత మార్పు లేకుండా ప్రదర్శించు వస్తువులను (ప్రసంగం, పాటలు, ప్రార్థనలు) చూచుట సాధ్యమే. మన స్వాస్థ్యముకు విలువనిచ్చుట మంచిదే, కాని మ్యూజియం ఆరాధన నిజమైన ఆరాధన కాదు.

## తరగతిగది ఆరాధన

ఒక తరగతి గదిలో, బోధకుడు నియంత్రణ కలిగియుంటాడు. తరగతి ఏమి నేర్చుకోవాలో బోధకుడు నిర్ణయిస్తాడు. బోధకుడు బోధనలు చేస్తాడు; విద్యార్థులు విని, నోట్స్ తీసుకుంటారు. పాలుపంపులను బోధకుడు నియంత్రిస్తాడు.

తరగతి గది ఆరాధనలో, పాస్టర్ కేంద్ర స్థానమును కలిగియుంటాడు. కూడికలో ప్రసంగము కేంద్ర దృష్టిని కలిగియుంటుంది; మిగిలినదంతా తరువాత. సంఘము విని, నోట్స్ తీసుకొనుటకు మాత్రమే ఉన్నది. ఆరాధన ఒక జ్ఞానపూర్వక కార్యముగా చేయబడుతుంది. మన ఆరాధనలో సత్యమును తెలియజేయుటకు ప్రయత్నించుట మంచిదే; మనము ఆరాధకులకు సత్యమును వివరించాలి, కాని తరగతి గది ఆరాధన నిజమైన ఆరాధన కాదు.

## నిజమైన ఆరాధన

నిజమైన ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుంది. నిజమైన ఆరాధన ఇలా ప్రశ్నిస్తుంది, "దేవుడు ఏమి కోరుతున్నాడు?" నిజమైన ఆరాధన దేవుని కన్నుల నుండి నన్ను నేను చూచుకొనుటకు సహాయపడుతుంది – మరియు అది దేవుని ద్వారా మార్పుచెందుటకు ఇష్టపడని వ్యక్తికి అసౌకర్యమును కలిగిస్తుంది. నిజమైన ఆరాధన ఆయనను గూర్చినది. నిజమైన ఆరాధనలో సిలువ, త్యాగం, సమర్పణ ఉంటాయి. నిజమైన ఆరాధన ఆరాధకుని మార్చివేస్తుంది.

## ముగింపు: మార్త యొక్క సాక్ష్యం

ఆరాధన ఎంత ప్రాముఖ్యమైయున్నది? మార్త యొక్క సాక్ష్యమును వినండి.

"నేను చాలా ఆచరణాత్మక వ్యక్తిని. ఒకరు ఇల్లు శుభ్రం చేయాలి, వంట చేయాలి, మరియు ఇంటి విషయములను పట్టించుకోవాలి. అది నా బలం; నాకు సేవ చేయు వరము ఉంది.

“బెతనియలో ఉన్న మా చిన్న గృహమును యేసు దర్శించిన రోజు నాకు జ్ఞాపకముంది. మా ఇంటికి అంత గొప్ప బోధకుడు వస్తున్నాడు అని నేను చాలా ఆందోళన చెందాను. అంతా చక్కగా ఉండాలని నేను కోరాను. లూకా తరువాత ఇలా వ్రాశాడు, ‘మార్త విస్తారమైన పని పెట్టుకొనుటచేత తొందరపడి…” (లూకా 10:40) అంతా చక్కగా ఉండాలని చూచుటలో నేను నిమగ్నమైపోయాను.

“నేను ఇంటిని గూర్చి పట్టించుకొనుచు నిమగ్నమైయున్న సమయములో, మరియ ప్రక్క గదిలో యేసు మాటలు వింటుంది. నాకు నచ్చలేదు; నాకు సహాయము కావాలి! అంతేగాక, ఆమె ఒక స్త్రీ; ఆమె బోధకుని దగ్గర నేర్చుకోనవసరము లేదు.

“నాకు ఎంత కోపం వచ్చింది అంటే నేను వెళ్లి ఇలా అన్నాను, ‘ప్రభువా, నేను ఒంటరిగా పనిచేయుటకు నా సహోదరి నన్ను విడిచి పెట్టినందున, నీకు చింతలేదా? నాకు సహాయము చేయుమని ఆమెతో చెప్పుమనెను.’ (లూకా 10:40) ఆయన జవాబును నేను ఎన్నడును మరచిపోలేను. యేసు నా వైపుకు చూసి తల ఊపాడు. ‘మార్థా, మార్థా, నీవనేకమైన పనులనుగూర్చి విచారముకలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే మరియ ఉత్తమమైనదానిని ఏర్పరచుకొనెను…” (లూకా 10:41-42)

“యజమానుడు నాకేమి చెప్పుచున్నాడు? సేవ అవసరములేదని ఆయన చెప్పుటలేదు. మమ్మును దర్శించుటకు ముందే, యేసు మంచి సమరయుని ఉపమానము చెప్పాడు – సేవను గూర్చిన కథ (లూకా 10:25-37). సేవ అవసరము లేదని యేసు చెప్పుటలేదు; **నన్ను ఆరాధించుటలో నుండి నన్ను సేవించుట ఉప్పొంగాలి** అని ఆయన నాకు చెప్పాడు. ముఖ్యమైన విషయము ఆరాధన. నేను ఆరాధిస్తే, సేవ దానంతట అదే ప్రవహిస్తుంది; నేను ‘విచారము కలిగి తొందరపడను.’ (లూకా 10:41)

“ఆ రోజున, నేను ఒక జీవిత పాఠమును నేర్చుకున్నాను. అప్పటి నుండి నేను చేయు సేవ నా ఆరాధన కంటే ఎక్కువ ప్రాముఖ్యము కాలేదు. ఆ దినము నుండి, యేసు పాదముల యొద్ద మరియతో కలిసి సమయము గడిపాను; నేను ఆరాధించుటకు సమయము కేటాయించాను.”

## చెకప్

“నేను ఉత్తమమైన ఆరాధకునిగా ఎలా కాగలను?” అని మిమ్మును మీరు పరీక్షించుకోండి. ఆరాధనకు బైబిలు ఇచ్చు నిర్వచనమునకు దగ్గరగా మీ ఆరాధనను మార్చుకోగల కొన్ని విషయములను గుర్తించండి.

## పాఠం 1 సమీక్ష

1. ఆరాధన అంటే ఏమిటి?

    - ఆరాధన అనగా గౌరవముతో అప్పగించుకొనుట (ప్రకటన 4:10-11).
    - ఆరాధన అనగా సేవ (రోమా. 12:1).
    - ఆరాధన అనగా స్తోత్రము (కీర్తనలు).
    - ఆరాధన అంటే సహాయము చేయుట (అపొ. 2:42).
    - ఆరాధనలో జీవితమంతా భాగమైయున్నది (యాకోబు 1:26-27).

2. ఆరాధన ఎందుకు ప్రాముఖ్యమైయున్నది?

    - ఆరాధనలో మనము దేవుని చూస్తాము (యెషయా 6:1-8).
    - ఆరాధనలో మనలను మనము చూచుకొని మార్పుచెందుతాము (యెషయా 6:1-8).
    - ఆరాధనలో మనము మన లోకమును చూస్తాము (యెషయా 6:1-8).
    - ఆరాధించుటకు విఫలమగుట మనలను దేవుని నుండి దూరము చేస్తుంది (రోమా. 1:18-25).

3. ఆరాధనకు లక్ష్యములు:

    - ఆరాధనలో, మనము దేవుని కలుసుకుంటాము.
    - ఆరాధనలో, మనము క్రైస్తవ ప్రవర్తనను కలిగియుంటాము.
    - ఆరాధనలో, మనము క్రైస్తవ సమాజమును నిర్మిస్తాము.

4. ఏ ఆరాధన దేవునికి యుక్తమైనది?

    - యుక్తమైన ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుంది (ప్రకటన 4).
    - యుక్తమైన ఆరాధన దేవునికి చెందవలసిన మహిమను చెల్లిస్తుంది (కీర్తనలు 96:7-8).
    - యుక్తమైన ఆరాధన అనగా ఆత్మతోను సత్యముతోను ఆరాధన (యోహాను 4:23-24).

## పాఠం 1 అభ్యాసములు

1. బైబిలు ఆరాధనను ఎలా వర్ణిస్తుంది? క్రింది లేఖనముల ఆధారముగా ఒక పేజీ జవాబును వ్రాయండి:

    - కీర్తనలు 111:1-2
    - కీర్తనలు 147:1
    - కీర్తనలు 150
    - యెషయా 6:1-8
    - ప్రకటన 4

    మీరు ఒక సమూహముతో కలిసి చదువుతుంటే, మీ తదుపరి తరగతి సమయములో జవాబును చర్చించండి.

2. తారువాత పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠం ఆధారముగా మీరు ఒక పరీక్షను వ్రాస్తారు. సిద్ధపడుటకు పరీక్ష ప్రశ్నలను జాగ్రత్తగా అధ్యయనం చేయండి.

## కోర్సు ప్రాజెక్టు
## ముప్పై దినముల ఆరాధన యాత్ర [11]

ఈ ప్రాజెక్టు మీద ఈ కోర్సు అంతటిలో మీరు పని చేస్తారు. కోర్సు ముగింపులో, ఈ ప్రాజెక్టును మీరు పూర్తి చేశారని నివేదిక ఇస్తారు. మీరు మీ దినచర్యను క్లాస్ లీడర్ కు అప్పగించవద్దు.

30 రోజుల పాటు ప్రతి రోజు, దేవుని గుణములలో ఒకదానిని ధ్యానిస్తూ మీరు కొన్ని నిమిషాలు గడుపుతారు. ఆ గుణమును రోజంతా ధ్యానించుట కొరకు మీరు ప్రాజెక్టును ఉదయమున చేస్తే బాగుంటుంది. ధ్యానించుట అంటే ఒక విషయమును గూర్చి లోతుగా ఆలోచించుట.

ఒక దినచర్యగా ఉపయోగించుటకు ఒక ఖాళీ నోట్ బుక్ తీసుకోండి. తననుతాను మీకు బయలుపరచుకోమని దేవునికి ప్రార్థిస్తూ ప్రతి రోజును ఆరంభించండి. తరువాత, కీర్తనలు గ్రంథమును తెరచి, చదువుట ఆరంభించండి. ఈ ప్రాజెక్టు కొరకు లక్ష్యము ధ్యానమేగాని, సుదీర్ఘముగా చదువుట కాదు. మీరు కేవలం ఒక వచనము లేక కీర్తన అంతటిని చదవవచ్చు.

మీరు చదువుచుండగా, దేవుని ఒక గుణము లేక దేవుని ఒక రూపకము కొరకు వెదకండి. గుణము దేవుని స్వభావములో ఒక కోణమైయుంటుంది – ఆయన కనికరము, ఆయన పరిశుద్ధత, ఆయన కాపుదల. దేవుని రూపకము దేవునిని మరొకరితో పోల్చుతుంది – ఆయన ఒక కాపరి, ఒక బండ, ఒక ఆశ్రయము.

మీతో మాట్లాడు ఒక గుణము లేక రూపకమును మీరు కనుగొనినప్పుడు, ఆ గుణమును మీ దినచర్య పేజీలో పైభాగములో వ్రాయండి. దాని క్రింద, ఆ గుణమును గూర్చి మాట్లాడు వచనమును వ్రాయండి.

ఆ గుణమును గూర్చి మరియు అది దేవుని గూర్చి చెప్పు విషయములను గూర్చి ఆలోచించండి. మీరు ప్రార్థించిన తరువాత, దేవుడు మరియు ఆయన గుణములను గూర్చి మీ ఆలోచనలను వ్రాయండి. ఇది ఒక అధ్యయన వ్యాసము కాదు; ఇది వ్యక్తిగత ఆరాధన దినచర్య. రోజంతా, దేవుని గూర్చి మరియు స్వభావమును గూర్చి ఆలోచించండి. ఆయన ఏమైయున్నాడో అందును బట్టి ఆయనను స్తుతించండి. దీనిని మీరు 30 రోజుల పాటు చేసిన తరువాత, దేవుని గూర్చి లోతైన జ్ఞానమును మీరు పొందుకుంటారు.

---

11 ఈ ప్రాజెక్టు దీని నుండి సేకరించబడింది, Louie Giglio, *The Air I Breathe: Worship as a Way of Life* (Sisters, OR: Multnomah Publishers, 2003).

## పాఠం 1 పరీక్ష

1. ఈ పాఠం యొక్క ఆరంభములో మీరు ఆరాధన యొక్క మూడు నిర్వచనములు ఇవ్వబడినవి. మీరు కంటస్థం చేసిన నిర్వచనమును వ్రాయండి.

2. బైబిలానుసారమైన ఆరాధనలోని నాలుగు అంశములను వ్రాయండి.

3. సమరయ స్త్రీ ఆరాధన యొక్క భౌతిక స్థానమును ఉపయోగిస్తే, యేసు __________ ఆరాధన స్థలమును చూపాడు.

4. కీర్తనలలో, ఆరాధనలోని ఆనందమును సూచించుటకు __________ అను పదము తరచుగా ఉపయోగించబడింది.

5. యాకోబు మాటల ప్రకారం, పవిత్రమైన మరియు నిష్కళంకమైన ఆరాధనలో ఏర్ రెండు విషయములు ఉంటాయి?

6. ఆరాధన ప్రాముఖ్యమైనది అనుటకు నాలుగు కారణములను తెలుపండి.

7. ఈ పాఠం ప్రకారం, దేవుడు అంగీకరించు ఆరాధనలోని మూడు లక్షణములు ఏమిటి?

8. మీరు కంటస్థం చేసిన యోహాను 4:23-24ను వ్రాయండి.

## పాఠం 2

# దేవుడు మరియు ఆరాధకుడు

### పాఠ్య ఉద్దేశ్యములు

1. దేవుని గూర్చిన బైబిలు చిత్రమును మరియు మన ఆరాధనలో ఆయన భూమికను గుర్తించుట.
2. ఆరాధకుల కొరకు దేవుడు నియమించిన అర్హతలను అర్థము చేసుకొనుట.
3. అరాధకుల కొరకు దేవుడు నియమించిన అర్హతలను అన్వేషించుట.
4. ఆరాధన కొరకు ఆయన సన్నిధిలోనికి ప్రవేశించుటకు మనుష్యుని అనుమతించుటలో దేవుని కృపను మెచ్చుకొనుట.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*ప్రకటన 5:9-14ను కంటస్థం చెయ్యండి.*

## పరిచయం

ఒక చిన్న సమూహము బల్ల చుట్టూ కూర్చొని, ఆ వారపు బైబిలు అధ్యయన అంశమును గూర్చి చర్చించుచున్నారు. చర్చా ప్రశ్న ఏమిటంటే, "దేవుడు ఎలా ఉంటాడు మరియు మనము ఆయనను ఎలా ఆరాధించాలి?"

శారా ముందు మాట్లాడింది."నేను దేవుని గూర్చి ఆలోచించునప్పుడు, తెల్లటి పొడవాటి గెడ్డం ఉన్న మా తాతను గూర్చి ఆలోచిస్తాను. ఆయన మనలను మనవండ్రు మనవరాళ్ల వలె చూస్తాడు. మనము పాపము చేసినప్పుడు ఆయనకు బాధ కలుగుతుందిగాని, ఆయన మనలను ప్రేమించుచున్నాడు మరియు మనము వీలైనంతగా ప్రయత్నిస్తున్నాము అని అర్థము చేసుకుంటాడు. మనము ఆయనను ప్రేమించుచున్నాము అని చూపు వరకు మనము ఎలా ఆరాధిస్తాము అను విషయమును దేవుడు పట్టించుకోడు అని నా ఆలోచన."

హన్నా ఇలా స్పందించింది. "నేను దేవుని గూర్చి కఠోర హృదయముగల తండ్రి వలె ఆలోచిస్తాను. ఆయన తన పిల్లలకు చేరువ కాడుగాని, వారు విధేయత చూపుచున్నారో లేదో అని చూస్తూ ఉంటాడు. ఆరాధనలో, మనము

సమర్పణ మరియు విధేయతగలవారమని చూపవలసియున్నది. దేవుని మన స్నేహితునిగా పరిగణించు పాటలు నాకు నచ్చవు; ఆయన మన పరలోక యజమానుడు అని, మనము ఆయన దాసులమని మనము గుర్తుంచుకోవాలి! దేవుడు నా నుండి ఏమి ఆశించుచున్నాడో కనుగొనుటకు నేను సంఘమునకు వెళ్తాను."

ఈ జవాబులు వేటితో కూడా అబిగైల్ సంతృప్తి చెందలేదు. "దేవుడు స్నేహితుడు అని నేను అనుకొనుచున్నాను. తన పిల్లలకు మంచి వరములు ఇచ్చుట దేవునికి ఇష్టమని బైబిలు చెబుతుంది. దేవుడు నా కొరకు ఏమి చేయగోరుచున్నాడో కనుగొనుటకు నేను సంఘమునకు వెళ్తాను. నేను ప్రార్థనలో, నా అవసరతలను ఆయనకు చెబుతాను. దేవుడు నా జీవితమును ఏ విధముగా దీవించబోతున్నాడో నేర్చుకొనుటకు నేను ప్రసంగమును మరియు సంగీతమును వింటాను. దేవుడు మంచి బహుమతులు ఇవ్వగోరుచున్నాడు; ఆ బహుమతులు పొందుకొనుటకు నేను సంఘమునకు వెళ్తాను."

వీరిలో ప్రతి ఒక్కరికి దేవుని గూర్చి ఒక భిన్నమైన అభిప్రాయం ఉన్నది. అందువలన, ఆరాధన కూడిక కొరకు ప్రతి స్త్రీ భిన్నమైన ఆకాంక్షను కలిగియున్నది.

శారా మన ఆరాధనలో వివరములను గూర్చి పట్టించుకొనని తాత వంటి దేవుని ఆశించింది. ఆమెకు నచ్చిన కూడికలో, అతనిని లేక ఆమెను అత్యంత సౌకర్యవంతముగా చేయు విధానముగా ప్రతి వ్యక్తి ఆరాధన చేయవలసియున్నది. మందిరములో ఆరాధనను చూచినయెడల శారా ఆశ్చర్యపోయి ఉండేది. దేవుడు ఆరాధనలోని ప్రతి చిన్న వివరమును గూర్చి పట్టించుకొనుచున్నాడు అని నేర్చుకొనియుండేది.

హన్నా దేవుని దూరముగా ఉన్న, నిషేధించబడినవానిగా చూస్తుంది. కీర్తనలలోని భాష మరియు యోబు దేవునికి నిజాయితీగా చేసిన ఫిర్యాదుల ద్వారా ఆమె అసౌకర్యమును ఎదుర్కొనేది. ఆమెకు నచ్చిన ఆరాధన కూడికలో ఆరాధకునికి మరియు దేవునికి మధ్య దూరము ఉండాలి. ప్రార్థన అధికారికముగా మరియు ఒక నిర్ణీత క్రమమును అనుసరించునదిగా ఉండాలి. సంగీతము ఘనముగా ఉంటుంది, కాని వ్యక్తిగతముగా ఉండదు. మొదటి-శతాబ్దపు సంఘములలోని సన్నిహిత సహవాసమును హన్నా ఆస్వాదించియుండేది కాదు.

అబిగైల్ యొక్క మనస్సులో, దేవుడు నరుల అవసరతలను తీర్చుటకు అందుబాటులో ఉన్న దాసుడు. అబిగైల్ కూడికను విడచివెళ్లినప్పుడు, "నేను ఏమి పొందుకున్నాను?" అను ప్రశ్నను అడుగుతుంది. సంగీతము ఆమెకు నచ్చిన విధముగా ఉండాలి. ప్రార్థనలు వ్యక్తిగత అవసరతల మీద దృష్టిపెట్టాలి. ప్రసంగము ఆచరణాత్మకముగా ఉండి, ఆమె అవసరతలతో మాట్లాడాలి. అబిగైల్ దేవాలయ ఆరాధనను చూస్తే నిరుత్సాహము చెందియుండేది. దేవాలయ ఆరాధన దేవునికి బలులను అర్పించుటను గూర్చినదేగాని, దేవుడు మనుష్యుల కొరకు బహుమతులను తెచ్చుటను గూర్చినది కాదు.

వీరిలో ప్రతి ఒక్కరు దేవుని గూర్చి వారికి ఉన్న అవగాహనను ప్రతిబింబించు ఆరాధనా కూడిక కొరకు చూశారు. దేవుని గూర్చి మనకుండు అవగాహన మన ఆరాధనను బహుగా ప్రభావితము చేస్తుంది.

» దేవుని గూర్చి మీకున్న అవగాహనను చర్చించండి. దేవుని గూర్చి మీకున్న అవగాహన మీ ఆరాధనను ఏ విధముగా ప్రభావితము చేస్తుంది?

ఈ పాఠములో మనము రెండు ప్రశ్నలను చూస్తాము:

## 1. మనము ఎవరిని ఆరాధిస్తాము?

ఆరాధన అనునదహి దేవునికి చెందవలసిన ఘనతను ఇచ్చుట అయ్యున్నది కాబట్టి, మనము దేవుని గూర్చి ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, నిజమైన ఆరాధన కొరకు మనము అంతగా సిద్ధపడగలము. దేవుని గూర్చి ఒక కలుషితమైన అవగాహన కలుషితమైన ఆరాధనలోనికి నడిపిస్తుంది.

విగ్రహారాధనను గూర్చి బైబిలు ఇచ్చు చిత్రము ఈ నియమమును చూపుతుంది. బయలు ఒక సంతానోత్పత్తి దేవత, నియంత్రణలేని తీవ్రతలు గల దేవత. బయలు ప్రవక్తలు ఎలా ఆరాధించేవారు? నియంత్రణలేని భావనలు మరియు తీవ్రతలతో. "వారు మరి గట్టిగా కేకలువేయుచు, రక్తము కారుమట్టుకు తమ మర్యాద చొప్పున కత్తులతోను శస్త్రములతోను తమ దేహములను కోసికొనుచు నుండిరి" (1 రాజులు 18:28).

## 2. దేవుడు తన ఆరాధకుల నుండి ఏమి కోరుతున్నాడు?

దేవుడు పరిశుద్ధుడు గనుక, మనము ఆయన సన్నిధిలోనికి ఎలా ప్రవేశించగలము? ఆయనను ఆరాధించువారి నుండి దేవుడు ఏమి ఆశించుచున్నాడు?

అబద్ధ దేవతలైన బయలు మరియు మోలేకు పరిశుద్ధులు కారు; వారి ఆరాధకులు కూడా పవిత్రులుగా ఉండనవసరము లేదు. బయలును ఆరాధించినవారు బయలు వలె నైతికముగా అశుద్ధముగా మారేవారు. మనము ఎవరిని ఆరాధిస్తామో వారి వలె మారిపోతాము.

నిజమైన దేవుడు పరిశుద్ధుడు. ఇందుమూలముగా, ఆయన పరిశుద్ధులైన ప్రజలను కోరుచున్నాడు. యెహోవా ఆరాధకులు యెహోవా వలె మార్పుచెందుతారు; వారు పరిశుద్ధమైన దేవుని ఆరాధించు పరిశుద్ధమైన జనులు అవుతారు.

**"దేవా, నీవు...**
**సర్వోన్నతుడవు, అత్యుత్తముడవు;**
**అత్యంత కనికరముగలవాడవు**
**మరియు నీతిగలవాడవు;**
**అత్యంత మరుగైనవాడు మరియు**
**అత్యంత అందుబాటులో ఉండువాడవు;**
**అత్యంత సౌందర్యుడవు మరియు**
**అత్యంత బలవంతుడవు;**
**ఎల్లప్పుడూ పని చేయువాడు,**
**ఎల్లప్పుడూ విశ్రమించువాడవు;**
**సమకూర్చువాడవు, కాని ఏమియు**
**అవసరము లేనివాడవు;**
**నడిపించువాడు మరియు భద్రపరచువాడవు;**
**సృజించువాడవు మరియు పోషించువాడవు;**
**వెదకువాడవు, కాని అన్నియు**
**కలిగియున్నవాడవు."**

**అగస్టిన్ నుండి సేకరించబడినది**

## మనము ఎవరిని ఆరాధిస్తాము?

మీరు ఒక అందమైన సూర్యాస్తమయమును ఆస్వాదించుచున్నారని ఊహించండి.[12] ఒక్కసారిగా మీ సొంత ఫోటో తీసుకొనుటకు

12 దీనిలో చాలా భాగము ఈ పుస్తకము నుండి సేకరించబడినది, Warren Wiersbe, *Real Worship*, (Grand Rapids: Baker Books, 2000), Chapter 5.

సూర్యాస్తమయయమును చూచుట మానివేశారు: "సూర్యాస్తమయయమును చూచుచున్న నేను." దీనిని "సెల్ఫీ" అంటారు, అనగా మీ సొంత ఫోటో. మీ ధ్యాస సూర్యాస్తమయము మీద నుండి మీ మీదికి మారింది. సెల్ఫీ తీసుకొను వ్యక్తి వారు చూచుచున్న సన్నివేశము కంటే వారి సొంత సాన్నిధ్యము మీద ఎక్కువ ఆసక్తి కలిగియుంటారు.

దేవుడు మన ఉత్తమమైన ఆరాధనకు యోగ్యుడు. అయితే మనము ఆరాధించు దేవుని మీదగాక మన ఆరాధన యొక్క నాణ్యత మీద మనము దృష్టిపెట్టినప్పుడు, మనము మతపరమైన సెల్ఫీను సృష్టిస్తాము ("దేవుని ఆరాధించుచున్న నేను"). మన ఆరాధన యొక్క నాణ్యత మనము ఆరాధించు దేవుని మీద మన దృష్టి యొక్క స్థానమును తీసుకొనుటకు మనము ఎన్నడును అనుమతించకూడదు!

దేవుని కంటే ఆరాధనా కూడికకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇచ్చుటను గూర్చి సి.ఎస్ లూయిస్ వ్రాశాడు. ఈ మధ్య కాలములోనే, డి. ఏ. కార్సన్ ఇలా హెచ్చరించాడు "దేవుని ఆరాధించుట కంటే స్వయంగా *ఆరాధనను* ఆరాధించునట్లు" మనము శోధింపబడవచ్చు.[13]

దేవుని ఆరాధించుటలో నేను మైమరచిపోవు వరకు ఆరాధన నిజమైన ఆరాధన కాదు. నిజమైన ఆరాధనలో, ఆరాధించుటకు నేను చేయు ప్రయత్నముల యొక్క నాణ్యత కంటే దేవుని మీద నేను ఎక్కువ దృష్టిని పెడతాను. నిజమైన ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుందిగాని, నా ఆరాధనా అనుభవము యొక్క నాణ్యత మీద కాదు.

మొదటి పాఠములో మనము చూసినట్లు, మొదటి ఆజ్ఞ ఎవరిని ఆరాధించాలో మనకు చెబుతుంది. "నీ దేవుడనైన యెహోవాను నేనే.... నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు" (నిర్గమకాండము 20:2-3). ఆరాధన అనగా ఆయనకు చెందవలసిన ఘనతను దేవునికి ఇచ్చుట కాబట్టి, దేవుడు ఎవరు అను ప్రశ్నను అడుగుతూ ఆరాధనను గూర్చిన అధ్యయనము ఆరంభము కావాలా? ప్రకటన గ్రంథములోని నాలుగు కీర్తనలు ఈ ప్రశ్నకు పాక్షికముగా జవాబు ఇస్తాయి.

## మనము సృష్టికర్తను ఆరాధిస్తాము (ప్రకటన 4)

» ప్రకటన గ్రంథము 4వ అధ్యాయమును బిగ్గరగా చదవండి. పరలోక దృశ్యమును గూర్చి ఆలోచించుటకు సమయము కేటాయించండి. మనము ఆరాధించు దేవుని గూర్చి ఈ అధ్యాయము మనకు ఏమి చెబుతుంది?

పరలోకములోనికి ఒక కిటికీని తెరచుట ద్వారా, ప్రకటన గ్రంథము 4వ అధ్యాయము మనము ఆరాధించు దేవుని యొక్క దృశ్యమును మనకు ఇస్తుంది.

### సృష్టికర్త సర్వాధికారి.

దేవుడు లోకము కంటే పైన ఆసీనుడైయున్నాడు. *సింహాసనము* అను పదము ఈ అధ్యాయములో 14 సార్లు ఉపయోగించబడింది. ఆయన సర్వశక్తిగల దేవుడైన యెహోవా; ఆయన సర్వాధికారి. ఆరాధన ఎల్లప్పుడూ దేవుని యొక్క సర్వోన్నతను గుర్తించాలి. ఆరాధనలో, సర్వాధికారియైన దేవుని పట్ల మన సమర్పణను మనము వ్యక్తపరుస్తాము. ఆయన ప్రేమగల తండ్రి, కాని ఆయన సర్వాధికారి కూడా.

13 Adapted from D.A. Carson, *Worship by the Book*, (Grand Rapids: Zondervan, 2002), 31.

### సృష్టికర్త పరిశుద్ధుడు.

లేఖనమంతటిలో, దేవుడు పరిశుద్ధమైన దేవునిగా గుర్తించబడినాడు.

- దేవుడు ఇశ్రాయేలీయులతో ఇలా చెబుతున్నాడు, "మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను" (లేవీయకాండము 19:2)
- దేవుడు స్తుతినొందదగినవాడు, "నీవు ఇశ్రాయేలుచేయు స్తోత్రములమీద ఆసీనుడవై యున్నావు" (కీర్తనలు 22:3)
- సింహాసనము చుట్టూ దేవదూతలు ఆరాధించుటను ప్రవక్తయైన యెషయా చూశాడు, "భూతవర్తమాన భవిష్యత్కాలములలోఉండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" (యెషయా 6:3)
- అపొస్తలుడైన యోహాను పరలోకము వైపుకు చూశాడు, అక్కడ పెద్దలు ఇలా కేకలు వేయుచున్నారు, "భూతవర్తమాన భవిష్యత్కాలములలోఉండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" (ప్రకటన 4:8).

మనము పరిశుద్ధుడైన దేవుని ఆరాధించుచున్నాము.

### సృష్టికర్త నిత్యుడు.

ఆయన భూతవర్తమాన భవిష్యత్కాలములో ఉన్నవాడు (ప్రకటన 4:8).

సృష్టి యొక్క అద్భుతము దేవుని మహిమకు కిటికీగా ఉన్నదని దావీదు చూపుచున్నాడు. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది" (కీర్తనలు 19:1). ఆదికాండము యొక్క మొదటి అధ్యాయము సృష్టికర్తగా దేవుని గూర్చి మాట్లాడుతూ ఆరంభమవుతుంది; దేవుడు సృష్టికర్త అని మరియు ఆయన తాను సృష్టించిన జీవుల మీద నిత్యము వరకు పాలిస్తాడు అని బైబిలులోని చివరి పుస్తకము మరలా జ్ఞాపకము చేస్తుంది.

ఈ ఉద్ఘాటన ఆరాధనలో పెట్టవలసిన సరియైన ధ్యాసను చూపుతుంది. సృష్టించబడిన మనము సృష్టికర్తయైన దేవుని ఆరాధిస్తాము. సరియైన ఆరాధన ఆయనను గూర్చినదేగాని, మనలను గూర్చినది కాదు. సృష్టికర్త యొక్క ఆరాధనలో మనము మైమరచిపోవుచుండగా, ఆకాశములు మరొకసారి ఆయన మహిమను ప్రకటిస్తాయి.

## మనము విమోచకుని ఆరాధించుచున్నాము (ప్రకటన 5)

» ప్రకటన 5ను బిగ్గరగా చదవండి. ఈ అద్భుతమైన సన్నివేశము మనము ఆరాధించు దేవుని గూర్చి మనకేమి చెబుతుంది?

క్రైస్తవులముగా, సర్వలోకమునకు రాజు మన విమోచననూ అనుగ్రహించాడు అని గుర్తుంచుకొనినప్పుడు మనము ఆశ్చర్యమును కోల్పోకూడదు. ప్రకటన 5లో, దేవుని గొర్రెపిల్ల, లోక విమోచకుడు ఆరాధింపబడుటను మనము

చూస్తాము. ప్రకటన గ్రంథములో యేసు 28 సార్లు "గొర్రెపిల్ల" అని పిలువబడినాడు. ఇది ప్రకటన గ్రంథములో ఒక కేంద్ర రూపకము అయ్యున్నది.

### ఆయన ఏమైయున్నాడో అందును బట్టి మనము విమోచకుని ఆరాధిస్తాము.

ఆయన యూదా గోత్రపు సింహం. ఆయనదావీదు వేరు. ఆయన వధింపబడిన గొర్రెపిల్ల. ఆయన ఏడు కొమ్ములు మరియు ఏడు కన్నులుగల గొర్రె పిల్ల (ప్రకటన 5:6), ఇది పూర్ణతకు చిహ్నము. ఆరాధనలో, ఆయన ఏమైయున్నాడో అందును బట్టి మనము యేసును ఘనపరుస్తాము. ఆరాధన "క్రీస్తు యొక్క మహిమగల పూర్ణతలకు సంబంధించిన పండుగ" (జాన్ పైపర్).

### ఆయన ఎక్కడ ఉన్నాడో అందును బట్టి మనము విమోచకుని ఆరాధిస్తాము.

ప్రకటన 5:6లో, యేసు పరలోక ఆరాధనకు కేంద్రముగా ఉన్నాడు. ఆయన సింహాసము మరియు నాలుగు జీవుల మధ్య మరియు పెద్దల మధ్య ఉన్నాడు. మన మధ్యవర్తి దేవుని సింహాసనమునకు కుడి వైపున కూర్చొనియున్నాడని హెబ్రీ పత్రిక రచయిత ఒక అద్భుతమైన వాగ్దానమును మనకు ఇస్తున్నాడు (హెబ్రీ. 12:2).

### ఆయన చేసియున్నదానిని బట్టి మనము మన విమోచకుని ఆరాధిస్తాము.

దేవుని యోగ్యత మీద దృష్టిపెట్టు ప్రయత్నములో, దేవుడు ఏమైయున్నాడో అందును బట్టే మనము దేవుని ఆరాధించాలి కాని, ఆయన మన కొరకు ఏమి చేసుకున్నాడో అందును బట్టి ఆరాధించకూడదు అని కొందరు బోధకులు తప్పుగా సూచించారు. పరలోక ఆరాధన గొర్రెపిల్ల చేసిన దానిని బట్టి ఆయనను స్తుతిస్తుంది అని ప్రకటనపొందిన యోహాను చూపుచున్నాడు. "వధింపబడిన గొఱ్ఱెపిల్ల, ...ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడు..." (ప్రకటన 5:12).

ఈ పద్ధతిని కీర్తనలు గ్రంథములో కూడా మనము చూస్తాము. యెహోవాను సన్నుతించమని 134వ కీర్తన ఆజ్ఞాపిస్తుంది. అది ఎలాంటి కారణమును ఇవ్వదు; ఆయన దేవుడు కాబట్టి మనము ఆయనను స్తుతిస్తాము. దీని తరువాత 135-136 కీర్తనలు, ఇశ్రాయేలు చరిత్ర దేవుడు చేసిన కార్యమును బట్టి ఆయనను స్తుతిస్తాయి. దేవుని స్వభావము, మరియు ఆయన ఆశ్చర్య కార్యములు కూడా స్తుతుంప యోగ్యమైయున్నవి. దేవుడు ఏమైయున్నాడో అందును బట్టి **మరియు** ఆయన ఏమి చేసియున్నాడో అందును బట్టి మనము దేవుని స్తుతించాలి.

## మనము రాజును ఆరాధిస్తాము (ప్రకటన 11:15-18)

ప్రకటన 11 పరలోక ఆరాధనకు మరొక అభిప్రాయమును ఇస్తుంది. ఈ సన్నివేశములో, తనకు చెందవలసిన సింహాసనమును అధిరోహించిన రాజును పెద్దలు ఆరాధించుచున్నారు. భూలోక రాజ్యములు ఆయన మీద తిరుగుబాటు చేసినప్పటికీ, అవి తుదకు ఆయన అధికారమునకు ఒప్పుకోవలసిందే. "ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము నాయెను; ఆయన యుగయుగములవరకు ఏలుననెను" (ప్రకటన 11:15).

ఈ కీర్తనలో, రాజు లోకమునకు తీర్చిన నీతిగల తీర్పునుబట్టి స్తుతింపబడినాడు. దేవుడు గొప్ప శక్తితో పాలిస్తాడు అని ఈ కీర్తన మనకు జ్ఞాపకము చేస్తుంది. దేశములు కోపగించుకొనినప్పటికీ, దేవుడు వాటికి న్యాయముగా తీర్పుతీర్చాడు.

ఆరాధన అనగా సత్యముతో ఆరాధన. నిజమైన ఆరాధన దేవుని యొక్క అద్భుతమైన తీర్పులను తగ్గిస్తుంది. మరొకసారి, ప్రకటన గ్రంథములోని ఆరాధన కీర్తనలులోని ఆరాధనను పోలినదిగా ఉన్నది. 96వ కీర్తన ప్రభువనకు నూతన గీతము అయ్యున్నది. ఈ గీతములో, సకల జనుల మధ్య దేవుడు స్తుతింపబడియున్నాడు. ఆయన దేవతలందరి కంటే ఎక్కువగా భయమునొందదగినవాడు. ఆయన ప్రజలకు నీతిగా తీర్పుతీర్చుతాడు కాబట్టి ఆయనను స్తుతించాలి. మనము దేవునికి భయపడాలని నిజమైన ఆరాధనకు తెలుసు; ఆయనను రాజుగా మనము ఆరాధిస్తాము.

## జయించు పెండ్లికుమారుని మనము ఆరాధించుచున్నాము (ప్రకటన 19:1-9).

బైబిల్ సర్వే తరగతిలో, ఒక బోధకుడు ఇలా ప్రశ్నించాడు, "మీలో ఎంతమందికి ప్రకటన గ్రంథం ఇష్టం?" చాలా తక్కువమంది విద్యార్థులు తమ చేతులు పైకెత్తారు. "మీకు ప్రకటన గ్రంథము ఎందుకు ఇష్టములేదు?" అని అడిగినప్పుడు, ఒక విద్యార్థి, "అది చాలా భయమును కలిగిస్తుంది!" అని జవాబిచ్చాడు.

ఈ విద్యార్థులు ప్రకటన గ్రంథమును భయంకరముగా భావించుటకు కారణం వారు గ్రంథములోని ఉత్తమమైన భాగములను నిర్లక్ష్యం చేస్తారు. దేవుని మీద తిరుగుబాటు చేయువారి మీదికి వచ్చు తీర్పుల మీద వారు దృష్టిపెడతారు. ఇది ప్రకటనగ్రంథములో ఒక ప్రాముఖ్యమైన సందేశముగా ఉన్నది. అయితే క్రైస్తవుల విషయములో, ప్రకటన గ్రంథము యొక్క ముఖ్య సందేశము మన దేవుని యొక్క అంతిమ విజయమును గూర్చినదైయున్నది!

ప్రకటన గ్రంథము 19వ అధ్యాయము ఈ సందేశమును ఉదాహరిస్తుంది. ఈ అధ్యాయము గంధకములతో మండుచుండు అగ్నిగుండమును (ప్రకటన 19:20), రాజుల శవములను తిను పక్షులను, నాయకుల మాంసమును, యోధుల మాంసమును... వర్ణిస్తుంది (ప్రకటన 19:18) రాజుకు విరోధముగా తిరుగుబాటు చేయువారికి ఇది సంభవిస్తుంది. గౌరవముగా సమర్పణకలిగి రాజును ఆరాధించువారికి, ప్రకటన గ్రంథము 19వ అధ్యాయము ఆనందించు కీర్తన. దాని భ్రష్టత్వముతో భూమిని పాడు చేసిన మహా వేశ్య (ప్రకటన 19:2) నాశనము చేయబడుతుంది. పెండ్లికుమారుడు తన విరోధులను జయించి, తన పరిశుద్ధమైన వధువును గొర్రెపిల్ల పెండ్లివిందుకు తీసుకొని వెళ్తాడు (ప్రకటన 19:9)

ఈ గొప్ప విజయమునకు స్పందనగా, యోహాను ఇలా విన్నాడు, "అప్పుడు గొప్ప జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక స్వరము—సర్వాధికారియు ప్రభువు నగు మన దేవుడు ఏలు చున్నాడు; ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని" (ప్రకటన 19:6-7).

ఆరాధనలో, మనము జయించు పెండ్లికుమారుని స్తుతిస్తాము. మన ఆరాధన తన వధువు కొరకు యేసు సిద్ధపరచుచున్న భవిష్యత్తును ఎదురుచూస్తుంది. ఆరాధన ప్రాముఖ్యమైయుండుటకు ఒక కారణం ఏమిటంటే, కఠినమైన లోకములో జయవంతమైన క్రైస్తవ జీవితమును జీవించుటకు ఆరాధన మనలను బలపరుస్తుంది.

ఆరాధనలో, మనము ఈ విషయమును జ్ఞాపకము చేసుకుంటాము, "మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమ రూపము గలదానిగా మార్చును" (ఫిలిప్పీయులకు 3:20-21).

ప్రకటన గ్రంథములోని ఈ నాలుగు కీర్తనలు మనము ఆరాధించు దేవుని గూర్చి ఒక అవగాహనను ఇస్తాయి. ఆరాధనలో, మనము మన మీద దృష్టిపెట్టుకొనముగాని, దేవుని మీద దృష్టిపెడతాము. ఆరాధనలో, మనము సృష్టికర్త ఎదుట సాష్టాంగపడతాము; ఆరాధనలో, మనము విమోచకుని స్తుతిస్తాము; ఆరాధనలో, మనము రాజైన క్రీస్తును కొనియాడతాము; ఆరాధనలో, జయించు పెండ్లికుమారుని సన్నిధిలో నిత్యత్వమును ఆశిస్తాము.

ఈయన మనము ఆరాధించు దేవుడు. ఇది మరొక ప్రశ్నను లేవనెత్తుతుంది, "ఎవరు ఆరాధించగలరు? ఆయన సన్నిధికి వచ్చువారి నుండి దేవుడు ఏమి ఆశిస్తాడు?"

## ఆరాధకుల నుండి దేవుడు ఏమి కోరతాడు?

సమరయ స్త్రీతో తాను చేసిన సంభాషణలో,[14] యేసు ఒక అమోఘమైన వ్యాఖ్యను చేశాడు. నిజమైన ఆరాధకులు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధిస్తారు అని ఆమెతో చెప్పిన తరువాత, తండ్రి తనను ఆరాధించుటకు అట్టివారిని వెదకుచున్నాడని యేసు చెప్పాడు (యోహాను 4:23). దేవుడు ఒక రకమైన ఆరాధకుని కొరకు, ఆత్మతోను సత్యముతోను ఆరాధించువారి కొరకు వెదకుచున్నాడు. దేవుడు ఆరాధకుల కొరకు వెదకుచున్నాడు.

ఆయనను ఆరాధించువారిలో దేవుడు ఎలాంటి గుణములను వెదకుచున్నాడు? ఎవరైనా ఒక ఆరాధన కూడికలో పాలుపంచుకొనవచ్చు; ఎవరైనా స్తుతి పాటలు పాడవచ్చు; ఎవరైనా ప్రార్థనలు చేయవచ్చు. అయితే, నిజమైన ఆరాధకుని యొక్క గుణముల కొరకు దేవుడు విశేషమైన మార్గదర్శకములను ఇచ్చియున్నాడు. దీనిని 15వ కీర్తనలో మనము చూడవచ్చు.

» 15వ కీర్తనను చదవండి. ఒక ఆరాధకుని జీవితమును గూర్చి అది మనకు ఏమి చెబుతుంది?

15వ కీర్తన ఒక సాహిత్య కీర్తన. అది దేవాలయ ప్రవేశ ద్వారము యొద్ద ఒక యాజకుడు మరియు ఆరాధకుని మధ్య జరుగు సంభాషణను వర్ణిస్తుంది. ఆరాధకుడు దేవుని పరిశుద్ధమైన దేవాలయములోనికి ప్రవేశమును కోరతాడు. ఆరాధకుడు అడిగిన ప్రశ్నయైన "ఎవరు ప్రవేశించగలరు"కు స్పందనగా, ప్రవేశించుటకు కొన్ని అర్హతలను యాజకుడు తెలియజేయుచున్నాడు. కీర్తనలు 24:3-6 మరియు మీకా 6:6-8లో కూడా ఇదే పద్ధతి ఉపయోగించబడింది. 15వ కీర్తన మూడు భాగములుగా విభాగించబడుతుంది:

1. ప్రశ్న: ఎవరు ఆరాధించగలరు?
2. జవాబు: ఆరాధకుని యొక్క వర్ణన
3. ముగింపు ఆలోచన: ఆరాధకునికి ఒక వాగ్దానం

---

14 దీనిలో చాలా భాగము ఈ పుస్తకము నుండి సేకరించబడినది, "The Worshipper's Approach to God" by Ronald E. Manahan, found in Chapter 2 of *Authentic Worship*, edited by Herbert Bateman. (Grand Rapids: Kregel Books, 2002).

## ప్రశ్న: ఎవరు ఆరాధించగలరు? (కీర్తనలు 15:1)

దేవాలయ ప్రవేశ ద్వారము యొద్ద, ఒక ఆరాధకుడు ఇలా ప్రశ్నించాడు, "యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు?" ఈ ప్రశ్నలు ఆరాధకుని యొక్క మూడు గుణములను సూచిస్తాయి.

### నిజమైన ఆరాధకునికి దైవిక భయమేమిటో తెలుసు.

దేవుని సన్నిధిలోనికి ప్రవేశము ఎన్నడును ఒక సాధారణ విషయము కాదని కీర్తన చూపుతుంది. నిజమైన ఆరాధకుడు దేవుడు పరిశుద్ధుడని మరియు మనము ఆయనకు దూరమైయ్యామని అర్థము చేసుకుంటాడు.

లేఖనమంతటిలో, దేవుని సన్నిధితో భయము ముడిపడియున్నది. సీనాయి పర్వతము యొద్ద, దేవుడు మోషేతో మాట్లాడిన పర్వతమునకు దూరముగా ఉండమని ప్రజలను హెచ్చరించుట జరిగింది (నిర్గమ. 19:7-25). రూపాంతర కొండ మీద, శిష్యులు చాలా భయపడ్డారు (మత్తయి 17:6).

ఒక విశ్వాసికి, దైవిక భయము అనునది ఒక వ్యక్తిని దేవుని సన్నిధి నుండి దూరము చేయు ఒక భీతి కాదు. బదులుగా, దేవుని ఆరాధకుడు వినయముతో ఆశ్రయించునట్లు చేయు ఒక గౌరవము అయ్యున్నది.

### నిజమైన ఆరాధకుడు వినయముతో ఆరాధిస్తాడు.

ఆరాధికుడు ఇలా ప్రశ్నించాడు, "నీ గుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు?" అతిథులు లేక పరదేశులు పరాయ దేశపు నివాసులైయున్నారు. వారు అతిథులు, మరియు వారికి పౌరులకు ఉండు హక్కులు ఉండవు.

దేవుని సన్నిధిలో మనము అతిథులమని ఆరాధకుడు గుర్తించాలని 15వ కీర్తన కోరుతుంది. దేవుడు పరిశుద్ధుడు మరియు ఆయన గృహము పరిశుద్ధమైనది గనుక, మనము అక్కడ ఉండుటకు యోగ్యులము కాము. జీవితములో మన స్థితి ఎలా ఉన్నప్పటికీ, వినయ వైఖరితో మనము దేవుని సన్నిధిలో ప్రవేశించవలసియున్నది. మనము ఆయన అతిథులము.

### ఒక నిజమైన ఆరాధికుడు దేవుని కృపను వేడుక చేసుకుంటాడు.

మనము దేవుని పరిశుద్ధతను గుర్తిస్తాము కాబట్టి, ఆయన మనలను తన గృహములోనికి ఆహ్వానించినప్పుడు మనము దేవుని కృపను వేడుకచేసుకుంటాము. "నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగిన వాడెవడు?" అని అడిగిన ఆరాధకుడు, తాను దేవుని గుడారములోనికి ఆహ్వానించబడతాడు అను నిశ్చయతతో ఈ ప్రశ్నను అడిగాడు. దేవుడు ఇశ్రాయేలుతో సంబంధమును స్థిరపరచాడు; యూదుల ఆరాధన ఈ కృపగల సంబంధమును వేడుకచేసుకుంటుంది.

103వ కీర్తన ఆరాధించుటకు ఆహ్వానమైయున్నది, "నా ప్రాణమా, యెహోవాను సన్నుతుంచుము." 103 కీర్తనలో, దేవుని సన్నిధికి ప్రవేశించుటకు మనకు అనుమతించు కృపను గూర్చిన అందమైన జ్ఞాపకమును కలిగియున్నది.[15]

---

15 ఈ వ్యాఖ్య ఈ పుస్తకము నుండి తీసుకొనబడింది, Richard Averbeck, "Worshipping God in Spirit."

“తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును. మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొను చున్నాడు” (కీర్తనలు 103:13-14). మనలను మట్టిలో నుండి చేసిన దేవుడు మనలను కృపతో ఆరాధించుటకు పిలుచుచున్నాడు! మనము ఆరాధనలోనికి ప్రవేశించినప్పుడు, మనము దేవుని కృపను జ్ఞాపకము చేసుకుంటాము. కృప సర్వలోక సృష్టికర్త యొక్క సన్నిధిలో ప్రవేశించుటకు మన్నుకు అనుమతినిస్తుంది.

నిజమైన ఆరాధనలో దేవుని భయము, వినయము, మరియు కృప ఉంటాయి. ఆరాధనలోని ఈ అంశములన్నీ దేవాలయ ఆరాధనలో కనిపించేవి. యూదా ఆరాధకులు దేవాలయమును గౌరవించేవారు, ఎందుకంటే అది పరిశుద్ధమైన దేవుని ఇల్లు అయ్యుండెను.[16] దేవుని ఎదుట సరియైన వినయమును చూపుటకు వారు జాగ్రత్తగా ఆరాధన కొరకు సిద్ధపడ్డారు. వారు ఆరాధనలో వేడుక కూడా చేసుకునేవారు. యూదుల ఆరాధన పాటలు, వాయిద్యములు, ఘనమైన సుగంధములు, మరియు తన ప్రజల యెడల దేవుని కృపను వేడుకగా జరుపుకొను వాతావరణముతో నిండియుండేది.

నేడు, దేవుని భయముతో మనము దేవుని గృహములోనికి ప్రవేశించాలి. దేవుని ఎదుట మన అయోగ్యతను మనము గుర్తించాలి. అయితే మన ఆరాధన మనలను ఆయన సన్నిధిలోనికి ఆహ్వానించు దేవుని కృపను కూడా వేడుకగా జరుపుకోవాలి. ప్రాచీన సంస్కార సాహిత్యము ఇలా చెబుతుంది, “మనము యోగ్యులము కాబట్టి వచ్చియుండలేదుగాని, ఆయన ఆహ్వానించాడు కాబట్టి వచ్చియున్నాము.” ఇది దేవుని కృపను వేడుకగా జరుపుకొను ఆరాధన.

## జవాబు: ఆరాధకుని యొక్క వర్ణన (కీర్తనలు 15:2-5)

“యెహోవా గుడారములో అతిథిగా ఉండదగినవాడెవడు?” అను ప్రశ్నకు జవాబుగా, యాజకుడు ఆరాధకుని యొక్క వర్ణనను ఇచ్చాడు. ఆరాధకుడు దేవుని ఎదుట నిందారహితముగా నడిచాడు. అతడు ఇతరులతో జాగ్రత్తగా వ్యవహరించాడు. దేవుని తిరస్కరించినవారిని అతడు తిరస్కరిస్తాడు, అయితే దేవునికి భయపడువారిని అతడు గౌరవిస్తాడు. అతడు తన స్వభావమును దేవుని స్వభావమునకు అనుగుణంగా మలచుకుంటాడు. దేవుని నిజముగా ఆరాధించు వ్యక్తి మరి ఎక్కువగా దేవుని వలె అవుతాడు.

దీనికి జవాబు ఆరాధన జీవితమంతటి మీద ప్రభావితము చూపుతుంది అని మనకు జ్ఞాపకము చేస్తుంది. దేవుని సన్నిధిలోనికి ప్రవేశించుటకు విధేయత అవసరము. “నేను దేవుని బిడ్డనేగాని, దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణంగా నేను జీవించను” అని చెప్పు వ్యక్తిని గూర్చి దావీదు ఊహించలేడు. “యేసు నా రక్షకుడేగాని, ఆయన నా జీవితమునకు ప్రభువు కాదు” అని చెప్పుటకు లేఖనము ఒక వ్యక్తికి అనుమతినివ్వదు. దేవుని సన్నిధిలోనికి ప్రవేశించుటకు దేవుని అధికారమునకు లోబడుట అవసరము.

### నిజమైన ఆరాధకుడు దైవికమైన జీవితమును జీవిస్తాడు.

కీర్తనలు 15:2 ఒక ఆరాధకుని యొక్క సాధారణ వర్ణనను ఇస్తుంది. దేవుని సన్నిధిలోనికి ప్రవేశించువారు నిందారహితముగా నడవాలి; ఇది సమస్త విషయములలో నిజాయితీగల జీవితమును సూచిస్తుంది. వారు

---

16 యేసు కాలము నాటికి, ఈ గౌరవము తగ్గిపోయింది మరియు దేవాలయములోనికి ప్రవేశ ద్వారము ఒక బజారుగా మారిపోయింది. దేవాలయమును కలుషితము చేసి, “దొంగల గుహగా” మార్చిన (మత్తయి 21:12-13) రోకలు మార్చువారిని యేసు త్రోలివేశాడు.

స్థిరముగా సరియైన పనిని చేయాలి.. వారు హృదయములో నుండి సత్యము పలకాలి. ఈ మాటలు ఆరాధకుని యొక్క కొనసాగు జీవితమును వర్ణిస్తాయి. జీవితమంతా ఆరాధన ద్వారా ప్రభావితము చేయబడుతుంది.

### నిజమైన ఆరాధకుడు సమాజముతో సరియైన సంబంధము కలిగి జీవిస్తాడు.

"నేను దేవుని బిడ్డనే, కాని దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపను" అని చెప్పు వ్యక్తిని గూర్చి దావీదు ఊహించుకొనలేని విధముగానే, "నేను దేవుని ఎదుట నీతిమంతుడను, కాని నా పొరుగువారితో నీతిగా వ్యవహరించను" అని చెప్పు వ్యక్తిని గూర్చి కూడా అతడు ఊహించుకొనలేడు.

దేవుని సన్నిధిలోనికి ప్రవేశించు వ్యక్తి తన సమాజముతో సరియైన సంబంధము కలిగించు జీవించు వ్యక్తిగా ఉండాలి. అతడు:

- తన నోటితో కొండెములాడకూడదు.
- తన పొరుగువానికి కీడు చేయకూడదు.
- తన స్నేహితుని మీద ప్రతీకారము తీర్చకూడదు; అతడు నిుద్దులు చెప్పకూడదు.
- దేవుని వ్యతిరేకించువారిని వ్యతిరేకించాలి.
- దేవునికి భయపడువారిని సన్మానించాలి.
- ఇచ్చిన మాట మీద నిలబడాలి.
- అన్యాయపు అప్పులు ఇచ్చి పేదలను దోచుకొనకూడదు.
- లంచములను తీసుకొనుట ద్వారా నిర్దోషులకు తప్పు చేయకూడదు.

దేవుని గుడారములో అతిథిగా ఉండదగు వ్యక్తి అంతరంగములోను మరియు బాహ్యముగాను నీతిగల వ్యక్తి. నిజమైన ఆరాధకుడు యథార్థత గల వ్యక్తి. నిజమైన ఆరాధకుడు ఆరాధన ఆచారములు అనుదిన జీవిత విధేయత కార్యముల స్థానమును తీసుకొనుటకు అనుమతినివ్వడు.

## ముగింపు వ్యాఖ్య: ఆరాధకునికి వాగ్దానం (కీర్తనలు 15:5c)

15వ కీర్తన ఆరాధకునికి ఒక వాగ్దానముతో ముగుస్తుంది, "ఈ ప్రకారము చేయువాడు ఏనాడును కదల్చబడడు" (కీర్తనలు 15:5). దేవుని ఆజ్ఞల యెడల విధేయత కలిగి జీవించు వ్యక్తికి దేవుని కాపుదల ఉంటుంది. 15వ కీర్తన దైవిక జీవితమును గూర్చిన వర్ణన అమరియు దైవికమైన వ్యక్తికి కలుగు దేవుని ఆశీర్వాదమును గూర్చిన వాగ్దానములో మొదటి కీర్తనను పోలియున్నది.

ఆయనను ఆరాధించువారు ఏ విధముగా ఉండాలని దేవుడు కోరుచున్నాడో 15వ కీర్తన చూపుతుంది. 15వ కీర్తనను ఒక ఆజ్ఞ ("దేవుడు కోరునది ఇదే") మరియు ఒక వాగ్దానముగా ("ఆయనను అడుగువారికి దేవుడు చేయునది ఇదే") చదవాలి. యెషయా 6వ అధ్యాయము వెలుగులో, విధేయత కొరకు ఒక ఆరాధకుని బలపరచువాడు దేవుడే అని మనము అర్థము చేసుకుంటాము; అశుద్ధమైన పెదవులను శుద్ధిచేయువాడు దేవుడే; 15వ కీర్తనలోని విషయములను సాధ్యపరచువాడు దేవుడే. నిజమైన ఆరాధన దేవుని కృప మీద ఆధారపడి ఉంటుంది. మన బలహీనమైన ప్రయత్నముల ద్వారా దానిని సాధించలేముగాని, ఆయనను ఆరాధించుటకు వెదకు ప్రజల జీవితములో దేవుని కృప ద్వారా ఇది సాధ్యమవుతుంది: ఆరాధనలో దేవుని కృపను ఎన్నడును మరచిపోవద్దు; తండ్రి ఆరాధకులను వెదకుచున్నాడు *మరియు* తండ్రి ఆరాధనను సాధ్యపరుస్తాడు.

### చెకప్

“నాకు నిజమైన ఆరాధకునికి ఉండవలసిన హృదయము మరియు చేతులు ఉన్నాయా?” అని మిమ్మును మీరు ప్రశ్నించుకోండి. ఒక పరీక్షగా 15వ కీర్తనను చదవండి. ప్రతి మాట తరువాత, “ఇది నన్ను వర్ణించుచున్నదా? నేను ఆరాధన కొరకు సిద్ధముగా ఉన్నానా?” అని ప్రశ్నించండి.

ఒక వ్యక్తిగత ప్రార్థనగా 15వ కీర్తనను మరలా చదవండి. “ప్రభువా, నిందారహితముగా నడుచుటకు మరియు సరియైన పనిని చేయుటకు నన్ను బలపరచుము.... సుద్దులు మరియు కొండెములను తప్పించుకొనుటకు నాకు కృప అనుగ్రహించుము...” దేవుని వాగ్దానమును వినుచు ముగించండి, “ఈ ప్రకారం చేయువాడు ఎన్నడును కదల్చబడడు.”

## ఆరాధన అపాయములు: వేషధారణ

ఆరాధనలో తమను తాము విశేషాజ్ఞులుగా పరిగణించుకున్నవారితో యేసు మాట్లాడాడు. ఆరాధనలోని ప్రతి వివరమును, అనగా బైబిలు ఆజ్ఞలను మరియు యూదా ఆచారములను రెంటిని పరిసయ్యులు మరియు శాస్త్రులు జాగ్రత్తగా అనుసరించేవారు. వారి ఆచారములలో ప్రతి వివరమును అనుసరించుటకు విఫలమగు ప్రతివారిని వారు త్వరపడి ఖండించేవారు. అయితే, వారు వేషదారులు గనుక యేసు వారి ఆరాధనను ఖండించాడు.

యేసు అనుచరులు చేతులు కడుగుకొను ఆచారములను పాటించలేదు అని పరిసయ్యులు ఫిర్యాదుచేశారు. యేసు ఇలా స్పందించాడు, “వేషధారులారా – ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు అని యెషయా మిమ్మునుగూర్చి ప్రవచించిన మాట సరియే.” (మత్తయి 15:7-9) యెషయా దినములలోని అబద్ధ ఆరాధకుల వలె పరిసయ్యులు రెండు విషయములలో విఫలమైయ్యారు కాబట్టి యేసు వారిని వేషధారులు అని పిలచాడు:

1. వారి ఆరాధన పైపై ఆరాధన, హృదయములో నుండి పుట్టినది కాదు (మత్తయి 15:8).
2. వారి ఆరాధన మానవ పరంపర మీద ఆధారపడియున్నదిగాని, దేవుని ఆజ్ఞల మీద కాదు (మత్తయి 15:9).

వేషధారణ ఆరాధన అను అపాయమును నివారించునట్లు మనము జాగ్రత్తపడాలి. మన ఆరాధన హృదయములో నుండి పుట్టాలి, మరియు మన ఆరాధనను దేవుడు నిర్దేశించాలిగాని, దేవుని వాక్యమునకు సమాన స్థానము ఉన్నట్లుగా హెచ్చించబడిన ఆచారములు కాదు.

## ముగింపు: ఆరాధకుల యొక్క సాక్ష్యములు

క్రైస్తవ జీవితములో కృప యొక్క భూమికను గుర్తుచేసుకోకుండా మనము 15వ కీర్తనను చదివిన యెడల, మనము ఆరాధించు హక్కును పొందుకోవాలి అనే అబద్ధ ఆలోచన పుట్టవచ్చు. అయితే, ఆయన గుడారములోనికి ఆహ్వానమును పొందుకొనుటకు మనము చేయునదిగాని, దేవుడు మన కొరకు చేయునది 15వ కీర్తన చూపుతుంది.

ఆరాధించుటకు ఎవరు ఆహ్వానించబడతారు? ఆరాధకుల యొక్క కొన్ని ఆశ్చర్యమును కలిగించు సాక్ష్యములను వినండి. ఆరాధన అనునది యోగ్యునిగా ఉండుటను గూర్చినది కాదు అని అవి చూపుతాయి; ఆరాధన దేవుని సన్నిధిలోనికి వినయముతో వచ్చి, ఆయన కృప ద్వారా మార్పుచెందుటను గూర్చినది.

ఒక పరిసయ్యుడు ఇలా అంటాడు:

"నేను యేసు బోధ ద్వారా ఎందుకు బాధపడ్డానో మీరు అర్థము చేసుకోగలరు అనుకొనుచున్నాను. నేను మంచి వ్యక్తిని. నేను ఆజ్ఞలను ఉల్లంఘించను. నేను ఉపవాసముంటాను మరియు దశమభాగములను ఇస్తాను. ఎవరికైనా దేవుని కటాక్షము అవసరమైయున్నదంటే, అది నాకే! నేను మంచి వ్యక్తిని అని చూపుటకు నేను దేవుని గృహమునకు వస్తాను. దేవుడు నా ఆరాధనను ఎలా తిరస్కరించగలడు?

ఒక సుంకపుగుత్తదారుడు ఇలా అంటాడు:

"నిజాయితీగా, నేను కూడా పరిసయ్యుని వలెనే ఆశ్చర్యపడుతున్నాను! నేను దేవాలయములోనికి వెళ్ళగలనో లేదో నాకు తెలియదు. నేను మంచివారికి వీలైనంత దూరముగా ఉన్నాను. నన్ను ఎవరు గమనించరు అని నిరీక్షించాను. నేను కనికరమునకు యోగ్యుని కానప్పటికీ దేవుని కనికరమును వెతికాను. నాకు ఆశ్చర్యము కలిగించు విధముగా, నేను నీతిమంతునిగా ఎంచబడ్డాను. నా జీవితము ఆరాధనలో మార్చబడింది."

ధనవంతుడు ఇలా మాట్లాడుతున్నాడు:

"నేను దేవాలయములో ఎంతో ధనము ఇచ్చాను. నా కానుక చూసి యేసు ఆశ్చర్యపడియుండవచ్చు. అది నా ఆరాధన. నేను కానుక పెట్టెలో అర్పణను వేయునప్పుడు, "డబ్బున్నవాడు" వచ్చాడు అని అందరు అనేవారు. నేను ఎంత ఇచ్చుచున్నానో దేవుడు చూచుచున్నాడు అని భావించుచున్నాను!"

బీదరాలైన విధవరాలు ఇలా మాట్లాడుతుంది:

"నీ కానుకను పెట్టెలో వేయుటకు నాకు సిగ్గు వేసింది. నా యొద్ద రెండు చిన్న నాణెములు మాత్రమే ఉండినవి. మిగిలినవారంతా చాలా ధనమును ఇచ్చుచున్నారు; నా యొద్ద ఏమియు లేదు. అయితే ఆరాధన అంటే దేవునికి మీ ఉత్తమమైన దానిని ఇచ్చుటయే. అది ఎక్కువ ఏమియు కాదు; కాని నా యొద్ద ఉన్నదంతా నేను ఇచ్చివేశాను. నా చిన్న కానుకను ఎవ్వరూ గమనించరు అనుకున్నాను, కాని ఒకరు దానిని గమనించారు. నేను ఇచ్చినదానిని యేసు చూశాడు! మరియు నేను మిగిలినవారందరి కంటే ఎక్కువ ఇచ్చాను అని ఆయన అన్నాడు. ఆ వ్యాఖ్య ద్వారా యేసు అభిప్రాయము ఏమిటో నాకు తెలియదు, కాని నేను నా దగ్గర ఉన్నదంతా ఇచ్చాను కాబట్టి సంతోషముగా ఉన్నాను!"

## సమూహ సంభాషణ

» ఈ పాఠం యొక్క ఆచరణాత్మక అనువర్తన కొరకు, ఈ క్రింది విషయములను చర్చించండి:

*జాన్ అనేక సంవత్సరముల పాటు క్రైస్తవునిగా ఉన్నాడు. సంఘములో పాలుపంచుకొనుట, బైబిలు అధ్యయనము, మరియు ప్రార్థన ప్రాముఖ్యమైనవి అని అతనికి తెలుసు, కాని ఈ కార్యములలో దేవుని సన్నిధి అనుభవించుట అతనికి కష్టము. అవి కేవలం ఒక రూపము వలె మాత్రమే అతనికి కనిపిస్తాయి. అతని ఆరాధనలో దేవుని చూచుటలో జాన్ కు మీరు ఎలా సహాయము చేయగలరు?*

## పాఠం 2 సమీక్ష

1. దేవుని గూర్చి మనకున్న అవగాహన ఆరాధన చేయుటకు ప్రాముఖ్యమైయున్నది, ఎందుకంటే దేవుని గూర్చిన ఒక సరికాని అభిప్రాయము సరికాని ఆరాధనలోనికి నడిపిస్తుంది.

2. ఆరాధన అనునది దేవుని మీద దృష్టిపెట్టాలిగాని, మన ఆరాధన అనుభవము యొక్క నాణ్యత మీద కాదు.

3. ప్రకటన గ్రంథము పరలోక ఆరాధనకు ఒక చిత్రమును అందిస్తుంది:

    - పరలోక ఆరాధన సర్వాధికారి, పరిశుద్ధుడు, మరియు నిత్యుడైన సృష్టికర్త యొక్క ఆరాధన అయ్యున్నది.
    - పరలోక ఆరాధన విమోచకుని యొక్క ఆరాధన.
    - పరలోక ఆరాధన రాజు యొక్క ఆరాధన.
    - పరలోక ఆరాధన జయించు పెండ్లికుమారుని యొక్క ఆరాధన.

4. 15వ కీర్తన ఆరాధకుల కొరకు దేవుడు నియమించిన అర్హతలను సంగ్రహించు ఆరాధన కీర్తన అయ్యున్నది. నిజమైన ఆరాధకులు:

    - దేవుని భయము తెలిసినవారు.
    - వినయముతో ఆరాధిస్తారు.
    - దేవుని కృపను వేడుకచేసుకుంటారు.
    - దైవికమైన జీవితములను జీవిస్తారు.
    - సమాజముతో సరియైన సంబంధము కలిగి జీవిస్తారు.
    - భద్రత మరియు ఆశీర్వాదమును గూర్చి దేవుడు చేసిన వాగ్దానమును స్వీకరిస్తారు.

## పాఠం 2 అభ్యాసములు

1. 120-134 కీర్తనలు యెరూషలేముకు ప్రయాణము చేయుచున్న యాత్రికుల పాటల సంపుటి అయ్యున్నవి. ఈ కీర్తనలు పలు పరిస్థితులలో ఆరాధనను గూర్చి బోధించుచున్నవి. క్రింది టేబుల్ లోని ప్రశ్నలకు జవాబులిస్తూ ఈ కీర్తనలను చదవండి.

| కీర్తన | జవాబు ఇవ్వవలసిన ప్రశ్నలు |
|---|---|
| 120 | మెషెకు మరియు కేదారు ఎక్కడ ఉన్నవి? మెషెకు లేక కేదారులో నివసించు యాత్రికునికి యెరూషలేములో ఆరాధించుట ఎందుకు ప్రాముఖ్యమైయున్నది? |
| 122 | ఆరాధన యెడల మనము కలిగియుండవలసిన వైఖరిని గూర్చి ఈ కీర్తన ఏమి బోధిస్తుంది? |
| 123 | దేవునితో ఆరాధనుని యొక్క సంబంధమును గూర్చి 2వ వచనము ఏమి బోధిస్తుంది? |
| 124 | ఈ కీర్తన నుండి కఠిన పరిస్థితిలో స్తుతిని గూర్చి మీరు ఏమి నేర్చుకుంటారు? |
| 126 | జనముల మధ్య పరిచర్యకు ఆరాధన ఏ విధముగా సంబంధము కలిగియున్నది? 2వ వచనమును గమనించండి. |
| 130 | ఆరాధనలో ఒప్పుకోలు యొక్క భూమికను గూర్చి ఈ కీర్తన ఏమి బోధిస్తుంది? |
| 131 | కీర్తనకారుడు ఆరాధన కొరకు తనను తాను ఎలా సిద్ధపరచుకుంటాడు? ఈ మాదిరిని అనుసరించుటకు మీరు తీసుకొనదగిన కొన్ని ఆచరణాత్మక అడుగులు ఏవి? |
| 133 | కీర్తనలు 133, యోహాను 17:20-23, మరియు ఎఫెసీ 4:1-16 అన్నీ ఐక్యతను గూర్చి మాట్లాడతాయి మరియు ఏదో ఒక విధముగా అన్నీ సంఘ జీవితమును గూర్చి మాట్లడతాయి. ఐక్యత ఆరాధన మరియు సంఘ జీవితముతో ఎలాంటి సంబంధము కలిగియున్నది? |
| 134 | ఈ ఆరాధన కీర్తనల సిరీస్ కు 134 కీర్తన తగిన ముగింపుగా ఎలా ఉన్నది? |

2. తరువాత పాఠం యొక్క ఆరంభములో, ఈ పాఠం ఆధారముగా మీరు ఒక పరీక్ష వ్రాయవలసియుంటుంది. సిద్ధపడుటకు పరీక్ష ప్రశ్నలను జాగ్రత్తగా అధ్యయనం చేయండి.

## పాఠం 2 పరీక్ష

1. ప్రకటన 4వ అధ్యాయములో ఉన్న సృష్టికర్తయైన దేవుని గూర్చిన కీర్తనలో మనము నేర్చుకొను మూడు విషయములను తెలుపండి.

2. ప్రకటన 5వ అధ్యాయములో విమోచకుని ఆరాధించుటకు మూడు కారణములను తెలుపండి.

3. ప్రకటన గ్రంథము క్రైస్తవులకు ఇచ్చు ప్రధానమైన సందేశము ఏమిటి?

4. 15వ కీర్తన మూడు భాగములుగా విభాగించబడిన సాహిత్య కీర్తనయైయున్నది. మూడు భాగములను వ్రాయండి.

5. తాను దేవుని సన్నిధిలో అతిథిని అని అర్థము చేసుకొను ఆరాధకుని యొక్క వైఖరి ఎలా ఉంటుంది?

6. కీర్తనలు 15:2-5 ప్రకారం నిజమైన ఆరాధకుని యొక్క రెండు ప్రాముఖ్యమైన గుణములు ఏవి?

7. యేసు పరిసయ్యులను వేషధారులు అని ఎందుకు పిలచాడు?

8. మీరు కంటస్థం చేసిన ప్రకటన 5:9-14ను వ్రాయండి.

## పాఠం 3

# పాత నిబంధనలో ఆరాధన

### పాఠ్య ఉద్దేశ్యములు

1. ఆరాధనను సాధ్యపరచు దేవుని కృపను మెచ్చుకోండి.
2. విధేయతగల హృదయములో ఆరాధించుటకు రండి.
3. ఆరాధనలో ఆచారము యొక్క భూమికను గూర్చి తెలుసుకోండి.
4. ఆరాధనలో కేంద్ర భాగముగా స్తుతిని ఆచరించండి.
5. ఆరాధనలో దేవుని వాక్య ప్రకటన యొక్క ప్రాముఖ్యతను గుర్తించండి.
6. ఆరాధనలో అసమతుల్యత అను అపాయమును నివారించండి.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*మీకా 6:6-8ను కంఠస్థం చేయండి.*

## పరిచయం

వారి సంఘములోని సమస్యలను గూర్చి చర్చించుటకు ఒక సేవకుల సమూహము ప్రతి నెల కలుసుకుంటుంది. ఈ మధ్యనే వారు ఆరాధనను చర్చించారు. ఆరాధన అను అంశమును గూర్చి ఈ సేవకుల మధ్య కొన్ని ప్రాముఖ్యమైన భిన్నత్వములు తలెత్తాయి. వారి సిద్ధాంతిక నమ్మకములు ఒకటే అయినప్పటికీ, ఆరాధనా శైలుల విషయములో వారు చాలా భిన్నాభిప్రాయములను కలిగియున్నారు.

జేమ్స్ సాంప్రదాయిక పద్ధతిలో ఆరాధనను చేయు సంఘమునకు కాపరి. ఇనోక్ ఆరాధనలో అనేక సమకాలీన ఆలోచనలను ఉపయోగించు ఎదుగుచున్న సంఘమునకు కాపరి. గిడియోన్ తన సంఘము కొరకు అత్యంత అనువైన ఆరాధనా శైలిని కనుగొనుటకు ప్రయత్నించుచున్నాడు. ఈ సేవకులు ఆరాధనను గూర్చి అనేక

చర్చలను చేశారు, కాని ఆరాధన యొక్క మౌలిక నియమములను సమ్మతించు విషయములో వారు కొంత విసుగుకు గురైయ్యారు.

ఈ రోజు జేసన్ ఇలా అన్నాడు, "బహుశా మనము ఈ అంశమును తప్పుగా చూస్తున్నట్లున్నాము. 'మనము ఎలాంటి ఆరాధనను ఆస్వాదిస్తాము? మనము ఎలా అరాధించగోరుతున్నాము?' అని అడుగుతున్నాము. బహుశా మనము ఇలా అడగవలసియున్నది, 'మనము ఎలా ఆరాధన చేయాలని దేవుడు కోరుచున్నాడు? ఆయన ఎలాంటి ఆరాధనను ఆస్వాదిస్తాడు? దేవుడు ఆరాధనను రూపొందించవలసియుంటే, అది ఎలా ఉంటుంది?' బైబిలానుసారమైన ఆరాధన ఎలా ఉంటుందో మనము నేర్చుకోగలిగితే, అది నేడు మనకు ఆరాధనకు ఒక మాదిరిని ఇవ్వవచ్చు."

» దేవుడు ఆరాధనను రూపొందించవలసియుంటే, అది ఎలా ఉంటుంది? బైబిలు ఆరాధనను గూర్చి మీకు ఇప్పటికే తెలిసిన విషయముల సారాంశం తెలుపండి.

## పరిచయం: దేవుడు సరియైన ఆరాధనను కోరుచున్నాడు

రెండవ పాఠములో, నిజమైన ఆరాధన పరిశుద్ధ దేవుని యొక్క ఆరాధన అని ప్రకటన గ్రంథములో మనము చూశాము. తనను ఆరాధించువారు పరిశుద్ధులుగా ఉండాలని దేవుడు కోరుచున్నాడని 15వ కీర్తనలో మనము చూశాము. మూడవ పాఠములో, "ఒక ఆరాధకుడు పరిశుద్ధ దేవుని ఎలా ఆశ్రయించాలి?" అను ప్రశ్నను అడుగుతాము.

మనము ఎలా ఆరాధన చేస్తామో దేవుడు పట్టించుకోడు అని కొందరు ప్రజలు అంటారు; హృదయము సరిగా ఉండాలని మాత్రమే ఆయన కోరుచున్నాడు. ఆరాధనకు హృదయము మూలముగా ఉన్నదను మాట వాస్తవమే. అయితే, ఆయన ఆరాధించు విధానము మీద దేవుడు ఎంతో శ్రద్ధ వహించుచున్నాడని లేఖనములో చాలా ఆధారములున్నాయి.

ఆరాధించు విధానము ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే **మన ఆరాధన దేవునిని గూర్చి మనకున్న అవగాహన మీద ప్రభావము చూపుతుంది**. మునుపటి పాఠములో, దేవుని గూర్చి సరికాని అవగాహన సరికాని ఆరాధనలోనికి నడిపిస్తుంది అని మనము చూశాము. సరికాని ఆరాధన దేవుని గూర్చి మనకున్న అవగాహన మీద కూడా ప్రభావము చూపుతుంది. కనానీయులు తమ దేవతలను ఆరాధించిన విధముగా ఇశ్రాయేలీయులు యెహోవాను ఆరాధించినప్పుడు, దేవుని స్వభావము కనానీయుల దేవతల స్వభావమును పోలియున్నది అని వారు నమ్మారు. కనానీయుల దేవతల వలె దేవుడు తనను తాను సమర్థించుకొనువాడు మరియు నమ్మదగినవాడు కాడని వారు నమ్ముట ఆరంభించారు.[17]

ఆరాధనా రకము ప్రాముఖ్యమైనది ఎందుకంటే, **మనము ఎలా ఆరాధించుచున్నాము అనునది చాలాసార్లు మనము ఎందుకు ఆరాధించుచున్నాము అనుదానిని ప్రతిబింబిస్తుంది**. ప్రేమతో నిండియున్న హృదయము దేవుని ఘనపరచు ఆరాధనను చేస్తుంది; అయిష్టతతో చూపు విధేయతగల హృదయము దేవునికి నచ్చిన విధముగా గాక నాకు నచ్చిన విధముగా ఆరాధన చేయాలని కోరుతుంది.

17 మీకా 6:6-7లో, మత నాయకులు యెహోవాకు లంచం ఇచ్చి, పిల్లలను బలిగా అర్పించేవారు. మోలేకు ఆశించిన విధముగా యెహోవా కూడా పిల్లల బలులను ఆశిస్తున్నాడు అని వారు భావిస్తారు.

అనేక కళాశాలలు రీసెర్చ్ పేపర్ల కొరకు కొన్ని అర్హతలను కలిగియుంటాయి. కవర్ పేజి, ఫుట్నోట్స్, మరియు ఒక విధమైన మార్జిన్లను అవి కోరతాయి. ఈ వివరములు ఆ పేపర్ లో అత్యంత ప్రాముఖ్యమైన భాగము కాదు; దానిలో ఉన్న విషయములు అత్యంత ప్రాముఖ్యమైనవి. అయితే, వివరముల విషయములో జాగ్రత్తపడు విద్యార్థి విషయములలో కూడా జాగ్రత్తవహిస్తాడు అని అనేకమంది బోధకులు కనుగొన్నారు; వారు ఉత్తమమైన పయత్నము చేస్తారు. మరొక వైపున, ఈ వివరములను నిర్లక్ష్యము చేయు విద్యార్థి విషయములలో కూడా నిర్లక్ష్యము చూపుతాడు. పేపర్ యొక్క రూపము పేపర్లోని విషయములను ప్రతిబింబిస్తుంది. మనము ఆరాధించు విధానము చాలాసార్లు మన హృదయము యొక్క వైఖరిని ప్రతిబింబిస్తుంది. మనము ఆరాధించు విధానము చాలాసార్లు మన ఆరాధనకు కారణముతో ముడిపడియుంటుంది. ఇందువలన, మనము ఆరాధించు విధానమును దేవుడు పట్టించుకొనుచున్నాడు.

- కయీను యెహోవా కొరకు ఒక అర్పణను తెచ్చాడు. కయీను భూమిని సాగుచేయువాడు. అతడు భూమిలోని పంటను తెచ్చాడు, కాని దేవుడు కయీనునుగాని, అతని అర్పణనుగాని లక్ష్యము చేయలేదు. కయీను సరియైన రీతిలో ఆరాధన చేయుటలో విఫలమగుట అతని హృదయ వైఖరిని బయలుపరచింది. కయీను అర్పణ అతనికి సౌక్యరవంతముగా ఉండినదిగాని, దేవుడు ఆ ఆరాధనను అంగీకరించలేదు (ఆది. 4:1-5).

- యెహోవాను ఆరాధించుట కొరకు అహరోను బంగారు దూడను నిర్మిన్నాచ్చదూ. అతడు ఇలా అన్నాడు, "రేపు యెహోవాకు పండుగ జరుగును" (నిర్గమ. 32:1-5). ప్రజలకు నచ్చిన విధముగా దేవుని ఆరాధించవచ్చని అహరోను నిర్ధారించుకున్నట్లు కనిపిస్తుంది, కాని దేవుడు అతని ఆరాధనను అంగీకరించలేదు.

- నాదాబు మరియు అబీహు సీనాయి పర్వతము మీద ఇశ్రాయేలు దేవుని చూశారు (నిర్గమ. 24:1-11). మోషే మినహా ఇతరులందరి కంటే వారు దేవుని దగ్గరగా చూశారు, కాని మందిరములో యాజక సేవ చేసిన మొదటి దినమున, యెహోవా ఎదుట వారు అనర్హమైన అగ్నిని అర్పించారు. దానికి స్పందనగా, యెహోవా యొద్ద నుండి వచ్చిన అగ్ని వారిని దహించింది. మోషే దేవుని తీర్పును దుఖముతో ఉఉన్న వారి తండ్రికి వివరించాడు: "యెహోవా సెలవిచ్చినదేమనగా: 'నాకు సమీపముగా ఉన్నవారి మధ్య నేను పరిశుద్ధతను చూపుదును, మరియు ప్రజలందరి ఎదుట నేను మహిమపరచబడుదును.'" (లేవీ. 10:1-7) ఈ యాజకులు దేవుని ఆజ్ఞలను అనుసరించుటకు బదులుగా, తమకు నచ్చిన విధముగా ధూపమును వేసిరి. దేవుడు వారి ఆరాధనను స్వీకరించలేదు.

> **"మీరు ఒకవేళ పాత నిబంధన యాజకులైతే, మరియు ఇప్పుడు మీరు ఆయనను సేవించుచున్న విధముగా సేవించియుంటే, దేవుడు మిమ్మును హతము చేయుటకు ఎంత సమయము పట్టేది?"**
>
> **వారెన్ వియర్స్బి**
>
> (ఆరాధన యొక్క తీవ్రతను గూర్చి మాట్లాడుతూ)

- ఉజ్జియా ఒక గొప్ప రాజు. అతడు యెహోవా దృష్టికి సరియైన కార్యములను చేశాడు. 2 దినవృత్తాంతములు అతని పరిపాలనను ఈ విధముగా సంగ్రహిస్తుంది: "...అతడు స్థిరపడువరకు అతనికి ఆశ్చర్యకరమైన సహాయము కలిగెను" (2 దిన. 26:15). విచారకరంగా, ఇది ఉజ్జియా యొక్క కథకు ముగింపు కాదు.

"అయితే అతడు స్థిరపడిన తరువాత అతడు మనస్సున గర్వించి చెడిపోయెను. అతడు ధూపపీఠముమీద ధూపమువేయుటకై యెహోవా మందిరములో ప్రవేశించి తన దేవుడైన యెహోవామీద ద్రోహముచేయగా..." (2 దినవృత్తాంతములు 26:16). అతడు తనకు నచ్చిన విధముగా దేవుని ఆరాధించుటకు ప్రయత్నించి కుష్ఠువ్యాధిని తెచ్చుకున్నాడు (2 దిన. 26:1-21). దేవుడు అతని ఆరాధనను అంగీకరించలేదు.

- చెర తరువాత కాలములోని యూదులు దేవాలయమునకు కలుషితమైన బలులను తెచ్చారు. సరియైన బలులను తీసుకొనివచ్చుటలో వారి వైఫల్యము వారి హృదయముల యొక్క నిర్లక్ష్య వైఖరిని చూపుతుంది. వారు నిజముగా దేవుని ప్రేమించలేదు, కాబట్టి దేవుడు వారి ఆరాధనను అంగీకరించలేదు (మలాకీ 1:6-14).

ఆయన ఆరాధించు విధానమును గూర్చి దేవుడు పట్టించుకొనుచున్నాడు. మనకు నచ్చిన విధముగా మనం నడిస్తే, ఆయనను ఘనపరచు విధముగా మనము దేవుని ఆశ్రయించము అని ఈ ఉదాహరణలు సూచించుచున్నాయి. మనకు సరియైనది అనిపించునది దేవుని అంగీకారయోగ్యమైనది కాకపోవచ్చు. మన ఆరాధనలో మనకు ఆయన నడిపింపు అవసరమైయున్నది.

ఆరాధన అంటే దేవుని ఘనపరచుట కాబట్టి, మన ఆరాధన మన ఆశల ద్వారాగాక దేవుని స్వభావము ద్వారా నిర్ధారించబడాలి. దేవుని సంతోషపరచునది ఏదో మననంతట మనమే నిర్ధారించుకొనకూడదు; దేవుని సంతోషపరచు విధముగా ఆరాధించుటను నేర్చుకొనుటకు మనము దేవుని వాక్యము తట్టు చూడాలి.

## దేవునితో నడుచుట: కృపా సంబంధముగా ఆరాధన

ఆరాధనకు మొదటి బైబిలు చిత్రము ఏదేను తోట, "చల్లపూటను ఆదామును అతని భార్యయు తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా స్వరమును విని..." (ఆదికాండము 3:8) ఇది ఆరాధన కొరకు దేవుడు కోరు ఆదర్శవంతమైన విషయమును చూపుతుంది: మనుష్యుడు మరియు వాని సృష్టికర్త మధ్య విడదీయలేని సహవాసం. పతనమునకు ముందు, మనుష్యుడు మరియు దేవుని మధ్య సహవాసము పాపము ద్వారా ప్రభావితము కాలేదు. తోటలో ఆరాధన సులభముగాను, చిక్కులులేనిదిగాను ఉండెను.

తోటలో, దేవుడు తన సృష్టములతో సహవాసమును కోరినట్లు మనము చూస్తాము. పతనము వరకు, మనుష్యుడు దేవునితో సంపూర్ణ సహవాసమును అనుభవించాడు; పాపము మనుష్యుని స్వభావమును భ్రష్టము చేసిన తరువాతనే మనుష్యుడు దేవుని నుండి దాగుకున్నాడు.

పాత నిబంధన అంతటిలో, *దేవునితో నడుచుట* అను పదము ఆరాధనలో దేవునితో సంబంధము భాగమైయున్నది అని చూపుటకు ఉపయోగించబడింది. హనోకు దేవునితో నడిచాడు; నోవహు దేవునితో నడిచాడు; దేవునితో నడవమని అబ్రాహామునకు ఆజ్ఞ ఇవ్వబడినది (ఆది. 5:24, ఆది. 6:9, ఆది. 17:1). దేవునితో సమయము గడుపుట ద్వారా సంబంధమును నిర్మించుకొనిన వ్యక్తిని ఈ ఉదాహరణలు చూపుతాయి. సరియైన ఆరాధన దేవునితో సరియైన సంబంధము కలిగియుండుట మీద ఆధారపడి ఉంటుంది.

ఆరాధన సంబంధము మీద ఆధారపడి ఉంటుంది అని ఆది. 3:8 చూపుతుంది. దేవుని కృప మూలముగానే ఆరాధన సాధ్యమని కూడా ఇది చూపుతుంది. దేవతలను సంతోషపరచుటకు మనుష్యుడు వాటిని సరియైన

రీతిలో ఆరాధించు విధానమును కనుగొనాలని అన్య దేవతలు కోరతాయి. భిన్నముగా, సరియైన ఆరాధనా మాధ్యమాలను యెహోవా కృపతో అనుగ్రహించాడు. మూడు ఉదాహరణలు దీనిని తెలియజేస్తాయి.

## ఆదాము హవ్వల కొరకు దేవుడు ఆరాధనను సాధ్యపరచాడు

పతనము తరువాత, ఆదాము హవ్వల నుండి ఆరాధనను ఆశించు లేక అంగీకరించుటకు దేవుడు బద్ధునిగా ఉండలేదు. వారు దేవుని నియమమును ఉల్లంఘించారు; వారు ఆయన సృష్టిని భ్రష్టము చేశారు; వారు కేవలం తీర్పుకు మాత్రమే అర్హులు.

వారు పాపము చేసిన తరువాత, ఆదాము హవ్వలు యెహోవా సన్నిధి నుండి దాగుకున్నారు (ఆది. 3:8). ఆదాము హవ్వల కొరకు మరొక కార్యము లేదు; వారు మరణము తప్ప దేనికీ అర్హులు కారు. ధర్మశాస్త్రమును ఇచ్చినవాని నుండి దాగుకొనుట తప్ప వారి యొద్ద వేరొక ప్రతిస్పందన మిగిలియుండలేదు, కాని దేవుడైన యెహోవా కృపతో ఆదామును పిలచాడు. దేవుని కృప ద్వారా ఆరాధన సాధ్యమైయ్యింది. మనంతట మనము, పరిశుద్ధమైన దేవుని చేరుటకు ఎలాంటి అవకాశములు లేవు. ఆయన కృప ద్వారా మాత్రమే మనము ఆరాధించుటకు పిలువబడితిమి.

## అబ్రాహాము కొరకు దేవుడు ఆరాధనను సాధ్యపరచాడు

» ఆది. 18:1-8ని చదవండి.

మొదటి పాఠములో, ఆరాధన కొరకు ఒక హెబ్రీ పదమైన *శఖహ్* యొక్క అర్థము “సాష్టాంగపడుట” లేక “ఆరాధించుట” అయ్యున్నది. ఆది. 18:2లో ఈ పదము మొదటిగా ఉపయోగించబడినది. అబ్రాము తన గుడారము యొక్క ద్వారము యొద్ద కూర్చొనియున్నప్పుడు యెహోవా మరియు ఇద్దరు దూతలు ప్రత్యక్షమయ్యారు. అబ్రాము గుడారపు ద్వారము నుండి పరిగెత్తి, వారిని కలుసుకొని, వారి ఎదుట నేల మీద సాష్టాంగపడ్డాడు. అబ్రాహాము సాష్టాంగపడ్డాడు – అతడు ఆరాధించాడు.

ఈ కథలో దేవుడు మొదటి అడుగు వేశాడు అను విషయమును గమనించండి; ఆయన అబ్రాహామును కలుసుకొనుటకు వచ్చాడు. దేవుడు ఆరాధనను సాధ్యపరచాడు. క్రొత్త నిబంధనలో వలె పాత నిబంధనలో కూడా, ఆరాధన కేవలం కృప ద్వారా మాత్రమే సాధ్యపరచబడింది. పాత నిబంధన బలులు సంబంధమును ఆశించని కోపముతో ఉన్న దేవుని శాంతింపజేయుటకు ఇవ్వబడలేదు; దేవునికి మరియు పాపియైన మనుష్యునికి మధ్య సమాధానమును కలిగించుటకు స్వయంగా దేవుడే వాటిని నియమించాడు. మనంతట మనకు, సరియైన రీతిలో ఆరాధించు సామర్థ్యత లేదు.

## యాకోబు కొరకు దేవుడు ఆరాధనను సాధ్యపరచాడు

» ఆది. 28:10-22ను చదవండి. ఆరాధనలో దేవుని భూమికను గూర్చి ఈ కథ ఏమి బయలుపరుస్తుంది?

ఆరాధన కొరకు అత్యంత ఆశ్చర్యకరమైన బైబిలు చిత్రములను ఆది. 28:10-22లో చూస్తాము. యాకోబు యొక్క గత జీవితములో ఏదియు ఒక ఆరాధకుని గుణములను సూచించదు. అతనిలో 15వ కీర్తనలోని గుణములు

లేవు. అతడు దేవుని వెదకుటలేదు; వాస్తవానికి, తన సొంత మోసపూరితమైన క్రియల ద్వారా కొనితెచ్చుకున్న సమస్యల నుండి అతడు పారిపోతున్నాడు. "వారి పాపములకు ఫలితముగా పారిపోవుచున్న మోసగాళ్లు అంగీకారయోగ్యమైన ఆరాధనను చేయగలరు" అని యే ఆరాధనను గూర్చిన పుస్తకము కూడా చెప్పదు.

అయితే, యాకోబు యొక్క అయోగ్యత మధ్య కూడా దేవుడు యాకోబుకు తనను తాను బయలుపరచుకున్నాడు. దేవుని కృప అయోగ్యుడైన యాకోబు వంటివానికి కూడా ఆరాధనను సాధ్యపరచింది. వారెన్ వియర్స్బీ ఇలా వ్రాశాడు, "దానిని మనము అస్సలు ఆశించని సమయములో – లేక మనము అనర్హులమైన సమయములో – దేవుడు కృపతో మనలను దర్శిస్తాడు. **ఆరాధన కృపా అనుభవముగా ఉండుట మానినప్పుడు, అది మహిమ అనుభవముగా కూడా ఉండుట మానుతుంది.**"[18]

కేవలం కృప ద్వారా మాత్రమే దేవుడు మనలను తన సన్నిధిలోనికి ఆహ్వానిస్తాడు. మన ఆరాధన ఆయన కృపకు ప్రతిస్పందన అయ్యుంటుంది. మనము ఆరాధనలో చేయు ఏదియు ఆయనకు యోగ్యమైనది కాదు; కేవలం ఆయన కృప మాత్రమే మనకు ఆరాధించుటకు శక్తినిస్తుంది.

యాకోబును గూర్చిన కథ యెహోవా ఆరాధన మరియు అన్య దేవతల ఆరాధన మధ్య ఉన్న గొప్ప తేడాను కనుపరుస్తుంది. వారి దేవత యొక్క కటాక్షమును పొందుటకు అబద్ధ దేవతల యొక్క ఆరాధకులు బలిపీఠములను కడతారు. కర్మేలు పర్వతము మీద, బయలు ప్రవక్తలు "ఉదయము మొదలుకొని మధ్యాహ్నమువరకు–బయలా, మా ప్రార్థన వినుమని బయలు పేరునుబట్టి ప్రార్థనచేసిరిగాని యొక మాటయైనను ప్రత్యుత్తరమిచ్చువాడెవడును లేకపోగా, వారు తాము చేసిన బలిపీఠమునొద్ద గంతులువేయ మొదలుపెట్టిరి" (1 రాజులు 18:26).

» నిజమైన ఆరాధన మరియు అబద్ధ ఆరాధనకు మధ్య వ్యత్యాసమును చూచుటకు 1 రాజులు 18:20-39ని చదవండి.

**అబద్ధ ఆరాధనలో, విగ్రహము యొక్క కటాక్షమును పొందుటకు ఒక వ్యక్తి బలిపీఠమును కడతాడు (క్రియలు).**

**నిజమైన ఆరాధనలో, దేవుని యొక్క కటాక్షమును బట్టి ఆనందించుటకు ఒక వ్యక్తి బలిపీఠమును కడతాడు (కృప).**

బయలు ప్రవక్తలు బయలు వారికి ప్రత్యక్షముకావాలని ఒప్పించుటకు ప్రయత్నములు చేశారు. ఈ పద్ధతి విగ్రహారాధనలో తరచుగా కనబడుతుంది. బలిపీఠములు మరియు బలులు విగ్రహము నుండి కటాక్షమును పొందుటకు ప్రయత్నములు.

దీనికి భిన్నముగా, దేవుడు ఆరాధనలో తన ప్రజలకు కృపతో ప్రత్యక్షమవుతాడు. ఏలీయా తాను సేవించు దేవుడు తన ప్రార్థనకు జావాబిస్తాడు అను పూర్తి నిశ్చయతతో బలిపీఠమును కట్టాడు.

18 Warren W. Wiersbe, *Real Worship*, (Grand Rapids: Baker Books, 2000), 72

> "యెహోవా, అబ్రాహాము ఇస్సాకు ఇశ్రాయేలుల దేవా, ఇశ్రాయేలీయులమధ్య నీవు దేవుడవై యున్నావనియు, నేను నీ సేవకుడనై యున్నాననియు, ఈ కార్యములన్నియు నీ సెలవుచేత చేసితిననియు ఈ దినమున కనుపరచుము" (1 రాజులు 18:36).

ఆదికాండములో, దేవుని దృష్టిని ఆకర్షించుటకు పితరులు బలిపీఠములను కట్టలేదుగాని, దేవుడు తనను తాను బయలుపరచుకొనిన స్థలములకు జ్ఞాపికగా బలిపీఠములను కట్టారు. బలిపీఠము దేవుని కటాక్షమును సంపాదించలేదు; అది ఆయన కృపను జరుపుకుంది. కేవలం కృప ద్వారా మాత్రమే ఆరాధన సాధ్యమవుతుందని యాకోబు చూపాడు. మన ఆరాధన దేవుని కటాక్షమును పొందుటకు మనలను యోగ్యులుగా చేస్తుంది అని మనము ఎన్నడును ఆశించకూడదు; కృప వలన మనము ఆరాధిస్తాము.

దేవుడు ఆరాధనను సాధ్యపరచినప్పుడు ఏమి జరుగుతుంది? యాకోబు మార్పుచెందాడు. ఈ మార్పు కలుగుటకు 30 సంవత్సరాలు పట్టింది, కాని బేతేలు యొద్ద మార్పు ఆరంభమైయ్యింది. ఆరాధన (యాకోబు వంటి అపరిపూర్ణమైన వ్యక్తి చేయు అపరిపూర్ణమైన ఆరాధన కూడా) మనలను మార్చి, మన కొరకు మనము ఎన్నడును చేయలేని కార్యములను చేస్తుంది.

### చెకప్

"నేను ఆరాధన ద్వారా మార్పు చెందుతున్నానా, లేక కేవలం ఖాళీ భావనలను మాత్రమే అనుభవించుచున్నానా? ఆరాధనలో దేవునిని ఎదుర్కొనుటకు ఫలితముగా నా క్రియలు, నమ్మకములు, లేక వైఖరులు ఎన్నడు మారాయి?" అని మిమ్మును మీరు ప్రశ్నించుకోండి.

## అబ్రాహాము: ఆరాధనకు విధేయత అవసరము

» ఆది. 22:1-19ని చదవండి. ఈ కథలో ఆరాధన కొరకు అర్హతలు ఏమిటి?

అబ్రాహాము తన కుమారుని అర్పించుట ఉన్నతమైన ఆరాధన కార్యమైయున్నది. ఈ కథలో, అబ్రాహాము విధేయతకు ఇవ్వబడిన ఉద్ఘాటనను గమనించండి. దేవుడు ఇలా అన్నాడు, "నీ కుమారుని తీసుకొని... వెళ్లి ... అతనిని అర్పించుము..." మూడు ఆజ్ఞలు. అబ్రాహాము "తన కుమారుడైన ఇస్సాకును తీసుకొని... లేచి వెళ్లి... తన కుమారుని అర్పించుటకు ఖడ్గము చేతపట్టుకున్నాడు." అబ్రాహాము ప్రతి ఆజ్ఞను పాటించాడు.

నిజమైన ఆరాధన సంపూర్ణ విధేయతను కోరుతుంది అని అబ్రాహాము ఇస్సాకును అర్పించుట చూపుతుంది. ఆరాధన కేవలం ఒక భావన లేక భావోద్వేగము మాత్రమే కాదు; ఆరాధన ఒక గాయని లేక ప్రసంగీకుని వినుట మాత్రమే కాదు; ఆరాధన దేవునికి ఇచ్చు క్రియాత్మక ప్రతిస్పందన అయ్యున్నది.

ఆది. 18వ అధ్యాయములో ఉన్న అబ్రాహాము కథను మరలా చూడండి. కథ యొక్క ఆరంభములో, మనము ఆరాధనను విధేయతతో కూడిన పరిచర్యగా చూస్తాము. పరదేశులు తన గుడారము తట్టు వచ్చుటను అబ్రాహాము చూశాడు. అతడు నేల మీద సాష్టాంగపడ్డాడు. అతడు ఆరాధించాడు.

తరువాత అబ్రాహాము సేవ చేయుటను మనముచూస్తాము. వారి పాదములూ కడుగుకొనుటకు నీళ్లిచాడు; గుడారములోనికి పరిగెత్తుకొని వెళ్లి శారాను రొట్టెలు చేయమని చెప్పాడు; ఆహారమును సిద్ధపరచి, వారి ముందుంచాడు. ఎదురుచూచు సేవకుని స్థానమును తీసుకొని, వారు తినుచుండగా చెట్టు క్రింద అతడు వేచియున్నాడు. ఇదంతా ఒక దాసుడు తన యజమానునికి ఉత్తమమైన పరిచర్యను చేయుటకు ఉదాహరణ అయ్యున్నది. నిజమైన ఆరాధకునికి ఆశగల సేవ చేయు వైఖరి ఉంటుంది.

ఆరాధనలో విధేయత యొక్క అవసరతను పాత నిబంధన అంతట చూడవచ్చు. అర్పణల కొరకు దేవుని అర్హతలను హేబెలు నెరవేర్చాడు కాబట్టి హేబెలు అర్పణ స్వీకరించబడింది. హేబెలు తన మందలోని తొలుచూలులను మరియు కొవ్విన పథార్థములను తీసుకొనివచ్చాడు (ఆది. 4:4). హేబెలు విధేయతతో ఉత్తమమైన దానిని తీసుకొనివచ్చాడు. భిన్నముగా, కయీను వీలైనంత సులభమైన రీతిలో తన బాధ్యతను నెరవేర్చగోరాడు.

ఆరాధనలో విధేయత యొక్క అవసరతను సౌలు జీవితములో చూడవచ్చు. సౌలు అమాలేకీయుల జంతువులను నాశనము చేయమని దేవుడిచ్చిన ఆజ్ఞకు అవిధేయత చూపినప్పుడు, ఉత్తమమైన జంతువులను బలులు అర్పించుట కొరకు వదిలిపెట్టుట జరిగింది అని చెబుతూ అతడు తనను తాను సమర్థించుకొనుటకు ప్రయత్నించాడు. సమూయేలు ఇలా స్పందించాడు, “తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము” (1 సమూ. 15:22).

» 1 సమూ. 15:1-23ను చదవండి.

తిరుగుబాటు చేయు హృదయములో నుండి పుట్టి ఆరాధనను దేవుడు అంగీకరించడు.

నిజమైన ఆరాధన దేవునితో ఒక లోతైన సంబంధమునకు దారితీస్తుంది. అబ్రాహాము కథను మరొకసారి చూడండి. ఆది. 18 అబ్రాహాము దేవునికి చేసిన సేవతో ఆరంభమవుతుంది; అధ్యాయము సంబంధముతో ముగుస్తుంది. యెహోవా ఇలా ప్రశ్నించాడు, “నేను చేయుదానిని అబ్రాహాముకు మరుగుచేయుదునా...?” దేవుని ఉద్దేశ్యమును గూర్చి వినిన ఆతరువాత, అబ్రాహాము సొదొమ కొరకు దేవునితో భేరమాడాడు. ఏమి జరిగింది? దేవుని సేవకుడు దేవుని స్నేహితుడు కూడా.

ఆరాధనలో మనము నిజముగా దేవుని తెలుసుకుంటాము. ఆరాధనలోనే మనము ధైర్యముగా అడుగు విధముగా దేవుని హృదయమును గూర్చి మనము నేర్చుకోగలము. విధేయతగల ఆరాధనలో దేవునితో మన సంబంధము లోతుగా బలపడుతుంది. ఆమోదయోగ్యమైన ఆరాధనలో, విధేయతతో కూడిన (సేవ) మరియు సంబంధము రెండు భాగమైయున్నవి. ఆరాధకుడైన అబ్రాహాము దేవుని సేవకుడు మరియు దేవుని స్నేహితుడు కూడా అయ్యున్నాడు.

## నేటి బైబిలానుసారమైన ఆరాధన

కొందరు కూడికకు హాజరై దేవుని సన్నిధిని అనుభవించుచుండగా, మరికొందరు అదే కూడికలో దేవునిని అసలు ఎందుకు చూడలేరు ఎని మీరు ఎప్పుడైనా ఆశ్చర్యపోయారా? కొందరు అర్పణను అర్పించిదీవించబడతారు; ఇతరులు ఇచ్చి కూడా దుఖముగా ఉంటారు. దీనిలో తేడా విధేయతగల హృదయం.

మన ఆరాధన ఎంత అందముగా ఉన్నను, సంగీతకారులు ఎంత నిపుణులైనప్పటికీ, ప్రసంగం ఎంత బలముగా ఉన్నను, ఆరాధన విధేయతగల హృదయములో నుండి కలుగకపోతే, అది కయీను ఆరాధన అవుతుంది. కయీను ఆరాధన ఇలా చెబుతుంది, "నాకు నచ్చిన విధముగా నా అర్పణను నేను తీసుకొనిరాగలను. అది సరిపోతుంది." నిజమైన ఆరాధన విధేయతగల హృదయములో నుండి కలుగుతుంది.

### చెకప్

"నేను విధేయతగల ఆరాధికునేనా? నా ఆరాధన హేబెలు హృదయములో నుండి కలుగుతుందా లేక కయీను హృదయములో నుండి పుడుతుందా?" అని మిమ్మును మీరు ప్రశ్నించుకోండి.

## బలులు: ఆచారముగా ఆరాధన

పతనమునకు ముందు, దేవునికి, మనుష్యునికి మధ్య ఉన్న సులువైన సంబంధములో ఆరాధన జరిగింది. పాపము మనుష్యుని స్వభావమును భ్రష్టము చేసిన తరువాత, దేవుని సన్నిధిలోనికి తిరిగివచ్చుటకు మనుష్యునికి ఒక ప్రక్రియ అవసరమైయుండెను. దేవుడు తోటలో ఒక జంతువును చంపి, ఆదాము హవ్వల కొరకు వస్త్రములను చేయుటకు దాని తోలును ఉపయోగించినప్పుడు బలులు ఆరంభమైయ్యాయి. లేవీయకాండము ఇశ్రాయేలు ఆరాధన కొరకు బలుల వ్యవస్థను క్రమపరచింది (లేవీ. 1-7 మరియు 16).

మనము నిర్గమకాండము మరియు ద్వితీయోపదేశ కాండమును చదువుచుండగా, ఆరాధనలోని వివరములు దేవునికి ప్రాముఖ్యమైయున్నవని స్పష్టమవుతుంది. మనము ఆరాధన చేసినంత వరకు, మనము ఎలా ఆరాధన చేయుచున్నాము అను విషయమును దేవుడు పట్టించుకోడు అని వాదించువారికి, మనము ఆరాధించు విధానం దేవునికి ప్రాముఖ్యమైయున్నదని నిర్గమకాండము మరియు లేవీయకాండము చూపుతుంది! దేవుడు ఆరాధన కొరకు స్పష్టమైన సూచనలను ఇచ్చియున్నాడు. యెహోవా స్పష్టమైన సూచనలను ఇచ్చియున్నాడు, "మీరు నా యొద్దకు ఈ విధముగా రావాలి." ఇది కృపా కార్యము.

ఇశ్రాయేలుకు, వారు దేవుని గృహములో ప్రవేశించుటకు ముందే ఆరాధన ఆరంభమైయ్యేది. ఆరాధన కొరకు సిద్ధపడు ప్రక్రియ, దేవుని యెడల మరియు ఆయన గృహము యెడల వారికున్న భక్తిని బయలుపరచింది. యాత్రా కీర్తనలు ఆరాధన కొరకు వారు యెరూషలేమునకు చేసిన ప్రయాణమును చుపేవి (కీర్తనలు 120-134).

ఆరాధన ఆచారములు ఖాళీవి కావు; బలిలోని ప్రతి విషయము నిజమైన ఆరాధన యొక్క ప్రాముఖ్యతను ఆరాధకునికి జ్ఞాపకము చేసింది.

## బలులు దేవునికి సంపూర్ణ సమర్పణను సూచించాయి

కొందరు క్రైస్తవులు పాత నిబంధనలోని బలుల వ్యవస్థను అపార్థం చేసుకున్నారు. ఇశ్రాయేలీయులు ఉద్దేశ్యపూర్వకముగా దేవుని ధర్మశాస్త్రమును ఉల్లంఘించిన, అర్థరహితమైన బలిని తెచ్చిన, వెంటనే హృదయములో మార్పులేకుండా అవే పాపములలోనికి తిరిగి వెళ్లిన ఒక వ్యవస్థను వారు ఊహించుకుంటారు.

కొన్ని సందర్భములలో ఇలా జరిగిన మాట వాస్తవమే. దీనికి ప్రతిస్పందనగా, దేవుడు ఇలా సెలవిచ్చాడు, "మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను; వాటిని నీచముగా ఎంచుచున్నాను; మీ వ్రత దినములలో కలుగు వాసనను నేను ఆఘ్రాణింపనొల్లను. నాకు దహనబలులను నైవేద్యములను మీరర్పించినను నేను వాటిని అంగీకరింపను; సమాధానబలులుగా మీరర్పించు క్రొవ్విన పశువులను నేను చూడను" (ఆమోసు 5:21-22).

ఏదిఏమైనా, ఇది మనుష్యుని వైఫల్యమేగాని, దేవుని వైఫల్యం కాదు. దేవుడు ఆజ్ఞాపించినదానిని చేయుటలో మనుష్యుడు విఫలమైనప్పుడు బలుల వ్యవస్థ విఫలమైయ్యింది. నిజమైన హృదయ పరివర్తనను ప్రతిబింబించిన అర్పణలు దేవుని ప్రణాళిక అయ్యున్నవి.

పండుగలకు అనుసంధానముగా ఉన్న ఆచారములు ఆరాధనలో క్రియల యొక్క ప్రాముఖ్యతను చూపాయి. ప్రతి వివరము యెహోవా పట్ల ఇశ్రాయేలు యొక్క గౌరవమును తెలియపరచేది. ఇశ్రాయేలు యొక్క ఆరాధన ఒక ఖాళీ ఆచారము మాత్రమే కాదు; ఈ ఆచారములు వారి సమర్పణ మరియు విధేయత యొక్క వాస్తవికతను ఎత్తి చూపాయి. జంతువు యొక్క తల మీద తన చేతులను ఉంచుట ద్వారా, ఆరాధకుడు తనను తాను మరణించిన బలిపశువుతో గుర్తించుకున్నాడు. అలా చేయుట ద్వారా, అతడు ఈ విధముగా ఒప్పుకొనుచున్నాడు, "నేను దీని స్థానములో ఉండవలసినది. నేను మరణపాత్రుడను" (లేవీ. 1:4ను చూడండి).

## దేవుడు తన సన్నిధినిచ్చుట ద్వారా నిజమైన ఆరాధనను గౌరవించాడు

దేవాలయ నిర్మాణము ద్వారా ఇశ్రాయేలు యొక్క ఆరాధన మరి ఎక్కువగా క్రమపరచబడింది. మందిరములో వలెనె, దేవాలయములోని ప్రతి వివరము ఇశ్రాయేలు గౌరవముతో దేవునికి చూపిన విధేయతను సూచిస్తుంది (2 దిన. 1-7). అర్పణలలోని పవిత్రత మరియు దేవాలయ ఆరాధనలోని క్రమము ఇశ్రాయేలుకు యెహోవా యొక్క ఔన్నత్యమును మరియు వారు ఆయనను ఆశ్రయించవలసిన తగ్గింపు స్వభావమును తెలియపరచాయి.

దేవాలయ ఆరాధన కొరకు ఆరాధన ఆచారములను జాగ్రత్తగా నిర్ణయించుట దేవుని సన్నిధికి ఆటంకము కలిగించలేదు. చరిత్రలో అత్యంత క్రమమైన కూడికలలో ఒకటి బహుశా దేవాలయ ప్రతిష్ట కావచ్చు. దావీదు అనేక సంవత్సరముల క్రితం దేవాలయము కొరకు ప్రణాళిక రూపించాడు. దేవాలయం పూర్తియైన తరువాత, 2 దిన. 5వ అధ్యాయములో వర్ణించబడిన అందమైన కూడికలో సొలొమోను ప్రతిష్టను నడిపించాడు. సంగీతకారులు వాయిద్యములు, వీణలు, మరియు సితారాలు వాయించారు. 120 మంది యాజకులు బూరలు ఊదారు. గాయకులు స్తుతి పాటలు పాడారు. వారు పాడుచుండగా, "మేఘము యెహోవా మందిరము నిండ నిండెను;

యెహోవా తేజస్సుతో దేవుని మందిరము నిండుకొనగా సేవచేయుటకు యాజకులు ఆ మేఘమున్నచోట నిలువలేకపోయిరి" (2 దినవృత్తాంతములు 5:14).

## నేటి బైబిలానుసారమైన ఆరాధన

కొందరు ప్రతి విధమైన ఆరాధన క్రమము మరియు రూపమునకు విరోధముగా స్పందిస్తారు. ప్రణాళిక చేయబడిన ప్రతి సాహిత్యము హృదయపూర్వక ఆరాధనకు ఆటంకము కలిగిస్తుందని వారు నమ్ముతారు. అయితే, బైబిలానుసారమైన ఆరాధన క్రమమును కలిగియున్నది.

మనము దేవునికి ఉత్తమమైన దానిని ఇచ్చుటకు నిర్ణయించుకుంటే, ఆయన ఆరాధన జాగ్రత్తగా చేయబడిన ప్రణాళికను కోరుతుంది. మన కూడికలోని సౌందర్యము ద్వారా ఇతరులను మెప్పించుటకు మనము ఒక కూడిక ప్రణాళికను సిద్ధపరచముగాని, ఆరాధన అను ఉత్తమమైన అర్పణను దేవునికి ఇచ్చుటకు అలా చేస్తాము.

బైబిలులో, జాగ్రత్తగా క్రమపరచబడిన ఆరాధన (దేవాలయ ప్రతిష్ట వంటివి) మరియు తక్కువ క్రమముగల ఆరాధన (మొదటి శతాబ్దములో గృహ సంఘములు కూడుకొనుట వంటివి) రెండు దేవుని సన్నిధి ద్వారా దీవించబడినవి. మరియు, జాగ్రత్తగా క్రమపరచబడిన ఆరాధన (యిర్మీయా దినములలో దేవాలయ ఆరాధన) మరియు తక్కువ క్రమముగల ఆరాధన (కొరింథులోని గలిబిలితో కూడిన ఆరాధన) రెండు దేవుని సన్నిధి లేకుండా ఉండినవి. ఎంతో క్రమపరచబడినది అనునది సమస్య కాదు; దేవునికి విధేయత చూపుట మరియు దేవుని సన్నిధి కొరకు ఆకలి అనునవి ప్రాముఖ్యమైయున్నవి.

### చెకప్

"నా బహిరంగ ఆరాధన (అది క్రమబద్ధమైనది అయినా, కాకపోయినా) విధేయతగల హృదయములో నుండి పుడుతుందా?" అని మిమ్ము్మను మీరు ప్రశ్నించుకోండి.

## కీర్తనలు: స్తుతి చెల్లించుటగా ఆరాధన

కీర్తనలు గ్రంథము ఇశ్రాయేలు యొక్క ఆరాధన గ్రంథమైయుండినది. అది వారి పాటల పుస్తకము; అది వారి ప్రార్థనల పుస్తకము; అది నిజమైన ఆరాధన కొరకు మార్గదర్శి; నీతిగల జీవితము కొరకు అది ఒక మార్గదర్శకము అయ్యున్నది. కీర్తనలు గ్రంథము ఇశ్రాయేలు ఆరాధనకు కేంద్రమైయున్నది.

## ఆరాధనలో స్తుతి

నిజమైన ఆరాధన స్తుతులు చెల్లించుట మీద ఎక్కువ ఉద్ఘాటన పెడుతుంది అని కీర్తనలు గ్రంథము చూపుతుంది. 88వ కీర్తన నిమహా, ప్రతి కీర్తనలోను ఏదో ఒక స్తుతి వ్యాఖ్య ఉంటుంది. లేవీయకాండములోని ఆచారములు బైబిలానుసారమైన ఆరాధన యొక్క పవిత్రతను గూర్చి మనకు జ్ఞాపకము చేస్తాయి; కీర్తనలు మనకు బైబిలానుసారమైన ఆరాధనలోని ఆనందమును గుర్తుచేస్తాయి. 120-134 కీర్తనలు ఆరాధన కొరకు యెరూషలేమునకు వెళ్లుచుండిన యూదా యాత్రికుల యొక్క ఆనందమును చూపుతాయి. స్తుతులు చెల్లించుట ఆరాధనలో భాగమైయున్నది.

> **"దేవునియందు స్థిరమైన ఆనందమును కలిగియుండునట్లు చూచుకొనుడి."**
>
> **రిచర్డ్ బక్స్టర్**

కీర్తనలు గ్రంథములో కనిపించు స్తుతులు నిజమైన ఆరాధనలోని ఆనందమును ప్రతిబింబిస్తాయి. స్తుతులు మనము దేవునియందు ఆనందించుటను చూపుతాయి. నిజమైన ఆరాధనలో దేవునియందు మరియు ఆయన కార్యముల యందు ఆనందించుట భాగమైయున్నది.

## ఆరాధనలో విలాపము

విలాప కీర్తనలు బైబిలు ఆరాధనలోని మరొక కోణమును చూపుతాయి; ఆరాధన ఆరాధకుడు మరియు దేవుని మధ్య సంపూర్ణ నిజాయితీని అనుమతిస్తుంది. విలాప కీర్తనలలో, లోకములో జరుగుతున్న అవినీతిని బట్టి కీర్తనకారుడు అసంతృప్తిని వ్యక్తపరుస్తాడు. కీర్తనలు 10:1లో, కీర్తనకారుడు ఇలా ప్రశ్నిస్తాడు, "యెహోవా, నీ వెందుకు దూరముగా నిలుచు చున్నావు? ఆపత్కాలములలో నీ వెందుకు దాగి యున్నావు?" దుష్టులు తిరుగుబాటు చేయుటకు మరియు గర్వముతో వ్యవహరించుటకు దేవుడు ఎందుకు అనుమతిస్తాడు. ఆరాధన దేవునితో సంబంధము మీద ఆధారపడియున్నది కాబట్టి, ఆరాధకుడు నిజాయితీగాను, బాహాటముగాను మాట్లాడగలడు.

10వ కీర్తన దేవునియందు నమ్మికను గూర్చి ప్రకటించుటతో ముగుస్తుంది.

> యెహోవా నిరంతరము రాజై యున్నాడు ఆయన దేశములోనుండి అన్యజనులు నశించి పోయిరి. యెహోవా, లోకులు ఇకను భయకారకులు కాకుండు నట్లు బాధపడువారి కోరికను నీవు విని యున్నావు తండ్రిలేనివారికిని నలిగిన వారికిని న్యాయము తీర్చుటకై నీవు వారి హృదయము స్థిరపరచితివి, చెవియొగ్గి ఆలకించితివి (కీర్తనలు 10:16-18).

ఈ ప్రకటన దేవునియందు నమ్మకముపై ఆధారపడియున్నది. దుష్టులు అన్యాయము చేయుటను కొనసాగించినప్పటికీ, దేవుడు సరియైన కార్యమును చేస్తాడని కీర్తనకారుడు నిశ్చయతను వ్యక్తపరచాడు.

యోబు గ్రంథములో మనము నిజాయితీని చూస్తాము. అట్టి నిజాయితీ దేవునితో దగ్గర మరియు సన్నిహిత సంబంధము మీద ఆధారపడియున్నది. ఇది నిజమైన ఆరాధన, ఇది దేవుడు అంగీకరించు ఆరాధన.

## నేటి బైబిలానుసారమైన ఆరాధన

కీర్తనలలో రెండు రకముల స్తుతులు ఉంటాయి. కొన్ని కీర్తనలు స్తుతులు చెల్లించుటకు కారణమును చెబుతాయి; ఇతర కీర్తనలు ఎలాంటి కారణము లేకుండా స్తుతులు చెల్లించమని ఆజ్ఞాపిస్తాయి. దేవుని స్వభావము మరియు ఆయన చేసిన గొప్ప కార్యముల కొరకు చేయు స్తుతులను "వివరణాత్మక స్తుతి" అంటారు; ప్రత్యేకముముగా దేనిని తెలియజేయని స్తుతిని "ప్రకటనాత్మక స్తుతి" అని పిలుస్తారు. వివరణాత్మక స్తుతికి ఉదాహరణలు ఏవనగా, కీర్తనలు 19, 105, మరియు 136. ప్రకటనాత్మక స్తుతికి ఉదాహరణలు ఏవనగా, కీర్తనలు 148-150.

నేటి ఆరాధనలో, ఈ రెండు రకముల స్తుతులు స్తుతి పాటలలలో (ప్రకటనాత్మక స్తుతి) మరియు కీర్తనలలో (వివరణాత్మక స్తుతి) కనిపిస్తాయి. ఈరెండు ఆరాధనలో భాగమైయుండాలి. ఒక స్తుతి పాట యొక్క సరళత ఆరాధకుడు దేవుని కొనియాడునట్లు చేస్తుంది, కీర్తనలోని లోతు దేవుని స్వభావమును గూర్చి లోతైన సత్యములను బోధిస్తుంది.

### ప్రకటనాత్మక స్తుతి

ఓహ్, ఫర్ ఏ తౌసండ్ టంగ్స్ టు సింగ్
మై గ్రేట్ రిడీమర్స్ ప్రైస్,
ది గ్లోరీస్ ఆఫ్ మై గాడ్ అండ్ కింగ్,
ది ట్రయంప్స్ ఆఫ్ హిస్ గ్రేస్![19]

### వివరణాత్మక స్తుతి

యే మైటి ఫోర్ట్రేస్ ఈస్ అవర్ గాడ్, ఏ బుల్వర్క్ నెవెర్ ఫెయిలింగ్;
అవర్ హెల్పెర్ హి, ఎమిడ్ ది ఫ్లడ్ ఆఫ్ మొర్టల్స్ ఇల్ల్స్ ప్రివైలింగ్:
ఫర్ స్టిల్ అవర్ ఎంషేంట్ ఫో డోత్ సీక్ టు వర్క్ అస్ వో;
హిస్ క్రాఫ్ట్ అండ్ పవర్ ఆర్ గ్రేట్, అండ్, ఆర్మ్డ్ విత్ క్రూయల్ హేట్,
ఆన్ ఎర్త్ ఇస్ నాట్ హిస్ ఈక్వల్.[20]

---

19 Charles Wesley, "Oh, For a Thousand Tongues." Accessed January 12, 2023. https://library.timelesstruths.org/music/Oh_for_a_Thousand_Tongues_to_Sing/

20 Martin Luther, tr. by Frederick Hedge, "A Mighty Fortress Is Our God." Accessed January 12, 2023. https://library.timelesstruths.org/music/A_Mighty_Fortress_Is_Our_God/

### చెకప్

కీర్తనకారుని యొక్క స్తుతులు దేవునియందు అతని ఆనందమును చూపుతాయి. “నేను నిజముగా దేవునియందు ఆనందించుచున్నానా?” అని మిమ్మును మీరు ప్రశ్నించుకోండి

## ప్రవక్తలు: ప్రకటనగా ఆరాధన

బలుల నియమములు, మందిరము, దేవాలయము ఆరాధనలో ఆచారము యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తాయి. అయితే, హృదయపూర్వక ఆరాధనతో చేయబడని ఆచారము నిరర్థకమైనది అని ప్రవక్తలు చూపారు. విధేయతగల హృదయములు లేకుండా ఇశ్రాయేలు ప్రజలు కేవలం ఆచారములను మాత్రమే అనుసరించుటను ఆరంభించినప్పుడు, ప్రవక్తలు దేవుని తీర్పు సందేశమును అందించారు. ఒక మతభ్రష్టమైన దేశము యొక్క బలులను దేవుడు అంగీకరించడు అని వారు ప్రకటించారు.

దేవుని సందేశము యొక్క ప్రకటనయే ఆరాధన అని ప్రవక్తలు చూపారు. మన కూడికలలో, మనము ఆరాధనను ప్రసంగము నుండి వేరుచేయకూడదు. వాక్యము యొక్క ప్రకటన సత్యముతో ఆరాధన అయ్యున్నది. ప్రసంగము మన మీద దేవుని అధికారమును మరియు మన జీవితముల కొరకు ఆయన జ్ఞానమును తెలియజేస్తుంది. ఇది ఆరాధన; ఇది దేవుని ఘనపరుస్తుంది.

## ప్రవక్తల యొక్క సందేశం

### వాస్తవికతలేని ఆచారము ఆరాధన కాదు.

దేవుడు ఇశ్రాయేలు యొక్క బలులను తిరస్కరించాడు అని ఆమోసు ప్రకటించాడు. ఎందుకని? ఎందుకంటే ఆరాధకుల యొక్క జీవనశైలి పాపముతో నిండియుండినది (ఆమోసు 5:21-22). ఇశ్రాయేలు యొక్క పండుగలు దేవునికి విసుగుకలిగించు భారములుగా ఉండెను అని యెషయా ప్రకటించాడు. ఎందుకని? ఎందుకంటే దాని చేతులు రక్తముతో నుండుకొనినవి.

ఆరాధించుటకు ముందు, ఆరాధకులు ఇలా ఆజ్ఞాపించారు: “మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి. మీ దుష్క్రియలు నాకు కనబడకుండ వాటిని తొల గింపుడి. కీడుచేయుట మానుడి మేలుచేయ నేర్చుకొనుడి న్యాయము జాగ్రత్తగా విచారించుడి, హింసించబడు వానిని విడిపించుడి తండ్రిలేనివానికి న్యాయము తీర్చుడి విధవరాలి పక్ష ముగా వాదించుడి” (యెషయా 1:13-17).

హృదయము యొక్క వాస్తవికతను ప్రతిబింబించని ఆచారములతో దేవుడు సంతోషపడడు.

### నిజమైన ఆరాధన మన ఉత్తమమైన ప్రయత్నమును కోరుతుంది.

అబ్రాహాము దేవునికి తన కుమారుని అర్పించాడు; అతడు ఉత్తమమైన దానిని ఇచ్చాడు. హేబెలు తన మందలోని తొలుచూలులను ఇచ్చాడు; అతడు ఉత్తమమైన దానిని ఇచ్చాడు. లేవీయకాండము బలుల కొరకు సర్వోత్తమమైన జంతువులను కోరింది. తనకు ఎంత మూల్యము చేయని అర్పణను అర్పించుటకు దావీదు నిరాకరించాడు (2 సమూ. 24:24). ప్రతి సందర్భములోను, ఆరాధన మన నుండి సర్వోత్తమమైనదానిని కోరుతుంది.

ఈ సందేశము ప్రవక్తలలో కూడా కొనసాగుతుంది. బలుల కొరకు బలహీనమైన జంతువులను తెచ్చుటకు విరోధముగా మలాకీ హెచ్చరించాడు (మలాకీ. 1:6-8). హగ్గయి తీర్పును గూర్చి హెచ్చరించాడు, ఎందుకంటే ప్రజలు దేవుని గృహము కంటే తమ సొంత ఇండ్ల యొక్క పరిస్థితిని గూర్చి ఎక్కువ ఆలోచించారు (హగ్గయి 1:8-11). నిజమైన ఆరాధన మన నుండి ఉత్తమమైనదానిని కోరుతుంది.

### నిజమైన ఆరాధనలో సమస్త జీవితము భాగమైయున్నది.

ఆమోసు ఇశ్రాయేలు యొక్క మతభ్రష్టతకు ఆచరణాత్మక ప్రతిస్పందనను ఇచ్చాడు. పరిష్కారం ఎక్కువ బలులు కాదు; నీతిగల జీవితము పరిష్కారం. “నీళ్లు పారినట్లుగా న్యాయము జరుగనియ్యుడి, గొప్ప ప్రవాహమువలె నీతిని ప్రవహింప నియ్యుడి.” (ఆమోసు 5:24) ప్రవక్తలు దేవాలయ ఆరాధన మరియు బలులకు వ్యతిరేకము కాదు.[21] నీతిగల జీవితములేని ఆరాధనను వారు వ్యతిరేకించారు.

బైబిలు అంతటిలో, నిజమైన ఆరాధనలో జీవితమంతా భాగమైయుంటుంది అని మనము చూశాము. పంచకాండములో, ఆరాధనను గూర్చిన నియమాలు నైతిక ప్రవర్తనను గూర్చిన నియమముల తరువాత ఇవ్వబడినవి; వాటి మధ్య ఎలాంటి విభజన లేదు. చారిత్రిక గ్రంథములలో, అనుదిన జీవితములో ఇశ్రాయేలు యొక్క అవిధేయత ఇశ్రాయేలు యొక్క ఆరాధన స్థలమైన దేవాలయము యొక్క నాశనమునకు దారితీసింది. అది చూపిన అవిధేయత వలన దేవుడు ఇశ్రాయేలు యొక్క ఆరాధనను తిరస్కరించాడు అని ప్రవక్తలు ప్రకటించారు. క్రొత్త నిబంధనలో, కనికర జీవితము లేకుండా విశ్రాంతి దినమును ఆచరించుట వంటి ఆరాధన ఆచారములు ఎందుకు పనికి రావని యేసు పరిసయ్యులకు జ్ఞాపకము చేశాడు (మత్తయి 12:7).

## ప్రవక్తల యొక్క మాదిరి: ఆరాధనలో ప్రసంగము మరియు ప్రకటన

దేవుని వాక్య ప్రకటనయే ఆరాధన అని ప్రవక్తలు చూపారు. యిర్మీయా దేవాలయము ఎదుట నిలువబడి “మీరు కీర్తనలు పాడుటకు మరియు బలులు అర్పించుటకు దేవాలయముకు వెళ్లుడి. అదియే ఆరాధన. మీరు దానిని పూర్తిచేసిన తరువాత, మీకు దేవుని వాక్యమును ప్రకటిస్తాను” అని చెబితే ఎంత వింతగా ఉండేదో. కాదు! యిర్మీయా ప్రకటనయే ఆరాధన అయ్యున్నది. వారి పాపపు జీవితముల కారణంగా దేవుడు వారి ఆరాధనను

21 ప్రవక్తలు దేవాలయ వ్యవస్థను తిరస్కరించారని కొందరు పండితులు చెబుతారు. అయితే, అనేకమంది ప్రవక్తలు దేవాలయముతో దగ్గర సంబంధము కలిగియున్నారు. యెషయా దేవాలయములో దేవుని చూశాడు. యెహెజ్కేలు దేవుని మహిమతో నిండియుండు పునరుద్ధరించబడిన దేవాలయమును గూర్చి ప్రవచించాడు. హగ్గయి దేవాలయమును నిర్మించమని జెరుబ్బాబెలును ప్రోత్సహించాడు. ప్రవక్తలు బలులను తిరస్కరించలేదు; బలులను దుర్వినియోగం చేయుటను వారు తిరస్కరించారు.

తిరస్కరించాడని యిర్మీయా ఇశ్రాయేలుకు ప్రకటించాడు. ఇది ఆరాధన. అది పరిశుద్ధుడైన దేవుని యొక్క పవిత్రతను గుర్తించింది; అది దేవుడు యోగ్యతను గుర్తించింది.

## నేటి బైబిలానుసారమైన ఆరాధన

కొన్ని సంఘములు ఆరాధన మరియు ప్రసంగమును వేరుచేస్తాయి. అవి ఇలా ప్రకటిస్తాయి, “మనము ఆరాధన సమయములో ఆరంభిద్దాము.” ఆరాధన అయిపోయిన తరువాత, ప్రసంగములోనికి వెళ్దాము. దీనిలో రెండు అపాయములు ఉన్నాయి.

1. దీనికి ఆరాధన కేవలం సంగీతమునకు మాత్రమే పరిమితమైనది అని అర్థం. ఆరాధన పట్ల ఈ ధోరణి కేవలం భావనల మీద మాత్రమే దృష్టిపెడుతుంది. నిజనమైన ఆరాధన కేవలం సంగీతము మరియు పాటలు మాత్రమే కాకూడదు.

2. అది ఆరాధనను ప్రసంగము నుండి వేరుచేస్తుంది. మనము సంఘ కూడికలో చేయు సమస్తము ఆరాధన అయ్యుండాలి. సంగీతం, ప్రార్థన, లేఖనము, ప్రసంగం, మరియు కానుకలు కూడా ఆరాధనలో భాగమైయుండాలి.

### చెకప్

“నా ప్రసంగము ఆరాధన కార్యమేనా? నేను ప్రసంగించునప్పుడు, దేవుని యోగ్యతను ఘనపరచు దేవుని సందేశకునిగా నేను మాట్లాడుతున్నానా” అని మిమ్మును మీరు ప్రశ్నించుకోండి.

## ఆరాధనలో అపాయములు: ఆరాధనలో అసమతుల్యత

### 1. అతిగా సామాన్యమైన ఆరాధనలోని అపాయము

బైబిలానుసారమైన ఆరాధన సమర్పణను కోరుతుంది అని మనము మరచిపోయినప్పుడు, మనము దేవుని ఒక సామాన్యమైన స్నేహితునిగా భావిస్తూ, ఆయనను గౌరవించకుండా ఉండు అపాయం ఉంది. ఆరాధన పట్ల అతిగా సాధారణమైన పద్ధతి ఈ వైఖరిని ప్రోత్సహించవచ్చు. దేవుడు సంపూర్ణ విధేయతను కోరు భయంకరుడైన దేవుడు అను విషయం మనము మరచిపోకూడదు. ఆయన “సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవు [డు]” (1 తిమోతికి 1:17). కొన్ని సంఘములు దేవుని ఔన్నత్యమును మరచిపోతాయి; ఆరాధన ఒక పాత స్నేహితునితో కలిసి ఒక కప్పు కాఫీ త్రాగడం వలె అయిపోతుంది.

### 2. అతిగా అధికారికమైన ఆరాధనలోని అపాయము

బైబిలానుసారమైన ఆరాధన మనతో సహవాసమును కలిగియుండుటకు ఆశపడు దేవుని ఆరాధన అను విషయమును మనము మరచిపోయినప్పుడు, మనము దేవుని దూరమునున్న ఒక దైవముగా పరిగణించుట ఆరంభిస్తాము. ఆరాధనను అతిగా అధికారికముగా పరిగణించుట ఈ వైఖరిని ప్రోత్సహిస్తుంది. విశ్వాసి దేవునితో తన యొక్క సాన్నిహిత్యమును వ్యక్తపరచుటకు కొన్ని సంఘములు అవకాశం ఇవ్వవు; ఆయన మహత్వము మరియు గొప్పతనము మీదనే సంపూర్ణ ఉద్ఘాటన ఉంచబడుతుంది.

ఆరాధనలో, మనము సృష్టిపై దేవుడు కలిగియున్న మహా అధికారమును మరియు తన పిల్లలతో ఆయన కలిగియున్న సాన్నిహిత్యమును రెంటిని అనుభవించాలి.

### చెకప్

మీరు చివరిసారిగా పలుపొందిన ఆరాధన కూడికను గూర్చి ఆలోచించండి. "కూడికలోని యే భాగము ఆరాధకులు దేవుని మహత్వమును గౌరవించునట్లు ప్రోత్సహించాయి? వారు మన గొప్ప దేవుని గూర్చి అవగాహన కలిగి కూడిక నుండి వెళ్లారా?" తరువాత మిమ్మును మీరు ఇలా ప్రశ్నించుకోండి, "కూడికలోని యే భాగములు అరాధకులు దేవునితో సన్నిహిత స్నేహమును అనుభవించుటకు వారిని ప్రోత్సహించాయి? దేవుడు వారిని ఎంతో ప్రేమించుచున్నాడని తెలుసుకొని వారు వెళ్లారా?"

## ముగింపు: దేవాలయ ప్రతిష్టను ప్రత్యక్షసాక్షులు ఇచ్చిన సాక్ష్యం

దేవాలయ ప్రతిష్టలో పాలుపంచుకొంటే ఎలా ఉండేది? దానిని బహుశ ఈ విధముగా వ్యక్తపరచవచ్చు:

"దేవాలయ ప్రతిష్టకు నేను హాజరైయ్యాను. అ రోజును నేను అస్సలు మరచిపోలేను. ఆ కూడిక కొరకు మేము ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూశాం.

"సంవత్సరాలా? అవును, సంవత్సరాలే! దావీదు రాజు దేవాలయమును కట్టుటకు ప్రణాళికను సిద్ధపరచాడు మరియు ఆ ప్రణాళికలను మరణించుటకు ముందు సొలొమోనుకు ఇచ్చాడు. ఇప్పుడు దేవాలయము పూర్తి అయ్యింది, మరియు ఎంతో కాలముగా ఎదురుచూచుచున్న ప్రతిష్ట కూడిక జరిగింది.

"అది ఒక అందమైన సందర్భము మరియు ఒక నాటకీయమైన కూడిక. ఊహించండి...

- ఇరవైరెండు వేల ఎద్దులు మరియు లక్ష ఇరవైవేల గొర్రెలను అర్పించుట జరిగింది
- కొన్ని వందలమంది గాయకులు దావీదు కీర్తనలను పాడారు

- వీణలు, సితారాలు, తంబురలు, మరియు 120 బూరల ధ్వనులు వినిపించాయి.
- యాజకులు మరియు లేవీయులు ఉత్తమమైన తెల్లటి అంగీలను ధరించారు
- చరిత్రలోనే అత్యంత అందమైన భవనములలో ఒకటి అది
- ప్రతి ఆరాధనా కార్యము కొరకు బంగారము మరియు వెండితో చేయబడిన పాత్రలు

"అది ఒక అందమైన కూడిక, కానీ కూడిక యొక్క అందము నా జ్ఞాపకములో అత్యంత ప్రాముఖ్యమైనది కాదు. సంగీతకారులు పాడుటను మరియు వాయించుటను ఆరంభించినప్పుడు, 'యెహోవా మహిమ దేవుని గృహములో నిండినది.' యాజకులు తమ బాధ్యతలను నెరవేర్చినంత వరకు దేవుని సన్నిధి దేవాలయములో నిండియున్నది. దేవునికి **చేయబడు** సేవపై దేవుడు స్వయంగా **ఆవరించాడు**.

"ఆ గుర్తుండిపోయే కూడిక జరిగి అనేక సంవత్సరాలు అవుతుంది. నేను అప్పటి నుండి పాలుపంచుకొనిన కూడికలన్నిటిలో దేవుని సన్నిధి అదే విధముగా కనిపించింది అని నేను అనుటలేదు; అది ఒక ప్రత్యేకమైన రోజు. అయితే, నేను హజరైన ప్రతి కూడికలోను దేవుని సన్నిధి కొరకు నేను ఎదురుచూశాను.

"కొన్నిసార్లు, ఆయన సన్నిధి అద్భుతముగా కనిపించింది; కొన్నిసార్లు, మౌనముగ కనిపించింది. కొన్నిసార్లు, ఆయన సన్నిధి పాటలలో కనిపించింది; కొన్నిసార్లు, ఆయన ప్రసంగముల ద్వారా మాట్లాడాడు. కొన్నిసార్లు, నా భావనలు తాకబడ్డాయి; కొన్నిసార్లు, ఆయన సత్యము నా మనస్సు మరియు చిత్తముతో మాట్లాడింది; కొన్నిసార్లు, నేను ప్రోత్సహించబడి వెళ్ళాను; కొన్నిసార్లు, నేను ఒప్పించబడ్డాను.

"దేవుడు యే విధముగా ప్రత్యక్షమైనప్పటికే, నేను అయన సన్నిధిని గౌరవించుచున్నాను. దేవుని దృశ్య సన్నిధిని అంత అద్భుతముగా నేను మరలా చూడకపోవచ్చు, కాని నేను ఆరాధన చేసిన ప్రతిసారి ఆయన సన్నిధిలోనికి ప్రవేశించగలను."

## సమూహ సంభాషణ

» ఈ పాఠము యొక్క అభ్యాసిక అనువర్తన కొరకు, ఈ క్రింది విషయమును చర్చించండి:

*ఎస్తేర్ ఒక నిజాయితీగల క్రైస్తవురాలు మరియు తన గ్రామములోని ఆరాధనా కూడికలకు హాజరగుట ఆమెకు చాలా ఇష్టం. శక్తివంతమైన సంగీతము మరియు సహవాసము ఆమె అనుదిన జీవిత సమస్యలను మరచిపోవుటకు మంచి అవకాశమునిస్తాయి. ఆమె తన పూర్ణ మనస్సుతో దేవుని ఆరాధించుచుండగా అనుభవించు భావనలు మరియు భావోద్వేగములు ఆమెకు చాలా ఇష్టం. అయితే, ఎస్తేర్ ఆదివార ఉదయకాల ఆరాధనలో పెట్టు కృషిని తన వైవాహిక జీవితము మరియు అనుదిన జీవిత బాధ్యతలలో పెట్టలేకపోతుంది. మీరు ఎస్తేర్ కు ఏమని సలహా ఇస్తారు?*

## పాఠం 3 సమీక్ష

1. మనము ఆరాధించు విధానమును దేవుడు పట్టించుకుంటాడు ఎందుకంటే:

   - మనము ఆరాధించు విధానము దేవుని గూర్చి మనకున్న అవగాహనను ప్రభావితము చేస్తుంది.
   - మనము ఆరాధించు విధానము మనము ఎందుకు ఆరాధించుచున్నమో చూపుతుంది.

2. ఆరాధన అనగా సంబంధము – దేవునితో నడచుట.

   - ఆదాము హవ్వల కొరకు ఆరాధన మాధ్యమములను దేవుడు ఇచ్చాడు.
   - అబ్రాహాము కొరకు ఆరాధనను సాధ్యపరచుటకు దేవుడు మొదటి అడుగు వేశాడు.
   - దేవుని కృప యాకోబు ఆరాధనను సాధ్యపరచింది.
   - మనము దేవునితో నడచినప్పుడు, మన జీవితములు మార్చబడతాయి.

3. ఆరాధన విధేయతతో ఆరంభమవుతుంది.

   - ఆరాధన కేవలం ఒక భావన లేక భావోద్వేగము మాత్రమే కాదు.
   - ఆరాధన దేవుని ఆజ్ఞలకు క్రియాత్మక స్పందన అయ్యున్నది.
   - దేవునికి విధేయత చూపుట ఆయనతో మన సంబంధమును బలపరుస్తుంది.

4. ఆరాధనలో ఆచారము కూడా ఉంటుంది (పాత నిబంధన బలులు).

   - బలులు దేవునికి సంపూర్ణ సమర్పణను సూచించాయి (రోమా. 12:1).
   - దేవుడు తన సన్నిధినిచ్చి నిజమైన ఆరాధనను గౌరవించాడు (2 దిన. 5)
   - బహిరంగ ఆచారము అనునది విధేయతగల హృదయములో నుండి పుట్టాలి.

5. ఆరాధనలో స్తుతి (కీర్తనలు) భాగమైయున్నది.

   - ఆరాధనలో స్తుతి భాగమైయున్నదని కీర్తనల గ్రంథము చూపుతుంది.
   - ఆరాధనలో విలాపము భాగమైయున్నదని కీర్తనల గ్రంథము చూపుతుంది.

6. ఆరాధనలో ప్రకటన (ప్రవక్తలు) భాగమైయున్నది.

   - ఆరాధన అంటే కేవలం స్తుతి మాత్రమే కాదు; అది సత్యమును ప్రకటించుట కూడా అయ్యున్నది. ప్రసంగము ఆరాధన అయ్యున్నది.
   - వాస్తవికతలేని ఆచారము ఆరాధన కాదని ప్రవక్తలు బోధించారు.
   - నిజమైన ఆరాధన మన నుండి ఉత్తమమైనదానిని కోరుతుందని ప్రవక్తలు బోధించారు.
   - నిజమైన ఆరాధనలో జీవితమంతా భాగమైయున్నదని ప్రవక్తలు బోధించారు.

## పాఠం 3 అభ్యాసములు

1. పాత నిబంధన ఆరాధనను గూర్చి ఈ పాఠములో మీరు నేర్చుకున్న మూడు నియమములను తెలుపండి. మీ సంఘము యొక్క ఆరాధనలో మీరు ప్రతి నియమమును అనువర్తించగల ఆచరణాత్మక విధానములను గూర్చి ఒక పేజీ వ్రాయండి.

2. తరువాత పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠములో నుండి మీరు ఒక పరీక్షను వ్రాస్తారు. సిద్ధపడుట కొరకు పరీక్షా ప్రశ్నలను జాగ్రత్తగా చదవండి.

## పాఠం 3 పరీక్ష

1. ఈ పాఠము నుండి, దేవుడు ఆరాధనను తిరస్కరించిన రెండు బైబిలు ఉదాహరణలను తెలుపండి.

2. దేవునితో నడుచుట అను పదము ఆరాధనలో దేవునితో _________ భాగమైయున్నది అని చూపుతుంది.

3. ఈ పాఠములో నుండి, దేవుడు కృపతో ఆయనను ఆరాధించుటకు అనుమతించిన ముగ్గురు అయోగ్యమైన ప్రజల పేర్లను వ్రాయండి.

4. నిజమైన ఆరాధన ______________ను కోరుతుంది అని అబ్రాహాము ఇస్సాకును అర్పించుట చూపుతుంది.

5. హేబెలు ఆరాధన మరియు కయీను ఆరాధన మధ్య ఉన్న వ్యత్యాసము ఏమిటి?

6. బలి అర్పించబోవు జంతువు మీద ఆరాధకుడు తన చేతులు ఉంచుట యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

7. కీర్తనల గ్రంథములో, రెండు రకముల స్తుతులు ఉన్నాయి. దేవుని స్వభావము మరియు ఆయన చేసిన గొప్ప కార్యముల కొరకు చేయు స్తుతులను ________ స్తుతి అంటారు; ప్రత్యేకముముగా దేనిని తెలియజేయని స్తుతిని ________ స్తుతి అని పిలుస్తారు.

8. దేవుని సందేశము యొక్క ____________ ఆరాధన అని ప్రవక్తలు చూపారు.

9. ఆరాధనను గూర్చి ప్రవక్తలు ఇచ్చిన సందేశములోని మూడు విషయములను తెలుపండి.

10. ఆరాధనలోని రెండు అపాయకరమైన అసమతుల్యతలను తెలుపండి.

11. మీరు కంటస్థం చేసిన మీకా 6:6-8ని వ్రాయండి.

# పాఠం 4
# క్రొత్త నిబంధనలో ఆరాధన

## పాఠ్య ఉద్దేశ్యములు

1. యేసు ఆరాధనను యే విధముగా నెరవేర్చాడో అర్థము చేసుకోండి.
2. సువార్తలు, అపొస్తలుల కార్యములు మరియు ప్రకటన గ్రంథము నుండి అబద్ధ రకముల ఆరాధనను గుర్తించండి.
3. ఆరాధన మరియు సువార్త ప్రకటన రెంటి కొరకు వ్యక్తిగత సమర్పణను చేసుకోండి.
4. పత్రికలలో నుండి, ఆదిమ సంఘములో ఆరాధనలోని ప్రాధమిక అంశములను తెలుసుకోండి.
5. దేవుని మీద దృష్టిపెట్టు ఆరాధనను అనుభవించండి.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*రోమా. 12:1-2ను కంఠస్థం చేయండి.*

## పరిచయం

పాత నిబంధనలో నుండి ఆరాధనను గూర్చి వారు నేర్చుకున్న విషయములను చర్చించుటకు కాపరులైన జేమ్స్, ఇనోక్, గిడియోన్, మరియు జేసన్ మరలా కలుసుకున్నారు.

సాంప్రదాయిక ఆరాధనకు విలువనిచ్చు జేమ్స్ ఇలా అన్నాడు, " నా సంఘము సరియైన ఆరాధనను చేయుచున్నట్లు పాత నిబంధన రుజువు చేస్తుంది అని నేను భావిస్తున్నాను. దేవాలయములో ఆరాధన అధికారికముగాను, క్రమముగాను ఉండేది. మేము అలానే చేయుటకు ప్రయత్నిస్తాము."

> **"ఆరాధన క్రైస్తవ సంఘము యొక్క సర్వోన్నతమైన మరియు ఏకైక అంతముకాని కార్యమైయున్నది. అది మాత్రమే పరలోకము వరకు నిలిచియుంటుంది... కాని సంఘములోని కార్యకలాపాలన్నీ గతించిపోతాయి."**
>
> **డబ్ల్యు. నికోల్స్**

ఇనోక్ నవ్వుతు ఇలా అన్నాడు, “అవును, కాని ప్రవక్తలు చెప్పిన మాటలను నీవు చదివావా? దేవాలయములోని అధికారిక ఆరాధనలో ప్రాముఖ్యత ఏమియులేదు! హృదయపూర్వక ఆరాధన దేవని సంతోషపరుస్తుంది. మా సమకాలీన ఆరాధనలో మేము ఇలానే చేస్తాము; మేము నూతన తరమువారి హృదయములను తాకుతున్నాము.”

విసుగుచెంది గిడియోన్ ఇలా అన్నాడు, “మనము ఆరాధనను గూర్చిన అధ్యయనమును ఆరంభించిన నాటి నుండి కొంచెము కూడా ముందుకు సాగలేదు. ‘మీరు ఇలానే ఆరాధన చేయాలి’ అని దేవుడు ఎందుకు చెప్పకూడదు?”

జేసన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు, “మనము ఓటమినంగీకరించవద్దు. మనము క్రొత్త నిబంధన క్రైస్తవులము; బహుశా క్రొత్త నిబంధన మన ప్రశ్నలకు జవాబివ్వవచ్చు. క్రొత్త నిబంధనలో ఆరాధనను చదివి, అది ఏమి చెబుతుందో చూద్దాము.”

» క్రొత్త నిబంధనలో ఆరాధన ఏ విధముగా మార్పుచెందింది? ఆదిమ సంఘములోని ఆరాధన మందిరము మరియు దేవాలయములోని ఆరాధన కంటే యే విధముగా భిన్నముగా ఉన్నది? క్రొత్త నిబంధన ఆరాధనను గూర్చి మీకిప్పటికే తెలిసిన విషయములను సంగ్రహించండి.

## సువార్తలు: యేసు క్రీస్తులో ఆరాధన నెరవేర్చబడుతుంది

క్రొత్త నిబంధనలో కనిపించు ఆరాధన అను మాటలో సగభాగం సువార్తలలోనే ఉన్నవి. యేసు ఆరాధనకు అత్యున్నతమైన నెరవేర్పు అయ్యున్నాడు అని సువార్తలు చూపుతాయి. ఆయన ఆరాధనను రెండు విధాలుగా నెరవేర్చుతాడు.

1. ఆయన మానవత్వములో, యేసు ఆరాధనకు మాదిరిని చూపాడు.
2. ఆయన దైవత్వములో, యేసు ఆరాధించబడినాడు.

## ఆయన మానవత్వములో, యేసు ఆరాధనకు ఉన్నతమైన మాదిరి అయ్యున్నాడు

యేసు నిజమైన ఆరాధనకు మాదిరిగా ఉన్నాడు. ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించువారిని దేవుడు వెదకుచున్నాడని యేసు సమరయ స్త్రీకి చెప్పాడు (యోహాను 4:24). ఆయన వ్యక్తిగత ఆరాధన ఆచారములలో కూడా (బైబిలు అధ్యయనము, ప్రార్థన, సమాజ మందిరములో మరియు దేవాలయములో హాజరగుట), ఆత్మతోను సత్యముతోను ఆరాధించుట అంటే ఏమిటో యేసు చూపాడు.

### యేసు ఆరాధన స్థలమును ప్రేమించాడు.

ఆరాధన స్థలము పట్ల యేసు కలిగియుండిన ప్రేమను లూకా చూపాడు. బాలునిగా కూడా, యేసు దేవాలయమును తన తండ్రి ఇంటిగా గుర్తించాడు (లూకా 2:41-49). దేవాలయ ఆరాధనలో పరిశుద్ధత కొరకు ఆయన ఆసక్తిని కలిగియుండినాడు; దేవాలయమును దుర్వినియోగం చేస్తున్నవారిని ఆయన రెండుమార్లు త్రోలివేశాడు.[22]

22 యోహాను 2:13-16 మొదటి సారి శుద్ధి చేయుటను గూర్చి మాట్లాడుతుంది. మత్తయి 21:12-27, మార్కు 11:15-17, మరియు లూకా 19:45-46 ఆయన భూలోక పరిచర్య యొక్క చివరి వారములో రెండవసారి శుద్ధిచేయుటను గూర్చి నివేదిస్తాయి.

ఆయన బహిరంగ పరిచర్య యొక్క ఆరంభ దినములలో, యేసు విశ్రాంతి దినమున ఆచారపరంగా నజరేతులోని సమాజ మందిరములోనికి వెళ్లాడు (లూకా 4:16). ఆయన భూలోక పరిచర్య అంతటిలో, యేసు తరచుగా సమాజ మందిరములను దర్శించాడు.

### దేవుడు మినహా ఎవరినైనా లేక దేనినైనా ఆరాధించుటకు యేసు నిరాకరించాడు.

అరణ్యములో, అబద్ధ ఆరాధన కొరకు కలిగిన శోధనను యేసు తిరస్కరించాడు.

» మత్తయి 4:9-10ని చదవండి.

సృష్టికర్తనుగాక సృష్టిని ఆరాధించుటకు శోధన లేఖనములో తరచుగా కనబడు ఒక అంశమైయున్నది. పాత నిబంధనలో విగ్రహారాధనకు ఇది మూలముగా ఉన్నది. క్రూర మృగము మరియు ఘటసర్పము యొక్క ఆరాధన, మరియు దేవుడు మరియు గొర్రెపిల్ల యొక్క ఆరాధన మధ్య ఇన్న వ్యత్యాసమును ప్రకటన గ్రంథము చూపుతుంది. యేసు సృష్టము ఆరాధించుటకు నిరాకరించాడు.[23]

### యేసు అలవాటుగా ప్రార్థన చేసేవాడు.

యేసు పరిచర్య అంతటిలో ప్రార్థన ప్రాముఖ్యమైయుండినది. యేసు ప్రార్థన చేశాడు అని సువార్తలు పదిహేనుసార్లు నివేదిస్తాయి. కొన్ని సందర్భములలో, ఆయన రాత్రంతా తన తండ్రితో ఒంటరిగా గడిపాడు. పన్నెండుమంది శిష్యులను ఎన్నుకొనుటకు ముందు, ఆయన ఒక రాత్రి ప్రార్థనలో గడిపాడు (లూకా 6:12). ఆయన శిష్యులతో ఆయన గడిపిన చివరి ఘడియలలో, యేసు శిష్యుల కొరకు మరియు తరువాత ఆయనను నమ్మువారందరి కొరకు ఆయన ప్రార్థించాడు (యోహాను 17). సిలువను ఎదుర్కొనుచు, ఆయన ప్రార్థించుటకు గెత్సేమనేకు వెళ్లాడు (మత్తయి 26:36-42). ప్రార్థన యేసు ఆరాధనలో ప్రాముఖ్యమైయుండెను.

### యేసు నిజమైన ఆరాధనను వివరించాడు.

ఆయన సొంత క్రియల ద్వారా ఆరాధనకు మాదిరిని చూపుటతో పాటుగా, యేసు తరచుగా ఆరాధనను గూర్చి బోధించాడు. నిజమైన ఆరాధనను గూర్చి ఆయన సమరయ స్త్రీకి బోధించాడు. యేసు ఒక మాదిరికరమైన ప్రార్థనను శిష్యులకు నేర్పించి, ఉపమానముల ద్వారా ప్రార్థనను గూర్చి బోధించాడు (లూకా 11:5-8, లూకా 18:1-14).

» లూకా 11:1-4ను చదవండి.

ప్రార్థన ఆరాధనా హృదయములో నుండి వెలువడాలని యేసు మాదిరికరమైన ప్రార్థన చూపుతుంది. ప్రార్థన ఇలా ఆరంభమవుతుంది, "నీ నామము పరిశుద్ధపరచబడు గాక." పరిశుద్ధపరచబడుట అంటే పరిశుద్ధమైనదిగా గౌరవించుట. ప్రార్థనలో, మనము దేవుడు పరిశుద్ధుడు అని గుర్తిస్తాము.

---

23 యేసు రోమా. 1:25లో ప్రస్తావించబడిన ప్రజల వలె లేడు.

## యేసు అబద్ధ ఆరాధనను గద్దించాడు.

నిజమైన ఆరాధన ఆత్మతోను, సత్యముతోను ఆరాధన అయితే, అబద్ధ ఆరాధన దీనిని అందుకోలేనిదిగా ఉన్నది. యేసు వీటిని తిరస్కరించాడు:

### 1. వేషధారణతో కూడిక ఆరాధన

కొండమీద ప్రసంగములో, సరికాని కారణముల కొరకు సరియైన పనులను చేయుట సాధ్యమే అని యేసు హెచ్చరించాడు. పేదలకిచ్చుట, ప్రార్థించుట, ఉపవాసముండుట అన్నీ ఆరాధనలో భాగములైయున్నవి. ఇతరులను మెప్పించుటకు ఈ పనులను చేయుచున్నవారిని యేసు హెచ్చరించాడు (మత్తయి 6:1-18). నిజమైన ఆరాధకులు దేవుని ఆరాధించుట కొరకు ఈ కార్యములను చేస్తారు.

మత్తయి 23లో, ఆరాధనను గూర్చి సరియైన విషయములను బోధించుచు, హృదయములను మాత్రం దేవునికి దూరముగా కలిగియున్న మత నాయకులను యేసు గద్దించాడు. వారి బోధనలు సరియైనవేగాని, వారి హృదయములు మాత్రం సరికానివి అని యేసు చెప్పాడు; వారు వేషధారులు.

### 2. ధర్మశాస్త్రవాద ఆరాధన

ఒక అపాయము వేషధారణ ఆరాధన; ఆరాధన దేవుని సంతోషపరచుటకు బదులుగా, చూచువారిని మెప్పించుటకు ప్రయత్నిస్తుంది. మరొక అపాయము ధర్మశాస్త్రవాదము; కొన్ని అర్హతలను కలిగియుండుట ద్వారా దేవుని కటాక్షమును సంపాదించుకొనుటకు ఉద్దేశించు ఆరాధన. మన ఆరాధనా కార్యముల ద్వారా దేవుని కటాక్షమును సంపాదించుటకు మనము ప్రయత్నించినప్పుడు, మనము నిజమైన ఆరాధనలోని వాస్తవికతను కోల్పోతాము. ఆరాధన పని అవుతుంది, మరియు దాని ద్వారా దేవుని మంచితనమునకు ఆనందముగా స్పందించుటకు బదులుగా దేవుని ఆమోదమును సంపాదించుటకు ప్రయత్నిస్తాము.

యేసు వారి ఆచారములను ఉల్లంఘించినప్పుడు ఇస్రయేలూలోని మత నాయకులకు కోపము పుట్టించాడు.[24] యేసు ధర్మశాస్త్రమును లేక ధర్మశాస్త్రములోని ఆత్మను ఉల్లంఘించలేదు; పరిసయ్యుల ధర్మశాస్త్రవాదము ద్వారా అనేక సంవత్సరములుగా ఎదిగిన మానవ సంప్రదాయములను ఆయన ఉల్లంఘించాడు. పరిసయ్యులకు, ఇవి స్వయంగా ధర్మశాస్త్రమంత ప్రాముఖ్యమైనవిగా ఉన్నాయి. ధర్మశాస్త్రమును పాటించుట దేవుని కటాక్షమును సంపాదిస్తుంది అని వారు నమ్మారు. ధర్మశాస్త్రవాదమును ఈ విధముగా నిర్వచించవచ్చు: కొన్ని అర్హతలను నెరవేర్చుట ద్వారా దేవుని కటాక్షమును పొందుటకు ప్రయత్నము. యేసు వేషధారణను ఎంత బలముగా తిరస్కరించాడో. ధర్మశాస్త్రవాదమును కూడా అంతే బలముగా తిరస్కరించాడు.

---

24 మత్తయి 12:1-14, లూకా 13:10-17, యోహాను 5:8-18, మరియు ఇతర వచనములు.

## ఆయన దైవత్వములో, యేసు ఆరాధించబడినాడు

ఆయన మరణ పునరుత్థానము తరువాత, **యేసు తండ్రి యొక్క కుడిపార్శ్వమున కూర్చొని సరియైన రీతిలోనే ఆరాధనను పొందియున్నాడు** (ప్రకటన 5:12-14). ఫిలిప్పీ. 2లో పౌలు ఈ మార్పును గూర్చి వ్రాశాడు. యేసు తనను తాను స్వేచ్ఛగా తగ్గించుకొనుట వలన, ఇప్పుడు ఆయన ఘనపరచబడి, ఆరాధించబడుతున్నాడు.

> అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీయులకు 2:9-11).

మత్తయి 18:20లో, ఆయన ఆరాధనకు పాత్రుడు అని యేసు సాక్ష్యమిచ్చాడు. యూదా ఆచారములో, ప్రార్థన మరియు ఆరాధన కొరకు సమాజ మందిరములో కూడుకొనుటకు కనీసం 10 మంది పురుషులు కావాలి. యేసు తన శిష్యులతో ఇలా అన్నాడు, "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను." సంఘములో, **యేసు సన్నిధి ఆరాధనను నిర్ధారిస్తుందిగాని, కూడివచ్చిన ప్రజల సంఖ్య కాదు.**

ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను గమనించిన సమూహముల మీద ఆయన కలిగియుండిన ప్రభావము ద్వారా, తాను ఆరాధనకు పాత్రుడను అని యేసు చూపుతున్నాడు. వారు ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను చూసినప్పుడు, **ప్రజలు దేవుని మహిమపరచారు**, ఇది ఆరాధన కార్యము. ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను చూసిన ప్రజలంతా ఆశ్చర్యపోయారు (మార్కు 1:23-27).

శిష్యులతో ఆయన గడిపిన చివరి రాత్రిలో, యేసు పస్కా భోజనము చేశాడు. ఈ భోజనము సాంప్రదాయిక యూదుల పస్కా భోజనమును పోలియున్నప్పటికీ, యేసు తన శిష్యులకు ఇలా చెప్పినప్పుడు దానికి ఒక నూతన అర్థమునిచ్చాడు "ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము ...ఈ గిన్నె మీకొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన" (లూకా 22:19-20).

» లూకా 22:13-20ని చదవండి.

ఆయనను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయమని ఆయన వారిని ఆజ్ఞాపించాడు. **ప్రభువు బల్ల క్రీస్తు మీద, అనగా పస్కాకు పరిపూర్ణమైన నెరవేర్పు మీద దృష్టిపెట్టింది.**

## నేటి బైబిలానుసారమైన ఆరాధన

యేసు అబద్ధ ఆరాధనను గద్దించుట మరియు నిజమైన ఆరాధనకు తనను మాదిరిగా చూపుట, మన ఆరాధన నిజాయితీగా ఉండాలని, ఇతరులను మెప్పించుట కొరకు చేయకూడదు అని తెలియజేస్తుంది. నిజమైన ఆరాధన ఇతరులను సంతోషపరచుట గాక తండ్రిని సంతోషపరచుట కొరకు ఉద్దేశించబడింది.

ఇది సంఘ నాయకుల కొరకు స్థిరమైన శోధనగా ఉన్నది. ప్రసంగము మరియు ఆరాధన నాయకత్వము బహిరంగముగా జరుగుతుంది కాబట్టి, ఆరాధన కంటే ఎక్కువగా మనము ప్రదర్శించునట్లు శోధింపబడవచ్చు. దేవుని ఘనపరచుటకు బదులుగా ప్రజలను సంతోషపరచుట మీద మనము దృష్టిపెట్టినప్పుడు, మనము ఆరాధననుగాక ప్రదర్శనను చేస్తాము.

ఒక నాయకుడు అబద్ధ ఆరాధన చేయునట్లు కలుగు శోధన ఏమిటి?

- వినువారు ఇష్టపడతారు కాబట్టి ప్రసంగము కొరకు వాక్యభాగమును ఎన్నుకొనుట
- దేవుని కంటే ఎక్కువగా వినువారితో మాట్లాడు ప్రార్థన
- ఇచ్చువానిని ఆకర్షించు విధముగా కానుకను అర్పించుట
- దేవునికిగాక వాయించువానికి ఘనతను తెచ్చు సంగీతం

**నిజమైన ఆరాధన కేవలం దేవునికి మాత్రమే చెందుతుంది అని యేసు యొక్క బోధన మరియు మాదిరి తెలియజేస్తాయి.** ఆరాధన మనలను గూర్చినది కాదుగాని, ఆయనను గూర్చినదే.

### చెకప్

"నేను ఆరాధనను నడిపించునప్పుడు ఎవరికి మహిమ కలుగుతుంది? నేను దేవుని మహిమ కొరకు ప్రసంగిస్తానా, పాడతానా, ప్రార్థిస్తానా, మరియు ఇస్తానా, లేక నా సొంత గుర్తింపు కొరకు చేస్తానా? నేను నిజముగా ఆరాధించుచున్నానా?"

## అపొస్తలుల కార్యములు: ఆరాధన మరియు సువార్త ప్రకటన


ఆరాధన సువార్త ప్రకటనతో దగ్గర సంబంధము కలిగియున్నది. అవిశ్వాసులు సువార్తను విని, స్పందించినప్పుడు ఆరాధకులు అవుతారు. అపొస్తలుల కార్యములూ ఆరాధన మరియు సువార్త ప్రకటన మధ్య ఉన్న సంబంధమును చూపుతుంది.

ఆరాధన సువార్త ప్రకటనలోనికి నడిపిస్తుందని యెషయా 6:8 చూపుతుంది; యెషయా ఆరాధనకు ఇచ్చిన ప్రతిస్పందన ఏమనగా, "నేనున్నాను! నన్ను పంపుము." మనము నిజముగా ఆరాధించినప్పుడు, సువార్త ప్రకటన కొరకు మనము ఆసక్తిని పొందుతాము. ఆరాధనలో, మనము దేవుని చూస్తాము మరియు మన లోకము యొక్క అవసరతలను దేవుని కన్నుల నుండి చూస్తాము. ఆరాధన సువార్తికులను సిద్ధపరుస్తుంది.

ఆరాధన సువార్త ప్రకటించుట కొరకు సంఘమును ప్రేరేపిస్తుంది. సంఘము అవిశ్వాసులను క్రీస్తులోనికి నడిపించుచుండగా, నూతన విశ్వాసులు ఆరాధకులవుతారు. ఈ నూతన ఆరాధకులు తరువాత సువార్తను ప్రకటించుటకు ప్రేరేపించబడతారు.

అపొస్తలుల కార్యములు ఈ ప్రక్రియను కార్యరూపములో చూపుతుంది. ఎఫెసులో పౌలు బోధించిన తరువాత, ప్రజలు డయానా ఆరాధన నుండి మరియు వారి హస్తముల చేసుకొనిన దేవతల ఆరాధన నుండి నిజమైన దేవుని ఆరాధించుట వైపుకు తిరిగారు (అపొ. 19:26-27). మనము క్రీస్తును ప్రకటించుచుండగా, క్రొత్త విశ్వాసులు రాజ్యములోనికి ఆకర్షించబడతారు; వారు ఆరాధకులవుతారు. సువార్త ప్రకటన ఆరాధకులను సిద్ధపరుస్తుంది.

## నిజమైన ఆరాధన సువార్త ప్రకటను ప్రేరేపిస్తుంది.




అపొస్తలుల కార్యములు శిష్యులు ఆరాధించుటతో ఆరంభమవుతుంది; వారు ఏక మనస్సు కలిగి ప్రార్థన చేసిరి (అపొ. 1:14). పౌలు రోమాలో సువార్త ప్రకటించుట ద్వారా అపొస్తలుల కార్యములు ముగుస్తుంది; అతడు "ఏ ఆటంకమునులేకపూర్ణధైర్యముతో దేవునిరాజ్యమునుగూర్చి ప్రకటించుచు, ప్రభువైన యేసు క్రీస్తునుగూర్చిన సంగతులు బోధించుచు ఉండెను" (అపొ. 28:31).

ఆదిమ క్రైస్తవుల యొక్క ఆరాధన సువార్త ప్రకటనలోనికి నడిపిస్తుంది. పౌలు, బర్నబాల పిలుపు ఆరాధన నేపథ్యములో జరిగింది.

> వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ—నేను బర్నబాను సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను. అంతట వారు ఉపవాసముండి ప్రార్థనచేసి వారిమీద చేతులుంచి వారిని పంపిరి (అపొస్తలుల కార్యములు 13:2-3).

నిజమైన ఆరాధన సువార్త ప్రకటనను ప్రేరేపిస్తుంది.

## ప్రభావవంతమైన ఆరాధన ఆరాధకులను సిద్ధపరుస్తుంది

అపొస్తలుల కార్యములు అంతట, శిష్యులు ఆరాధనలో పాలుపంచుకున్నారు. పెంతెకొస్తు దినమున, మూడు వేలమంది రక్షణపొందారు. ఈ క్రొత్త విశ్వాసులు ఆరాధకులైయ్యారు; వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి (అపొస్తలుల కార్యములు 2:42).

» ఆదిమ సంఘములో ఆరాధనను గూర్చిన ఒక అవగాహనను పొందుటకు అపొ. 2:42-46ను చదవండి.

యూదులైన క్రైస్తవులు దేవాలయములో ఆరాధించుటను కొనసాగించారు.[25] అంతేగాక, యూదులైన క్రైస్తవులు మరియు అన్య క్రైస్తవులు ఆరాధన కొరకు సమాజ మందిరములో కూడుకునేవారు. చాలా పట్టణములలో, పౌలు తన పరిచర్యను సమాజ మందిరములలో ఆరంభించి, యేసు పాత నిబంధన వాగ్దానములకు నెరవేర్పుగా ఉన్నాడని చూపాడు. [26] వ్యక్తిగత గృహములలో కూడా ఆరాధన జరిగింది. సహవాసము మరియు ఆరాధన కొరకు విశ్వాసులు ఇంటింటికి వెళ్లేవారు (అపొ. 2:46). పౌలు వ్రాసిన పత్రికలలో గృహములలో కూడుకొనుచున్న సంఘములకు కూడా అభివాదములు తెలుపబడినవి.[27] ఆదిమ సంఘము యొక్క సువార్త ప్రకటన ఒక నూతన ఆరాధకుల సమాజమును సృష్టించింది.

## మార్స్ హిల్ యొద్ద సువార్త ప్రకటన

మార్స్ హిల్ మీద పౌలు ఇచ్చిన సందేశం సువార్త ప్రకటన మరియు ఆరాధనకు మధ్య ఉన్న సంబంధమును చూపు ఒక విశిష్టమైన వాక్యభాగమైయున్నది (అపొ. 17:16-34). ఏథెన్సులో, విగ్రహారాధనతో నిండియున్న సంస్కృతిని పౌలు నిలదీశాడు. విగ్రహముల యొక్క అబద్ధ ఆరాధన మరియు యెహోవా యొక్క నిజమైన ఆరాధన మధ్య పౌలు వ్యత్యాసమును చూపాడు.

### ఏథెన్సువారు బహు దేవతాభక్తిగలవారు (అపొ. 17:22).

ఏథెన్సు ప్రజలు అరాధకులు, కాని వారు నిజ దేవుని ఆరాధించలేదు. వారి ఆరాధన అబద్ధము. కేవలం ఆరాధన మాత్రమే సరిపోదు; ఆరాధన సరియైన విషయము మీద దృష్టిపెట్టవలసియున్నది.

### ఏథెన్సువారు తెలియకుండా ఆరాధించారు (అపొ. 17:23).

వారు ఎవరిని ఆరాధించుచున్నారో వారికి తెలియదు. వారు వెదకుచున్న దేవుని గూర్చి పౌలు వారికి ప్రకటించాడు. ఆయన యొద్దకు వచ్చుటకు మరియు ఆయనను కనుగొనుటకు దేవుడు సకల జనులకు అవకాశమునిచ్చియున్నాడని అతడు వారికి చెప్పాడు. ఈ మాట చీకటిలో ఉన్నవారిని సూచిస్తుంది. దేవుని కొరకు మనుష్యుడు కలిగియున్న ఆకలి సువార్త కొరకు ద్వారమును తెరచింది.

### ఏథెన్సువారు అసమర్థుడైన దేవతను ఆరాధించారు.

యెహోవా అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువ యున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడువాడు కాడు (అపొస్తలుల కార్యములు 17:25). ఏథెన్సువారి దేవత సమర్థవంతమైనది కాదు కాబట్టి, వారి ఆరాధన అబద్ధపు ఆరాధన. నిజమైన దేవుడు అందరికీ జీవమునిస్తాడు; ఆయనకు ఏమియు అవసరములేదు. ఆయనకు మన ఆరాధన అవసరమైయున్నది కాబట్టి మనము ఆరాధించముగాని, ఆయన మన ఆరాధనకు పాత్రుడు కాబట్టి మనము దేవుని ఆరాధిస్తాము.

పౌలు విగ్రహములకు మరియు నిజమైన దేవునికి మధ్య వ్యత్యాసమును చూపాడు.

25 అపొ. 2:46, అపొ. 3:1, 11-26; అపొ. 4:2, అపొ. 5:12, 42

26 అపొ. 13:14-15, అపొ. 14:1, అపొ. 17:1, 10; అపొ. 18:4, 19; అపొ. 19:8

27 రోమా. 16:5, 1 కొరింథీ. 16:19, కొలస్సీ. 4:15, ఫిలేమోను 1:2

1. **దేవుడు సృష్టికర్త.** ఆయన జగత్తును అందలి సమస్తమును నిర్మించాడు... ఆయన భూమ్యాకాశములకు దేవుడు (అపొ. 17:24). మనుష్యుల చేతులతో చేయబడిన విగ్రహములకు భిన్నముగా దేవుడు మనుష్యుని సృష్టించాడు; (అపొ. 17:18) ఆయన సర్వలోకమునకు సృష్టికర్త.

2. **దేవుడు సమీపమున ఉన్నాడు.** ఆయన మనకు దూరముగా లేడు (అపొ. 17:27). దేవుడు సర్వోత్కృష్టుడైనప్పటికీ, ఆయన మన లోకములోనికి ప్రవేశించి, ప్రతి ఆరాధకునికి సమీపముగా ఉన్నాడు.

3. **పశ్చాత్తాపపడుటకు నిరాకరించువారికి దేవుడు తీర్పుతీర్చుతాడు** (అపొ. 17:30-31). దేవుడు తిరుగుబాటును సహించలేని నీతిగల న్యాయాధిపతి అని సత్యముతో ఆరాధన గుర్తిస్తుంది. ఆరాధనలో, మనలను మనము ఆయన సార్వభౌమత్వమునకు అప్పగించుకుంటాము.

4. **దేవుడు యేసును మృతులలో నుండి లేపియున్నాడు, మరియు యేసు ఆరాధనకు యోగ్యుడు అని చూపాడు** (అపొ. 17:31). యేసు స్వేచ్ఛగా తనను తాను మరణమునొందుటకు అప్పగించుకున్నాడు; ఇప్పుడు ఆయన తండ్రి యొద్దకు హెచ్చించబడ్డాడు, "అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీయులకు 2:10-11).

ఏథెన్సులో పౌలు సందేశం విగ్రహముల యొక్క అబద్ధ ఆరాధనను యెహోవా యొక్క నిజమైన ఆరాధనను గూర్చిన సువార్తను ఉపయోగించి ఖండించింది. ప్రభావవంతమైన సువార్త ప్రకటన ఆరాధకులను తయారుచేస్తుంది.

## ఆరాధనలోని అపాయములు: సువార్త ప్రకటనలేని ఆరాధన

అనేక సంఘములు ఆరాధనను సువార్త ప్రకటన మరియు మిషన్ పరిచర్య నుండి దూరముగా ఉంచుతాయి. "మేము సువార్త ప్రకటన భారము కలిగియున్నాము. నశించినవారికి సువార్త ప్రకటించుట మా ధ్యేయం" అని పలు సంఘములు చెబుతుంటాయి. ఈ సంఘములు ఆరాధన మీద ఎక్కువ ఆసక్తిని పెట్టవు. ఇతర సంఘములు ఇలా అంటాయి, "సంఘము యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము ఆరాధన అని నేను నమ్ముచున్నాము. ఇతరులు సువార్త ప్రకటించవచ్చు; కాని నా లక్ష్యం మాత్రం ఆరాధనే."

సంఘము ఆరాధన **మరియు** సువార్త ప్రకటన రెంటి పట్ల సమర్పణ కలిగియుండాలని అపొస్తలుల కార్యములు చూపుతుంది. నిజమైన ఆరాధన సువార్త ప్రకటన కొరకు మనకు ఆసక్తిని కలిగిస్తుంది. ప్రభావవంతమైన సువార్త ప్రకటన నిజమైన ఆరాధకులను సృష్టిస్తుంది.

మనము సువార్త ప్రకటనను మరియు ఆరాధనను విడదీయకూడదు. సువార్త ప్రకటనను ప్రేరేపించని ఆరాధన ప్రధానముగా మనలను మనము ప్రేరేపించుకొనుటకు చేయబడు స్వార్థపు ఆరాధన అవుతుంది. ఆరాధించుటకు నడిపించని సువార్త ప్రకటన నిజముగా దేవుని చూడలేని పైపై భక్తిగల క్రైస్తవులను లేవనెత్తుతుంది.

బైబిలానుసారమైన ఆరాధనలో, సువార్త ప్రకటన కొరకు మనము నూతన ఆసక్తిని పొందుకుంటాము. యెషయా వలె, దేవుని గూర్చి మనము కలిగియున్న అభిప్రాయం అవసరతలో ఉన్న లోకమును గూర్చి మనకున్న అభిప్రాయముతో ముడిపడి ఉంటుంది. యెషయా వలె, దేవుని యెడల మనము కలిగియుండు ఆరాధనా సమర్పణ ఈ విధముగా చెప్పునట్లు మనలను నడిపిస్తుంది, “నేనున్నాను! నన్ను పంపుము.”

### చెకప్

మిమ్మును మీరు ఇలా ప్రశ్నించుకోండి, "అవిశ్వాసులతో సువార్త ప్రకటించునట్లు ఆరాధన నన్ను పురికొల్పుతుందా? దేవుని యొద్దకు నూతన ఆరాధకులను తెచ్చు ఆసక్తి నాలో ఉందా?"

## పత్రికలు: ఆదిమ సంఘములో ఆరాధన

యూదుల ఆరాధన కొరకు ప్రత్యేకమైన మార్గదర్శకములను ఇచ్చిన పాత నిబంధనకు భిన్నముగా, క్రొత్త నిబంధన సంఘములో ఆరాధన కొరకు చాలా తక్కువ మార్గదర్శకములను ఇస్తుంది.[28] క్రొత్త నిబంధనలో సువార్త కూడిక యొక్క సంపూర్ణ వర్ణన లేదు, కాని పత్రికలలో ఆదిమ క్రైస్తవ ఆరాధనలోని కొన్ని మూలకములను మనము చూడవచ్చు.

## లేఖన పఠనం

లేఖన పఠనము ఆదిమ సంఘ ఆరాధనలో ప్రాముఖ్యమైనదిగా ఉండినది. పౌలు పత్రికలను బహిరంగముగా చదవమని కొలస్సీ. 4:16 మరియు 1 థెస్స. 5:27 సంఘములను హెచ్చరిస్తున్నాయి. 1 తిమోతి 4:13లో, లేఖనమును బహిరంగముగా చదువుట పట్ల దృష్టిని పెట్టమని పౌలు తిమోతికి జ్ఞాపకము చేస్తున్నాడు.

లేఖన పఠనము యొక్క ప్రాముఖ్యత కొలస్సీ. 3:16లో సూచించబడింది, "సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి." కీర్తనకారుడు ధన్యుడను వర్ణించాడు; అతడు యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు దివారాత్రములు దానిని ధ్యానిస్తాడు (కీర్తనలు 1:2). మన బహిరంగ ఆరాధన లేఖనమునకు మనమిచ్చు విలువను చూపుతుంది.

## వాక్యమును ప్రకటించుట

లేఖనమును అధ్యయనం చేయుటతో పాటుగా, వాక్యము ప్రకటించు బాధ్యత కూడా నాయకునికి ఉంది (2 తిమోతి 4:1-4, తీతుకు 2:15). ఎజ్రా కాలము నుండి, శాస్త్రులు ప్రజల కొరకు లేఖనమును వ్యాఖ్యానించారు. ఎజ్రా మరియు అతని సహచరులు గ్రంథములో నుండి, యెహోవా ధర్మశాస్త్రములో నుండి స్పష్టముగా చదివారు, మరియు దాని అర్థమును తెలిపారు కాబట్టి ప్రజలు దానిని అర్థము చేసుకున్నారు (నెహెమ్యా 8:8). క్రొత్త నిబంధన కాలములోని యూదా సమాజమందిరములు ఈ ఆచారమును కొనసాగించాయి (అపో. 13:14-15). లేఖన అర్థమును ఇచ్చుట ఆదిమ క్రైస్తవ ప్రసంగమునకు పునాది అయ్యుండినది.

---

28 ఎక్కువ భాగము ఈ గ్రంథము నుండి సేకరించబడింది, Franklin M. Segler and Randall Bradely, *Christian Worship: Its Theology and Practice.* (Nashville: B&H Publishing, 2006), Chapter 2.

అపొస్తలుల కార్యములులోని ప్రసంగములు ఆదిమ క్రైస్తవ ప్రసంగములోని విషయములను తెలియజేసేవి.[29] ఈ ప్రసంగములలోని ముఖ్య అంశములు ఏవనగా:

- యేసు పాత నిబంధన ప్రవచనముల యొక్క నెరవేర్పు అయ్యున్నాడు.
- దేవుని శక్తి ద్వారా యేసు ఆశ్చర్య కార్యములను చేశాడు.
- యేసు సిలువవేయబడి మృతులలో నుండి తిరిగిలేచాడు.
- యేసు ఇప్పుడు హెచ్చించబడి, ప్రభువుగా చేయబడినాడూ.
- విను ప్రతి ఒక్కరు మారుమనస్సుపొంది, బాప్తిస్మము పొందవలెను.

## బహిరంగ ప్రార్థన

బహిరంగ ప్రార్థన ఆదిమ క్రైస్తవ ఆరాధనలో ప్రాముఖ్యమైయున్నది (1 తిమోతి 2:1-3). పౌలు పత్రికలలో ఇవ్వబడిన ప్రార్థనలు బహిరంగ ఆరాధనలో ఉపయోగించబడేవి అని అనేకమంది పండితులు చెబుతారు. సంఘము "ఆమెన్" అని చెప్పు వారు ప్రార్థనతో ఏకీభవించారని సూచిస్తుంది.[30]

## పాటలు

పాటలు పాడుట దేవాలయములో ప్రాముఖ్యమైనదిగా ఉండినది మరియు ఆదిమ క్రైస్తవ ఆరాధనలో ప్రాముఖ్యమైన పాత్రను పోషించింది. క్రైస్తవులు తమ యూదా ఆరాధన నుండి తెచ్చుకున్న కీర్తనలతో పాటుగా, క్రొత్త పాటలు మెస్సీయగా యేసును స్తుతించాయి. ఇది ఎఫెసీ. 5:19 మరియు కొలస్సీ. 3:16లో సూచించబడింది. ఫిలిప్పీ. 2:5-11 ఆదిమ క్రైస్తవ పాట అని అనేకమంది బైబిలు పండితులు నమ్ముతారు. అంతేగాక, లూకా 1:46-55లో మరియ పాటను మరియు లూకా 2:29-32లో సుమేయోను చేసిన ప్రార్థనను ఆరాధన కూడికలలో పాడియుండవచ్చు.

## అర్పణలు

కొన్ని సందర్భాలలో, బహిరంగ ఆరాధనలో అర్పణ భాగముగా ఉండేది. 1 కొరింథీ. 16:2 మరియు 2 కొరింథీ. 9:6-13, యెరూషలేములో ఉన్న శ్రమపడుతున్న క్రైస్తవుల కొరకు కానుకను సేకరించమని కొరింథులో ఉన్న సంఘమును నిర్దేశిస్తాయి.

## బాప్తిస్మము మరియు ప్రభువు బల్ల

బాప్తిస్మము మరియు ప్రభువు బల్ల అను సంస్కారములు ఆరాధనలో భాగమైయున్నవి. కొరింథీయులు ప్రభువు బల్లను జరుపుకొనుటలో చేయుచున్న తప్పులనుసరిచేయుటకు పౌలు వ్రాశాడు. క్రీస్తు ఇచ్చిన బలిని జరుపుకొనుటకు బదులుగా, అది ఒక విందుగా మారిపోయింది. ప్రభువు బల్ల యొక్క తీవ్రతను గూర్చి పౌలు

29 అపొస్తలుల కార్యములులోని ప్రాముఖ్యమైన ప్రసంగములను అపొ. 2, 7, 10, 17 అధ్యాయములలో కనుగొనవచ్చు.

30 1 కొరింథీ. 14:16 ఈ ఆచారము మీద ఆధారపడియున్నది.

హెచ్చరించాడు. సంస్కారము ఒక క్రైస్తవునికి అత్యంత పవిత్రమైన సన్నివేశమును జ్ఞాపకము చేస్తుంది; దానిని తేలికగా తీసుకోకూడదు.[31]

ఆరాధనలోని మూలకములను గూర్చి ఇవ్వబడిన ఈ సూచనలు మినగా, ఆరంభ క్రైస్తవ ఆరాధనను గూర్చి మనకు ఎంతగా ఏమి తెలియదు. ఆరాధన, ఆరాధనా నేపథ్యం కొరకు ఒక ప్రత్యేకమైన క్రమమును, లేక ఆదిమ సంఘములో బహిరంగ ఆరాధనను గూర్చిన ఇతర వివరములను పత్రికలు నిర్దేశించవు. ఆదిమ సంఘములో ఉండిన విభిన్నమైన మతపరమైన మరియు సాంస్కృతిక నేపథ్యముల కారణంగా, బహిరంగ ఆరాధన ఒకొక్క స్థలములో ఒకొక్క విధముగా ఉండియుండవచ్చు. యూదులైన క్రైస్తవులు బహుశా సమాజమందిరపు ఆరాధనను పోలిన విధముగా ఆరాధించియుండవచ్చు. అన్య క్రైస్తవులు యూదుల ఆచారములను గూర్చి అంతగా తెలియనివారు కాబట్టి, భిన్నముగా ఆరాధించియుండవచ్చు. అయితే, ఆదిమ సంఘము లేఖనమునకు, దేవుని వాక్యమును ప్రసంగించుట మరియు బోధించుటకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చారు అని మాత్రం స్పష్టమవుతుంది.

## నేటి బైబిలానుసారమైన ఆరాధన

అనేక సంఘములలో, లేఖనమును బహిరంగముగా చదువుట చాలా అరుదు. ఇవాంజెలికల్ సంఘములలో ఒక కూడికలో లేఖనములో నుండి చాలా తక్కువ వచనములను చదువుట సహజమే. మన ఆరాధనలో లేఖనమునకు ప్రాధాన్యత ఇవ్వబడాలి. లేఖనము మీద ఆధారపడియున్న పాటలు, బైబిలు అధ్యయనములు, లేక ప్రసంగములో లేఖనమును జాగ్రత్తగా విశదీకరించుట ద్వారా, మనము "గ్రంథములోని ప్రజలముగా" ఉండాలి. బైబిలు మన ఆరాధనలో కేంద్ర స్థానము కలిగియుండాలి.

### చెకప్

"నా ఆరాధనలో ఆదిమ సంఘ ఆరాధనలో భాగముగా ఉన్న మూలకములన్నీ ఉన్నాయా?" అని మిమ్మును మీరు ప్రశ్నించుకోండి.

31 మత్తయి 28:18-20, అపొ. 2:38-41, 1 కొరింథీ. 11:20-34

## ప్రకటన గ్రంథము: ఘనపరచుటగా ఆరాధన

ఆరాధన ప్రకటన గ్రంథములోని సందేశమునకు కేంద్రము అయ్యున్నది.

- ఆల్ఫా ఒమేగా యొక్క స్వరమును విన్నప్పుడు ప్రభువు దినమున యోహాను ఆత్మలో పరవశుడైయున్నాడు (ప్రకటన 1:10).
- ప్రకటన గ్రంథములోని కేంద్ర అంశములలో ఒకటి, ఆయన సింహాసము మీద ఉన్న యెహోవాను ఆరాధించువారు మరియు క్రూర మృగమును ఆరాధించువారి మధ్య ఉన్న వ్యత్యాసము.
- దేవుడు తన శత్రువులను జయిస్తాడు అని, సమస్త దేశములు వచ్చి ఆయనను ఆరాధిస్తారు అని ప్రకటన గ్రంథము వాగ్దానము చేస్తుంది (ప్రకటన 15:4).

> **"నీ నూతన సృష్టిని తెమ్ము, మమ్మును పరిశుద్ధముగా, నిష్కళంకముగా ఉంచుము; నీలో పరిపూర్ణముగా పునరుద్ధరించబడిన నీ గొప్ప రక్షణను చూడనిమ్ము: పరలోకములో మా స్థలమును తీసుకొనువరకు, నీ ఎదుట పాడి మా కిరీటములను పెట్టు వరకు మహిమ నుండి మహిమకు మార్చుము, ఆశ్చర్యములో మునిగి, నీ ప్రేమ మరియు స్తుతులలో మైమరచిపోతాము!"**
>
> **చార్లెస్ వెస్లీ**

ప్రకటన గ్రంథములోని ఆరాధనను అర్థము చేసుకొనుటకు, గ్రంథము యొక్క చారిత్రిక నేపథ్యమును సమీక్షించుట సహాయకరముగా ఉంటుంది. మొదటి శతాబ్దపు క్రైస్తవులు రెండు పోటీపడు విషయములను ఎదుర్కొన్నారు. ఒక వైపున, యేసు క్రీస్తు ప్రభువని వారికి తెలుసు (ఫిలిప్పీ. 2:11). క్రీస్తునందు విశ్వసించుటకు యేసు క్రీస్తు యొక్క అధికారము మరియు ప్రభుత్వమునకు సమర్పణ కలిగియుండుట అవసరమైయున్నది. మరొక వైపున, కైసరు ప్రభువు మరియు దేవుడు అని సామ్రాజ్యములో ఉన్న ప్రతిఒక్కరు సాక్ష్యమివ్వాలని రోమా సామ్రాజ్యం కోరింది.

క్రైస్తవులు దేవునికి గాక మరొక వ్యక్తికి తమ భక్తిని చూపుట అసాధ్యము. రోమీయులు మరియు మొదటి శతాబ్దపు క్రైస్తవుల మధ్య తలెత్తిన వివాదము యొక్క మూలము ఈ ప్రశ్న అయ్యున్నది, "మన ఆరాధనకు యోగ్యుడెవరు?" ఈ నేపథ్యములో, ప్రకటన గ్రంథము ఇలా చెబుతుంది, "యేసు ప్రభువైయున్నాడు." ఆయన అధికారమును గుర్తించని లోకములో కూడా, యేసు ప్రభువైయున్నాడు. ఆయన ఆరాధనకు యోగ్యుడు. ప్రకటన గ్రంథము నిజమైన ఆరాధనకు ఒక చిత్రమును చూపుతుంది.

## పరలోక ఆరాధన విఫలమైన ఆరాధనకు వ్యతిరేకముగా ఉన్నది

ప్రకటన గ్రంథము చిన్న ఆసియాలో ఉన్న ఏడు సంఘములకు ఇవ్వబడిన సందేశములతో ఆరంభమవుతుంది. చిన్న ఆసియా చక్రవర్తుల ఆరాధనకు బలమైన కేంద్రముగా ఉండినది. ప్రకటన గ్రంథములో తెలుపబడిన పట్టణములన్నిటిలో రాజుల దేవాలయములు ఉండేవి. ఆ ప్రాంతమంతటిలో చక్రవర్తుల ఆరాధన విరివిగా జరిగేది.

ఏడు సంఘములకు ఇవ్వబడిన సందేశము పలు సంఘములు ఆరాధన విషయములో విఫలమయ్యాయి అని చూపుతుంది. ఏడు సంఘములు దేవుని ఆరాధించుచున్నప్పటికీ, ఐదు సంఘములను గద్దించుట జరిగింది. ఈ సంఘములు ఆమోదయోగ్యమైన రీతిలో దేవుని ఆరాధించుటకు విఫలమయ్యాయని ఈ గద్దింపులు చూపుతాయి.

1. **ప్రేమ లేకపోవుట నిజమైన ఆరాధనకు ఆటంకము కలిగిస్తుంది.** ఎఫెసీ సంఘము అనేక విషయములను సరిగానే చేసిందిగాని, మొదటి ప్రేమను మరచిపోయింది. ఆరాధనలో ఖాళీతనము మనము ఆరాధించు దేవుని యెడల ప్రేమను మనము కోల్పోయాము అనుటకు గురుతుగా ఉన్నది.

2. **అబద్ధ బోధ నిజమైన ఆరాధనకు ఆటంకము కలిగిస్తుంది.** పెర్గము మరియు తుయతైర రెండు అబద్ధ బోధలను సహించాయి. బైబిలు సత్యము స్థానములో చిహ్నములు మరియు ఆశ్చర్య కార్యములకు ప్రాధాన్యతనిచ్చు సంఘములలో ఈ అపాయమును చూడవచ్చు.

3. **మృతతుల్యమైన క్రియలు నిజమైన ఆరాధనకు ఆటంకం కలిగిస్తాయి.** నిద్రించుచున్న కాపలావారు వారి వైపుకు వచ్చుచున్న శత్రువులను చూచుటలో విఫలమైనప్పుడు రెండుసార్లు సార్దీస్ ఓటమిని ఎదుర్కొన్నది.[32] సార్దీస్ లోని సంఘము దాని సత్క్రియలను నమ్ముకున్నది కాబట్టి నిద్రించుచున్నదని యోహాను హెచ్చరించాడు. ఆరాధనలో దేవుని ఎదుర్కొనుట సార్దీస్ సంఘమును దాని యొక్క సోమరితనము నుండి లేపుతుంది.

4. **ఆసక్తిలేమి నిజమైన ఆరాధనకు ఆటంకం కలిగిస్తుంది.** సమృద్ధిగల సమయములలో సంఘములో కనిపించిన నులివెచ్చని స్థితిని లవొదికయ సంఘము చూపింది. లవొదికయ సంఘములోని ప్రజల మధ్య ఆసక్తి లేకపోవుటకు కారణం వారి ఐశ్వర్యం మరియు స్వయం-సమృద్ధి. నిజమైన ఆరాధన దేవుని మీద మనము ఆధారపడుటను జ్ఞాపకము చేస్తుంది.

## పరలోక ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుంది

పరలోక ప్రార్థన దేవుని మీద మరియు ఆయన మహిమ మీద దృష్టిపెడుతుంది అని ప్రకటన 4-5 అధ్యాయములు చూపుతాయి. పరలోక ఆరాధకులు నిత్య రాజును మరియు తిరిగిలేచిన గొర్రెపిల్లను ఆరాధిస్తారు.

ఒక దేవదూత యోహానుతో ఇలా చెప్పుటను మీరు ఊహించగలరా, "నీవు ఆరాధనలో మరింత సౌకర్యవంతముగా ఉండుటకు మనము ఇంకా ఏమైనా చేయగలమా?" చేయలేము! ఆరాధన దేవుని గూర్చినదేగాని, నన్ను గూర్చినది కాదు. ఆరాధన ఆరాధకుని దీవిస్తుందిగాని ఆరాధన యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం అది కాదు. ఆరాధన యొక్క ఉద్దేశ్యం దేవుని ఘనపరచుట. దేవుని సింహాసనము చుట్టు ఉన్న ఆరాధకులు దేవునికి స్తుతి పాట పాడుదురు:

> ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి; యుగములకు రాజా, నీ మార్గములు న్యాయములును సత్యములునై యున్నవి; ప్రభువా, నీవు మాత్రము పవిత్రుడవు, నీకు భయపడని వాడెవడు? నీ నామమును మహిమపరచనివాడెవడు? నీ న్యాయవిధులు ప్రత్యక్షపరచబడినవి గనుక

---

32 క్రీ.పూ. 547లో కోరెషు దాడి చేసినప్పుడు, మరలా క్రీ.పూ. 214లో యాంటియోకస్ III దాడి చేసినప్పుడు ఇలా జరిగింది.

> జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారముచేసెదరని చెప్పుచు, దేవుని దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు (ప్రకటన 15:3-4).

పరలోక ప్రార్థన దేవుని సన్నిధిలో జరుగుతుంది. ఆదాము హవ్వలు తోటలో నుండి తోలివేయబడిన నాటి నుండి, మనుష్యుడు దేవునికి దూరమైయ్యాడు. పరలోకమందు, మరొకసారి యే విధమైన దుష్ట ప్రభావము లేకుండా ఆరాధన దేవుని సన్నిధిలో జరుగుతుంది.

> ఇదిగో దేవుని నివాసము మనుష్యులతోకూడ ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడై యుండును. (ప్రకటన 21:3).

## పరలోక ప్రార్థన నిజమైన వాస్తవికతను తెలియజేస్తుంది.

అతడు ప్రకటన గ్రంథమును వ్రాసినప్పుడు, యోహాను పత్మోసు ద్వీపములో చెరలో ఉండినాడు. రోమా సామ్రాజ్యమంతటిలో క్రైస్తవులు హింసను ఎదుర్కొన్నారు. భూలోక దృష్టికోణము నుండి చూస్తే, భవిష్యత్తు చీకటిమయముగా కనిపించింది. అయితే, ప్రకటన గ్రంథము భూలోక సన్నివేశముల మీద పరలోక దృష్టికోణమును చూపుతుంది.[33]

భూమి మీద, చరిత్రలోని ఒక వైపును మాత్రమే మనము చూస్తాము. మన చుట్టు ఉన్న లోకమే అంతిమ సత్యము అని ఆలోచించునట్లు మనము శోధింపబడతాము. ఆరాధన మరియు పరలోకం ఈ నిజమైన లోకములోని సంఘర్షణలకు చాలా దూరముగా ఉన్నట్లు కనిపిస్తాయి. ప్రకటన 4, 5, మరియు 15 మనకు నిజమైన లోకము యొక్క చిత్రమును చూపుతాయి.

క్రైస్తవ సేవకులకు, ఈ లోక శ్రమలు తాత్కాలికమైనవి అనుటకు ప్రకటన గ్రంథము ఒక ప్రాముఖ్యమైన జ్ఞాపకముగా ఉన్నది. ఆరాధన అన్నది వాస్తవికత నుండి వారానికొకసారి తప్పించుకొనుట కాదు; బదులుగా, ఆరాధన దేవుని దృష్టికోణము నుండి వాస్తవికతను చూపుతుంది – మరియు ఇది మన లోకమును గూర్చి మనము కలిగియున్న దృష్టికోణమును మార్చివేస్తుంది. ప్రకటన గ్రంథములో, దేవుడు ఇలా పలికాడు, "పరిస్థితులు ఇప్పుడు కనిపించుచున్నట్లుగా ఉండవు. పరిస్థితిలు చేయిదాటిపోలేదు, సాతానును గెలవలేదు, దుష్టత్వము గెలవలేదు. ద్వారములో నుండి చూసి, వాస్తవికతను గమనించండి. దేవుడు తన సింహాసనమందు ఉన్నాడు."[34]

## నేటి బైబిలానుసారమైన ఆరాధన

"ఆయన లేచియున్నాడు!" "ఆయనే ప్రభువు!" ఈ ప్రకటనలు ఆరాధనకు కేంద్రమైయున్నవి. పునరుత్థానము యేసును ప్రభువుగా ప్రకటించింది (రోమా. 1:4).

ఆదిమ సంఘము ప్రతి ఆదివారమును పునరుత్థానమును జరుపుకొనుటగా గుర్తించింది; ప్రతి ఆదివారం ఈస్టర్ పండుగే. క్రైస్తవులు ఆదివారమున ఉపవాసముండలేదు; ఆదివారము వేడుక దినము.

---

33 ఉదాహరణకు: 6:1-7:8 భూమి మీద ఉన్నవి; 7:9-8:6 పరలోకములో ఉన్నవి. 8:7-11:14 భూమి మీద ఉన్నవి; 11:15-19 పరలోకములో ఉన్నవి.

34 David Jeremiah. *Worship*. (CA: Turning Point Outreach, 1995), 72

నేడు, మన ఆరాధన కూడా వేడుక చేసుకొను సమయముగా ఉండాలి. అవును, సర్వశక్తుని సన్నిధిలోనికి భయముతో ప్రవేశించాలి, కాని పునరుత్థానుడైన ప్రభువును జ్ఞాపకము చేసుకొనుచుండగా ఆనందము కూడా ఉన్నది. మన ఆరాధనలో వేడుక చేసుకొనుటకు అవకాశములు భాగమైయుండాలి.

ఆరాధనలో స్తుతి పాటలు, సభ్యుల జీవితములలో దేవుని కృపను గూర్చిన సాక్ష్యములు భాగమైయుండాలి. నైజీరియాలోని సంఘము కానులను అర్పించుచు వేడుక చేసుకుంటుంది. కానుకలు పట్టుచుండగా సభ్యులు సంఘ భవనము చుట్టు తిరుగుతారు. పునరుత్థానములోని ఆనందము ఆరాధకులకు తెలుసు. ఆరాధనలో మరణము మీద క్రీస్తు సాధించిన విజయము ద్వారా మనము పొందిన విజయమును జరుపుకొను అవకాశములు కూడా ఉండాలి.

## చెకప్

"నా ఆరాధన ఒక వేడుకా లేక కేవలం ఒక బాధ్యతయేనా? నేను ఆరాధనలోనికి ప్రవేశించుటకు ఆనందిస్తానా, లేక ఒక క్రైస్తవునిగా అది నా బాధ్యత కాబట్టే నేను ఆరాధనకు హాజరవుతానా?"

## దీనిని ఆచరణలో పెట్టండి

మనము ఆరాధించు దేవుని ధ్యానించుటకు కొంత సమయమును కేటాయించండి. ఆయనను గూర్చి మనకు లేఖనము ఏమి చెబుతుందో ఆలోచించండి.

| లేఖనములో దేవుడు ఎవరు[35] | |
|---|---|
| ఆదికాండములో | ఆయన లోకమునకు సృష్టికర్త |
| నిర్గమకాండములో | ఆయన పస్కా గొర్రెపిల్ల |
| లేవీయకాండములో | ఆయన పరిపూర్ణమైన బలి |
| సంఖ్యాకాండములో | ఆయన మేఘము |
| ద్వితీయోపదేశకాండములో | ఆయన ఏకైక నిజమైన ప్రవక్త |
| యెహోషువ గ్రంథములో | ఆయన యెహోవా సైన్యములకు అధిపతి |
| రూతు గ్రంథములో | ఆయన విడిపించు బంధువు |
| 1 మరియు 2 సమూయేలు గ్రంథములో | ఆయన ప్రవక్త |
| దినవృత్తాంతములలో | ఆయన పరలోక దేవాలయం |
| యోబు గ్రంథములో | ఆయన మధ్యవర్తి |
| కీర్తనలు గ్రంథములో | ఆయన కాపరి |
| యెషయా గ్రంథములో | ఆయన సమాధాన అధిపతి |
| యెహెజ్కేలు గ్రంథములో | ఆయన మనుష్యకుమారుడు |
| హోషేయ గ్రంథములో | ఆయన దారిమళ్ళినవానిని బాగుచేయువాడు |
| హగ్గయిలో | ఆయన సమస్త దేశముల ఆశ |
| మలాకీలో | ఆయన నీతి సూర్యుడు |
| మత్తయి సువార్తలో | ఆయన వాగ్దానము చేయబడిన మెస్సీయ |
| మార్కు సువార్తలో | ఆయన సేవకుడు |
| లూకా సువార్తలో | ఆయన మనుష్యకుమారుడు |
| యోహాను సువార్తలో | ఆయన వాక్యము |
| రోమా పత్రికలో | ఆయన నీతిమంతులుగా తీర్చువాడు |
| ఫిలిప్పీ పత్రికలో | ఆయన మన ఆనందము |
| కొలస్సీ పత్రికలో | ఆయన దైవత్వము యొక్క పరిపూర్ణత అయ్యున్నాడు |
| హెబ్రీ పత్రికలో | ఆయన గొప్ప ప్రధాన యాజకుడు |
| 1 & 2 పేతురులో | ఆయన మందకు ప్రధాన కాపరి |
| ప్రకటన గ్రంథములో | ఆయన వధించబడిన గొర్రెపిల్ల,<br>రాజుల రాజు, ప్రభువుల ప్రభువు! |

35 ఈ పుస్తకము నుండి సేకరించబడింది, Vernon Whaley, *Called to Worship.* (Nashville: Thomas Nelson, 2009), 331-333.

## ముగింపు: అపొస్తలుడైన యోహాను యొక్క సాక్ష్యం

“నా పేరు యోహాను. నా జీవితము ఆరాధన ద్వారా మార్పుచెందింది. నేను నజరేయుడైన యేసును మొట్టమొదటిసారిగా కలిసిన నాటి నుండి, నేను ఆరాధకుడను.

“నేను రూపాంతర కొండ మీద ఉన్నాను. మేము పరలోకము నుండి వచ్చిన స్వరము విన్నాము, మేము మహిమను చూశాము, మరియు మేము సాష్టాంగనమస్కారం చేశాము, మరియు భయపడ్డాము (మత్తయి 17:6). మేము అపరిపూర్ణముగా ఆరాధించాము. శ్రమల వారములోని మా క్రియలు కొండ మీద మేము చూసిన విషయములను అర్థము చేసుకోలేకపోయాము అని చూపాయి.

“యేసు పునరుత్థానము తరువాత ప్రత్యక్షమైనప్పుడు నేను గలీలయలోని ఆ కొండ మీద ఉన్నాను. కొంతమంది సందేహించినప్పటికీ, మేము ఆరాధించాము (మత్తయి 28:17). మేము అపరిపూర్ణముగా ఆరాధించాము. ఆయన తిరిగిలేచాడని మనకు తెలుసు, కాని దానిని మేము అర్థము చేసుకోలేకపోయాము.

“మేము పైగదిలో ఏక మనస్సుతో ప్రార్థన చేస్తున్నాము (అపొ. 1:14). మనము ఆరాధించుచుండగా, పరిశుద్ధాత్మ మా మీదికి దిగివచ్చాడు. ఆరాధన సువార్త ప్రకటనకు పురికొల్పు అయ్యింది; మేము సువార్తను యెరూషలేము, యూదయ, సమరయ మరియు భూదిగంతముల వరకు వ్యాపింపజేశాము.

“ప్రభువు దినమందు ఆత్మ వశుడనై యుండగా బూరధ్వనివంటి గొప్పస్వరము—నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని చెప్పుట నావెనుక వింటిని (ప్రకటన 1:10-11).

“దేవుడు పరలోకములో ద్వారము తెరచి, దేవుని సింహాసనము చుట్టు జరుగు ఆరాధనను చూచుటకు నాకు అనుమతినిచ్చాడు.

“మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము ... పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని (ప్రకటన 21:2). ఆ పట్టణములో, మన ఆరాధన తుదకు పరిపూర్ణముగా ఉంటుంది, ఎందుకంటే మనము ఆరాధించువాని ముఖమును మనము చూస్తాము. పరలోకములో, ‘దేవుని నివాస స్థలము మనుష్యుల మధ్య ఉన్నది. ఆయన వారితో నివసిస్తాడు, మరియు వారు ఆయన ప్రజలైయుంటారు, మరియు దేవుడు స్వయంగా వారి దేవునిగా ఉంటాడు.’ (ప్రకటన 21:3)

“నా పేరు యోహాను. నేను నిత్యత్వమును నా దేవుడు మరియు విమోచకుని ఆరాధిస్తూ గడుపుతాను!”

## దీనిని ఆచరణలో పెట్టండి

ఈ పాఠమును ముగించుటకు ముందు, ఆరాధించుటకు సమయము కేటాయించండి. ప్రకటన 4, 5 మరియు 15 లేక కీర్తనలు 19లో ఉన్న పాటలను చదవండి. దేవుని స్తుతించు పాటను పాడండి. ఘనపరచు ప్రార్థన చేయండి. దేవుడు మీతో మాట్లాడుతుండగా వినండి. దేవుని నిజముగా ఆరాధించుటకు సమయము తీసుకోండి.

## సమూహ సంభాషణ

» ఈ పాఠము యొక్క ఆచరణాత్మక అనువర్తన కొరకు, ఈ క్రింది విషయమును చర్చించండి:

*సువార్త ప్రకటనను గూర్చి ఆసక్తి కలిగియున్న ఒక సంఘమునకు టిమ్ కాపరిగా ఉన్నాడు. ప్రతి నెల క్రొత్తవారు బాప్తిస్మము పొందుతున్నారు. సంఘములో అది గొప్ప సమయం.*

*అయితే, సంఘము నిజముగా ఆరాధించుటలేదని టిమ్ ఆందోళన చెందాడు. ప్రసంగములు చాలా వరకు అవిశ్వాసులు మరియు క్రొత్తగా మారుమనస్సుపొందినవారికి మాత్రమే చేయబడుతున్నాయి. క్రొత్త ప్రజలకు పాటలు రావు కాబట్టి గొప్ప పాటలు పాడలేకపోతున్నారు. అతని సంఘము సంఖ్యలో పెరిగినా, ఆత్మీయ లోతు విషయములో మాత్రం పైపైనే ఉంటుందేమో అని టిమ్ భయపడ్డాడు. అతడు ఆరాధన మీద ఎక్కువ దృష్టిపెట్టగోరాడు. సంఘము యొక్క ఆరాధనను బలపరుస్తునే సువార్త ప్రకటన మీద ఉద్ఘాటనను టిమ్ ఎలా కొనసాగించగలడో చర్చించండి.*

## పాఠం 4 సమీక్ష

1. ఆరాధన యేసు క్రీస్తులో నెరవేర్చబడుతుంది అని సువార్తలు చూపుతున్నాయి:

- యేసు ఆరాధనకు ఒక మాదిరిని చూపాడు.
- అబద్ధ ఆరాధన కొరకు కలిగిన శోధనను యేసు తిరస్కరించాడు.
- ప్రార్థన యొక్క ప్రాముఖ్యతకు యేసు మాదిరిని చూపాడు.
- నిత్యత్వము అంతటా యేసు ఆరాధించబడతాడు.

2. ఆరాధన మరియు సువార్త ప్రకటన మధ్య ఉన్న సంబంధమును అపొస్తలుల కార్యములు చూపుతుంది.

- నిజమైన ఆరాధన సువార్త ప్రకటనను ప్రేరేపిస్తుంది.
- ప్రభావవంతమైన సువార్త ప్రకటన ఆరాధకులను సృష్టిస్తుంది.
- సువార్త ప్రకటనలోనికి నడిపించని ఆరాధన స్వార్థపు ఆరాధన అవుతుంది.

3. పత్రికలు ఆదిమ సంఘములో ఆరాధనలోని ప్రాముఖ్యమైన మూలకములను చూపుతాయి. ఆదిమ సంఘ ఆరాధనలో ఇవి భాగమైయుండినవి:

- లేఖన పఠనం
- వాక్యమును ప్రకటించుట
- బహిరంగ ప్రార్థన
- పాటలు
- అర్పణలు
- బాప్తిస్మము
- ప్రభువు బల్ల

4. ఆరాధన దేవుని ఘనపరచుట అయ్యున్నది అని ప్రకటన గ్రంథము చూపుతుంది.

- ఆరాధన ఆరాధకుని దీవిస్తుంది, కాని ఇది ఆరాధన యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము కాదు.
- ఆరాధన యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము దేవునికి మహిమను తెచ్చుట అయ్యున్నది.
- మనము చూచు లోకము అంతిమ వాస్తవికత కాదు అని పరలోక ఆరాధన జ్ఞాపకము చేస్తుంది.

## పాఠం 4 అభ్యాసములు

1. ఈ పాఠములో నుండి మూడు ఆరాధన నియమములను తెలుపండి. ప్రతి నియమమునకు, మీ సంఘములో ఈ నియమమును అనువర్తించుటకు ఆచరణాత్మక విధానములను చర్చిస్తూ ఒక పేరాను వ్రాయండి.

2. తరువాత పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠము ఆధారముగా మీరు ఒక పరీక్ష వ్రాస్తారు. సిద్ధపాటు కొరకు పరీక్ష ప్రశ్నలను జాగ్రత్తగా చదవండి.

## పాఠం 4 పరీక్ష

1. యేసు నిజమైన ఆరాధనకు మాదిరినిచ్చిన మూడు మార్గములను తెలుపండి.

2. నిజమైన ఆరాధనను గూర్చి యేసు యొక్క బోధన మరియు మాదిరి ఏమి జ్ఞాపకము చేస్తుంది?

3. ఏ రెండు వ్యాఖ్యలు ఆరాధన మరియు సువార్త ప్రకటన మధ్య సంబంధమును సంగ్రహిస్తాయి?

4. అపొ. 17వ అధ్యాయములో ఏథెన్సులోని అబద్ధ ఆరాధన ఎలా వర్ణించబడింది?

5. అపొ. 17వ అధ్యాయములో, నిజమైన దేవుడు ఎలా వర్ణించబడ్డాడు?

6. పత్రికలలో ఆదిమ క్రైస్తవ ఆరాధనలోని ఐదు మూలకములను తెలుపండి.

7. చిన్న ఆసియాలోని సంఘముల మధ్య కనిపించు ఆరాధనకు కలుగు ఆటంకములకు రెండు ఉదాహరణలను తెలుపండి.

8. మీరు కంఠస్థం చేసిన రోమా. 12:1-2ను వ్రాయండి.

# పాఠం 5

# సంఘ చరిత్రలో ఆరాధన

## పాఠ్య ఉద్దేశ్యములు

1. పలు ఆరాధన సంప్రదాయముల మధ్య ఉన్న భిన్నత్వములను గౌరవించుట.

2. ఆరాధన కొరకు మారని నియమములు మరియు మార్పుచెందు ఆరాధన ఆచారముల మధ్య ఉన్న భిన్నత్వమును అర్థము చేసుకొనుట.

3. ఆరాధన మన వేదాంతశాస్త్ర నమ్మకములను ప్రతిబింబిస్తుంది మరియు ఆ నమ్మకముల మీద ప్రభావము చూపుతుంది అని గుర్తించుట.

4. పలు సంఘ సంప్రదాయముల ఆరాధన నుండి నేర్చుకొనిన పాఠములను నేటి ఆరాధనకు అనువర్తించుట.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*కీర్తనలు 100:1-5ను కంఠస్థం చేయండి.*

## పరిచయం

జేమ్స్ సాంప్రదాయిక ఆరాధనకు విలువనిస్తాడు. సమకాలీన ఆరాధన కూడికలను నడిపించు ఇనోక్ వారి నెలవారీ కూడికలో ఇలా అడిగాడు, “మీ కూడికలో మీరు ఏదైనా క్రొత్త విషయమును ఎందుకు ప్రయత్నించరు?”

“మేము బైబిలానుసారమైనవారము” అని జేమ్స్ జవాబిచ్చాడు. “బైబిలు ఒక ఆరాధన ఆచారమును ఆజ్ఞాపించని యెడల, ఆదిమ సంఘము యొక్క ఆరాధన ఆచారములకు అధనములో ఇతర విషయములను చేర్చు

స్వాతంత్ర్యము మనకు లేదు. బైబిలు ఆరాధనను మార్చుటకు మనమెవరము? మా సంఘములో, మేము కేవలం కీర్తనలను మాత్రమే పడతాము. ఈ పాటలు ఆదిమ సంఘము యొక్క పాటలు; మాకు అవి చాలు!"[36]

ఇనోక్ ఇలా స్పందించాడు, "చరిత్ర ప్రకటన గ్రంథం యొక్క ముగింపులో ఆగిపోయిందని నీవు ఆలోచించుచున్నట్లు నాకనిపిస్తుంది. రెండువేల సంవత్సరముల ప్రాచీనమైన ఆరాధన శైలితో మనము ఎలా సరిపెట్టుకోగలము? బైబిలు ఒక ఆచారమును నిషేధించనంత వరకు, మరియు ఒక ఆచారము సంఘమును విభజించనంత వరకు, మనము ఆరాధనను మన తరము యొక్క అవసరతలకు అనుసంధానము చేయాలి. మా సంఘములో, మేము అనేక పాటలు పడతాము. దేవుడు క్రొత్త పాటలను నిషేధించాలని కోరియుంటే, బైబిలు వాటిని ఖచ్చితముగా నిషేధిస్తుంది."[37]

జేమ్స్ యొక్క ప్రత్యుత్తరము ఆచరణాత్మకముగా ఉంది, "ఆరాధనను గూర్చి బైబిలు ఏమి చెబుతుందో మనము అధ్యయనం చేశాము. లేఖనము నుండి ఆరాధన నియమములు మనకు తెలుసు. ప్రతి తరములో ఇతర క్రైస్తవులు ఈ నియమాలను ఎలా అనువర్తించారో మనము చూడవలెను. సంఘ చరిత్రలో ఆరాధన ఎలా ఉండినది?"

ఆరాధనన గూర్చి చర్చించునప్పుడు జేసన్ ఒక ప్రాముఖ్యమైన నియమమును అర్థము చేసుకున్నాడు. ఆరాధన కొరకు బైబిలు నియమములు మారనివిగా ఉన్నప్పటికీ, బైబిలులో ప్రతి ఆరాధన అనుభవము భిన్నముగా ఉన్నది. వివరములు భిన్నముగా ఉన్నాయి; ఆరాధనలోని ప్రాముఖ్యమైన విషయములు మాత్రం ఒకే విధముగా ఉన్నాయి. గత రెండు పాఠములలో మనము ఆరాధన యొక్క ప్రాముఖ్యమైన నియమాలను పరిగణించాము. వీటిని పరిగణించండి:

- అబ్రాహాము ఆరాధించినప్పుడు తన గుడారము యొక్క ద్వారము యొద్ద ఉన్నాడు. ఎవరైనా దీనిని చదివి ఇలా అంటారు, "మీరు ఇంటి యొద్ద ఉన్నప్పుడు నిజమైన ఆరాధాన జరుగుతుంది." కాని…
- హెచ్చించబడియున్న ప్రభువును చూసినప్పుడు యెషయా దేవాలయములో ఉన్నాడు. ఎవరైనా దీనిని చదివి ఇలా అనవచ్చు, "మీరు సంఘ భవనములో ఉన్నప్పుడు నిజమైన ఆరాధన జరుగుతుంది." కాని…
- యోబు తల నుండి పాదముల వరకు కురుపులతో నిండుకొని ఇలా అన్నాడు, "వినికిడిచేత నిన్నుగూర్చిన వార్త నేను వింటిని అయితే ఇప్పుడు నేను కన్నులార నిన్ను చూచుచున్నాను" (యోబు 42:5). ఎవరైనా దీనిని చదివి ఇలా అనవచ్చు, "ఆహా! మీరు దయనీయమైన స్థితిలో ఉన్నప్పుడు నిజమైన ఆరాధన జరుగుతుంది."

---

36 దీనిని ఆరాధన యొక్క "నియంత్రణ నియమము" అని పిలుస్తారు. జాన్ కెల్విన్ బోధించిన ఇది, లేఖనములో లేని ప్రతి ఆరాధన ఆచారములను నిషేధిస్తుంది. వాస్తవానికి, ఇది ప్రతి విధమైన వాయిద్య సంగీతమును (వాయిద్యములు క్రొత్త నిబంధన ఆరాధనలో ప్రస్తావించబడలేదు కాబట్టి) లేక కీర్తనలు మినహా ఇతర పాటల ఉపయోగమును నిషేధించింది. ఈ నియమమును అనుసరించు కొన్ని సంఘములు నేడు వాయిద్యములను మరియు పాటలను చేర్చారు; అయినను వారు ఆరాధన కొరకు నూతన పద్ధతులను నివారించుట కొనసాగించారు.

37 దీనిని ఆరాధన యొక్క "నిర్ణాయక నియమము" అని పిలుస్తారు. సంఘము యొక్క సమాధానము మరియు ఐక్యతకు అవి ఆటంకము కలిగించనంత వరకు, లేఖనములో నిషేధించబడని ప్రతి ఆరాధాన ఆచారము అనుమతించబడినదే అని ఈ పద్ధతి బోధిస్తుంది.

ఇక్కడ విషయము మీకు అర్థమవుతుందా? ఆరాధనను అనేక విభిన్నమైన పరిస్థితులలో, విభిన్నమైన విధానములలో, విభిన్నమైన పద్ధతులను అనుసరించి చేయవచ్చు. చాలాసార్లు మనము ఆరాధన యొక్క మారుతున్న పరిస్థితులు, మారని నియమముల మధ్య సందిగ్ధత ఎదుర్కొంటాము.

ఈ పాఠములో, చరిత్ర అంతటిలో సంఘము ఆరాధన నియమములను అనువర్తించిన విధానమును చూద్దాము. ఇది దేవుని ప్రజలు ఆరాధించిన విభిన్నమైన విధానములను గూర్చి ఒక భావననిస్తుంది. అన్ని సందర్భములలో ప్రజలందరు ఒకే పద్ధతిలో ఆరాధించవలసిన అవసరత లేదని అర్థము చేసుకొనుటలో ఇది సహాయము చేస్తుంది అని ఆశించుచున్నాము. బదులుగా, మన పరిస్థితికి ఆరాధన యొక్క బైబిలు నియమములను ఎలా అనువర్తించాలో నిర్ధారించుటలో దేవుని ఆత్మ యొక్క నడిపింపును మనము కోరవలసియున్నది.

ఈ పాఠములో, మనము ఆరాధించు విధానము మన నమ్మకములను ప్రతిబింబిస్తుంది అను విషయమును మనము చూద్దాము. మన ఆరాధన ఆచారములు, దేవుని గూర్చి మనకున్న నమ్మకములు మరియు మనము ఆయనను మనము ఆశ్రయించు విధానము ద్వారా ప్రభావితము చేయబడతాయి.

ఆరాధనను గూర్చి మీరు నిర్ణయములను తీసుకొనుచుండగా ఈ అవగాహన కీలకమైయున్నది. మీ నమ్మకములను తెలుపు విధముగా మీరు ఆరాధన కూడికను నడిపిస్తారా, లేక మరొక సంఘము యొక్క పద్ధతిని మీరు అనుకరించుటకు ప్రయత్నిస్తారా? మీరు మరొక సంఘమును అనుకరిస్తుంటే, దేవుని గూర్చి మరియు మీరు ఆయనను ఆశ్రయించు విధానమును గూర్చి ఆ సంఘ నమ్మకములను మీరు పంచుకొను విధముగా ఉండాలి.

» ఈ పాఠమును కొనసాగించుటకు ముందు, మీ ప్రస్తుత ఆరాధన కూడికలను చర్చించండి. మీ సిద్ధాంతమును గూర్చి ఒక వ్యక్తికి తెలియని యెడల, మీ ఆరాధన శైలి వారికి ఏమి చెబుతుంది? దేవుని గూర్చి మీకున్న అభిప్రాయము, దేవునితో మనకున్న సంబంధమును గూర్చి మీ అభిప్రాయము, మీ ఆరాధన కూడికకు ఫలితముగా సువార్త ప్రకటనను గూర్చి మీకున్న అభిప్రాయము నుండి వారు ఏమి నేర్చుకుంటారు?

## రెండవ శతాబ్దములో ఆరాధన యొక్క చిత్రము

క్రొత్త నిబంధన తరువాత ఆరాధన యొక్క అత్యంత పురాతన చిత్రమును మనము క్రీ.శ. 113లో వ్రాయబడిన ఒక పత్రికలో చూస్తాము. బితినియ గవర్నర్ అయిన ప్లినీ, తాను ట్రాజన్ చక్రవర్తికి వ్రాసిన లేఖలో క్రైస్తవ ఆరాధనను వర్ణించాడు.[38] క్రైస్తవులు, "నిర్ణిత దినమున ఉదయము కాకమునుపే సమకూడి, దేవునిగా క్రీస్తుకు ఒక పాట వంతులవారిగా పాడి, ఒక ప్రమాణము చేసేవారు... దొంగతనము చేయము, మోసము చేయము, వ్యభిచారము చేయము అని... తరువాత వారు వెళ్లిపోయి, కొంత సేపటికి వచ్చి కలిసి భోజనము చేయుట ఆనవాయితీ."

ప్లినీ మాటల ప్రకారం, బహుశా లేఖన పఠనమునకు స్పందనగా, పాటలు పాడుటకు మరియు నైతిక ప్రవర్తనను గూర్చి ప్రమాణము చేయుటకు ఆదివారమున ఉదయము కాక మునుపే క్రైస్తవులు కూడుకునేవారు. తరువాత రోజులో ఏదో ఒక సమయములో, వారు కలిసి భోజనము చేసేవారు, దానిలో బహుశా ప్రభువు బల్ల కూడా భాగమైయుండినది.

38 Pliny, *Letters 10.96-97*, Retrieved from https://faculty.georgetown.edu/jod/texts/pliny.html on January 26, 2023.

నాలుగు సంవత్సరములు తరువాత, జస్టిన్ మార్టిర్ ఆరాధనను గూర్చి మరింత వివరణాత్మకమైన వర్ణననిచ్చాడు.[39] క్రైస్తవులు అనైతికమైనవారు మరియు సామ్రాజ్యము పట్ల అపనమ్మకస్తులు అని సందేహించిన రోమా చక్రవర్తి ఎదుట క్రైస్తవ ఆరాధనను సమర్థించుటకు జస్టిన్ వ్రాశాడు. క్రైస్తవ ఆరాధన రోమా సామ్రాజ్యమునాకు ఎలాంటి ముప్పు కలిగించదు అని జస్టిన్ నిశ్చయతనిచ్చాడు. జస్టిన్ మాటల ప్రకారం, క్రైస్తవ ఆరాధనలో ఈ కింది విషయములు ఉన్నాయి:

1. **లేఖన పఠనము.**

2. **సంఘ నాయకుని ప్రసంగము.**

3. **ప్రార్థన.** వ్యక్తులు మౌనముగా ప్రార్థించేవారు; తరువాత నాయకుడు అధికారిక ప్రార్థనను చేసేవాడు, మరియు ప్రజలు దానికి "ఆమెన్" అని స్పందించేవారు. ప్రార్థన యొక్క ముగింపులో, పరిశుద్ధాత్మ యొక్క సన్నిధిని చూపు పవిత్రమైన ముద్దుతో వారు ఒకరికొకరు అభివాదము చెప్పుకునేవారు.

4. **ప్రభువు బల్లలో పాలుపంచుకొనుటతో కూడిక ముగించబడేది.** కూడిక తరువాత, ఇద్దరు పరిచారకులు మిగిలిన రొట్టెను మరియు ద్రాక్ష రసమును రోగులుగా ఉన్న మరియు చెరసాలలో ఉరితీయబడుటకు సిద్ధముగా ఉన్న క్రైస్తవుల యొద్దకు తీసుకొనివెళ్లేవారు.

5. **కూడిక ముగింపులో, ధనము లేక ఆహారము ఉన్నవారు వారి బహుమతులను నాయకుని యొద్దకు తీసుకొనివచ్చేవారు.** అర్పణలను "అనాధలు మరియు విధవరాండ్రు యొద్దకు, రోగము లేక ఇతర కారణముల వలన అవసరతలో ఉన్నవారికి, మరియు మన మధ్యలో ఉన్న బంధకములలో ఉన్నవారి యొద్దకు మరియు పరదేశుల యొద్దకు" తీసుకొని వెళ్లేవారు.

రెండవ-శతాబ్దపు ఆరాధనలోని బలములలో ఒకటి సంఘ పాలుపంపులు. ప్లినీ మరియు జస్టిన్ మార్టిర్ ఇరువురు ఒక సాధారణ కూడికను వర్ణించారు, మరియు రోమా అన్య మర్మాత్మక మతములలో సామాన్యముగా ఉన్న దీర్ఘమైన ఆచారములు ఏవి కూడా దీనిలో లేవు. ఆరాధన సన్నిహితమైనది, మరియు చిన్న సమూహములు తమ ఇండ్లలో కూడుకొని చేసేవారు.

ఆరాధన మరియు జీవితము మధ్య ఉన్న సంబంధము మరొక బలమైయున్నది. ప్లినీ వ్రాసిన లేఖ నైతిక ప్రవర్తన పట్ల క్రైస్తవుడు కలిగియున్న సమర్పణను ప్రస్తావిస్తుంది. జస్టిన్ మార్టిర్ అవసరతలో ఉన్నవారికి సహాయము చేయుటకు బహుమతులను గూర్చి మాట్లాడాడు. ఆరాధనలో జీవితమంతా భాగమైయుంటుంది.

» రెండవ శతాబ్దపు ఆరాధనలోని ఏ విషయములు మీ ఆరాధనకు లాభమును చేకూర్చుతాయి? రెండవ శతాబ్దపు ఆరాధనలో మీరు ఏవైనా అపాయములను చూస్తున్నారా?

---

39 Justin Martyr, (Translated by Marcus Dods), *The First Apology of Justin* (Chapter 67). Retrieved from https://en.wikisource.org/wiki/Ante-Nicene_Christian_Library/The_First_Apology_of_Justin_Martyr#Chapter_67 on January 26, 2023

## మధ్య యుగములలో ఆరాధన యొక్క చిత్రము

ఆరాధన యొక్క రెండవ చిత్రము కొరకు, 12వ శతాబ్దమును చూద్దాము. ఈ మధ్య సంవత్సరములలో, క్రైస్తవ్యము పవిత్రమైన రోమా సామ్రాజ్యమునకు అధికారిక మతమైపోయింది. క్రీ.శ. 313లో కాన్స్టంటైన్ ఎడిక్ట్ ఆఫ్ మిలాన్ జారీచేసిన తరువాత, సంఘములు చాలా పెద్ద సంఘ భవనములను కట్టుట ఆరంభించాయి. ఐరోపాలో ఉన్న గొప్ప కేథడ్రాల్స్ అన్ని ఈ వెయ్యి సంవత్సరముల కాలములో కట్టబడినవి.

మధ్య యుగములలో, ఆరాధన మరింత వైభవమానముగా మారింది. అనుకూలమైన విధానములో, కేథడ్రాల్ ఆరాధన దేవుని వైభవమును చూపింది. మరకలు గల గాజు కిటికీలు చదువుట రానివారికి బైబిలు సన్నివేశములను తెలియపరచాయి. క్వయరువారు చక్కటి పాటలు పాడారు. ఆరాధన నాయకీయముగాను, అందముగాను ఉండేది.

## మధ్య యుగములలో ఆరాధన యొక్క బలహీనతలు

### ఆత్మీయత కంటే సౌందర్యము ప్రాముఖ్యమైయున్నది.

ఆరాధన కొరకు అందమైన వస్తువులను ఉపయోగించుట ఉద్ఘాటించబడింది: ధూపము, తర్ఫీదుపొందిన గాయకులు పాడిన సుదీర్ఘమైన సంగీతము, గంటలు, మరియు యాజకుల కొరకు ప్రత్యేకమైన వస్త్రములు. ఆత్మీయ విషయముల కంటే కళ ఎక్కువ ప్రాముఖ్యతను పొందింది.

### ప్రజలు కూడికలను అర్థము చేసుకోలేకపోయారు.

కూడిక ల్యాటిన్ భాషలో, అనగా చాలా తక్కువ మందికి అర్థమైయ్యే భాషలో జరిగేది. చాలామంది స్థానిక యాజకులు తర్ఫీదు లేకుండా ప్రసంగించేవారు. ప్రార్థనలు అనేక వాక్యభాగముల కలయికగా ఉండేవి, మరియు చాలాసార్లు పొంతనలేకుండా ఉండేవి.

### ప్రజలు కేవలం వీక్షకులుగా ఉండేవారుగాని, క్రియాత్మకముగా ఆరాధించేవారు కారు.

ప్రజలు చాలా తక్కువగా పాలుపంచుకునేవారు. సంఘమువారు కొనసాగుతున్న నాటికను, అనగా మాస్ నూ, చూసిన సమూహముగా ఉండేవారు. శ్రోతలు చూచుచుండగా యాజకులు ఆరాధనలోని సన్నివేశములను చేసేవారు. కూడిక యొక్క దృష్టి లేఖనము మీద గాక సంస్కారము మీద ఎక్కువగా ఉండేది.

రొట్టె, ద్రాక్ష రసము వాస్తవముగా క్రీస్తు శరీరము మరియు రక్తముగా మారిపోతుంది అని రోమన్ కాథలిక్ సంఘము బోధించింది (ఈ సిద్ధాంతమును ట్రాన్సుబ్స్టాన్షియేషన్ అని పిలుస్తారు). చాలా మంది సాధారణ విశ్వాసులు ఈస్టర్ దినమున మాత్రమే ప్రభువు బల్లలో పాలుపంచుకోగలిగేవారు. యాజకుడు ద్రాక్షరసమును త్రాగి, రొట్టెను మాత్రమే సంఘమునకు ఇచ్చేవాడు.

## సువార్త స్థానమును ఆచారములు తీసుకున్నాయి.

మన ఆరాధాన మన నమ్మకములను రూపుదిద్దుతుంది. మధ్య యుగములలో ఈ నియమము పనిచేయుట మనము చుస్థాము; రోమన్ కాథలిక్ ఆరాధన వారి వేదాంతశాస్త్రమునకు ఆకారమునిచ్చింది. దేవుడు మానవ విషయములకు దూరముగా ఉన్నట్లు కనిపించింది. సామాన్య విశ్వాసులు దేవుని యొద్దకు తాము వెళ్లలేము అని భావించేవారు; బదులుగా, వారు యాజకుని ద్వారా మాత్రమే దేవునితో మాట్లాడగలము అని భావించుకునేవారు. యాజకుడు దేవునికి మరియు మనుష్యునికి మధ్య మధ్యవర్తి అయ్యాడు.

మధ్య యుగములలో ఆరాధన యొక్క బలము దాని వైభవము మరియు దేవుని ఎదుట భయము. శిల్పకళ, సంగీతము, నాటిక, మరియు అందమైన కళల ద్వారా, ఆరాధన దేవుని మహిమను కనిపరచింది.

అయితే, మధ్య యుగములలో ఆరాధనలోని బలహీనతలు వాటి బలముల కంటే ఎక్కువగా ఉన్నాయి. ఆరాధన కూడిక ఒక సాధారణ క్రైస్తవుడు కేవలం ఒక వీక్షకునిగా ఉండేవాడు. అనేక విధాలుగా, విషాదకరముగా మధ్య యుగముల ఆరాధన క్రొత్త నిబంధన ఆరాధన కంటే చాలా వేరుగా ఉన్నది.

## ఆరాధనలోని అపాయములు: అర్థరహితమైన ఆరాధన

మనము ఆరాధించు విధముగా ఎందుకు ఆరాధించుచున్నామో మన సంఘములకు బోధించుటకు మనము సమయము కేటాయించాలి, లేకపోతే అర్థవంతమైన సంప్రదాయములు ఆరాధకులకు అర్థరహితముగా కనిపిస్తాయి.

ఒక క్రొత్త విశ్వాసి తన పాస్టర్ ను ఇలా ప్రశ్నించాడు, “ప్రార్థనలు చేసిన తరువాత మనము ‘ఆమెన్’ అని ఎందుకు చెబుతాము? ‘ఆమెన్’ మనము అడిగినది దేవుడు చేయునట్లు చేయు ఒక విశేష శక్తిగల పదమా?” అతనికి ఆరాధన యొక్క వివరములను తెలుపవలసిన అవసరత ఉన్నదని పాస్టర్ గ్రహించాడు. మన సంఘమునకు ఆరాధనను గూర్చి మనము బోధించని యెడల “ఆమెన్” వంటి చాలా సులువైన పదము కూడా అర్థరహితమవుతుంది.

ఆరాధనలో నుండి చిహ్నాత్మకతను మరియు మర్మమును తొలగించవలసిన అవసరత లేదు. మన ఆరాధన ఆచారముల యొక్క అర్థమును మన సంఘమునకు బోధించుట ఇక్కడ పరిష్కారం అయ్యున్నది. మనము ఉపయోగించు భాషను ఎందుకు ఉపయోగించుచున్నామో వారికి తెలియవలసియున్నది; సంఘముగా పాడు పాటలు సంఘమునకు ఎందుకు ప్రాముఖ్యమైయున్నవో వారు తెలుసుకోవలసియున్నది; లేఖనముల యొక్క అర్థము వారికి తెలియవలసియున్నది.

» మధ్య యుగముల ఆరాధనలోని ఏ విషయములు మీ ఆరాధనకు సహాయము చేయవచ్చు? మధ్య యుగముల ఆరాధనలో ఏవైనా అపాయములను మీరు చూస్తున్నారా?

## సంస్కరణ కాలములో ఆరాధన యొక్క చిత్రము

మన ఆరాధన మన వేదాంతశాస్త్రమును రూపుదిద్దుతుంది అని సంస్కర్తలు గ్రహించారు. ఈ కారణము చేత, ఆరాధాన సంస్కరణ వేదాంతశాస్త్రమును ప్రతిబింబించని యెడల, సంస్కరణలోని వేదాంతశాస్త్ర సత్యములు మరుగున పడిపోయే ప్రమాదం ఉందని వారు గ్రహించారు.

సంస్కరణలోని ప్రధానమైన వేదాంతశాస్త్ర ఆందోళన విశ్వాసి యొక్క యాజకత్వము అయ్యున్నది. అనగా విశ్వాసులు దేవుని సూటిగా ఆరాధిస్తారు; మనము యాజకుని ద్వారా వెళ్లవలసిన పని లేదు. దేవుని వాక్యము ప్రతి విశ్వాసికి అందుబాటులో ఉండాలని సంస్కర్తలు కూడా బలముగా నమ్మారు.

సంస్కరణ కాలములోని ఆరాధన ప్రతి ఆరాధకుని పాలుపంచుకొనునట్లు చేయుటకు ప్రయత్నించేది. ఆరాధన ప్రజల భాషలో ఉండేదిగాని, ల్యాటిన్ భాషలో కాదు. ఆరాధకులందరు దేవుని వాక్యమును వారి సొంత భాషలో అర్థము చేసుకొనులాగు లేఖనము చదవబడేది మరియు బోధించబడేది. ప్రతి ఆరాధకుడు ఆరాధనలో పాలుపంచుకొనుటకు సంఘ సంగీతము అవకాశమునిచ్చింది. మార్టిన్ లూథర్ ఒక పాటల రచయిత, మరియు అతని పాటలు సంస్కరణను వ్యాపింపజేయుటలో సహాయము చేశాయి.

ఈ సామన్య విషయములను మించి, ఆరాధానను గూర్చి సంస్కర్తల మధ్య ఎంతో అసమ్మతి ఉండినది. లూథరన్లు మరియు ఆంగ్లికన్లు రోమన్ కాథలిక్ సంఘము యొక్క ఆచారములలో చాలా వరకు అన్వయించుకున్నారు. అవి లేఖనములో నిషేధించబడితే లేక సంఘములో వివాదమును కలిగిస్తే తప్ప, క్రొత్త ఆరాధన ఆచారములకు అనుమతి ఇవ్వాలని లూథర్ నమ్మాడు.

కెల్విన్ మరియు అతని అనుచరులు కొన్ని ఆచారములను పట్టుకున్నారుగాని, లేఖనములో విశేషముగా చర్చించబడని ప్రతి ఆరాధన ఆచారమును వారు తిరస్కరించారు. కెల్విన్ కేవలం కీర్తనలను పాడుట మాత్రమేగాక సంఘముగా కలిసి పాడుటను ప్రోత్సహించాడు. "దేవుని స్తుతించుట కొరకు దేవుని వాక్యము మాత్రమే పాడుటకు యోగ్యమైనది"[40] అని అతడు నమ్మాడు. అతడు సంస్కారములో సంఘము యొక్క పాలుపంపులను ఉద్ఘాటించి, ప్రభువు బల్లను కనీసం నెలకు ఒకసారి, లేకపోతే ప్రతి ప్రభువు దినమున పంచాలని అతడు సూచించాడు.

అనబాప్టిస్టులు మరియు ప్యూరిటన్లు అధికశాతం ఆచారములను విడచిపెట్టి, సులువైన ఆరాధన శైలిలోనికి తిరిగివెళ్లారు. వీరు కొన్నిసార్లు తమ తమ ఇండ్లలోనే ఆరాధించేవారు మరియు వారు మాత్రమే మొదటి-శతాబ్దపు ఆరాధనను పాటించుకున్నామని భావించుకునేవారు.

సంస్కరణ ఆరాధన యొక్క బలము సంఘ పాలుపంపులలోనికి తిరిగివెళ్లుటలో కనబడుతుంది. సంస్కరణ కాల సంఘముల మధ్య భిన్నత్వములు ఉన్నప్పటికీ, సంస్కర్తలందరు ఆరాధనలో విశ్వాసి యొక్క యాజకత్వమును అనుకరించుటకు ప్రయత్నించారు.

» సంస్కరణ కాలములోని ఆరాధనలో ఏ విషయములు మీ ఆరాధనకు ప్రయోజనమును చేకూర్చగలవు?

---

40 Quoted in Donald P. Hustad, *Jubilate II* (Carol Stream: Hope Publishing Company, 1993), 194.

## స్వతంత్ర సంఘములలో ఆరాధన యొక్క చిత్రము

సంస్కరణ తరువాత, కొన్ని సంఘములు ప్రభుత్వ నియంత్రణను తిరస్కరించాయి. ఈ సంఘములను "స్వతంత్ర సంఘములు" అని పిలుస్తారు, వీరిలో అనబాప్టిస్టులు, ప్యూరిటన్లు, నాన్-కన్ఫార్మిస్టు, సపరేటిస్టు, మరియు డిసెంటర్స్ ఉన్నారు. వీరిలో చాలామంది నిర్ణీత సాహిత్యములు మరియు ఆచారములను తిరస్కరించారు.

స్వతంత్ర సంఘ ఆరాధనలోని లక్షణములు:

**1. ప్రసంగము కేంద్రముగా ఉండినది.**

**2. సంఘముగా పాలుపంచుకొనుట ప్రాముఖ్యముగా ఉండేను.**

సంఘ పాలుపంపులు వేర్వేరు సంఘములలో వేర్వేరుగా ఉండేవి.

- కొన్ని సంఘములలో, ప్రజలు పాటలు పాడేవారు. ఇతర సంఘములలో, బహిరంగ ఆరాధనలో సంగీతము ఉండేది కాదు.
- కొన్ని సంఘములలో సంఘములోని సభ్యులు బిగ్గరగా ప్రార్థించేవారు. ఇతర సంఘములలో, కాపరి ప్రజల కొరకు ప్రార్థించేవాడు.

సేవకులు మరియు సామాన్య విశ్వాసుల మధ్య పెద్ద తేడా ఉండేది కాదు. అనేక స్వతంత్ర సంఘములలో సేవకుల కొరకు ప్రత్యేకమైన వస్త్రములు ఉండేవి కాదు.

**3. ఆరాధన అంతా ప్రజల భాషలో ఉండేది.**

1608లో జరిగిన ఒక ఆరాధన కూడికలోని ఆకారము ఇలా ఉండేది (కూడిక నాలుగు గంటల పాటు కొనసాగేది):

- ప్రార్థన
- లేఖన పఠనం (వివరణతో సహా 1-2 అధ్యాయములు)
- ప్రార్థన
- ప్రసంగం (ఒక గంట లేక అంతకంటే ఎక్కువ)
- సామాన్య విశ్వాసుల సాక్ష్యములు
- ప్రార్థన
- కానుకలు

ఆరాధనలో ఇక సంస్కారము మరియు యాజకుడు ఆధిపత్యము చెలాయించలేదు. స్వతంత్ర సంఘములలోని ఆరాధన చాలా వరకు క్రొత్త నిబంధన సంఘ ఆరాధనను పోలియుండినది.

ఆరాధన పట్ల ఇట్టి ధోరణిలో అపాయములు ఉన్నాయి. స్వతంత్ర సంఘములు విశ్వాసి యొక్క యాజకత్వమును బోధించినప్పటికీ, ఆచరణలో మాత్రం ప్రసంగీకుడు కొన్నిసార్లు ఆరాధనకు కేంద్రముగా యాజకుని స్థానమును తీసుకున్నాడు. కొన్ని సంఘములలో, సంఘ సభ్యులు చాలా తక్కువగా పాలుపంచుకునేవారు.

స్వతంత్ర ఆరాధనలో ఉన్న అతి పెద్ద అపాయములలో ఒకటి, తీవ్రమైన వ్యక్తివాదమైయున్నది. విశ్వాసి యొక్క యాజకత్వము అనూ సిద్ధాంతము సంఘ ఐక్యత అను సిద్ధాంతముతో కలిసి ఉండని యెడల, సంఘము ఆరాధనలో ఐక్యమైన క్రీస్తు శరీరముగా గాక వ్యక్తుల సేకరణగా మిగిల్పోతుంది. శరీరముగా సంఘమును గూర్చిన భావన లేకుండా ఆరాధనలో "యేసు మరియు నేను" అను భావన కలిగినప్పుడు ఇది కనబడుతుంది.

» స్వతంత్ర సంఘముల ఆరాధనలోని ఏ విషయములు మీ ఆరాధనకు సహాయకరముగా ఉంటాయి? స్వతంత్ర సంఘముల ఆరాధనలో మీరేమైనా అపాయములను చూస్తారా?

## వెస్లీ ఉజ్జీవములో ఆరాధన యొక్క చిత్రము

జాన్ వెస్లీ అతడు ఆంగ్లికన్ సంఘము నుండి పొందిన సామూహిక ఆరాధన సంప్రదాయము మరియు అనబాప్టిస్టుల నుండి అతడు పొందిన వ్యక్తిగత ఆత్మీయ అనుభవము ద్వారా ప్రభావితమయ్యాడు. ఆంగ్లికన్ ఆరాధన మధ్య కాల రోమన్ కాథలిక్ సంఘము అనుసరించి పసలేని ఆచారములోనికి ప్రవేశించుచున్న సమయములో, వెస్లీ సహోదరులు మరియు వారి అనుచరులు (వీరిని మెథడిస్టు అని పిలుస్తారు) ఆరాధకులను దేవుని సన్నిధిలోనికి తెచ్చు విధముగా ఆరాధన యొక్క వాస్తవమును పునరుజ్జీవపరచారు.

**మెథడిజం మరియు పద్దెనిమిదవ శతాబ్దపు ఆరాధన**

**పద్దెనిమిదవ శతాబ్దపు ఆరాధనలో ఎదురైన వైఫల్యములకు ఫలితంగా మెథడిజం వృద్ధిలోనికి వచ్చింది.**

**"సంస్కారములు సంఘ జీవితములో అంచున ఉన్నప్పుడు, ఆదిమ మెథడిజం వాటిని కేంద్రముగా ఉంచుతుంది; మత ఆసక్తి అపకీర్తిని ఎదుర్కొనుచున్నప్పుడు, మెథడిజం ఉత్సాహమునకు ప్రాముఖ్యతనిచ్చింది; మతము సంఘములకు మాత్రమే పరిమితమైనప్పుడు, మెథడిజం దానిని వీధులలోనికి, ప్రజల మధ్యకు తీసుకొనివెళ్లింది."**

**రాబర్ట్ వెబర్ లో జేమ్స్ వైట్**

*ట్వంటీ సెంచరీస్ ఆఫ్ క్రిస్టియన్ వర్షిప్*

ఆదిమ మెథడిస్ట్ ఆరాధనలోని ఉద్ఘాటనలు:

1. **ప్రసంగము.** జాన్ వెస్లీ యొక్క ప్రసంగములు ప్రచురించబడి, మెథడిస్ట్ ఆరాధకులకు సిద్ధాంతిక పునాదిగా మారాయి.

2. **తరచుగా బల్లలో పాలుపంచుకొనుట.** జాన్ వెస్లీ వారానికి ఐదుసార్లు బల్లలో పాలుపంచుకునేవాడు. తన అనుచరులు వారానికి కనీసం ఒకసారైనా బల్లలో పాలుపంచుకోవాలని అతడు ప్రోత్సహించాడు.

3. **పాట్లు పాడుట.** చార్లెస్ వెస్లీ యొక్క పాటలు బ్రిటిష్ ఐల్స్ మరియు క్రొత్త లోకములోనికి మెథడిస్ట్ సిద్ధాంతమును వ్యాపింపజేశాయి.

4. **చిన్న సమూహములు.** తరగతి కూడికలు మెథడిస్ట్ శిష్యరికములో కేంద్రములుగా ఉండినవి.

5. **సామూహిక ఆరాధన.** మెథడిస్టులు తరచుగా కలుసుకునేవారు, మరియు అనేక ఆంగ్లికన్ యాజకులు మెథడిస్టులను తిరస్కరించిన తరువాత కూడా, తన అనుచరులు ఆంగ్లికన్ ఆరాధనలో పాలుపంచుకోవాలని వెస్లీ ప్రోత్సహించాడు.

6. **సువార్త ప్రకటన.** మెథడిస్ట్ ఉజ్జీవము ఇంగ్లాండ్ మరియు ఇతర ప్రాంతములకు వ్యాపించుచుండగా కొన్ని వేలమంది నూతన విశ్వాసులు క్రీస్తును అంగీకరించారు.

మెథడిస్ట్ ఆరాధనలో దేవుని మహిమపరచిన పాటలు, పరిపక్వతగల విశ్వాసులను కట్టిన శిష్యరికము, సంఘమునకు మరియు అవసరతలో ఉన్న లోకమునకు సత్యమును ప్రకటించిన ప్రసంగము భాగమైయుండినవి.

» వెస్లీ ఉజ్జీవములోని ఆరాధనలో ఏ విషయములు మీ ఆరాధనకు సహాయపడగలవు? వెస్లీ ఉజ్జీవములోని ఆరాధనలో అపాయములు ఏవైనా మీరు చూడగలరా?

## ఆదిమ అమెరికాలో ఆరాధన యొక్క చిత్రము

తెల్ల జాతి ప్రజలు మొదటిగా భూమిలోని తూర్పు తీరమున స్థిరపడ్డారు, మరియు ఇప్పుడు దానిని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని పిలుస్తారు. 1700 చివరిలో మరియు అటు తరువాత, భూమిని కనుగొని ఇండ్లను కట్టుకొనుటకు ప్రజలు ఎవరు స్థిరపడని పశ్చిమ ప్రాంతములకు వెళ్లారు. ప్రజలు అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు, కాని సంఘములు, విద్యాలయములు, మరియు చట్టములు నిదానముగా అభివృద్ధి చెందాయి. నిదానము స్థిరపడిన ఈ స్థలమును చరిత్రలో అమెరికన్ ఫ్రాంటియర్ అంటారు.

ఆదిమ అమెరికా చరిత్రలోని ఆరాధనను అధ్యయనము చేయుట వెనుక ఉన్న ఉద్దేశ్యము ఆరాధన అంతటి కొరకు అమెరికా మాదిరిని ప్రతిపాదించుట కాదుగాని, ఇతర స్థలములలో యౌవ్వన సంఘములలో అభివృద్ధి చెందు ఆరాధనతో దానిని పోల్చుట అయ్యున్నది. అనేక దేశములలో క్రొత్తగా స్థాపించబడితున్న సంఘములలో కూడా ఇవే సవాళ్లు ఎదురవుతున్నాయి.

ఆదిమ అమెరికాలోని ఆరాధన యొక్క లక్షణములు:

1. **డినామినేషన్లు నుండి అధికారిక ఆరాధన రకముల నుండి స్వాతంత్ర్యము.** అమెరికన్ ఫ్రాంటియర్ సంఘములు డినామినేషన్ నియంత్రణ నుండి స్వాతంత్ర్యమును పొందాయి. అవి ఆచారములకు మరియు నిర్ణిత ఆరాధన క్రమములకు తక్కువ ఆసక్తిని చూపాయి (అయితే జాన్ వెస్లీ ఇతర దేశములలో ఆరాధన కొరకు తన ఆరాధన పద్ధతిని అనువర్తించుకున్నాడు). సంఘ భవనములు మరియు ఆరాధన కూడికలు సులువుగా మరియు స్పష్టముగా ఉండేవి.

2. **బల్లలో పాలుపంచుకొనుటకు అరుదైన అవకాశములు.** ఇంగ్లాండ్ లో, వెస్లీ సహోదరులు తరచుగా బల్లలో పాలుపంచుకొనుటను ఉద్ఘాటించారు. అమెరికన్ ఫ్రాంటియర్ లో, అభిషేకము చేయబడిన సేవకులు లేకపోవుట వలన విశ్వాసులు తరచుగా ప్రభువు బల్లలో పాలుపంచుకొనుటకు అవకాశం ఉండేది కాదు.

3. **వాక్యమును ప్రకటించుట.** ఆరాధన కూడికలలో ప్రసంగమునకు ప్రాధాన్యతనిచ్చుట కొనసాగింది. తర్ఫీదులేని ప్రసంగీకులు కూడా వెస్లీ సహోదరులు మరియు ఇతరసేవకుల ప్రసంగములను చదివేవారు.

సంఘము యొక్క కేంద్రము సహవాసపు బల్ల కాదుగాని, బలిపీఠము అయ్యున్నది. వాక్య ప్రకటన మీద ప్రాథమిక ఉద్ఘాటన ఉంచబడినది.

4. **ఉజ్జీవముగా పాడుట.** పాటలు ఉజ్జీవముగా ఉండేవి. అమెరికన్ సంఘములు చార్లెస్ వెస్లీ యొక్క పాటలను పాడి, విద్యలేని సంఘ సభ్యులు కూడా సులభంగా అర్థము చేసుకొను విధముగా సాక్ష్యపు పాటలను కూడా పాడేవారు.

5. **ప్రార్థన, సువార్త ప్రకటన, మరియు ఉజ్జీవము.** ప్రార్థన అనధికారికముగా ఉండేది మరియు చాలాసార్లు దీనిని సామాన్య విశ్వాసులు నడిపించేవారు. సువార్త ప్రకటన ప్రాముఖ్యమైనది, మరియు అమెరికా ఉజ్జీవ కాలములో కొన్ని వేలమంది మారుమనస్సు పొందారు. ప్రసంగము తరువాత సాధారణంగా, మారుమనస్సుపొందనివారు ముందుకు వచ్చి, పశ్చాత్తాప ప్రార్థన చేయుటకు ఆహ్వానము ఇవ్వబడేది. అమెరికా అంతటిలో క్రైస్తవ పరిశుద్ధత మీద ఉద్ఘాటన వ్యాపించగా, ఆ ఆహ్వానము అవిశ్వాసులను మారుమనస్సులోనికి మరియు విశ్వాసులను సంపూర్ణ సమర్పణలోనికి ఆహ్వానించేది.

ఇతర సంప్రదాయముల వలెనె, ఈ ఆరాధనలో బలములు మరియు అపాయములు కూడా ఉన్నాయి. అపాయములలో, సిద్ధాంతమునకు తక్కువ ప్రాముఖ్యతనిచ్చి, వ్యక్తిగత అనుభవమును ఎక్కువగా ఉద్ఘాటించుట. చాలా తక్కువ బాధ్యత ఉండినది కాబట్టి ఫ్రాంటియర్ ప్రాంతములలో అబద్ధ బోధ వ్యాపించుట చాలా సులభము.

» అమెరికన్ ఫ్రాంటియర్ ప్రాంతములోని ఆరాధనలో ఏ విషయములు మీ ఆరాధనకు ప్రయోజనము చేకూర్చగలవు? అమెరికన్ ఫ్రాంటియర్ సంఘ ఆరాధనలో మీరు ఏవైనా అపాయములను చూడగలరా?

## ఆరాధనలో అపాయములు: మారుతున్న అలవాట్లు మరియు మారని నియమముల మధ్య సందిగ్ధత

మనము చాలాసార్లు మారుతున్న ఆరాధన ఆచారములు మరియు బైబిలు ఆరాధన యొక్క మారని నియమముల మధ్య సందిగ్ధతను ఎదుర్కొనునట్లు శోధింపబడతాము.

- కొన్ని సంఘములలో, ఆరాధకులు తగ్గింపును చూపుటకు ప్రార్థనలో మోకాళ్ళూనుతారు. ఇతర సంఘములలో, ప్రార్థించునప్పుడు ఆరాధకులు చేతులెత్తుతారు.

- కొన్ని సంఘములలో, స్తుతించు సమయములో కీబోర్డు నిధానముగా మోగుతుంది. ఇతర సంఘములలో, కాపరి ప్రార్థనలో నడిపించుచుండగా అక్కడ నిశ్శబ్దము ఏర్పడుతుంది. కొన్ని సంఘములలో, అందరు బిగ్గరగా ప్రార్థిస్తారు.

- కొన్ని సంఘములలో, పాటలు స్క్రీనుల మీద చూపబడతాయి, ఇతర సంఘములలో, ప్రజలు పాటల పుస్తకములను చూసి పడతారు.

- కొన్ని సంఘములలో, తన ప్రసంగము యొక్క ఆరంభములో కాపరి లేఖనమును చదువుతాడు. ఇతర సంఘములలో, కాపరి ప్రసంగించుటకు ముందు ఒక విశ్వాసి లేఖనమును చదువుతాడు. ఇంకొన్ని సంఘములలో, రెండు లేక మూడు లేఖన పఠనమును ఉంటాయి.

వీటిలో ఏవి కూడా తప్పు కాదు; ఇవి ఆచారములు లేక అలవాట్లేగాని, నియమములు కావు. మన మార్గము మాత్రమే ఏకైక బైబిలానుసారమైన మార్గమని మనము భావించకూడదు. నిజమైన ఆరాధన శైలిని గూర్చినది కాదు; అది దేవుని సన్నిధిని గూర్చినది.

మారని కొన్ని నియమములు ఉన్నాయి. బైబిలులో ఆరాధనను గూర్చిన పాఠములలో మనము ఈ నియమములను చూశాము. ఈ నియమములు వికల్పములు కావు. క్రైస్తవులముగా, మనము దేవుని ఆశ్రయించు విధానములో ఈ నియమములు మనలను నడిపిస్తాయి.

తదుపరి కొన్ని పాఠములలో, మనము ఆరాధన ఆచారములను చూద్దాము. నియమములు మారవు; ఆచారములు విభిన్నమైన స్థలములు మరియు సమయములలో భిన్నముగా ఉంటాయి. దీని వలన, మనము ఆరాధించుదాని కంటే భిన్నముగా ఆరాధించువారిని మనము సహించు విధముగా ఉండాలి. అంటే ఆచారము ప్రాముఖ్యమైనది కాదని కాదు; కాని ఆచారము కంటే నియమముల విషయములో ఎక్కువ వశ్యత ఉంటుంది అని దీని అర్థము.

మన జీవితములలో దేవుని కొరకు స్థలమును ఇచ్చుటను గూర్చి ఆస్వాల్డ్ చాంబర్స్ వ్రాశాడు. ఇది ఆరాధనకు కూడా అనువర్తించబడుతుంది:

> దేవుని సేవకులముగా, మనము ఆయన వచ్చుటకు అవకాశం ఇవ్వాలి... మనము ప్రణాళికను రూపిస్తాము గాని, ఆయనకు నచ్చిన విధముగా దేవుడు వచ్చుటకు అవకాశం ఇవ్వము. ఆయన వస్తాడని మనము ఎన్నడును ఊహించని విధముగా మన కూడికను లేక మన ప్రసంగమును దేవుడు దర్శిస్తే, మనము ఆశ్చర్యపోతామా? దేవుడు ఒక విధముగా వస్తాడని చూడవద్దుగాని, ఆయన కొరకు చూడండి. ఆయనకు అవకాశము ఇచ్చుటకు మార్గము ఆయన వస్తాడని చూచుటయేగాని, ఒక విధముగా వస్తాడని చూచుట కాదు....
>
> మీ జీవితమును దేవునితో ఎంత స్థిరమైన సంబంధములో ఉంచాలి అంటే, ఆయన ఆశ్చర్యము కలిగించు శక్తి ఏ సమయములోనైనా మీరున్న స్థలములో ప్రవేశించాలి. ఎల్లప్పుడూ ఆశతో జీవించండి, మరియు ఆయన కోరు విధముగా ఆయన మిమ్మును దర్శించుటకు దేవునికి అవకాశం ఇవ్వండి.[41]

## ముగింపు: నేటి ఆరాధన యొక్క చిత్రము

21వ శతాబ్దములో ఆరాధన ఎలా కనబడుతుంది? దీనికి మనము తేలికగా జవాబు ఇవ్వలేము. 21వ శతాబ్దములోని ఆరాధన విభిన్నమైన రూపములను దాల్చుతుంది. కొన్ని సంఘములు ఆచారము మరియు సంప్రదాయమునకు ఎక్కువ విలువనిస్తాయి; ఇతర సంఘములు ఆరాధనలో వ్యక్తిగత స్వాతంత్ర్యము కొరకు ఆచారమును తిరస్కరిస్తాయి.

నేడు ఆరాధన యొక్క వర్ణనను ఇచ్చుటకు ప్రయత్నించుటకు బదులుగా, మీ సొంత వర్ణనను చేయుటకు సమయము కేటాయించండి. మీ సంఘములో ఆరాధన ఎలా కనిపిస్తుంది? మీరు ఒక సమూహములో

41 Oswald Chambers, *My Utmost for His Highest* (January 25 entry). Retrieved from https://utmost.org/leave-room-for-god/ on July 22, 2020.

చదువుతుంటే, మీ సమూహములో ఉన్న ప్రజలు హాజరగు సంఘములలోని ఆరాధన మధ్య ఉన్న భిన్నత్వములు మరియు పోలికలను చర్చించండి.

కోర్సులో ఈ సమయమున, ఈ వర్ణన యొక్క ఉద్దేశ్యము విశ్లేషణ కాదు. “మనది సరియైనదా కదా?” అనునది ప్రశ్న కాదు. “మన ఆరాధనలో మనము ఏమి చేస్తాము?” అనునది ఇక్కడ సులువైన ప్రశ్న.

ఈ వర్ణనకు కారణము క్రింద ఇవ్వబడిన పాఠములకు పునాదిని వేయుట. మీరు ప్రస్తుతము ఆరాధనలో చేయు విషయముల వర్ణన మీ యొద్ద ఉన్న తరువాత, మీరు ఇలా అడుగుట కొనసాగించవచ్చు, “మనము చేయు పనిని ఎందుకు చేస్తాము?” మరియు “మనము దానిని ఉత్తమమైన రీతిలో ఎలా చేయగలము?”

ఆరాధనను గూర్చిన నిర్ణయాలు వేదాంతశాస్త్ర నమ్మకములను ప్రతిబింబిస్తాయి. మన ఆరాధనలోని మూలకములు మనము దేవుని గూర్చి ఏమి నమ్ముతాము మరియు మనము ఆయనతో ఎలాంటి సంబంధమును కలిగియున్నాము అను విషయములను చూపుతాయి; మన ఆరాధనలోని మూలకములు మనము సంఘమును గూర్చి ఏమి నమ్ముతాము మరియు మనము ఒకరితో ఒకరము ఎలాంటి సంబంధమును కలిగియున్నాము అను విషయములను చూపుతాయి; మన ఆరాధనలోని మూలకములు మనము నశించినవారిని గూర్చి ఏమి నమ్ముతాము మరియు ఆరాధన వారిని ఎలా చేరగలదు అను విషయములను చూపుతాయి.

ఒక ఉదాహరణను చూద్దాము – సంఘముగా పాడుట.

- రోమన్ కాథలిక్ సంఘములో సంఘముగా కలిసి పాడుట లేకపోవుట, సామాన్య విశ్వాసులు లేఖనములను అర్థము చేసుకోలేరు అను విషయమును ప్రతిబింబించినది (లేఖనమును పాడుటతో సహా). ఒక సామాన్య విశ్వాసి వ్యక్తిగతముగా లేఖనమును చదువుటకు అనుమతి లేని విధముగానే, ఒక సామాన్య విశ్వాసి ఆరాధన పాటలను పాడుటకు అనుమతి ఉండేది కాదు. యాజకుడు ఆరాధన చేసేవాడు.
- సంస్కరణ కాలములో సంఘముగా కలిసి పాడుట మీద ఉంచబడిన ఉద్ఘాటన, క్రీస్తు శరీరములో భాగముగా ప్రతి క్రైస్తవుడు ఆరాధించగలడు అను లూథర్ నమ్మకమును ప్రతిబింబించినది.
- కీర్తనలు గాక ఇతర పాటలను పాడుటకు కెల్విన్ నిరాకరించుట, ఆరాధనలో దేవుని వాక్యమును మాత్రమే అనుమతించాలి అను అతని నమ్మకమును ప్రతిబింబించినది.
- సంఘముగా కలిసి పాడుట మరియు పాటల ద్వారా సిద్ధాంతమును బోధించుట మీద మెథడిస్టు పెట్టిన ఉద్ఘాటన, ప్రతి విశ్వాసి పాడాలి మరియు మనము పాడునది మన నమ్మకమును ప్రభావితము చేస్తుంది అని వెస్లీ సహోదరులు కలిగియుండిన నమ్మకమును ప్రతిబింబించినది.
- ఫ్రాంటియర్ పాటలలోని సరళత రక్షణ ప్రజలందరికీ వర్తిస్తుంది అను మెథడిస్ట్ నమ్మకమును చూపింది. ఆ నమ్మకము వలన, వారు ప్రతి చోట ఉత్సాహముగా పాడేవారు.

ఈ కోర్సును మనము కొనసాగించుచుండగా, మనము ఆరాధనలోని అనేక మూలకములను చూడబోతున్నాము. ఆరాధనను గూర్చి మీకు తలెత్తే మొట్టమొదటి ప్రశ్న ఇలా ఉండవచ్చు, “నాకు అది నచ్చిందా?” ఇది ప్రాముఖ్యమైన పశ్న కాదు. ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమనగా, “నేను నమ్ము విషయములను గూర్చి నా ఆరాధన ఏమి చెబుతుంది?

దేవుని గూర్చి మరియు మానవునికి ఆయనతో ఉన్న సంబంధమును గూర్చి అది సరియైన అవగాహనను ఇస్తుందా?"

మన ఆరాధన మనము నమ్ము విషయములను రూపుదిద్దుతుంది, కాని దీనికి వ్యతిరేకత కూడా వాస్తవమైయున్నది: మన నమ్మకములు మనము ఆరాధించు విధానమును రూపుదిద్దుతాయి.

## పాఠం 5 సమీక్ష

1. ఆదిమ సంఘములో:

  - ఆరాధన అనాధికారికముగా మరియు సన్నిహితముగా ఉండేది.
  - ఆరాధన సామన్యుల పాలుపంపులను ఉద్ఘాటించింది.
  - ఆరాధనలో జీవితమంతా భాగమైయుంటుంది.

2. మధ్య యుగముల ఆరాధనలో:

  - ఆత్మీయత కంటే సౌందర్యము ప్రాముఖ్యమైయున్నది.
  - ప్రజలు కూడికలను అర్థము చేసుకోలేకపోయారు.
  - ప్రజలు కేవలం వీక్షకులుగా ఉండేవారుగాని, క్రియాత్మకముగా ఆరాధించేవారు కారు.
  - సువార్త స్థానమును ఆచారములు తీసుకున్నాయి.

3. సంస్కరణ కాలములో:

  - ఆరాధన విశ్వాసి యొక్క యాజకత్వమును వ్యక్తపరచింది.
  - ఆరాధన ప్రజల భాషగా ఉండినది.
  - లూథర్, కెల్విన్, మరియు ప్యూరిటన్లు ఆరాధనలో ఆచారము యొక్క పాత్రకు అసమ్మతి తెలిపారు.

4. సంస్కరణ కాలము తరువాత స్వతంత్ర సంఘములలో:

  - ప్రసంగము కేంద్రముగా ఉండినది.
  - సంఘముగా పాలుపంచుకొనుట ప్రాముఖ్యముగా ఉండేది.
  - విశ్వాసి యొక్క యాజకత్వము అను సిద్ధాంతము ప్రాముఖ్యమైయున్నది.
  - ఆరాధన అంతా ప్రజల భాషలో ఉండేది.
  - తీవ్రమైన వ్యక్తివాదము అపాయమైయున్నది.

5. ఆరంభ మెథడిస్ట్ ఆరాధనలో ఇవి ఉండేవి:

  - ప్రసంగము మీద ఉద్ఘాటన
  - తరచుగా ప్రభువు బల్లలో పాలుపంచుకొనుట మీద ఉద్ఘాటన
  - పాటలు పాడుట మీద ఉద్ఘాటన

- చిన్న సమూహముల మీద ఉద్ఘాటన
- సామూహిక ఆరాధన మీద ఉద్ఘాటన
- సువార్త ప్రకటన మీద ఉద్ఘాటన

6. ఆరంభ అమెరికాలో ఆరాధన:

   - సువార్త ప్రకటనలో వ్యక్తిగత పాలుపంపులు మరియు ఆసక్తి పెంపొందింపజేయబడింది
   - కొన్నిసార్లు సిద్ధాంతిక నిజాయితీని పణంగా పెట్టు వ్యక్తిగత అనుభవము ఉద్ఘాటించబడింది

7. నేడు మన ఆరాధన దేవుని గూర్చి మన నమ్మకములను మరియు మనము ఆయనతో అనుబంధపరచుకొను విధానమును ప్రతిబింబిస్తుంది.

## పాఠం 5 అభ్యాసములు

1. రెండవ శతాబ్దపు సంఘ ఆరాధనను జస్టిన్ మార్టిర్ కొన్ని పేరాలలో వర్ణించాడు. ఎన్నడును క్రైస్తవ ఆరాధన కూడికను చూడని ఒక వ్యక్తికి అతడు వ్రాయుచున్నాడు. ఎన్నడును ఒక క్రైస్తవ సంఘమునకు హాజరుకాని ఒక వ్యక్తికి మీ ఆరాధన కూడికను వర్ణించుటకు 2-3 పేరాలను వ్రాయండి. మీ ఆరాధనలో అత్యంత ప్రాముఖ్యమైనది ఏమిటో జాగ్రత్తగా పరిగణించండి. క్రైస్తవ ఆరాధనకు కేంద్రమైయున్న విషయములను తెలుపు విధముగా మీ కూడికలను మీరు ఎలా వివరిస్తారు?

   మీరు ఒక సమూహములో చదువుతుంటే, సమూహములోని ప్రతి సభ్యుడు ఇచ్చు జవాబులను మీ తదుపరి తరగతి కూడికలో చర్చించండి.

2. తరువాత పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠములో నుండి మీరు ఒక పరీక్ష వ్రాయవలసియుంటుంది. సిద్ధపాటుగా పరీక్ష ప్రశ్నలను జాగ్రత్తగా చదవండి.

## పాఠం 5 పరీక్ష

1. జస్టిన్ మార్టిర్ వర్ణించిన, రెండవ శతాబ్దపు ఆరాధనలోని మూడు మూలకములను తెలుపండి.

2. మధ్య యుగములలో ఆరాధనలోని మూడు బలహీనతలను వ్రాయండి.

3. విశ్వాసుల యొక్క యాజకత్వమునకు సంబంధించి సంస్కరణ కాలములోని రెండు ప్రధానమైన ఆందోళనలు ఏమిటి?

4. ప్రతి వర్ణనతో సరిగా సరిపోవు సంస్కరణ కాలములోని సమూహము(ల)ను గుర్తించండి.

   - లేఖనములో నిషేధించబడని ప్రతి ఆరాధన ఆచారమును అనుమతించింది: ____________
   - లేఖనములో చర్చించబడని ఆరాధన ఆచారములను అనుమతించలేదు: ____________
   - చాలా వరకు అచారమును తిరస్కరించారు. కొన్నిసార్లు వ్యక్తిగత కుటుంబములలో ఆరాధించారు: ____________

5. స్వతంత్ర సంఘ ఆరాధనలోని మూడు లక్షణములను వ్రాయండి.

6. ఆదిమ మెథడిస్ట్ ఆరాధనలోని మూడు ఉద్ఘాటనలను తెలుపండి.

7. ఆదిమ అమెరికాలోని ఆరాధనలోని మూడు గుణములను తెలుపండి.

8. మీరు కంటస్థం చేసిన కీర్తనలు 100:1-5ను వ్రాయండి.

## పాఠం 6

# ఆరాధనలో సంగీతం

### పాఠ్య ఉద్దేశ్యములు

1. ఆరాధనలో సంగీతము కొరకు బైబిలానుసారమైన, వేదాంతపరమైన, మరియు ఆచరణాత్మక కారణములను గుర్తించుట.

2. సంగీతము మనస్సు, హృదయము, శరీరము, మరియు చిత్తముతో మాట్లాడుతుంది అని అర్థము చేసుకొనుట.

3. ఆరాధనలో సంగీతము యొక్క ఎంపికను నిర్దేశించు బైబిలు నియమాలకు కట్టుబడి ఉండుట.

4. ఆరాధనలో సంగీతముతో ముడిపడియున్న ఆచరణాత్మక ప్రశ్నలకు బైబిలానుసారమైన నియమాలను అనువర్తించుట.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*కొలస్సీ. 3:15-17ను కంఠస్థం చేయండి.*

## పరిచయం

తన సంఘములో కాపరి స్థానము నుండి మాథ్యూ రాజీనామా చేయాలని కోరుతున్నాడు. అతడు లేక్ సైడ్ ఫస్ట్ చర్చ్ కు చాలా ఉత్సాహముగా, ఆశతో వెళ్లాడు. అతనికి అధ్యయనం చేయుట, ప్రసంగములు తయారు చేయుట అంటే ఇష్టం. ప్రజలను సందర్శించి, దుఖములో ఉన్నవారికి ఆదరణ కలిగించుటను అతడు ఇష్టపడతాడు. అవిశ్వాసులకు సువార్తను ప్రకటించు అవకాశములను బట్టి అతడు సంతోషిస్తాడు. అతని సంఘ సభ్యులు అతని ప్రసంగములను చాలా ఇష్టపడతారు. క్రొత్త ప్రజలు వచ్చుచున్నారు. మాథ్యూ ఒక కాపరిగా నిజముగా ఉత్సాహముగా ఉండాలి. కాని ఏదో సమస్య ఉన్నది. అదంతా సంగీతము విషయములో వివాదమునకు సంబంధించినది.

ప్రతి సోమవారం ఉదయమున జోషియ సంఘ ఆఫీసుకు ఫోన్ చేస్తాడు. "పాస్టర్ గారు, నిన్నటి సంగీతం అసలు ఏమి బాగోలేదు! చివరి పాట అసలు నాకు తెలియదు. కీబోర్డ్ చాలా గట్టిగా వాయించారు. నేను వినలేకపోయాను. సంఘములో సంగీతము విషయములో మీరు ఏదో ఒకటి చేయాలి!" అనేవాడు.

తరువాత మంగళవారం, మాథ్యూ తన మ్యూజిక్ డైరెక్టర్ అయిన థామస్ తో కలిసేవాడు. థామస్ యొద్ద మరొక ఫిర్యాదు ఉంది. "పాస్టర్ గారు, మనము ఇప్పటికీ అన్ని పాత పాటలు ఎందుకు పాడుతున్నాము? ఈ పాటలు పాడి పాడి క్వయర్ కు విసుగుపుట్టింది. ఆదివారమున, మనం రెండు పాత పాటలు పాడాము మరియు ఒకే క్రొత్త పాట పాడాము. మనము ఈ పాత కీర్తనలను ఎందుకు విడిచిపెట్టకూడదు? పెద్ద సంఘములన్నీ మార్పు చెందుతున్నాయి. సంగీతమును మార్చుటకు నాకు అనుమతి ఇవ్వండి!"

మంగళవారం రాత్రి నాటికి, మాథ్యూ రాజీనామా చేయాలని భావించాడు. లేక్ సైడ్ సంఘములోని ఒక భాగమునకు పాత పాటలంటే ఇష్టం; క్రొత్త పాట పాడిన ప్రతిసారి వారు ఫిర్యాదు చేస్తారు. లేక్ సైడ్ సంఘములోని ఒక భాగమునకు పాత పాటలంటే ఇష్టం ఉండదు; వారు కేవలం స్తుతి ఆరాధన పాటలు మాత్రమే పాడాలని కోరతారు. మాథ్యూ దీనికి పరిష్కారమును కనుగొనలేకపోయాడు.

» పాస్టర్ మాథ్యూకు మీరు ఏమని సలహా ఇస్తారు? తన సంఘములోని సంగీతము సభ్యులలో ప్రతి సమూహమును ఎలా సేవించగలదు?

## ఆరాధనలో సంగీతము ప్రాముఖ్యమైయుండుటకు కారణములు

సంఘములో సంగీతమును గూర్చి చేయబడిన ఒక ఇంటర్వ్యూలో, ఒక పాస్టర్ ఒకసారి ఇలా అన్నాడు, "మాకు ఆరాధనలో సంగీతము అవసరం లేదు. నేను దేవుని వాక్యమును ప్రభావవంతముగా బోధించగలిగితే, పాడుట అవసరము లేదు." ఆరాధనలో సంగీతము యొక్క విలువను ఈ పాస్టర్ చూడలేకపోయాడు.

» ఈ పాస్టర్ కు మీరు ఎలా సమాధానమివ్వగలరు? మన ఆరాధనలో సంగీతము ఎందుకు ప్రాముఖ్యమైయున్నది?

క్రైస్తవులు పాడు ప్రజలు. ముస్లింలు పాడుటకు సమకూడరు. భౌద్ధ మతస్తులు పాడుటకు సమకూడరు. హైందవులు పాడుటకు సమకూడరు. ముస్లింలు పాడుటకు సమకూడతారు. ప్రతి క్రైస్తవుడు ప్రసంగించడు, ప్రార్థనలో నడిపించడు, లేక బహిరంగముగా లేఖనమును చదవడు. క్రైస్తవులందరు పాడగలరు మరియు పాడాలి. క్రైస్తవ ఆరాధనలో సంగీతము ప్రాముఖ్యమైయున్నది అనుటకు కొన్ని కారణములు ఇక్కడ ఇవ్వబడినవి.

## ఆరాధనలో సంగీతమునకు బైబిలానుసారమైన కారణము

సంగీతం బైబిలులో ప్రాముఖ్యమైయున్నది కాబట్టి, ఆరాధనలో సంగీతం ప్రాముఖ్యమైయున్నది. లేఖనములో పాటలు మరియు సంగీతమును గూర్చి 600 సంబోధనలు ఉన్నాయి. బైబిలులోని నలబై-నాలుగు పుస్తకములు సంగీతమును గూర్చి మాట్లాడతాయి.

బైబిలులోని పాటలు అనేక సందర్భములను గూర్చినవిగా ఉన్నాయి:

- ఫరో సైన్యము మీద కలిగిన జయమును బట్టి ఇశ్రాయేలు దేవుని స్తుతించింది (నిర్గమ. 15).
- యాబీను రాజు మీద దెబోరా విజయము సాధించిన తరువాత ఇశ్రాయేలు దేవుని స్తుతించింది (న్యాయాధి. 5).
- దేవాలయము ప్రతిష్ఠించబడినప్పుడు గాయకులు ఆరాధించారు (2 దిన. 5:11-14).
- దేవాలయము పునర్నిర్మించబడినప్పుడు గాయకులు ఆరాధనలో నడిపించారు (ఎజ్రా 3:10-12).
- కీర్తనలు గ్రంథము యూదా మరియు క్రైస్తవ ఆరాధన పాటల యొక్క సంపుటి అయ్యున్నది.
- యేసు మరియు ఆయన శిష్యులు ఆఖరు భోజనము నాడు కీర్తన పాడారు (మత్తయి 26:30).
- పౌలు సీలలు చెరసాలలో స్తుతి పాటలు పాడారు (అపొ. 16:22-25).
- పాటలు పాడుట పరలోక ఆరాధనలో భాగమైయున్నట్లు యోహాను గుర్తించాడు (ప్రకటన 4 మరియు 5).

## ఆరాధనలో సంగీతము కొరకు వేదాంతశాస్త్ర కారణములు

యూదా ఆరాధకులు ఆరాధించుచు పాటలు పాడారు. ఆదిమ క్రైస్తవులు తమ హృదయములలో కృతజ్ఞతతో ప్రభువు కొరకు పాడారు (కొలస్సీ. 3:16). సంగీతము క్రైస్తవ ఆరాధనలో ఒక ప్రాముఖ్యమైన భాగమైయుండినది.

విచారకరముగా, క్రీ.శ. 367లో, లవొదికయ సభ సంఘముగా పాడుటను నిషేధించింది. రోమన్ కాథలిక్ సంఘము సామన్య విశ్వాసులు బైబిలు చదవకుండా నిషేధించింది; తర్ఫీదు పొందిన యాజకులు మాత్రమే దేవుని వాక్యమును సరియైన రీతిలో అనువదించుటకు సమర్థులు అని సంఘము నమ్మింది. ఇదే తర్కము ద్వారా సభ సంఘముగా పాడుటను నిషేధించింది. "ఒక వ్యక్తిగత విశ్వాసికి లేఖనములను వ్యక్తిగతముగా వ్యాఖ్యానించు సామర్థ్యత లేక ధన్యత లేకపోతే, వారికి సంఘములోని పాటలు పాడుటకు కూడా అనుమతి ఇవ్వబడకూడదు."[42] మధ్య యుగములలో, ఆరాధనలో తర్ఫీదు పొందిన సంఘ క్వయర్ వారు మాత్రమే పాడేవారు; సామాన్య విశ్వాసులు కేవలం వీక్షకులుగా ఉండేవారు.

సంస్కరణ కాలములో ఒక ప్రాముఖ్యమైన వేదాంతశాస్త్ర ఉద్ఘాటన, విశ్వాసి యొక్క యాజకత్వము మీద ఉంచబడింది. ప్రార్థనలో సూటిగా దేవుని యొద్దకు వచ్చుటకు ప్రతి విశ్వాసికి ఒక ధన్యత మరియు బాధ్యత ఉన్నది; ఏ క్రైస్తవునికి కూడా ఒక యాజకుడు మధ్యవర్తిగా ఉండనవసరము లేదు. తన వాక్యము ద్వారా దేవుడు మాట్లాడు మాటలను విను ధన్యత మరియు బాధ్యత ప్రతి విశ్వాసికి ఉన్నది, మరియు ప్రతి విశ్వాసికి ఆరాధనలో పాడు ధన్యత మరియు బాధ్యత ఉన్నది.

లేఖనమును చదువుట మరియు పాడుట మధ్య సంబంధమును మార్టిన్ లూథర్ చూశాడు. అతడు ఇలా అన్నాడు, "లేఖనముల ద్వారా దేవుడు తన ప్రజలతో సూటిగా మాట్లాడనీయుడి, మరియు ఆయన ప్రజలు కృతజ్ఞత స్తుతులతో స్పందించనీయుడి."[43] సంఘ సంగీతము **విశ్వాసి యొక్క యాజకత్వము** అను వేదాంతశాస్త్ర సంఘ నియమమును వ్యక్తపరుస్తుంది.

---

42 David Jeremiah. *Worship* (CA: Turning Point Outreach, 1995), 52

43 Quoted in David Jeremiah, *Worship* (CA: Turning Point Outreach, 1995), 52.

సంగీతము ద్వారా వ్యక్తపరచబడిన రెండవ వేదాంతశాస్త్ర నియమము **సంఘము యొక్క ఐక్యత**. పాడుటకు ఎక్కువ బైబిలు ప్రస్తావనలు సంఘముగా పాడుటనుమ అందరి ప్రజలు కలిసి పాడుటను గూర్చినవి, పాటలతో ఒకరికొకరు బోధించుకొనుచు, హెచ్చరించుకొనుడి అని పౌలు ఆజ్ఞాపించాడు (కొలస్సీ. 3:16). సంఘము కలిసి పాడుతుండగా, మనము సంఘము యొక్క ఐక్యతను వ్యక్తపరుస్తాము.

## ఆరాధనలో అపాయములు: సంఘముగా పాడుట అంతరించిపోవుట

ఐసేక్ వాట్స్ గొప్ప కీర్తన వ్రాశాడు,

"మన దేవుని ఎన్నడును ఎరుగనివారు పాడుటకు నిరాకరించుదురుగాక.
కాని పరలోక రాజు పిల్లలు వారి ఆనందములను ప్రకటించునుగాక!"[44]

మార్టిన్ లూథర్ ఇలా అన్నాడు, "క్రీస్తు మన కొరకు చేసిన విషయములను గూర్చి మనము పాడకపోతే, మాట్లాడకపోతే, అతడు నిజముగా నమ్ముటలేదు అని చూపుచున్నాడు."[45] మధ్య యుగములలో దారితప్పిపోయిన సంఘముగా పాడు ధన్యత, సంస్కరణ కాలములో మరలా దారిలో పడింది. పాటల ద్వారా ఆరాధన ప్రజలకు చెందినది అని వారు నమ్మారు. విచారకరముగా, అనేక సంఘములలో ఈ ధన్యత మరొకసారి అంతరించిపోతుంది.

విశ్వాసి యాజకత్వమును గూర్చిన సంగీత వ్యక్తీకరణము సాధారణముగా పాడుటకు సాధ్యపడని సంగీతము ద్వారా అపాయములోనికి నెట్టబడింది. ఎక్కువమంది ప్రజలకు కఠినమైన సంగీతమును తర్ఫీదుపొందిన బృందములు పాడునప్పుడు ఇలా జరుగుతుంది. ఎక్కువమంది నేర్చుకోలేని క్రొత్త పాటలను క్వయర్ పాడినప్పుడు ఇలా జరుగుతుంది. సంఘముగా పాడుట స్థానమును చిన్న సమూహములు తీసుకొనుటకు మనము ఎన్నడును అనుమతించకూడదు.

సంఘ ఐక్యత యొక్క సంగీత వ్యక్తీకరణ, విభిన్నమైన ఆరాధన శైలులు లేక తరముల భిన్నత్వముల ఆధారముగా పలు ఆరాధనా కూడికలుగా విశ్వాసులను విభాగించు సంఘము ద్వారా అపాయములోనికి నెట్టబడుతుంది. సంఘములో వృద్ధ సభ్యులు యౌవ్వనులను పట్టించుకోనప్పుడు సంఘమును ఒక శరీరముగా చూచుట కష్టమవుతుంది.

కొన్ని ఆధునిక సంఘముల కొరకు మరలా అనువదించబడిన ఎఫెసీ సంఘమునకు పౌలు ఇచ్చిన నిర్దేశనములను గూర్చి ఊహించండి:

- కీర్తనలు పాడువారు ఆదివారము ఉదయములు 8:30కి కూడుకుంటారు.
- పాటలు పాడువారు ఆదివారము ఉదయములు 11:00కి కూడుకుంటారు.
- ఆత్మీయ పాటలు పాడువారు శనివారం సాయంత్రములు 7:00కి కూడుకుంటారు.

---

44 Isaac Watts, "We're Marching to Zion." Accessed January 12, 2023. https://library.timelesstruths.org/music/Were_Marching_to_Zion/

45 Quoted in Ronald Allen and Gordon Borror, *Worship: Rediscovering the Missing Jewel* (Colorado Springs: Multnomah Publishers, 1982), 165.

కాదు! వారిని ఆత్మతో నింపబడియుండమని చెప్పినప్పుడు పౌలు సంఘ సభ్యు*లందరితో* మాట్లాడుతున్నాడు, ఒకరితో ఒకరు కీర్తనలుమ సంగీతములు మరియు ఆత్మ సంబంధమైన పాటలతో మాట్లాడుకొనుచు, ప్రభువు నామమున పాడుతూ గానము చేయమని చెప్పాడు (ఎఫెసీ. 5:18-19).

ఆచరణాత్మకముగా, క్రీస్తు శరీరములోని ప్రతి భాగము శరీరము యొక్క ఐక్యత కొరకు దానిలోని కొన్ని ఇష్టతలను విడిచిపెట్టాలని దీని అర్థము. ఒక యౌవ్వనుడు అంత ఉత్సాహమును కలిగించని ఒక పాటను పడతాడు. ఎందుకని? ఎందుకంటే అతడు శరీరములో ఒక భాగమైయున్నాడు, మరియు శరీరము ఒక పాత పాటను పాడుతుంది. వృద్ధుడైన విశ్వాసి తనకు అంతగా నచ్చని ఒక క్రొత్త స్తుతి పాటలో పాలుపంచుకుంటుంది. ఎందుకని? ఎందుకంటే ఆమె శరీరములో భాగమైయున్నది, మరియు శరీరము ఒక క్రొత్త పాట పాడుచున్నది.

ఒక చిన్న గ్రామములోని సంఘములో తర్ఫీదు పొందిన ఒక సంగీతకారుడు సంగీతపరముగా సులువైన పాటలను పడతాడు. ఎందుకని? ఎందుకంటే అతడు శరీరములో భాగమైయున్నాడు, మరియు శరీరములో గొప్ప సంగీతమును ఆనందించని కొందరు సభ్యులు కూడా ఉన్నారు. తాను పూర్తిగా మెచ్చుకొనని శైలిలో పాడిన ఒక పాట చివరిలో తర్ఫీదులేని సంఘ సభ్యురాలు “ఆమెన్” అని చెప్పవచ్చు. ఎందుకని? ఎందుకంటే ఆమె శరీరములో భాగమైయున్నది, మరియు శరీరములో ఆమె మెచ్చుకొనుదానికి మించి పాడు సభ్యులు ఉన్నారు.

ఈ నియమము కేవలం సంగీతమునకు మాత్రమే వర్తించదు.పిల్లలకు మరియు క్రొత్త విశ్వాసులకు అర్థమైయ్యే విధముగా ఒక సేవకుడు తన ప్రసంగమును సులభము చేస్తాడు. బైబిలును గూర్చి వారికి ఉన్న పరిమిత జ్ఞానమును మించిన ఒక ప్రసంగ వాక్యభాగమును అర్థము చేసుకొనుటకు క్రొత్త విశ్వాసులు అధ్యయనం చేస్తారు.

చాలా సుదీర్ఘముగా ఉన్న ఒక కూడికలో యౌవ్వనులు కూర్చుంటారు. ఎందుకని? ఎందుకంటే వారు శరీరములో సభ్యులైయున్నారు మరియు కూడికలోని కొన్ని విషయములు వారి అవగాహనకు మించినవి అని వారికి తెలుసు. వృద్ధ విశ్వాసులు కూడికలో బిగ్గరగా ఏడ్చు ఒక చిన్న బిడ్డను ఆహ్వానిస్తారు. ఎందుకని? ఎందుకంటే వారు శరీరములో భాగమైయున్నారు, మరియు శరీరములో చిన్న పిల్లలు, గోల చేయు పిల్లలు కూడా ఉన్నారను విషయమును బట్టి వారు సంతోషిస్తారు.

ఇది ఆరాధనలో భాగమైయున్నదా? ఖచ్చితముగా! ఆరాధనను గూర్చిన బైబిలు వేదాంతశాస్త్రములో, సంఘ ఐక్యతను మెచ్చుకొనుట భాగమైయున్నది. అనగా శరీరము కొరకు వ్యక్తిగత ఇష్టములను విడిచిపెట్టుట అయ్యున్నది. అనగా మీకు అంతగా నచ్చని ఒక పాటను పాడుట అయ్యున్నది. నాయకుల విషయములో, కేవలం నచ్చిన పాటలు మాత్రమేగాక, శరీరములోని సభ్యులందరికి పరిచర్య చేయు పాటలను ఎన్నుకొనుట అయ్యున్నది. సంఘముగా పాడు పాటలు కేవలం పరిమిత సమూహములకు గాక సంఘమంతటికి పరిచర్య చేయాలి.

» గత నాలుగు వారములుగా ఆరాధనలో మీరు ఉపయోగించిన సంగీతమును గూర్చి ఆలోచించండి. మీ సంఘములో ప్రతి భాగముతో మాట్లాడు పాటలను మీరు పాడారా? ఒక నాయకునిగా, మీకు అంతగా నచ్చని పాటలు, కాని సంఘముతో మాట్లాడిన పాటలను ఉద్దేశ్యపూర్వకముగా మీరు ఎంపిక చేసుకున్నారా? మీ సంగీతము సంఘములోని ప్రతి సభ్యుని పాలుపంపులను ప్రోత్సహించుట ద్వారా విశ్వాసుల యొక్క యాజకత్వమును, సంఘ ఐక్యతను కనుపరుస్తుందా?

# ఆరాధనలో సంగీతము ప్రాముఖ్యమైయుండుటకు కారణములు (కొనసాగింపు)

## ఆరాధనలో సంగీతము కొరకు ఆచరణాత్మక కారణములు

బైబిలు మరియు వేదాంతశాస్త్ర కారణములతో పాటుగా, ఆరాధనలో సంగీతమునకు విలువనిచ్చుటకు అనేక ఆచరణాత్మక కారణములు ఉన్నాయి. సంగీతము యొక్క శక్తి మన ఉనికిలోని అన్ని కోణములతో మాట్లాడు సామర్ధ్యతలో ఉన్నది.

### సంగీతము మనస్సుతో మాట్లాడుతుంది.

వ్యాకరణ నియమమును ఒక చిన్న సులువైన పాట రూపములో చెబితే పిల్లలు సులువుగా కంటస్థం చేయగలరు అని ఉపాధ్యాయులకు తెలుసు. లేఖనమును పాడుట, దానిని నేర్చుకొనుటకు సులువైన మార్గముగా ఉన్నది. "నేను బైబిలును కంటస్థం చేయలేను" అని చెప్పు అనేకమంది ప్రజలు ఇప్పటికే అనేక లేఖన వచనములు తెలిసినవారిగా ఉన్నారు; వారు వాటిని స్తుతి కీర్తనలలో పాడతారు. ఉత్తమమైన స్తుతి పాటలలో కొన్ని మంచి లయలో పెట్టబడిన లేఖన వచనములైయున్నవి.

సంగీతము మరియు మనస్సుకు సంబంధించిన రెండు నియమములు ప్రాముఖ్యమైయున్నవి.

**1. సంగీతము మనస్సుతో మాట్లాడాలి, కేవలం భావనలతో మాత్రమే కాదు.**

సంగీతము భావనాత్మకమైనది; ఇది దాని శక్తిలో భాగమైయున్నది. సంగీతము యొక్క భావనాత్మక శక్తిలో ఎలాంటి తప్పులేదు, కాని సంగీతము మన మనస్సుతో కూడా మాట్లాడాలి.

వారు పాడునప్పుడు తమ మనస్సును ఆఫ్ చేసుకోవచ్చని కొందరు ఆరాధకులు భావిస్తారు. గిటార్ శబ్దం ఎక్కువగా ఉంది, బీటు బలముగా ఉంది, సంగీతము భావనాత్మకముగా ఉంది, కాబట్టి వారు ఆరాధించుచున్నాము అనుకుంటారు. పౌలు చెప్పిన ఈ మాటను మనము ఎన్నడును మరచిపోకూడదు, "కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును" (1 కొరింథీయులకు 14:15).

మన సంగీతము మనస్సుతో మాట్లాడకుండా భావనలతో మాట్లాడినప్పుడు, మనము అబద్ధ ఆరాధన చేయు అపాయములో పడిపోతాము. భావనలతో మాట్లాడు సంగీతముతో మాట్లాడుటలో తప్పులేదు; అపాయము ఏమిటంటే మనస్సుతో మాట్లాడకుండా భావనలతో మాట్లాడు సంగీతము. ఆరాధాన సంగీతము మనస్సును ప్రక్కనపెట్టకుండునట్లు జ్ఞానులైన కాపరులు చూచుకుంటారు.

**2. మనము పాడు సందేశము వాస్తవమైనదిగా ఉండాలి.**

సంగీతము మనస్సుతో మాట్లాడుతుంది, కాబట్టి సిద్ధాంతమును బోధించుటకు పాటలు శక్తివంతమైనవి. రక్షణ నిశ్చయత మరియు కృపను గూర్చిన సందేశము అంత ఎక్కువగా వ్యాపించుటకు ఒక కారణం చార్లెస్ వెస్లీ యొక్క పాటలు అయ్యున్నవి. దేవుని రక్షించు కృప నరులందరికి ఉచితముగా లభిస్తుంది అని జాన్ వెస్లీ ప్రకటించాడు;

చార్లెస్ వ్రాసిన పాటయైన “అండ్ కెన్ ఇట్ బి” వేదాంతశాస్త్ర భాగములను చదవని ఒక రైతు యొద్దకు ఈ సందేశమును తీసుకొనివచ్చింది:

“అద్భుతమైన, ఉచితమైన కరుణ,
ఓ ప్రభువా, అది నన్ను కనుగొన్నది.”[46]

కాపరులారా, మీరు బైబిలు విరుద్ధమైన పాటలను అనుమతిస్తే, మీరు మీ పరిచర్య యొక్క ప్రభావమును బలహీనపరుస్తారు. ప్రజలు మీ ప్రసంగ సారాంశమును మరచిపోయిన తరువాత కూడా పాటను గుర్తుపెట్టుకుంటారు. కూడికల కొరకు సంగీతమును రూపొందించుటకు సమయము గడపండి. పాటలు ప్రసంగము యొక్క సత్యమునకు మద్దతునిచ్చునట్లు చూడండి.

**ఒక మెథడిస్ట్ “భక్తి భావనను పెంపొందించుటకు, తన విశ్వాసమును నిర్ధారించుకొనుటకు, తన నిరీక్షణను జీవించుటకు, మరియు దేవుని యెడల, మనుష్యుని యెడల ప్రేమను పెంచుకొనుటకు పాడాలి.”**

**జాన్ వెస్లీ**

### చెకప్

మీ ఆరాధన పాటలు బైబిలు సిద్ధాంతమునకు అనుగుణంగా ఉన్నాయా? అనేక సంఘములు తప్పిదమును బోధించు ***లేక*** ఏమియు బోధించని (మాటలు ఖాళీగా ఉంటాయి) పాటలను పడతాయి. మీ పాటలు పాపము మీద కలుగు విజయము యొక్క వాస్తవికతను నేర్పుతాయా? మీ పాటలు రక్షణ అందరికి అందుబాటులో ఉన్నదని నేర్పుతాయా? మీ పాటలు పవిత్రమైన హృదయమును వాగ్దానము చేస్తాయా?

### సంగీతము హృదయముతో మాట్లాడుతుంది.

పాడుట “మన భావనలను కదిలిస్తుంది” కాబట్టి మనము పాటలు పాడుటకు ఆజ్ఞాపించబడితిమి అని జోనాథన్ ఎడ్వర్డ్స్ చెప్పాడు.[47] భావనలను పొందాలని మాత్రమే భావనల మీద దృష్టిపెట్టుట అపాయకరమైనప్పటికీ, భావన అనునది సంగీతమునకు సాధరణమైన మరియు యోగ్యమైన ప్రతిస్పందనగా ఉన్నది. పాడుట అనునది సత్యమునకు భావనాత్మక ప్రతిస్పందనను కలిగిస్తుంది. సంగీతము మనస్సుతోను, హృదయముతోను మాట్లాడుతుంది.

46 Charles Wesley, “And Can It Be?” Accessed January 12, 2023. https://library.timelesstruths.org/music/And_Can_It_Be/

47 Paraphrase from Bob Kauflin, *Worship Matters* (Wheaton: Crossway Books, 2008), 98

భావనలతో లోతుగా మాట్లాడు సంగీతము అంటే కొందరు పాశ్చాత్య క్రైస్తవులు భయపడతారు, కాని బైబిలులో దేవుని సన్నిధిలోనికి ప్రవేశించిన ప్రజలు ఎల్లప్పుడూ భావనాత్మక స్పందనను అనుభవించారు. ఉత్తమమైన సంగీత ఆరాధన మనస్సును తాకుతుంది మరియు హృదయము నుండి ప్రతిస్పందనను కోరుతుంది:

నీ చిత్తము జరుగుగాక, ప్రభువా! నీ చిత్తము జరుగుగాక!
నీవు కుమ్మరివి, మంటిని నేను.
నీ చిత్త ప్రకారము నన్ను చేయుము.
నేను నెమ్మదిగా నీ కొరకు ఎదురుచూచుచున్నాను.[48]

## సంగీతము శరీరముతో మాట్లాడుతుంది.

ఒక సంగీత మహోత్సవములో పిల్లలను చూడండి; సంగీతములో బీటు ఉంటే, వారు కదులుతారు. సంగీతము శరీరమును కదిలిస్తుంది.

కేవలం శరీరముతో మాత్రమే మాట్లాడు సంగీతము భావనాత్మకమైనది, అయితే, బైబిలు ఆరాధనను గూర్చి మాట్లాడునప్పుడు, అది చాలాసార్లు ఆరాధకుల యొక్క భౌతిక స్థితిని గూర్చి మాట్లాడుతుంది: చేతులెత్తుట, మొకాళ్ళూనుట, సాష్టాంగపడుట, మరియు శారీరిక కదలిక. మన స్థితి మరియు శారీరిక కవళికలు కొన్నిసార్లు మన మాటల కంటే బలముగా మాట్లాడతాయి.

కీర్తనలు 149:3లో, "నాట్యముతో ఆయన నామమును స్తుతించుటకు తంబురతోను సితారాతోను ఆయననుగూర్చి గానము చేయుటకు" ఇశ్రాయేలు పిలువబడింది. కొన్ని ఆధునిక సంస్కృతులు భావనాత్మక కదలికల విషయములో మాత్రమే నాట్యము చేయుచున్నప్పటికీ, బైబిలు నాట్యము అను పదము ఆరాధనలో ప్రతి విధమైన శారీరిక కదలికను వర్ణించుటకు ఉపయోగిస్తుంది. భౌతిక శరీరము కూడా స్తుతించుటలో పాలుపంచుకుంటుంది అని కీర్తనకారుడు గుర్తించాడు.

ఇది నైట్ క్లబ్ లో చేయు శృంగార నృత్యము కాదు, అలాగే ఇది ఒక అధికారిక సంఘు బల్లల మీద మౌనముగా కూర్చొనుట కూడా కాదు. బైబిలు నాట్యములో ఆరాధన పాటల సమయములో కొంత కదలిక భాగమైయుంటుంది. మనము స్తుతులు చెల్లించుచు మన చేతులు ఎత్తినప్పుడు లేక సంగీతమునకు స్పందించి ఒక విధముగా కదిలినప్పుడు, అది బైబిలు పదమైన నాట్యమునకు చక్కగా సరిపోతుంది.

శారీరిక కదలికల అర్థము ఒక సంస్కృతికి, మరొక సంస్కృతికి, ఒక తరానికి మరొక తరానికి భిన్నముగా ఉన్నప్పటికీ, దేవుని యొక్క పరిశుద్ధమైన ఆరాధన మన చుట్టు ఉన్న సంస్కృతిలోని కలుషితమైన ఆచారములకు అనుగుణంగా రూపొందించబడుటకు మనము అనుమతి ఇవ్వకూడదు.

» పవిత్రమైన అని పిలువబడు "యెహోవా కొరకు పండుగ" ను (32:5) ఐగుప్తీయుల ఆరాధనలోని హేయమైన చిత్రములతో (32:4) మరియు అన్య సంస్కృతిలోని అవమానకరమైన ఆచారములతో (32:25) మిళితము చేసిన నిర్గమకాండము 32లోని ఆరాధనను సమీక్షించండి. మన ఆరాధన సువార్త

48 Adelaide Pollard, "Have Thine Own Way, Lord." Accessed January 12, 2023. https://library.timelesstruths.org/music/Have_Thine_Own_Way_Lord/

ప్రకటన ద్వారా మన చుట్టూ ఉన్న సంస్కృతిని ప్రభావితము చేయాలి. మన చుట్టూ ఉన్న సంస్కృతి మన ఆరాధన ఆచారములను నిర్ధారించకూడదు.

జ్ఞానులైన కాపరులు మరియు నాయకులు హేయమైన ఆరాధనను నివారించు, మరియు పాటలతో నిజమైన ఆరాధన చేయుటకు సంఘమునకు అవకాశం ఇచ్చు సంపూర్ణమైన వ్యక్తితో మాట్లాడు సంగీతమును కనుగొంటారు.

### చెకప్

మీ ఆరాధనలోని సంగీతము ఆరాధనకు తగిన విధముగా సంఘ శరీరముతో మాట్లాడుతుందా? భావనాత్మక ఆచారములతో ఆరాధనను కలుషితము చేయకుండా మీ ఆరాధకులు వారి స్తుతి ఆరాధనను భౌతికముగా వ్యక్తపరుస్తారా?

## సంగీతము చిత్తముతో మాట్లాడుతుంది.

సంగీతము చాలాసార్లు చిత్తము యొక్క స్పందనను కోరుతుంది. కీర్తనలు, పాటలు, మరియు ఆత్మీయ గీతముల ద్వారా ఒకరినొకరు హెచ్చరించుకోమని పౌలు కొలస్సయులకు ఆజ్ఞాపించాడు (కొలస్సీ. 3:16). హెచ్చరించుకొనుట అంటే తప్పిదమును సరిచేయుట. గద్దింపు స్పందనను కోరుతుంది; దిద్దుబాటు ఒక వ్యక్తి ప్రవర్తనను మార్చుకోమని కోరుతుంది. సంగీతము మార్పుకు కారణంగా ఉండాలని పౌలు ఆశించాడు.

సంఘము వెలుపల, సంగీతము చిత్తముతో ఎలా మాట్లాడుతుందో మనము చూస్తాము. ఆఫ్రికన్ అమెరికన్లు (1960లలో పౌర హక్కుల కొరకు పోరాడినవారు) "మేము జయించగలము" అని పాడినప్పుడు, ఆ పాట హృదయములు మరియు చిత్తము రెంటితో మాట్లాడింది. ఆ పాట ఈ ఆహ్వానముగా మారింది, "స్వాతంత్ర్యము కొరకు ఈ పోరాటములో మీరు మాతో చేరతారా?"

సంగీతము చిత్తమును స్పందింపజేస్తుంది. మనము ఇలా పాడుటకు కావలసిన సమర్పణను గూర్చి ఆలోచించండి:

"నా జీవితమును తీసుకొని
నీ కొరకు పవిత్రపరచుకో ప్రభువా.
నా క్షణములను మరియు దినములను తీసుకొనుము;
అవి నిరంతరం నిన్ను స్తుతించాలి.

నా చేతులను తీసుకొని వాటిని కదుల్చుము.
నీ ప్రేమతో అవి కదలాలి.
నా పాదములను స్వీకరించుము
అవి నీ కొరకు వేగిరపడుతూ అందముగా ఉండాలి.

నా చిత్తమును తీసుకొని, నీది చేసుకొనుము;
అది ఇక నాది కాకూడదు.
నా హృదయమును తీసుకొనుము – అది నీదే,
అది నీ రాజ సింహాసనమునకు చెందినది."[49]

ఆరాధనలో సంగీతము ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే, అది సంపూర్ణ వ్యక్తితో మాట్లాడుతుంది. ఇందువలన, సంగీతము విలువైనది మరియు భయానకమైనది. అది సత్యమును బలమైన రీతిలో తెలియజేయగలదు గనుక అది విలువైనది. అది అబద్ధ బోధను ఆసక్తికరముగా చేయగలదు గనుక అది భయానకమైనది. వారెన్ వియర్స్బి ఇలా హెచ్చరించాడు, "సంఘములు వారు విను ప్రసంగముల కంటే ఎక్కువగా వారు పాడు పాటల ద్వారా వేదాంతశాస్త్రమును నేర్చుకుంటారు (మంచి మరియు చెడ్డ)... /[సంగీతము] ఆత్మ చేతులో అద్భుతమైన సాధనము కాగలదు లేక విరోధి చేతులలో ఘోరమైన ఆయుధము కాగలదు. **ఏమి జరుగుతుందో తెలియకముందే అమాయకపు సంఘములు అబద్ధ బోధలను పాడు అవకాశం ఉంది.**"[50]

సంగీతము బలమైనది, దానిని జ్ఞానయుక్తముగా ఉపయోగించుడి.

### చెకప్

గత నాలుగు వారములలో మీరు పాడిన పాటలను గూర్చి ఆలోచించుడి. సంపూర్ణ వ్యక్తిత్వముతో మాట్లాడు పాటలను మీరు పాడారా?

- మీ సంఘమునకు సిద్ధాంతమును నేర్పిన ఒక పాట పేరు చెప్పండి.
- మీ సంఘము యొక్క భావనలతో లోతుగా మాట్లాడిన ఒక పాట పేరు చెప్పండి.
- దేవుని యెడల లోతైన సమర్పణ చేసుకొనుటకు మీ సంఘమును సవాలు చేసిన ఒక పాట పేరు చెప్పండి.

## ఆరాధన కొరకు సంగీతమును ఎంపిక చేసుకొనుటకు నియమములు

ఆరాధన సంగీతములో తలెత్తిన వివాదమును గూర్చిన ఒక సన్నివేశముతో ఈ పాఠమును మనము ఆరంభించాము. మీరు ఇట్టి వివాదమును ఎదుర్కొను ఒక సేవకులైతే, ఇది క్రొత్త సమస్య కాదని గుర్తించండి! ప్రతి తరములో, ఆరాధన కొరకు తగిన సంగీత రకమును నిర్ధారించుటకు సంఘము సంఘర్షించింది. అనేక సంఘములలో, సంగీతము నిజమైన ఆరాధనకు మాధ్యమముగాక వివాదమునకు మూలము అయ్యింది.

49 Frances Havergal, "Take My Life and Let It Be." Accessed January 12, 2023. https://library.timelesstruths.org/music/Take_My_Life_and_Let_It_Be/

50 Warren Wiersbe, *Real Worship* (Grand Rapids: Baker Books, 2000), 136. emphasis added

ఆరాధన కూడికలలో సంగీతము కేంద్రమైయున్నది. అనేక సంఘములలో, సగం కూడిక సంగీతముతోనే నిండియుంటుంది: ఆరంభ సంగీతం, సంఘము కలిసి పాడుట, ప్రత్యేకమైన పాటలు, ముగింపు సంగీతం, మరియు ప్రార్థనల సమయములో మృదువైన సంగీతం. ఆరాధనలో సంగీతం ప్రాముఖ్యమైయున్నది కాబట్టి, సంగీతమును గూర్చిన వివాదము తీవ్రమైనది అవుతుంది.

సంగీత శైలుల విషయములో ప్రజలు బలమైన ఎంపికలను కలిగియున్నారు. అనేకమంది వారికి నచ్చని సంగీత శైలులను సహించలేరు.

సంగీత శైలుల యొక్క నైతికత విషయములో భిన్నాభిప్రాయం కలిగినప్పుడు వివాదము తలెత్తుతుంది. ఇక్కడ మూడు సాధారణ దృష్టికోణములు ఇవ్వబడినవి:

1. కొన్ని రకముల సంగీత శైలులు దుష్టమైనవి అని కొందరు ప్రజలు భావిస్తారు. వారు పవిత్రమైనవి అని నమ్మె సంగీత శైలులను వారు ఉపయోగిస్తారు.

2. సంగీత శైలులు మంచివి లేక చెడ్డవిగా ఉండవు అని కొందరు నమ్ముతారు, కాబట్టి ప్రతి శైలిని అంగీకరించవచ్చు. ఈ ప్రజలు సాధారణంగా సంస్కృతిలోని సంగీత శైలులను ఆరాధన కొరకు ఉపయోగించగోరతారు.

3. సంగీతశైలులు నైతికముగా తటస్థమైనవి మరియు ఆరాధన కొరకు వాటి యొక్క ఉపయోగమును ప్రభావితము చేయు భావానత్మక మరియు సాంస్కృతిక సంబంధములు కలిగియున్నవి అని కొందరు నమ్ముతారు. దేవుని ఘనపరచు విధముగా ఆరాధించునట్లు అది సంఘమునకు సహాయపడుతుందో లేదో పరిగణించుటకు వీరు ప్రతి శైలిని విశ్లేషిస్తారు.

ఈ భాగములో, మన ఆరాధనలో సంగీతమును గూర్చి మాట్లాడు బైబిలు నియమములను మనము చూద్దాము.

## ఆరాధన సంగీతములోని విషయములు సత్యమును స్పష్టముగా తెలియపరచాలి

లేఖనము యొక్క ప్రధానమైన దృష్టి పాటలోని మాటల మీద ఉన్నదిగాని, సంగీత శైలి మీద కాదు.

సంగీతము యొక్క శైలితో నిమిత్తము లేకుండా, అబద్ధ సందేశముతో నిండిన (లేక సందేశము లేని) పాటలు ఆరాధనకు తగినవి కావు. అనేక పాటల మాటలు "వేదాంతశాస్త్రముతో నిండినవిగాక, భావనలతో నిండినవిగా అస్పష్టమైనవిగా ఉంటాయి" అని వారెన్ వియర్స్బి హెచ్చరించాడు.[51] మన సంగీత సందేశమునకు ఒక పరీక్ష ఏమనగా, "ఒక ఆస్తికుడు, హైందవుడు, లేక ముస్లిం పదములు మార్చకుండా పాటను పాడగలడా?" పాట యొక్క సందేశమును మార్చకుండా మీరు బుద్ధ అను పేరు పెట్టగలిగితే, అది ఆరాధనకు సరిపడునది కాదు. ఒక పాట సత్యమును స్పష్టముగా మాట్లాడని యెడల, ఆరాధనలో దాని యొక్క విలువను మనము ప్రశ్నించాలి. మన పాటలు మన విశ్వాసమును వ్యక్తపరచాలి, అవి వ్యక్తపరచని యెడల, మన పాటలు ఆరాధకులను దేవుని తట్టు త్రిప్పవు.

---

51 Warren Wiersbe, *Real Worship* (Grand Rapids: Baker Books, 2000), 137

లేఖనములో నుండి ఒక పాటను వినండి:

> యెహోవాను స్తుతించుడి.
> ఆకాశవాసులారా, యెహోవాను స్తుతించుడి
> ఉన్నతస్థలముల నివాసులారా, ఆయనను స్తుతించుడి
> ఆయన దూతలారా, మీరందరు ఆయనను స్తుతించుడి
> ఆయన సైన్యములారా, మీరందరు ఆయనను స్తుతించుడి
> సూర్యచంద్రులారా, ఆయనను స్తుతించుడి
> కాంతిగల నక్షత్రములారా, మీరందరు ఆయనను స్తుతించుడి.
> పరమాకాశములారా, ఆకాశముపైనున్న జలములారా,
> ఆయనను స్తుతించుడి.
> యెహోవా ఆజ్ఞ ఇయ్యగా అవి పుట్టెను
> అవి యెహోవా నామమును స్తుతించును గాక
> ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు... (కీర్తనలు 148)

దీనిని ఈ మధ్య కాలములోని ఒక ప్రఖ్యాతిగాంచిన పాటతో పోల్చండి:

**ఇరవై సంవత్సరముల నియమం**

**“మన పాటలను పడుతూ ఎవరైనా ఇరవై సంవత్సరముల పాటు ఎదిగియుంటే, వారు దేవుని ఎంత మంచిగా తెలుసుకుంటారు? దేవుడు పరిశుద్ధుడు, జ్ఞానవంతుడు, సర్వశక్తిగలవాడు, మరియు సర్వాధికారి అని వారు తెలుసుకోగలరా? సువార్తలోని మహిమను మరియు దాని యొక్క కేంద్ర స్థానమును వారు అర్థము చేసుకోగలరా?”**

**బాబ్ కాఫ్లిన్**
*వర్షిప్ మేటర్స్*

“యేసు నామమున మీరు నాట్యము చేసిన యెడల, అలా చేయుట తగును ప్రభువు పేరిట నాట్యము చేయుట తగినదే...”[52]

వీటిలో ఏ పాట దేవుని వాక్యమును ప్రకటిస్తుంది? జ్ఞానయుక్తముకాని ఆరాధనను గూర్చి పౌలు హెచ్చరించాడు. అతడు ఇలా అన్నాడు, “కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును” (1 కొరింథీయులకు 14:15). మనము లేఖనములోని పాటలను పాడినప్పుడు, అవి స్పష్టతను బోధించుచున్నవని మనము కనుగొంటాము. మన ఆరాధన సంగీతములోని విషయములు బైబిలు సత్యమును తెలియపరచాలి.

52 James Roberson, “Everybody Dance!” Accessed January 10, 2023. https://genius.com/James-roberson-everybody-dance-lyrics

## పాటను మూల్యాంకనము చేయు ఫారం[53]

| | బలహీనమైనది | పర్వాలేదు | బలమైనది |
|---|---|---|---|
| మాటలు సిద్ధాంతపరముగా నిజమైయున్నాయా? | | | |
| మాటలు క్రైస్తవ అనుభవమునకు నమ్మకముగా ఉన్నాయా? | | | |
| సంఘ సభ్యులు మాటలను అర్థము చేసుకుంటారా? | | | |
| సంగీత శైలు మాటలతో ఇమిడియున్నదా? | | | |
| సంఘ సభ్యులు పాడుటకు లయ సులభంగా ఉందా? | | | |

### చెకప్

మీ ఆరాధన పాటలు నిజముగా బైబిలానుసారమైనవేనా? మీ సంఘములోని పాటలలో క్రొత్త విశ్వాసి బైబిలులోని దేవుని కనుగొనగలడా?

## ఆరాధన సంగీతము యొక్క శైలులు మారవచ్చు

దేవుడు అపారమైన భిన్నత్వమునకు దేవుడైయున్నాడు. ఆయన క్రొత్త నిబంధనలో ఒకటిగాక నాలుగు సువార్త నివేదికలకు అనుమతినిచ్చాడు. ప్రతి రచయిత యొక్క ప్రత్యేకమైన శైలుల ద్వారా ఆయన మాట్లాడాడు. ఆయన ఒకటిగాక, వేల రకముల చేపలను సృజించాడు. ఎనభై లక్షల రంగుల మధ్య భిన్నత్వమును గుర్తించగల సామర్థ్యతను ఆయన మానవ కంటికి ఇచ్చియున్నాడు. సృష్టి దేవుని మహిమను విభిన్నమైన రీతిలో, అందముగా కనుపరుస్తుంది. ఆయన విశేషమైన వ్యక్తులను సృజించాడు, కేవలం ఒకే వ్యక్తిత్వ రకమును కాదు. దేవుడు అపారమైన భిన్నత్వమును చూపుతాడు.

మన సంగీతము మనము ఆరాధించు దేవుని యొక్క సృజనాత్మక భిన్నత్వమును ప్రతిబింబించాలి. కొలస్సీ. 3:16లో, ఆరాధనలో ఉపయోగించగల మూడు రకముల పాటలను పౌలు తెలిపాడు: సంగీతములు, కీర్తనలు, మరియు ఆత్మ సంబంధమైన పద్యములు (ఎఫెసీ. 5:19ని కూడా చూడండి). పౌలు ఈ మూడు శైలుల యొక్క నిర్వచనములను ఇవ్వలేదు. అనేకమంది రచయితలు వాటిని ఇలా నిర్వచించారు:

- కీర్తనలు బహుశా కీర్తనల గ్రంథమును సంబోధించుచున్నాయి.

53 Adapted from Constance M. Cherry, *The Worship Architect.* (Grand Rapids: Baker Academic, 2010), 202-203.

- సంగీతములు బహుశా వ్రాయబడిన పాటలను సూచించుచున్నాయి. అనేకమంది రచయితలు ఈ పదమును దేవుని కొరకు మరియు దేవుని గూర్చి పాడిన పాటలకు పరిమితము చేస్తారు. ఇవి కీర్తనలు గ్రంథముగాక ఇతర బైబిలు పాటలు కావచ్చు.
- ఆత్మ సంబంధమైన పద్యములను నిర్వచించుట చాలా కష్టము. కొందరు రచయితలు వీటిని అనధికారికమైన పాటలుగా నిర్వచిస్తారు; ఇతరులు ఆత్మ సంబంధమైన పాటలను క్రైస్తవ జీవితమును గుర్చిన పాటలు మరియు వ్యక్తిగత సాక్ష్యమునకు సంబంధించిన పాటలుగా పరిగణిస్తారు.

నిర్వచనముతో నిమిత్తము లేకుండా, ఆది నుండే సంఘము విభిన్నమైన సంగీతములను పాడింది అని ఈ వచనములు చూపుతాయి.

వారెన్ వియర్స్బి ప్రామాణికత యొక్క నియమమును గూర్చి మాట్లాడాడు. అతడు ఇలా వ్రాశాడు, "ఆరాధన వ్యక్తీకరణలు ప్రామాణికమైనవిగా ఉండాలి, ప్రజల యొక్క సాంస్కృతిక భిన్నత్వములను బయలుపరచాలి."[54] ప్రామాణికమైన ఆరాధన ప్రతి సంస్కృతి యొక్క భాషలో సజీవమైన దేవుని వాక్యమును మాట్లాడుతుంది. ప్రతి తరములోను, వారి సంస్కృతి యొక్క సంగీత శైలిలో దేవుని స్తుతించుటకు క్రైస్తవులు పాటలు వ్రాశారు. మన సంస్కృతిలోని సంగీతము మాత్రమే నిజముగా పవిత్రమైనది అని మనము భావించకూడదు. బదులుగా, ఒక శైలి లేఖనములోని స్పష్టమైన నియమాలకు విరుద్ధముగా ఉంటే తప్ప, ప్రతి సంస్కృతి మరియు ప్రతి తరమువారు తమ భాషలో దేవుని స్తుతించుటకు మనము అనుమతి ఇవ్వాలి.

### చెకప్

మీ సంఘములోని సంగీతము మన దేవుని యొక్క సృజనాత్మక భిన్నత్వమును చూపుతుందా?

## ప్రతి శైలి ప్రతి సందర్భము కొరకు తగినది కాదు

బైబిలానుసారమైన సంగీత శైలిని నిర్వచించుటకు అనేకమంది ప్రయత్నించినప్పటికీ, బైబిలు ఒక విశేషమైన సంగీత శైలిని కోరదు. సంగీత శైలుల వెనుక ఉన్న తత్వజ్ఞానమును అధ్యయనం చేసిన తరువాత, ఫ్రాన్సిస్ చాఫెర్ ఇలా వ్రాశాడు, "దైవికమైన శైలి అనునది ఏదియు లేదు అని నేను బలముగా చెప్పగోరుచున్నాను..."[55]

సంగీత స్వరములు నైతిక విషయములను తెలియజేయవు. ఒక సంగీత లయ దైవికమైనది కాదు, అదైవికమైనది కూడా కాదు. అంటే, ప్రతి సంగీత శైలి ఆరాధనకు తగినది అని అర్థమా? కాదు. కొన్ని శైలులు పాపపు సంస్కృతితో ఎంతగా ముడిపడియున్నాయి అంటే, అవి ఆరాధనలో దైవికమైన సందేశమును అందించవు.

54 Warren Wiersbe, *Real Worship* (Grand Rapids: Baker Books, 2000), 139

55 Francis Schaeffer, *Art and the Bible* (Downers Grove: InterVarsity Press, 1973), 51

సంగీతకారులు మరియు మిషనరీలు ఇదే విషయమును కనుగొన్నారు: ప్రజలు సంగీత స్వరములకు భిన్నమైన రీతులుగా స్పందిస్తారు. ఇద్దరు వ్యక్తులు అదే సంగీతమును వినుచుంటే, వారిలో ఒకరు ఆ పాట ద్వారా ప్రభావితమైన విధానమును బట్టి విలపించవచ్చు. ఆ సంగీతమునకు స్పందనగా ఇతర వ్యక్తిలో ఎలాంటి భావన ఉండకపోవచ్చు.[56]

ఆరాధన సంగీతమునకు అత్యున్నతమైన పరీక్ష, "అది నాకు నచ్చిందా?" లేక "అది నన్ను ప్రేరేపిస్తుందా?" అనునది కాదు. అత్యున్నతమైన పరీక్ష దేవుని మహిమ అయ్యున్నది. అనగా మన సాంస్కృతిక నేపథ్యములో ఒక సంగీత శైలి ఏమి బయలుపరుస్తుందో మనము సమీక్షించాలి. మనము ఇలా ప్రశ్నించాలి, **"నా సాంస్కృతిక నేపథ్యములో, ఈ సంగీత శైలి దేవుని మహిమపరుస్తుందా?"**

అన్ని విషయములు న్యాయమైనవి అయినా, అన్ని విషయములు కట్టునవి కావు (1 కొరింథీ. 10:23). ఆరాధన సంగీతము యొక్క ఒక లక్ష్యము విశ్వాసులకు క్షేమాభివృద్ధి కలిగించుట అయితే, మనము ఉపయోగించు శైలి ఈ ఉద్దేశ్యమునకు ఆటంకము కలిగించకూడదు. అదే సంగీతము ఒక సంస్కృతిలో ఆరాధించుటకు సహాయపడవచ్చు, కాని మరొక సంస్కృతిలో ఆటంకము కావచ్చు. జాగ్రత్తగల ఆరాధన నాయకుడు తను నడిపించు ప్రజలకు తగిన సంగీతమును ఎన్నుకుంటాడు.

ఒక విధమైన సంగీత శైలి తగినదో కాదో మనము ఎలా నిర్ధారిస్తాము? ఒక నాయకునిగా, మీ సాంస్కృతిక నేపథ్యములో ప్రజలు ఈ ప్రశ్నకు జవాబిచ్చుటలో సహాయము చేయుట మీ బాధ్యత అయ్యున్నది. ఒక సంస్కృతిలో తగినది మరొక సంస్కృతిలో తగినది కాకపోవచ్చు. ఒక శైలిలోని మత అర్థముల కారణంగా, లేక ఒక శైలి చుట్టూ ఉన్న సంస్కృతిలోని పాపపు ఆచారములతో ముడిపడిపోవుట కారణంగా, ఒక సంగీత శైలి ఆరాధనకు తగినది కాకపోవచ్చు. మీ నేపథ్యమునకు అది తగినదా లేదా అను విషయము దృష్ట్యా మీరు సంగీతమును సమీక్షించాలి.

సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి అని పౌలు మనకు ఆజ్ఞాపించాడు (1 థెస్స. 5:21). పరీక్షించకుండా మరియు రుజువు చేయకుండా మనము దేనిని అంగీకరించకూడదు. మనము పాడు సంగీతమునకు కూడా ఇది వర్తిస్తుంది.

### చెకప్

మీ సాంస్కృతిక నేపథ్యములో తగని పాటలను మీరు పడతారా? సంగీతము **మీ సంస్కృతిలో** లైంగిక లేక లోకపరమైన శైలిని తెలియపరుస్తుందా? సంగీతములోని సందేశము వాక్యములోని సందేశమునకు విరుద్ధముగ ఉన్నదా?

56 Gerardo Marti, Worship across the Racial Divide: Religious Music and the Multiracial Congregation. (England: Oxford University Press, 2012)

## మన ఆరాధన సంగీతములో సమతుల్యత ఉండాలి

దేవుడు ఆరాధనలో భిన్నత్వమునకు విలువనిస్తాడు అని కీర్తనల గ్రంథము చూపుతుంది. కీర్తనల గ్రంథములో స్తుతులు, విలాపములు, సహాయము కొరకు కేకలు, మరియు విమోచన కొరకు కృతజ్ఞత ఉన్నవి. కీర్తనలు ఆరాధకులందరి యొక్క ఆరాధన అవసరతలతో మాట్లాడతాయి.

సంఘములో పరిపక్వతకు ఒక గురుతు భిన్నత్వము అయ్యున్నది (1 కొరింథీ. 12:4-6). క్రీస్తు శరీరములో విభిన్నమైన సంస్కృతులు, విభిన్నమైన భాషలు, విభిన్నమైన వ్యక్తిత్వములు, మరియు విభిన్నమైన వరములు ఉన్నవి. మన సంగీతముతో సహా మన ఆరాధన క్రీస్తు శరీరములోని సభ్యులందరితో మాట్లాడవలసియున్నది. వాస్తవానికి, అవిశ్వాసులకు సువార్తను అందించుటకు మన ఆరాధన సంఘమునకు బయట కూడా మాట్లాడాలి. బైబిలులోని పాటలు మూడు రకముల శ్రోతలతో మాట్లాడేవి.[57]

### సంగీతము దేవుని స్తుతించాలి: "మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి" (ఎఫెసీ. 5:19).

» కీర్తనలు 91ని చదవండి.

మనము ప్రభువు కొరకు పడుతున్నాము అని 91వ కీర్తన చూపుతుంది. సంగీతము దేవుని స్తుతించాలి. నిర్గమ. 15లోని స్తుతి పాట నుండి ప్రకటన గ్రంథములోని పరలోక పాటల వరకు, బైబిలులోని పాటలు దేవుని గొప్పతనమును బట్టి ఆయనను స్తుతిస్తాయి. బైబిలులో సంగీతము యొక్క ప్రాథమిక అంశము స్తుతి. విలాప కీర్తనలు, విన్నపములు, లేక స్తుతి కీర్తనలు దేవునికి చెల్లించబడినవి.

కీర్తనల గ్రంథమును అనుసరించి పాడుడి, అప్పుడు మీరు ఇలా పడతారు:

- "నేను యెహోవకు మొరపెట్టితిని..."
- "నా నీతికాధారమైన దేవా, నేను మొర్రపెట్టగా నాకుత్తరమిమ్ము!"
- "నా పూర్ణ హృదయముతో నేను యెహోవాకు కృతజ్ఞతలు చెల్లించెదను."
- "నేను యెహోవా కొరకు పాడెదను."
- "ఓ ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నాను."

### సంగీతము సంఘమునకు సత్యమును ప్రకటించాలి: "ఒకరికొకరు బోధించుకొనుచు, హెచ్చరించుకొనుట" (కొలస్సీ. 3:16).


అనేకమంది ఆరాధన నాయకులు ఇలా అన్నారు, "మనము ఇతర శ్రోతల కొరకు పడకూడదు; కేవలం దేవుని కొరకు మాత్రమే పాడాలి." అయితే, కీర్తనలు చాలా వరకు ఇశ్రాయేలు కొరకు పడతాయి. అనేక బైబిలు పాటలు దేవునితో మాట్లాడుతున్న మాట వాస్తవమైనప్పటికీ, అనేక బైబిలు పాటలు ప్రజలతో మాట్లాడుతున్న మాట కూడా వాస్తవమైయున్నది.

---

57 This is adapted from Herbert Bateman, editor. *Authentic Worship* (Grand Rapids: Kregel Publications, 2002), 150-155.

ఎఫెసీ. 5:19 **ఒకరితో ఒకరు** కీర్తనలు, పద్యములు, మరియు ఆత్మ సంబంధమైన పాటలతో మాట్లాడుకొనమని విశ్వాసులను హెచ్చరిస్తుంది. మన పాటల యొక్క ఉద్దేశ్యము విషయములో కొలస్సీ. 3:16 మరింత స్పష్టముగా మాట్లాడుతుంది: "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను **ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధిచెప్పుచు** కృపా సహి తముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానముచేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి..."

**ఆరాధన సంగీతము కొరకు శ్రోతలు**




సంఘము పాడుతుండగా క్రీస్తు వాక్యము ప్రకటించబడుతుంది అని పౌలు చూపుతున్నాడు. మనము పాడుచుండగా, మన తోటి ఆరాధకులతో మనము దేవుని సత్యమును మాట్లాడతాము. పాటల ద్వారా, సంఘములోని ప్రజలు ఒకరికి ఒకరు బోధించుకుంటారు. పాటల ద్వారా, విశ్వాసులు కట్టబడతారు మరియు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి పొందుతుంది.

### సంగీతము లోకమునకు సువార్తను ప్రకటించాలి: "అన్యజనులలో ఆయన మహిమను ప్రచురించుడి..." (కీర్తనలు 96:3).

దేశములకు సాక్ష్యముగ పాడమని కీర్తనకారుడు మనకు పిలుపునిచ్చాడు:

> యెహోవామీద క్రొత్త కీర్తన పాడుడి సర్వభూజనులారా, యెహోవామీద పాడుడి యెహోవామీద పాడుడి, ఆయన నామమును స్తుతించుడి అనుదినము ఆయన రక్షణసువార్తను ప్రకటించుడి. అన్యజనులలో ఆయన మహిమను ప్రచురించుడి సమస్త జనములలో ఆయన ఆశ్చర్యకార్యములను ప్రచురించుడి. (కీర్తనలు 96:1-3)

» 1 రాజులు 8:41-43ను చదవండి.

దేవుడు స్తుతింపబడినప్పుడు, దేశములకు సువార్త ప్రకటించబడుతుంది. దేవాలయ పతిష్ఠ జరిగినప్పుడు, దేవాలయములో ఇతర దేశములవారు కూడా ఆరాధించాలని సొలొమోను ప్రార్థించాడు; భూమి మీద ఉన్న సమస్త జనులకు దేవుని నామము తెలియబడాలని అతడు ప్రార్థించాడు. మనము ఆరాధించుచుండగా, చూచుచున్న లోకమునకు సువార్త ప్రకటించబడుతుంది.

మన ఆరాధన సంగీతము దేవునితో మరియు దేవుని గూర్చి మాట్లాడాలి; మన ఆరాధన సంగీతము సంఘముతో మాట్లాడాలి; మన ఆరాధన సంగీతం లోకమునకు సువార్తను ప్రకటించాలి.

ఈ శ్రోతలలో ఒకరిని మనము మరచిపోయినప్పుడు, సంఘము కొరకు దేవుని యొక్క పరిపూర్ణమైన ఉద్దేశ్యమును నెరవేర్చుటలో మన ఆరాధన విఫలమవుతుంది. ఆరాధనకు ఉన్నతమైన శ్రోత దేవుడు అను విషయమును

మనము మరచిపోయినప్పుడు, మన ఆరాధన ప్రాథమికముగా దేవునితో మాట్లాడుటలో విఫలమవుతుంది. సంఘము ఆరాధనకు శ్రోతలు అని మనము మరచిపోయినప్పుడు, ఆరాధనలో ఒకరికొకరు బోధించుకొనుటలో మరియు ఒకరినొకరు హెచ్చరించుకొనుటలో మనము విఫలమవుతాము. ఆరాధన లోకమునకు సువార్తను ప్రకటించాలి అను విషయమును మనము మరచిపోయినప్పుడు, మనము సువార్త ప్రకటించుటలో మరియు గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో విఫలమవుతాము.

## చెకప్

మీ పాటలలో మీరు దేవునితో, సంఘముతో, మరియు అవిశ్వాసులతో మాట్లాడతారా? ప్రతి పాటలో వీరిలో ప్రతి ఒక్కరితో మాట్లాడదు; అయితే కూడిక అంతటిలో, మనము వీరిలో ప్రతి ఒక్కరితో మాట్లాడవలసియున్నది.

## దీనిని ఆచరణలో పెట్టండి

ఆరాధనలో సంగీతము ఎందుకు ప్రాముఖ్యమైయున్నదో మనము చూశాము. ఆరాధనలో సంగీతము కొరకు బైబిలు నియమాలను మనము పరీక్షించాము. ఆరాధనలో సంగీతమునకు ఆచరణాత్మక ఆలోచనలను చూస్తూ మనము ఈ పాఠమును ముగిద్దాము. మీ సంఘము మరియు సంఘ సభ్యుల నేపథ్యమునకు సరిపడు విధముగా వీటిని మీరు అనువర్తించుకోవచ్చు.

పైన ఇవ్వబడిన నియమములకు స్పందనగా, ఒక విద్యార్థి ఇలా ప్రశ్నించాడు, "ఆరాధన సంగీతము యొక్క శైలులు మార్పుచెందితే, మరియు సంగీత శైలులు వాటంతట అవే మంచివి లేక చెడ్డవి కాకపోతే, మన సంఘము కొరకు సంగీతమును ఎంపిక చేసుకొనుటకు మనకు సహాయపడు కొన్ని మార్గదర్శకములు ఏవైనా ఉన్నాయా?"

ఉన్నాయి, కొన్ని ఆచరణాత్మక మార్గదర్శకములు మనకు సహాయము చేయగలవు. మీ పరిస్థితికి వీటిని ఎలా అనువర్తించాలో మీరు నిర్ధారించుకోవాలి, కాని సంఘ సంగీతము విషయములో కొన్ని మౌలిక నియమాలు మన నిర్ణయాలను నిర్దేశించాలి.

## సంఘములో అత్యంత ప్రాముఖ్యమైన సంగీతము సమూహముగా కలిసి పాడుట అయ్యున్నది

సంఘము యొక్క సంగీతము సంఘము యొక్క ఐక్యతను, విశ్వాసుల యజకత్వమును వ్యక్తపరుస్తుంది కాబట్టి, సంఘము కలిసి పాడుట మన అత్యంత ప్రాముఖ్యమైన సంగీతము అయ్యున్నది. క్వయర్లు, సోలో సాంగ్స్, స్తుతి ఆరాధన బృందములు, వాయిద్య బృందములు, మరియు ఇతర ప్రత్యేకమైన సంగీతము విలువైనది అయినప్పటికీ, సంఘముగా కలిసి పాడుట క్రైస్తవ ఆరాధనలో అత్యంత ప్రాముఖ్యమైన సంగీతము అయ్యున్నది. సంఘముగా కలిసి పాడుటను మనము అభివృద్ధి చేసుకొనుటకు కొన్ని ఆచరణాత్మక అడుగులు ఉన్నాయి.

గుర్తుంచుకోండి:

1. **వాయిద్యము పాట నుండి ఆకర్షణను మళ్లించునంత బిగ్గరగా లేక వివరముగా ఉండకూడదు.** క్రొత్త నిబంధనలో, పాడుట సంఘము యొక్క ప్రాధమిక సంగీతముగా ఉండెను. కీబోర్డ్ వాయించువారు, గిటార్ వాయించువారు, డ్రమ్ములు వాయించువారు – మనము సంఘము యొక్క ప్రాధమిక సంగీతము కాము. సంఘము పాడుటకు అవకాశం ఇవ్వండ!

2. **కొన్ని పాటలు ఎలాంటి వాయిద్యములు లేకుండా పాడుట బాగుంటుంది.** ప్రార్థన పాటలు కొన్నిసార్లు ఎలాంటి వాయిద్యములు లేకుండా మౌనముగా పాడితే చక్కగా వ్యక్తపరచబడతాయి. ఎలాంటి అవరోధము లేకుండా వాక్య సందేశము మీద దృష్టిపెట్టుటకు ఇది సంఘమునకు అవకాశం ఇస్తుంది.

3. **సంఘము పాలుపంచుకోలేని విధముగా సంగీతము కఠినముగా లేక క్రొత్తగా ఉండకూడదు.** క్రొత్త పాటలు మంచివే, కాని మరిన్ని క్రొత్త పాటలను పరిచయం చేయుటకు ముందు సంఘము ఒక క్రొత్త పాట నేర్చుకొనుటకు మనము అవకాశం ఇవ్వాలి. తరచుగా క్రొత్త పాటలను పరిచయం చేయుట కష్టముగా ఉంటుంది మరియు సందేశమును గ్రహించుట సాధ్యపడదు. తెలిసిన పాటలను పాడుతూనే క్రొత్తవాటిని పరిచయం చేయుట ఒక మంచి సాధరణ పద్ధతి అయ్యున్నది.

4. **కాపరులు సంఘముతో కలిసి పాడాలి.** సంఘముగా కలిసి పాడుట ఆరాధన అయితే, మీరు కూడా ఆరాధించాలి. సంఘము కలిసి పాడుతున్నప్పుడు కాపరి ఇతర పనులను చేస్తుంటే, అతని క్రియలు ఈ సందేశమునిస్తాయి, "ఆరాధన కూడికలో నా ప్రసంగము మాత్రమే ప్రాముఖ్యమైయున్నది." కాపరులు మిగిలిన సంఘమంతటి కొరకు ఆరాధనను మాదిరికరముగా చేయాలి.

## సంగీతము పాటలోని మాటలకు అనుగుణంగా ఉండాలి

ఆరాధన సంగీతము దేవుని స్తుతించుటకు, సంఘమునకు సత్యమును ప్రకటించుటకు, మరియు లోకమునకు సువార్తను ప్రకటించుటకు ఉద్దేశించబడినది కాబట్టి, పాటలలోని మాటలు అత్యంత ప్రాముఖ్యమనవిగా ఉన్నాయి. సంగీత శైలితో నిమిత్తము లేకుండా, సంగీతము వాక్యభాగము యొక్క ప్రకటనకు ఆటంకము కలిగిస్తే, కీర్తనలు, పద్యములు, మరియు ఆత్మ సంబంధమైన పాటల ద్వారా మనము ఒకరితో ఒకరము మాట్లాడుకొనుటలేదని అర్థము.

అనగా వాయిద్య సంగీతము ప్రాముఖ్యమైనది కాదని అర్థము కాదు. వాయిద్యములు మన మనస్సులు, భావనలు, మరియు చిత్తము ఆరాధన మీద దృష్టిపెట్టుటకు సహాయపడతాయి. వాయిద్య సంగీతము ఆరాధనలో విలువైనది, కాని సంఘముగా కలిసి పాడుటలో ప్రధానమైన దృష్టి పాటలోని మాటల మీద ఉండాలి.

### పాటల అర్థము మీద దృష్టిపెట్టుటలో నాయకుడు సంఘమునకు సహాయము చేయాలి.

వారు నడిపించు విధానము ద్వారా నాయకులు వాక్యభాగమును మరింత అర్థవంతము చేయగలరు. ఒక నాయకుడు పాట యొక్క సందేశమును ప్రభావితము చేయు విధానమును ఈ రెండు ఉదాహరణలు చూపుతాయి.

సంఘముగా కలిసి పాడు పాటల యొక్క అర్థమును గూర్చి అమోస్ పెద్దగా ఆలోచన చేయడు. గతవారము, త్రిత్వమును గూర్చి మాట్లాడు రెండు పాటలను అమోస్ పాడాడు. మొదటిగా సంఘముగా కలిసి పాడు పాట, "సర్వశక్తిగల రాజా, రమ్ము." మనము "1, 2 మరియు 4 చరణాలను పాడదాము" అని అమోస్ చెప్పాడు.

ఈ పాటలోని 3వ చరణమును ఎందుకు విడిచిపెట్టాలి? మాటలను చూడండి; ఇది త్రిత్వమును గూర్చిన పాట. త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులలో ఒకనిని గూర్చిన చరణమును విడిచిపెడితే సందేశము బలహీనపడిపోతుంది.

చరణం 1: సర్వశక్తిగల రాజా, రమ్ము... (తండ్రిని గూర్చి)
చరణం 2: శరీరధారియైన వాక్యమా, రమ్ము... (కుమారుని గూర్చి)
చరణం 3: పరిశుద్ధ ఆదరణకర్తా, రమ్ము... (ఆత్మను గూర్చి)
చరణం 4: గొప్ప త్రియేకుడా నీకే... (త్రిత్వమును గూర్చి)

తరువాత పాట స్తుతి పాట. ప్రతి చరణం త్రిత్వములోని ఒక పురుషమూర్తి యొక్క స్తుతి మరియు ఆరాధన. అమోస్ ఇలా అన్నాడు, "మనము రెండు చరణాలు పాడదాము." మరొకసారి, త్రిత్వమును గూర్చిన పాటలో ముగ్గురు పురుషమూర్తులు ఉండాలి అను విషయమును అమోస్ మరచిపోయాడు. మాటలను పరిగణించకుండా పాటలోని చరణములను విడచిపెట్టుట సంఘ ఆరాధనకు ఆటంకము కలిగిస్తుంది.

ఆరాధనలో సంఘము కలిసి పాడుట ప్రాముఖ్యమైయున్నదని సెత్ కు తెలుసు. ఆదివారమున, అతడు ఒక క్రొత్త పాటను పాడాడు. అతడు ఇలా చెబుతూ ఆరంభించాడు, "ఈ పాట మనకు క్రొత్తది. 150వ కీర్తనను వినండి, దాని మీద ఈ పాట ఆధారపడియున్నది." కొన్ని మాటల ద్వారా సంఘము క్రొత్త పాట యొక్క అర్థము మీద దృష్టిపెట్టుటకు సెత్ సహాయము చేశాడు.

కూడికలో తరువాత, సెత్ ఒక సమకాలీన కోరస్ పాడాడు, అది "మన దేవుడు ఎంత గొప్పవాడు." వారు పాడుటకు ముందు సెత్ 1 తిమోతి 1:17ను చదివాడు, "సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక. ఆమేన్." సంఘము ఇంతకు ముందు కలిసి అనేకసార్లు పాడిన ఈ పాట నూతనపరచబడింది, ఎందుకంటే ఆ పాటను ప్రేరేపించిన లేఖనభాగమును ఆరాధకులు విన్నారు. ఒక పాటను దాని బైబిలు మూలములతో జతపరచుట ద్వారా సంఘము చేయు ఆరాధన ప్రోత్సహించబడుతుంది.

## మీరు ఒక ప్రొజెక్టర్ ను ఉపయోగిస్తే, ప్రొజెక్టర్ ను నిర్వహించు వ్యక్తి ఆరాధన నాయకత్వములో భాగమైయుండాలి.

స్క్రీన్ మీద ఉన్న మాటలు ఆరాధకులు మాటల మీద దృష్టిపెట్టునట్లు చేయగలవు లేక వారిని మాటల నుండి దారిమళ్ళించగలవు. ప్రొజెక్టర్ ను నిర్వహించు వ్యక్తి తన నాయకత్వము విషయములో చాలా జాగ్రత్తగా ఉండాలి. పదములలో తప్పిదములు, ప్రొజెక్టర్ లో పొరపాట్లు, లేక సరికాని చోట పాట యొక్క వరుసలు విభజించబడుట ఆరాధనకు ఆటంకము కలిగించగలవు.

మూడు ఉదాహరణలను చూడండి. మొదటి ఉదాహరణలో, కొన్ని పదములు తప్పుగా వ్రాయబడినవి. ఇవి సంఘములోని కొందరు సభ్యులకు ఆటంకము కలిగించవచ్చు; వారి మనస్సులు ఆరాధన మీద గాక పొరపాట్ల మీద ఉంటాయి. రెండవ ఉదాహరణలో, మాటలు ఉన్నాయి, కానీ వరుసల యొక్క విభజన ఒక వరుస యొక్క అర్థమును చూచుటను కష్టతరం చేస్తుంది. మూడవ ఉదాహరణలో, మన సర్వశక్తిగల దేవుని స్తుతించుటను గూర్చిన సందేశమును గాయకుడు అర్థము చేసుకోగలడు.[58]

| ఉదాహరణ 1 |
|---|
| దేవునికి స్తోత్రము, ఆయన సర్వసక్తుడు, సృష్టికి రాజు!<br>నా ప్రాణమా, ఆయనను స్తుతించుము,<br>ఆయనే నీ అరొగ్యం మరియు రక్షణ. |

| ఉదాహరణ 2 |
|---|
| దేవునికి సోత్రము,<br>ఆయన సర్వశక్తుడు,<br>సృష్టికి రాజు! నా ప్రాణమా, ఆయనను<br>స్తుతించుము, ఆయనే నీ అరొగ్యం మరియు<br>ఇప్పుడు వినువారంతా, అయన మందిరమునకు<br>రండి; సంతోషముగా మహిమను చెల్లించుడి. |

| ఉదాహరణ 3 |
|---|
| దేవునికి సోత్రము,<br>ఆయన సర్వశక్తుడు, సృష్టికి రాజు!<br>నా ప్రాణమా, ఆయనను స్తుతించుము, ఆయనే<br>నీ అరొగ్యం మరియు రక్షణ! ఇప్పుడు వినివారంతా,<br>ఆయన మందిరమునకు రండి; సంతోషముగా మహిమను చెల్లించుడి. |

58 Joachim Neander, tr. by Catherine Winkworth, “Praise to the Lord, the Almighty.” Accessed January 12, 2023. https://library.timelesstruths.org/music/Praise_to_the_Lord_the_Almighty/

వీటిలో ఏది మిమ్మును స్తుతి సందేశము మీద దృష్టిపెట్టునట్లు చేస్తుంది? స్క్రీన్ మీద పదములు సంఘము కలిసి పాడుటను ప్రభావితము చేస్తాయి.

ఆరాధన సంగీతములో, సంగీతము మాటలకు సహాయం చేస్తుంది. ఇది వాస్తవము కాబట్టి, అర్థమును పాడుటలో ఆరాధన నాయకులు సంఘమునకు సహాయము చేయాలి. వీరిలో ఎవ్వరు కూడా ఆరాధనను **సృష్టించలేరు**; ఆరాధన హృదయములో నుండి పుడుతుంది. అయితే, అవరోధములను నివారించుట ఆరాధనకు ఆధారమైన దేవుని మీద దృష్టిపెట్టుటకు ఆరాధకులను ప్రోత్సహిస్తుంది.

## సంఘముగా పాడుటను అభివృద్ధిచేసుకొనుటకు ఆచరణాత్మక అడుగులు

1. **పాటల ద్వారా ఆరాధన యొక్క ప్రాముఖ్యతను బోధించండి.** ప్రార్థన మరియు ఇతర ఆత్మీయ క్రమశిక్షణల యొక్క ప్రాముఖ్యతను క్రైస్తవులకు బోధించవలసియున్న విధముగానే, వారు పాడాలని దేవుడు కోరుచున్న విధానమును గూర్చి కూడా వారు నేర్చుకోవాలి.

2. **వారు ఎందుకు పాట పాడుతున్నారో సంఘము తెలుసుకొనునట్లు చూడండి.** అది ప్రార్థన అయితే, వారికీ జ్ఞాపకం చేయండి. అది సమర్పణ పాట అయితే, అది కూడా తెలుపండి. అది బోధించబడిన సందేశమును ప్రతిబింబిస్తుంటే, దానిని స్పష్టము చేయండి. వారు ఎందుకు పాట పాడుతున్నారో వారికీ తెలిస్తే, ప్రజలు మరింత ఉత్సాహముగ పాడతారు.

3. **ప్రదర్శన పాటల కంటే సంఘముగా కలిసి పాడు పాటలను ఎన్నుకోండి.** సంఘముగా కలిసి పాడు పాటలకు పాడదగిన మరియు గుర్తుండు ఆలాపనలు ఉంటాయి. అందరూ పాడాలని మీరు కోరితే, దీనిని పరిగణించండి, "పిల్లలు ఇంటికి వెళ్తూ దీనిని పాడగలరా?"

4. **వాయిద్యముల శబ్దమును తగ్గించండి.** గిటార్లు, కీబోర్డులు, డ్రమ్స్, లేక క్వయర్ వారు సంఘ ప్రజల యొక్క స్వరమును దిగమింగుటకు అవకాశం ఇవ్వవద్దు. గదిలో అతి పెద్ద శబ్దము సంఘ ప్రజల శబ్దములైయుండాలి.

5. **క్రొత్త పాటలు మరియు పాత పాటల మధ్య సమతుల్యతను వెదకండి.**

6. **విశాలమైన క్రైస్తవ అనుభవమునకు ప్రాతినిధ్యము వహించు పాటలను ఉపయోగించండి.** సంగీతము అంతా ఆనందకరమైతే, సంఘములో శ్రమలలో ఉన్న సభ్యులతో మీరు మాట్లాడలేరు. కీర్తనల వలె, మన పాటలలలో కూడా సంతోషముగా ఉన్న క్రైస్తవులు, దుఃఖముగా ఉన్న క్రైస్తవులు, శోధింపబడుతున్న క్రైస్తవులు, మరియు శ్రమపడుతున్న క్రైస్తవుల కొరకు మాటలు ఉండాలి.

7. **వారు సరిగా పాడరు అని వారికి అనిపించినప్పటికీ, కాపరి మరియు సంఘ నాయకులు ఉత్సాహముగా పాడుటను ప్రోత్సహించాలి.** అస్సలు పాడకుండా ఉండుట కంటే లయలేకుండా పాడుట మేలు. పాటలు పాడునప్పుడు ప్రసంగమును చూచుకొను కాపరి ఈ సందేశమును ఇస్తాడు, "ఆరాధనలో పాడుట అంత ప్రాముఖ్యము కాదు."

8. **సామూహిక ఆరాధనలో వారు ప్రాథమిక సాధనములైయున్నారు అని సంఘ ప్రజలకు జ్ఞాపకము చేయండి.** ప్రజలు ఉత్సాహముగా పాడని యెడల, సంఘముగా కలిసి పాడుట యొక్క ఉద్దేశ్యము నెరవేరదు. ఆరాధన కార్యముగ కలిసి పాడుట వారి బాధ్యత మరియు ధన్యత అని సంఘ ప్రజలకు బోధించాలి.

## ముగింపు: గ్లోరియా యొక్క సాక్ష్యం

ఆరాధన సంగీతము ద్వారా దేవుడు మాట్లాడతాడా? తైవాన్ దేశములోని ఒక పాస్టర్ యొక్క సాక్ష్యమును వినండి.

గ్లోరియా మా సంఘములోనికి వచ్చినప్పుడు, ఆమె ముందు ఎన్నడును సువార్త వినలేదు. ఆమె ఒక ప్రసంగము కొరకు చూచుటలేదు; ఆమె క్రైస్తవురాలు కావాలని కోరలేదు. గ్లోరియా దేవుని కొరకు వెదకలేదు, కాని దేవుడు గ్లోరియా కొరకు వెతికాడు.

గ్లోరియా తన ఆంగ్ల భాషను అభివృద్ధి చేసుకొనుటకు మా సంఘమునకు వచ్చింది. మా సంఘము ఉచిత ఆంగ్ల తరగతులను నేర్పింది అని ఆమె వినినది, కాబట్టి ఆమె ఆంగ్ల భాషను నేర్చుకొనుటకు వచ్చింది. ఆమె మొదటిసారి దర్శించినప్పుడు, గ్లోరియా ఆలస్యముగా వచ్చింది. ఆమె మందిరములోనికి ప్రవేశించినప్పుడు, సంఘము కీర్తనలు 42:1 మీద ఆధారపడియున్న ఒక చిన్న గీతమును పడుతుంది, "దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడుచున్నది."

ఒక సంవత్సరము తరువాత ఆమె బాప్తిస్మము తీసుకున్నప్పుడు, గ్లోరియా ఈ సాక్ష్యమును ఇచ్చింది:

"నేను వచ్చి కూర్చున్నప్పుడు మీరు పాడిన ఆ పాట మినహా అ కూడికలో నాకు ఏమియు గుర్తులేదు. నేను ఆ పాట వినుచున్నప్పుడు, నేను ఏడ్చుట ఆరంభించాను. ముప్పై సంవత్సరముల పాటు, దుప్పి నీటి వాగుల కొరకు ఆశపడునట్లు నేను దేవుని కొరకు దప్పిగొనియుంటిని, కాని నేను ఎవరి కొరకు దప్పిగొనియుంటినో నేను ఎన్నడును గుర్తించలేదు. నేను విద్యను ప్రయత్నించాను; నేను ధనమును ప్రయత్నించాను; నేను వినోదమును ప్రయత్నించాను; నేను సమస్తమును ప్రయత్నించాను – అయినను నేను ఖాళీగా ఉంటిని. కాబట్టి నేను ఆంగ్లను ప్రయత్నించాలని కోరి, మీ సంఘమునకు వచ్చాను."

"ఆంగ్లమునకు బదులుగా, నాకు అవసరమున్న నీటిని నేను కనుగొన్నాను. నేను అ కూడికలో కూర్చొనియున్నప్పుడు, దేవుడు నా హృదయ వాంఛకు నెరవేర్పు అయ్యున్నాడు అని గ్రహించి నేను ఏడ్చాను. ఆయన నిజమైన ఆనందమును అనుగ్రహించువాడు. ఆ దినమున, న హృదయమును దేవునికిచ్చుటకు నేను నిర్ణయించుకున్నాను. నేడు, ఆయన న కంటిపాప అయ్యున్నాడు."

## పాఠం 6 సమీక్ష

1. సంగీతము మన ఆరాధనలో ప్రాముఖ్యమైయున్నది

   - బైబిలులోని ఆరాధనలో సంగీతము ప్రాముఖ్యమైయుండినది కాబట్టి.
   - విశ్వాసి యొక్క యాజకత్వము అను వేదాంతశాస్త్ర నియమమును అది వ్యక్తపరుస్తుంది కాబట్టి.
   - సంఘము యొక్క ఐక్యత అను వేదాంతశాస్త్ర నియమమును అది వ్యక్తపరుస్తుంది కాబట్టి.

2. సంగీతము

- మనస్సుతో మాట్లాడుతుంది కాబట్టి మనము పాడు సందేశము వాస్తవమైయుండాలి.
- హృదయముతో మాట్లాడుతుంది మరియు భావనలను తాకుతుంది.
- శరీరముతో మాట్లాడుతుంది కాబట్టి హేయమైన అలవాట్లకు అనుగుణంగా ఇది ఉండకూడదు.
- చిత్తముతో మాట్లాడుతుంది మరియు స్పందనను కోరుతుంది.
- సంపూర్ణ వ్యక్తితో మాట్లాడుతుంది. సత్యమును బోధించినప్పుడు ఇది విలువైనది అవుతుంది మరియు అబద్ధ బోధను బోధించినప్పుడు భయానకమవుతుంది.

3. ఆరాధన సంగీతము కొరకు లేఖన నియమములలో ఇవి భాగమైయున్నవి:

- ఆరాధన సంగీతములోని మాటలు సత్యమును స్పష్టముగా తెలియపరచాలి.

- ఆరాధన సంగీత శైలులు భిన్నముగా ఉండవచ్చు. *పౌలు కీర్తనలు, పద్యములు, మరియు ఆత్మ సంబంధమైన పాటలను గూర్చి మాట్లాడుతున్నాడు. ఆరంభ దినముల నుండే, సంఘము భిన్నమైన సంగీతమును పాడింది.*

- ప్రతి శైలి ప్రతి సందర్భము కొరకు తగినది కాదు. *"నా సాంస్కృతిక నేపథ్యములో, ఈ సంగీత శైలి దేవుని మహిమపరుస్తుందా?" అని మనము ప్రశ్నించాలి.*

4. సంగీతము మూడు రకముల శ్రోతలతో మాట్లాడాలి:

- సంగీతము దేవుని స్తుతించాలి.
- సంగీతము సంఘమునకు సత్యమును ప్రకటించాలి.
- సంగీతము లోకమునకు సువార్తను ప్రకటించాలి.

5. సంఘ సంగీతము కొరకు నియమాలు ఏవనగా:

- సంఘములో అత్యంత ప్రాముఖ్యమైన సంగీతము సంఘముగా కలిసి పాడుట.
- సంగీతము పాటలోని మాటలకు సహాయపడాలి.

## పాఠం 6 అభ్యాసములు

1. ఆరాధన కొరకు అందుబాటులో ఉన్న భిన్నమైన సంగీతమును మెచ్చుకొనుటకు, క్రింద ఇవ్వబడిన ప్రతి అంశమును గూర్చి మాట్లాడు నాలుగు లేక అంత కంటే ఎక్కువ పాటల జాబితాను సిద్ధపరచండి. తరువాత పాఠములో మీరు ఆరాధన కూడికను సిద్ధపరచునప్పుడు మీ జాబితా ఉపయోగించబడుతుంది. మనస్సు, హృదయము, మరియు చిత్తముతో మాట్లాడు పాటల కొరకు చూడండి.

    - దేవుని స్వభావమును గూర్చి 4 పాటలు
    - యేసు, ఆయన మరణ పునరుత్థానముల గూర్చి 4 పాటలు
    - పరిశుద్ధాత్మ మరియు సంఘమును గూర్చి 4 పాటలు
    - దేవుని ప్రజలను సమర్పణగల, పరిశుద్ధమైన జీవితములోనికి పిలుచు 4 పాటలు
    - సువార్త ప్రకటన మరియు పరిచర్యను గూర్చి 4 పాటలు

    మీరు ఒక సమూహములో చదువుతుంటే, మీ జాబితాలను పంచుకొని, తరువాత చర్చించండి, "వీటిలో ఎన్ని పాటలను గత సంవత్సరములో మనము పాడియున్నాము? మన పాటలలో మనము సంపూర్ణ సువార్తను ప్రకటించుచున్నామా?"

2. తరువాత పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠం మీద మీరు ఒక పరీక్షను వ్రాస్తారు. సిద్ధపడుట కొరకు పరీక్ష ప్రశ్నలను శ్రద్ధగా చదవండి.

## పాఠం 6 పరీక్ష

1. బైబిలులో నుండి మూడు పాటలను వ్రాయండి.
2. ఏ నమ్మకము వలన లవొదికయ సభ సంఘముగా కలిసి పాడుటను నిషేదించింది?
3. మన ఆరాధన సంగీతములో కనబడవలసిన రెండు వేదాంతశాస్త్ర నియమములను వ్రాయండి.
4. ఆరాధనలో సంగీతము కొరకు నాలుగు ఆచరణాత్మక కారణములను వ్రాయండి.
5. ఆరాధన కొరకు మనము ఎంచుకొను సంగీతమును నిర్దేశించు నాలుగు నియమములను వ్రాయండి.
6. కొలస్సీ. 3:16లో ఏ మూడు రకముల పాటలను పౌలు వ్రాశాడు?
7. మన ఆరాధన సంగీతమునకు అత్యున్నతమైన పరీక్ష ఏమిటి?
8. బైబిలులోని పాటల ఆధారంగా, విభిన్నమైన శ్రోతలతో సంగీతము మాట్లాడవలసిన మూడు విధానములను వ్రాయండి.
9. ఆరాధన సంగీతము యొక్క ఉద్దేశ్యమును గూర్చి కొలస్సీ. 3:16 ఏమి బోధిస్తుంది?
10. మీరు కంటస్థం చేసిన కొలస్సీ. 3:15-17ను వ్రాయండి.

## పాఠం 7

# ఆరాధనలో లేఖనము మరియు ప్రార్థన

### పాఠ్య ఉద్దేశ్యములు

1. ఆరాధనలో లేఖనము యొక్క ప్రాముఖ్యతను మెచ్చుకొనుట.
2. ఆరాధనలో లేఖనమును ఉపయోగించుటకు ఆచరణాత్మక అడుగులను తెలుసుకొనుట.
3. ప్రసంగము ఆరాధనలో భాగమని గుర్తించుట.
4. ఆరాధనలో ప్రార్థన యొక్క ప్రాముఖ్యతకు విలువనిచ్చుట.
5. సంఘమును అర్థవంతమైన సామూహిక ప్రార్థనలో నడిపించుట.
6. కానుకలను పట్టుట ఆరాధన కార్యము అని అర్థము చేసుకొనుట.
7. ప్రభువు బల్లను సంతోషకరమైన వేడుకగా మరియు ఒక పవిత్రమైన జ్ఞాపికగా జరుపుకొనుట.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*మత్తయి 6:5-8ని కంటస్థం చేయండి.*

## పరిచయం

XYZ సంఘము ఆరాధన కొరకు ప్రఖ్యాతిగాంచినది. వారి కూడికలు ఈ క్రమమును అనుసరిస్తాయి:

- పరిచయం మరియు ప్రకటనలు
- ఆరాధన సమయం (స్తుతి పాటలు) 30 నిమిషాలు
- కానుకలు/ప్రత్యేకమైన పాట/ప్రార్థన 15 నిమిషాలు
- ప్రసంగము 30 నిమిషాలు
- ఆరాధన సమయం (స్తుతి పాటలు) 15 నిమిషాలు

XYZ సంఘములోని సంగీతమును ప్రజలు ఇష్టపడతారు. గొప్ప ఉత్సాహముతో కూడిన కూడికను సందర్శకులు మెచ్చుకుంటారు. అయితే, తన పరిచర్య యొక్క దీర్ఘకాల ఫలితముల విషయములో పాస్టర్ బిల్ ఆందోళన చెందాడు. క్రొత్తగా మారుమనస్సుపొందినవారు కొంతకాలములోనే ఇతర సంఘములకు వెళ్లిపోతున్నారు. ఇంకా ఘోరముగా, సుదీర్ఘకాలముగా హాజరవుతున్న సభ్యుల మధ్య సర్వే చేసినప్పుడు, సంఘము "బలమైన యేసు క్రీస్తు శిష్యులను ఉత్పత్తి చేయుటలేదు. సంఖ్య, పెరుగుతుంది; శిష్యులు, పెరుగుటలేదు" అని అర్థమైయ్యింది.[59]

ఆరాధనను గూర్చి సంఘము కలిగియున్న అభిప్రాయము ఈ సమస్యలో ఒక భాగమని బిల్ నమ్ముతున్నాడు. XYZ సంఘములో, *ఆరాధన అంటే సంగీతం.* పాస్టర్ బిల్ ఇలా ప్రశ్నించుట ఆరంభించాడు, "నిజమైన ఆరాధనలో సంగీతముగాక ఇంకా ఏమైనా ఉందా? మనము ఆరాధన నుండి దేవుని వాక్యమును మరియు ప్రార్థనను వేరుచేస్తున్నామా? ఇది ప్రసంగము యొక్క ప్రభావమును తగ్గిస్తుందా?"

» పాస్టర్ బిల్ యొక్క ఆందోళనలకు స్పందించండి. ఆరాధన మరియు ప్రసంగము మధ్య ఏమైనా తేడా ఉందా? XYZ సంఘము ఆరాధకుల మనస్సులలో ఆరాధనలోని అన్ని భాగములను ఎలా జతపరచగలదు?

## ఆరాధనలో లేఖనము యొక్క ప్రాముఖ్యత

మన సిద్ధాంతములు మరియు ఆరాధన లేఖనము ద్వారా నడిపించబడతాయి అని సువార్తికులుగా మేము బోధిస్తాము. మన ఆరాధనలో బైబిలు కేంద్ర స్థానము కలిగియుండాలని మేము నమ్ముతాము. ఆయన వాక్య అధ్యయనములో దేవుడు తన ప్రజలతో మాట్లాడతాడు. పాత నిబంధన కాలముల నుండి, లేఖనము ఆరాధనలో కేంద్ర స్థానము కలిగియుండినది.

విచారకరముగా, బైబిలు మన ఆరాధనకు ఆధారముగా ఉన్నదని మనము చెబుతున్నప్పటికీ, అనేక సంఘములు తమ కూడికలలో చాలా తక్కువ లేఖనమును ఉపయోగిస్తారు. కొన్ని సంఘములలో కూడికలో హాజరై లేఖనములోని కొన్ని వచనములను మాత్రమే వినుట కూడా సాధ్యమే. ఇది ఆరాధనకు బైబిలు మాదిరికి భిన్నముగా ఉన్నది.

## వాక్యమును చదువుట బైబిలు ఆరాధనలో ప్రాముఖ్యమైనదిగా ఉండినది

» నిర్గమ. 24:1-12ను చదవండి.

నిర్గమ. 24:7లో, మోషే నిబంధన గ్రంథమును తీసుకొని, ప్రజల సమక్షములో దానిని చదివాడు. ప్రజలు దేవుని ఆజ్ఞలను పాటిస్తాము అని వాగ్దానము చేశారు: "యెహోవా చెప్పినదంతయు మేము చేయుదము, మరియు మేము విధేయులమైయుందుము." దీని తరువాత, దేవుడు నిబంధన యొక్క సారాంశమును (పది ఆజ్ఞలు) రాతి పలకల మీద వ్రాశాడు. ఇశ్రాయేలువారు గ్రంథమును అనుసరించు ప్రజలైయున్నారు. వ్రాయబడియున్న నిబంధన ఇశ్రాయేలు ఆరాధనకు కేంద్రముగా ఉండినది.

59 అమెరికాలోని అతి పెద్ద సంఘములలో ఒకదానిలో జరిగిన సర్వే నుండి ఇది ఉల్లేఖించబడింది. వారి యొద్ద మారుమనస్సుపొందినవారిలో ఎక్కువమంది నిజమైన శిష్యరిక స్థాయికి ఎన్నడును చేరలేదు.

మందిరము మరియు దేవాలయములో దేవుని వాక్యము కేంద్రముగా ఉండినది. వార్షిక పండుగలు యూదుల సంవత్సరములో అత్యంత ప్రాముఖ్యమైన సన్నివేశములుగా ఉండేవి. పస్కా, ప్రథమ ఫలముల పండుగ, మరియు పర్ణశాలల పండుగ సమయములో దేవుని వాక్యము బహిరంగముగా చదవబడేది. ఏడు సంవత్సరములకు ఒకసారి, ధర్మశాస్త్రము చదవబడగా వినుటకు, మరియు నిబంధనను నూతనపరచుకొనుటకు దేశము సమకూడేది.[60]

క్రొత్త నిబంధనలో, లేఖనమును బహిరంగముగా చదవమని పౌలు క్రైస్తవులకు ఆజ్ఞాపించాడు. దీనిలో పాత నిబంధన, పౌలు వ్రాసిన పత్రికలు, మరియు లేఖనముగ పరిగణించబడు ఇతర రచనలు భాగమైయున్నవి.[61] లేఖనమును చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము అని అతడు ఒక యౌవ్వన సేవకునికి ఉపదేశించాడు (1 తిమోతి 4:13). దేవుని వాక్యము క్రొత్త నిబంధన ఆరాధనలో కేంద్రముగా ఉండినది.

## వాక్యమును ప్రకటించుట బైబిలు ఆరాధనలో ప్రాముఖ్యమైయుండినది

» నెహెమ్యా 8:1-18ను చదవండి.

చెరలో నుండి తిరిగివచ్చిన తరువాత, ఎజ్రా ప్రజల కొరకు ధర్మశాస్త్రమును చదివాడు. స్త్రీ పురుషుల మధ్య, మరియు అర్థము చేసుకోగలవారి మధ్య ఎజ్రా ధర్మశాస్త్రమును చదివినప్పుడు వినుటకు ప్రజలు సమకూడారు; మరియు ప్రజలందరి చెవులు ధర్మశాస్త్ర గ్రంథమును శ్రద్ధగా ఆలకించినవి (నెహెమ్యా 8:3). ప్రతిస్పందనగా, ప్రజలు "ఆమెన్" అని పలికి, సాష్టాంగపడి ఆరాధించారు. ఎజ్రా మరియు అతని సహచరులు చదువుచుండగా, వారు లేఖనములను వివరించారు మరియు చదివిన విషయములు శ్రోతలు అర్థము చేసుకొనునట్లు చేశారు. ఇది ప్రసంగము, వివరణ, మరియు ప్రజల అవసరతకు దేవుని వాక్యమును అనువర్తించుటకు బైబిలు ఉదాహరణ అయ్యున్నది. నిజమైన బైబిలానుసారమైన ప్రసంగము వాక్యమునకు ప్రతిస్పందనగా ఆరాధనను ప్రేరేపిస్తుంది.

> **బైబిలానుసారమైన ప్రసంగమును గూర్చి**
>
> **"నిజమైన బైబిలు వ్యాఖ్యానము యొక్క ఆశీర్వాదము వెలిగింపబడిన హృదయమేగాని, జ్ఞానముపొందిన తల కాదు."**
>
> **వారెన్ వియర్స్బె**

యేసు విశ్రాంతి దినమున సమాజమందిరమునకు ఆచారపరముగా వచ్చి, యెషయా గ్రంథము నుండి చదివాడు. ఆయన చదువుట పూర్తి చేసిన తరువాత, ఆయన యెషయా చేసిన వాగ్దానమునకు నెరవేర్పుగా వచ్చియున్నాను అని చూపుతు యేసు ప్రసంగించాడు (లూకా 4:16-29).

---

60 Timothy J. Ralston, "Scripture in Worship" in *Authentic Worship.* Edited by Herbert Bateman. (Grand Rapids: Kregel, 2002), 201

61 1 తిమోతి 4:13, 1 థెస్స. 5:27, కొలస్సీ. 4:16, 2 పేతురు 3:16

పెంతెకొస్తు దినమున తాను చేసిన ప్రసంగములో, పాత నిబంధన వాగ్దానములు యేసు యొక్క పరిచర్యలో మరియు పరిశుద్ధాత్మ యొక్క రాకడలో నెరవేర్చబడినవి అని పేతురు చూపాడు. మారుమనస్సు పొంది బాప్తిస్మముపొందుటకు ఆహ్వానమిచ్చుట ద్వారా అతడు తన లేఖన వివరణను ముగించాడు (అపొ. 2:14-41). బైబిలానుసారమైన ప్రసంగము శ్రోతల నుండి ప్రతిస్పందనను కోరింది. ప్రసంగము మనస్సుతో మాట్లాడుతుంది, కాని అది హృదయముతో కూడా మాట్లాడాలి. ప్రసంగము చిత్తము యొక్క స్పందనకు పిలుపునివ్వాలి. ఎమ్మాయు మార్గమున యేసు లేఖనములను తెరచినప్పుడు, వినువారి హృదయములు ఆ మాటలతో మండాయి (లూకా 24:32).

ఆదిమ సంఘము యొక్క వ్యాప్తిలో ప్రసంగము ప్రాముఖ్యమైన పాత్రను పోషించింది. అపొస్తలుల కార్యములులో, దేవుని వాక్యము ఇరవై కంటే ఎక్కువసార్లు ప్రస్తావించబడింది. అపొస్తలులు దేవుని వాక్యమును ప్రకటించారు; వారు దేవుని వాక్యమును ధైర్యముగా ప్రకటించారు; దేవుని వాక్యము ఎదిగి అభివృద్ధి చెందినది; దేవుని వాక్యము వ్యాపించింది; మరియు అన్యులు దేవుని వాక్యమును మహిమపరచారు.దేవుని వాక్యము అపొస్తలుల సందేశమునకు ఆధారముగా ఉన్నది.

లేఖనము మాట్లాడుటకు ప్రసంగము ఏకైక మార్గము కానప్పటికీ, దేవుని వాక్యమును దేవుని ప్రజల యొద్దకు తెచ్చుటకు ఇది ప్రాథమిక మాధ్యమం అయ్యున్నది. ఈ ఉద్దేశ్యమును సాధించుటకు, దేవుని వాక్యము కేంద్రమైయున్నది అను విషయమును ఒక సంఘ కాపరి ఎన్నడును మరచిపోకూడదు. బైబిలానుసారమైన ప్రసంగము దేవుని వాక్యములో ఆరంభమవ్వాలి, దేవుని వాక్యమును వివరించాలి, మరియు దేవుని వాక్యమునకు వ్యక్తిగత స్పందన కొరకు పిలుపునివ్వాలి.

## వాక్యమును ప్రకటించుట సంఘ చరిత్రలో ప్రాముఖ్యముగా ఉండెను

సంఘము యొక్క ఆరంభ శతాబ్దములలో ప్రసంగము ఆరాధనకు కేంద్రముగా ఉండెను. రెండవ శతాబ్దములో, క్రైస్తవులు ఆదివారమున పత్రికలను మరియు ప్రవక్తలను చదువుటకు మరియు వాటి వివరణను వినుటకు కూడుకునేవారు అని జస్టిన్ మార్టిర్ వ్రాశాడు. మూడవ శతాబ్దము నాటికి, బైబిలులోని ప్రధానమైన భాగములలో ప్రతి ఒక్కటి ఆరాధన సమయములో చదవబడేది.

మధ్య యుగములలో, కాథలిక్ సంఘము ప్రసంగము యొక్క భూమికను తగ్గించింది, కానీ సంస్కర్తలు ఆరాధనలో ప్రసంగము యొక్క కేంద్ర స్థానమును పునరుద్ధరించారు. సంస్కరణ ప్రసంగము యొక్క లక్ష్యము వినోదము, ప్రసంగీకుని యొక్క వ్యక్తిగత అజెండా, లేక సమాజము యొక్క సాంస్కృతిక కోరికలు కాదు. ప్రసంగము యొక్క లక్ష్యము దేవుని వాక్యమును జాగ్రత్తగా విశదీకరించుట అయ్యుండెను; శ్రోతల మీద ప్రభావము చూపు విధముగా లేఖనమును వివరించుట మరియు జీవితమును-మార్చు ప్రతిస్పందన కొరకు ఆహ్వానించుట.

## ఆరాధానలో లేఖనమును కేంద్రముగా చేయుట

దేవుని వాక్యము మన ఆరాధనలో కేంద్రముగా ఉండవలసి యుంటే, ఈ నియమమును మనము ఏ విధముగా ఆచరణలో పెట్టగలము? మన ఆరాధనలో లేఖనమును కేంద్రముగా చేయుటకు కొన్ని ఆచరణాత్మక అడుగులు ఏవనగా:

## ఆరాధనలోని అన్ని భాగములలో లేఖనమును చేర్చాలి

ఆరాధనలో లేఖనమును వినుటకు ప్రసంగము వరకు మనము వేచియుండకూడదు. దేవుని వాక్యము కంటే ఆరాధనను ఆరంభించుటకు ఉత్తమమైన విధానము మరొకటి లేదు.

ఆరాధనను ఆరంభించు ఈ రెండు విధానములను పరిగణించండి. దేవుని సన్నిధిలోనికి వీటిలో ఏది ఎక్కువ ప్రభావవంతమైన ఆహ్వానముగా ఉన్నది?

1. "నేడు సంఘమునకు వచ్చినందుకు కృతజ్ఞతలు. మీలో కొందరికి వర్షం ఆటంకం కలిగించింది, కానీ మీరు వచ్చినందుకు నేను సంతోషించుచున్నాను. దేవుని మీద మరియు ఆరాధన మీద మన దృష్టిని ఉంచుదాము. "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని పాడుచుండగా మనమంతా లేచి నిలబడదామా?"

2. "'యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనగా నేను సంతోషించితిని!' దేవుని గృహములోనికి స్వాగతం!' దేవాలయములో, యెషయా సింహాసనమందు ఆసీనుడైయున్న దేవుని చూశాడు. దేవదూతలు 'సైన్యములకు అధిపతియగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు; సర్వభూమి అయన మహిమతో నిండియున్నది' అని పాడుట అతడు విన్నాడు. 'పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు' అని పాడుచుండగా మాతో కలిసి స్తుతించండి.'"

మొదటి నాయకుడు ప్రయాణములో మనకు ఎదురైన కష్టములను జ్ఞాపకము చేశాడు; రెండవ నాయకుడు, ఆరాధనలోని ఆనందమును గూర్చి జ్ఞాపకము చేశాడు. మొదటి నాయకుడు సాధారణ మాటలతో ఆరంభించాడు; రెండవ నాయకుడు దేవుని వాక్యముతో ఆరంభించాడు. మొదటి నాయకుడు ఒక సాధారణ మాటను ప్రకటించాడు; రెండవ నాయకుడు దేవుని స్తుతించుచు ఈ పాటను దేవదూతలు పాడిరి అని జ్ఞాపకము చేశాడు. ఏ సంఘము ఎక్కువ ఉత్సాహముగా పాడుతుంది?

సెప్టెంబర్ 11, 2001న అమెరికా మీద ఉగ్రవాదులు చేసిన దాడి తరువాత, సంఘములు వారి భవనములలో ఆదివారమున ఎధావిధిగా ఆరాధన కొరకు సమకూడారు. ఈ రెండు సంఘములు తమ ఆరాధన కూడికలను ఆరాధించిన విధానమును పోల్చిచూడండి:

1. "నేడు మాతో కలిసినందుకు కృతజ్ఞతలు. ఈ వారము మన దేశములో ఒక విషాదకరమైన వారము. మనలో చాలామందిమి రోధించుచున్నాము. ఈ చీకటి సమయములో కూడా ఆరాధించుటకు వచ్చినందుకు కృతజ్ఞతలు. 'పాత సిలువ కొయ్య అను పాట పడుతూ ఆరంభిద్దాము.'"

2. "యెహోవా మన ఆశ్రయ దుర్గము, ఆపదలో నమ్ముకొనదగిన సహాయము. ఈ కఠిన సమయములలో కూడా, ఆయన మన నిరీక్షణ అయ్యున్నాడు అను విషయమును మనము మరచిపోకూడదు. 'నా దేవుడే నా ఆశ్రయ దుర్గము, ఆపదలో **నమ్మదగిన** సహాయము' అను పాటను మాతో కలిసి పాడండి."

మొదటి నాయకుడు సంఘమునకు వారి దుఖమును జ్ఞాపకము చేశాడు; రెండవ నాయకుడు దేవుడు మన నిరీక్షణ అయ్యున్నాడు అని జ్ఞాపకము చేశాడు. లేఖనము మరియు ఆ లేఖనము మీద ఆధారితమైన పాట, ప్రజల నిశ్చయత పరీక్షించబడిన వారములో బలమైన ఆధారమును అనుగ్రహించాయి.

లేఖనమును ఆరాధన కూడికలోని పలు భాగములలో ఉపయోగించవచ్చు:

- కూడిక యొక్క ఆరంభ మాటలు
- కానుకల కొరకు ఆహ్వానము
- సంగీతములోని మాటలు
- ప్రార్థన

మన ఆరాధన దేవుని వాక్యముతో మిళితమైయుండాలి. ఆరాధన తన వాక్యములో దేవుడు తనను తాను బయలుపరచుకొనుటకు స్పందనగ ఉండాలి. లేఖనము ఆరాధన కూడికలోని ప్రతి భాగములో ఉండాలి.

## లేఖన అధ్యయనము ఆరాధనలో కేంద్ర స్థానమును కలిగియుండాలి

ఒక సంఘ కాపరి ఇలా చెప్పుటను మీరు ఎప్పుడైనా విన్నారా, "ఈ రోజు మన యొద్ద చాలా తక్కువ సమయం ఉంది, కాబట్టి నేను లేఖన భాగము అంతటిని చదవను?" ఏది ప్రాముఖ్యమైయున్నది, దేవుని మాటలా లేక మన మాటలా? ఆరాధనలో మనము లేఖనమునకు సమయమును ఇవ్వాలి.

లేఖనమును చదువుట ఆరాధన అయ్యున్నది కాబట్టి, మనము దానిని చదువు విధానము మీద మనము దృష్టిపెట్టాలి. దానిని స్పష్టముగా మరియు ప్రత్యేకముగా చదవాలి. చదువువాడు (సంఘ కాపరి కావచ్చు లేక విశ్వాసి కావచ్చు), కూడికకు ముందే దానిని అభ్యసించాలి. సంఘము యొక్క మొదటి మూడు శతాబ్దములలో, లేఖనమును చదువువాని యొక్క స్థానము ఒక పవిత్రమైన నమ్మకముగా ఉండేది. చాడువువారు వారికి పురమాయించబడిన గ్రంథములను ఇంటి యొద్ద ఉంచుకొని, చదువుటను అభ్యసించేవారు. వారు ఆరాధనలో చదివినప్పుడు, వారు స్పష్టముగా మరియు వ్యక్తపరచు విధముగా చదువుటకు సిద్ధపడేవారు.[62]

గుర్తుంచుకోండి, ఇది దేవుని గృహములో దేవుని ప్రజల కొరకు ఒక ఆరాధన కార్యముగా చదవబడుతున్న దేవుని వాక్యమైయున్నది. ఆరాధన సంగీతమునకు అభ్యాసము అవసరమైయుంటే, దేవుని వాక్యమును కూడా అభ్యసించవలసియున్నది. ఇది మన సామర్థ్యతలను బట్టి గర్వించుట కాదు; దేవుని వాక్యము శ్రోతలందరికి తెలియజేయబడునట్లు చూచుట అయ్యున్నది. ఇది దేవుని వాక్యమైయున్నది; ఇది ప్రాముఖ్యమైయున్నది!

మనము చదువుటను అర్థవంతము చేయాలి. విభిన్నమైన విధానములలో చదువుట వినువారికి లేఖనమును తాజాగ ఉంచుతుంది.

1. **కొన్నిసార్లు సంఘములోని ప్రజలు దేవుని మాటలను వినుచుండగా నాయకుడు లేఖనమును చదవుట మంచిది.** పంచగ్రంథములో చాలా వరకు మరియు ప్రవచన గ్రంథములను ఈ విధముగా చదువుట మంచిది.

2. **కొన్నిసార్లు నాయకుడు మరియు విశ్వాసులు ఉత్తరప్రత్యుత్తరముగా చదవవచ్చు.** కీర్తనలను చాలా వరకు ఈ విధముగా చదవవచ్చు.

62 Keith Drury, *The Wonder of Worship,* (Fishers, IN: Wesleyan Publishing House, 2002), 35

» కీర్తనలు 136 ను చదవండి. తరగతి నాయకుడు ప్రతి వచనమును ఆరంభించుటకు అవకాశం ఇవ్వండి; తరగతి వచనములోని రెండవ భాగమైన “ఆయన కృప నిత్యముండును” చదవాలి.

ధన్యతలను కూడా ఉత్తర ప్రత్యుత్తరముగ చదవవచ్చు (మత్తయి 5:1-10):

*నాయకుడు*: ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు,
*సంఘము*: పరలోకరాజ్యము వారిది.
*నాయకుడు* : దుఖపడువారు ధన్యులు,
*సంఘము* : వారు ఓదార్చబడుదురు.

**3. కొన్ని లేఖన భాగములను సంఘము కలిసి చదవవచ్చు.** సంఘముగా పాడు పాటల వలెనె, శరీరముగా కలిసి లేఖనమును చదువుట సంఘము యొక్క ఐక్యతను కనుపరుస్తుంది. సంఘమంతా దేవుని వాక్యమును చదువుటకు ఏకమవుతుంది. 124వ కీర్తన వంటి కీర్తనలు కలిసి చదువుటకు బాగుంటాయి.

ఎజ్రా ధర్మశాస్త్రమును చదువుటను గూర్చి నెహెమ్యా ఇచ్చిన నివేదిక, లేఖనము మన ఆరాధనకు కేంద్రముగా ఉండుట వలన కలుగు ప్రభావమును చూపుతుంది.

» ఈ కథనమును మీరు సమీక్షించగోరితే, నెహెమ్యా 8 వ అధ్యాయమును మరొకసారి చదవండి.

చదువుట యొక్క వివరములను గమనించండి.

- ఎజ్రా ప్రజలందరి సమక్షములో గ్రంథమును తెరచాడు. వాక్యముతో దృశ్య సంబంధము ఉన్నది.
- అతడు ప్రజలందరికీ పైగా నిలబడ్డాడు. చదువువానిని స్పష్టముగా చూడవచ్చు మరియు వినవచ్చు.
- అతడు చదువుట ఆరంభించినప్పుడు, ప్రజలందరు లేచి నిలువబడ్డారు. వాక్యమునకు శారీరిక స్పందన ఉండినది.
- అతడు చదువుచుండగా, ప్రజలందరు ఇలా జవాబిచ్చారు, “ఆమెన్, ఆమెన్,” వారు తమ చేతులను పైకెత్తి, తలలను వంచి, సాష్టాంగపడి యెహోవాను ఆరాధించారు. దేవుని వాక్యమునకు సమర్పించుకొనుటను వారు వ్యక్తపరచారు.
- లేవీయులు దేవుని ధర్మశాస్త్రమును స్పష్టముగా చదివారు, మరియు దాని అర్థమును తెలిపారు, తద్వారా ప్రజలకు చదివిన విషయములు అర్థమైయ్యాయి. దేవుని వాక్యమును అర్థము చేసుకొనుట మీద వారు దృష్టిపెట్టారు. నేడు ప్రసంగమునకు ఇదే లక్ష్యమైయున్నది.
- ధర్మశాస్త్రములోని మాటలను వినినప్పుడు ప్రజలు విలపించారు. “యెహోవా నందు ఆనందించుట వలన నూతన బలము పొందుదురు” అని చెప్పి, వారు ఆనందించాలని నెహెమ్యా ఆజ్ఞాపించాడు. దేవుని వాక్యము మారుమనస్సు మరియు ఆనందమును ప్రోత్సహించాయి.

ఈ ప్రత్యేకమైన సందర్భములోని ప్రతి వివరమును మన కూడికలలో పునరావృతము చేయుట సాధ్యము కానప్పటికీ, ఈ కథనము లేఖనము యొక్క శక్తిని తెలియజేస్తుంది. మనము మన ఆరాధనలో లేఖనమును కేంద్రముగా కలిగియుండాలి.

### చెకప్

మీ సంఘము ఆరాధనలో బైబిలు చదువుట యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తుందా? లేఖనమును చదువునప్పుడు మీ సంఘములో మీరు గమనించిన కొన్ని ప్రవర్తనలు మరియు ప్రతిస్పందనలను వర్ణించండి.

ఒక సగటు ఆదివారమున, మీ సంఘము ఎన్ని భిన్నమైన లేఖన భాగములను వింటుంది? ప్రతి వాక్య భాగము ఎందుకు చేర్చబడినదో ఆరాధకులకు తెలుసా?

## వాక్యమును ప్రకటించుట మన ఆరాధనలో కేంద్రముగా ఉండాలి

ప్రతి తరములో సంగీత శైలులు మారునట్లే, ప్రతి తరము యొక్క అవసరతలను తీర్చుటకు ప్రసంగ శైలులు కూడా మార్పుచెందుతాయి. లేఖనము ఒక సంగీత శైలిని ఆరాధన సంగీతము కొరకు బైబిలానుసారమైన శైలి అని తెలుపదు; లేఖనము ఒక ప్రసంగ శైలిని బైబిలానుసారమైన ప్రసంగ శైలి అని చెప్పదు.

ఒక తరము నుండి మరొక తరమునకు, ఒక సంస్కృతి నుండి మరొక సంస్కృతికి శైలిలో మార్పు కలుగవచ్చుగాని, విషయములు మాత్రం మారకూడదు. లేఖనము సంగీత శైలిని నిర్వచించదుగాని, విషయములను మాత్రం నిర్వచిస్తుంది. అదే విధముగా, ఒక తరము నుండి మరొక తరమునకు ప్రసంగ శైలి మారవచ్చుగాని, విషయములలో మాత్రం మార్పు ఉండకూడదు.

దేవుని వాక్యమును ప్రకటించుట అనునది సంఘము ఎదుట నిలబడు ప్రసంగీకుని యొక్క ప్రాథమిక బాధ్యత అని లేఖనములోని ప్రసంగములు చూపుతాయి. సమకాలీన ప్రసంగములో దేవుని వాక్యము మీద దృష్టి కేంద్రముగా ఉండాలి. మారుతున్న టెక్నాలజీ మరియు అధ్యయన శైలులు ప్రసంగ శైలిని ప్రభావితము చేయవచ్చు; విషయములు మాత్రము లేఖనములో నాటబడియుండాలి.

## ఆరాధనగా ప్రసంగము: ఆచరణాత్మక అంతర్భావములు

ప్రసంగమును ఆరాధనగ చూచుట వెనుక ఉన్న ఆచరణాత్మక అంతర్భావములు ఏమిటి? ప్రసంగమును మనము చూచు విధానమును ఇది ఏ విధముగా ప్రభావితము చేస్తుంది?

### ప్రసంగము కొరకు జాగ్రత్తగా సిద్ధపడుట అవసరమైయున్నది.

ప్రసంగము ఆరాధన అయితే, జాగ్రత్తగా సిద్ధపడుట మన బాధ్యత అయ్యున్నది. మనము దేవుని బలిపీఠము యొద్దకు మన ఉత్తమమైన బహుమానములను తీసుకొనిరావాలి. దావీదు తనకు ఎంతమాత్రము వెలకానిదానిని అర్పించేవాడు కాదు; దేవునికి బహుమతిగా సిద్ధపాడులేని ప్రసంగములను మనము తీసుకొనిరాకూడదు. కూడికకు ముందే మనము మన ప్రసంగమును జాగ్రత్తగా సిద్ధపరచాలి (2 సమూ. 24:24).

**"ప్రసంగము ఒక ఆరాధన కార్యము కానియెడల, సంఘము దేవుని ఆరాధించక ప్రసంగీకుని ఆరాధిస్తుంది."**

**వారెన్ వియర్స్బె**

### ప్రసంగము సంఘ ప్రజల నుండి ప్రతిస్పందనను కోరుతుంది.

ప్రసంగము ఆరాధన అయితే, దానికి సంఘములోని ప్రజలు స్పందించాలి. ఆరాధనలో మనము దేవుని చూస్తాము, మనలను మనము చూస్తాము, మరియు మన చుట్టూ ఉన్న లోకము యొక్క అవసరతలను చూస్తాము (యెషయా 6:1-8; మొదటి పాఠమును చూడండి). మన ప్రసంగములు వినువానికి దేవుని బయలుపరచాలి, మన ప్రసంగములు ఒక అవసరతను గూర్చి వినువానిని ఒప్పింపజేయాలి, మరియు మన ప్రసంగములు నశించిపోతున్న లోకమునకు సువార్త ప్రకటించుటకు సంఘమును ప్రేరేపించాలి. ఆరాధనగా ప్రసంగము పాపులను ఒప్పింపజేస్తుంది మరియు విశ్వాసులను సువార్త ప్రకటించుటకు ప్రేరేపిస్తుంది.

### ప్రసంగము ప్రసంగీకుని నుండి ప్రత్యుత్తరమును కోరుతుంది.

ప్రసంగము ఆరాధన అయితే, ప్రసంగము మన నుండి ప్రతిస్పందనను కోరుతుంది అని మనము గుర్తిస్తాము. బల్యార్పణ ఆరాధనగ మనము ప్రసంగమును సిద్ధపరచుట ఆరంభిస్తే, మనము దేవుని చూస్తాము; మన జీవితములలో అవసరత ఉన్న విషయములను గూర్చి మనము ఒప్పించబడతాము; మరియు మన చుట్టూ ఉన్న లోకము యొక్క అవసరతలను మనము చూస్తాము. ఫలితముగా, మనము యెషయాతో కలిసి ఇలా కేక వేస్తాము, "నేనున్నాను; నన్ను పంపుము." నిజమైన ప్రసంగము ప్రసంగీకుని మార్చివేస్తుంది. దేవుడు మనతో వ్యక్తిగతముగా మాట్లాడు వరకు మరియు మనము స్పందించు వరకు మనము దేవుని సందేశమును సంఘ ప్రజల ఎదుటకు తీసుకొనిరాకూడదు.

**"ఆరాధనలేని ప్రసంగము అపవిత్రమైనది... నిజమైన ప్రసంగము దేవుని కార్యమైయున్నది, కేవలం నరుని ప్రదర్శన మాత్రమే కాదు."**

**జే. ఐ పేకర్ నుండి సేకరించబడినది.**

వారు చెడ్డ ప్రసంగములను చేసినందుకు తన దినములలోని శాస్త్రులను (ప్రసంగీకులు) యేసు గద్దించలేదు; వారు బోధించిన విషయములకు అనుగుణంగా జీవించుటకు విఫలమైనందుకు యేసు వారిని గద్దించాడు. వారికీ లేఖనమును గూర్చి, మరియు లేఖనమును వివరించుటను గూర్చి తెలుసు, కానీ వారు లేఖనానుసారముగా మార్పుచెందలేదు. యేసు ఇలా సెలవిచ్చాడు, "వారు బోధిస్తారుగాని, దానిని ఆచరణలో పెట్టరు" (మత్తయి 23:3). ప్రసంగము ఆరాధన అయితే, మనము బోధించు సత్యముల ద్వారా సంఘ కాపరులమైన మనము మార్పు

చెందుతాము. ఫలితంగా, మనము బోధించు ప్రజల హృదయములు మరియు జీవితములను మార్చుటకు దేవుడు మన ద్వారా మాట్లాడతాడు.

### ప్రసంగీకుడు పరిశుద్ధాత్మతో నింపబడాలి.

ప్రసంగము ఆరాధన అయితే, ప్రసంగీకుడు పరిశుద్ధాత్మతో నింపబడాలి. నిజమైన శక్తి కొరకు ఆరాధనలోని ఇతర విషయములన్నీ పరిశుద్ధాత్మ మీద ఆధారపడు విధముగానే, ఒక ప్రసంగీకుడు కూడా ప్రభావవంతముగా ఉండుటకు దేవుని ఆత్మ చేత అభిషేకించబడాలి.

» 2 కోరింత్తీ. 3:3-18ని చదవండి.

సిద్ధపాటు అను మన ఉత్తమమైన బలిని మనము ప్రసంగములోనికి తీసుకొని వస్తాము; అయితే, మన సిద్ధపాటు పూర్తైన తరువాత, ప్రసంగములో శక్తి పరిశుద్ధాత్మ ద్వారా కలుగుతుంది. పరిశుద్ధాత్మ శక్తి లేకుండా, మనము మనస్సుతో మాట్లాడవచ్చు, మనము సంఘమును మెప్పించవచ్చు, మరియు మనము మంచి విషయములను బోధించవచ్చు, కాని మనము జీవితములను మార్చలేము.

**చెకప్**

మీ ప్రసంగము బైబిలానుసారమైన ఆరాధన కార్యముగా ఉన్నదా? ఒక వ్యక్తి మీ ప్రసంగమును తరచుగా వినుచున్నట్లయితే, వారు సమతుల్యమైన బైబిలానుసారమైన సత్యమును వినగలరా?

## ఆరాధనలో అపాయములు: వాక్యము దాని స్థానమును కోల్పోవుట

అనేకమంది విశ్వాసుల అనుదిన జీవితములో బైబిలు దాని స్థానమును కోల్పోయింది. విచారకరముగా, అనేక సంఘముల యొక్క వారపు ఆరాధనలో కూడా అది దాని స్థానమును కోల్పోయింది. ఆదిమ సంఘము కీర్తనలను పాడగా, నేడు కొన్ని సంఘములు ఎలాంటి బైబిలు విషయములేని పాటలను పాడుతున్నాయి.

లేఖనమును బహిరంగముగా చదువుట ఆధునిక అవసరతలను గూర్చి మాట్లాడదు అని సమకాలీన ఆరాధన ఉద్యమములోని కొందరు నాయకులు భావిస్తారు. ఒక సుపరిచితమైన సంఘ కాపరి ఈ మధ్య కాలములో తన ప్రసంగమును విశ్లేషించమని సంఘములోని స్టాఫ్ ను కోరాడు. అతడు చాల ఎక్కువ బైబిలును ఉపయోగించుచున్నాడని వారు అతనికి చెప్పారు! “మీరు మీ ప్రసంగమును బైబిలు మీద ఆధారితము చేయుట మంచిదే, కాని మీరు ఔచిత్యమైన విషయములను గూర్చి త్వరగా మాట్లాడుట ఆరంభించకపోతే, మేము వినుట మానివేస్తాము.” బైబిలు నేటి ప్రజలకు ఔచిత్యమైనది అని సంఘములోని స్టాఫ్ వారు భావించలేదు!

ఆరాధన నాయకులముగా, ఆరాధనలో లేఖనము యొక్క కేంద్ర స్థానమును మనము కొనసాగించాలి. ఆరాధనలో, ప్రార్థన మరియు స్తుతి పాటల ద్వారా మనము దేవునితో మాట్లాడతాము. మన ఆరాధన శైలితో నిమిత్తము లేకుండా, ఆరాధనలో దేవుని వాక్యము యొక్క కేంద్ర స్థానమును మనము ఎన్నడును కోల్పోకూడదు.

» నెహెమ్యా 8 వ అధ్యాయమును సమీక్షించండి. ధర్మశాస్త్రమును చదువుటకు ప్రజలు విలువనిచ్చారు అని చూపు ప్రతి మాటను ఉపయోగించి ఒక జాబితాను సిద్ధపరచండి. దానిని నేడు మీ ఆరాధనలో లేఖన అధ్యయనముతో పోల్చండి. మీ ఆరాధనలో లేఖనము యొక్క ప్రభావమును పెంచు ఒక ఆచరణాత్మక అడుగును గూర్చి చర్చించండి.

## ఆరాధనలో ప్రార్థన యొక్క ప్రాముఖ్యత

కేతి[63] ఒక సమర్పణగల క్రైస్తవురాలు. ఆమె స్కూల్ లో ఉన్నప్పుడు కూడా, ప్రతి ఉదయమున దేవునితో ఏకాంతముగా సమయమును గడిపేది. ఉదయానే టిఫిన్ చేయుటకు ముందు, ఆమె బైబిలు మరియు ప్రార్థనలో సమయమును గడిపేది.

అయితే ఇప్పుడు ఆమె నలుగురు పిల్లలకు తల్లి కాబట్టి, ప్రార్థన మరియు బైబిలు అధ్యయనము కష్టమవుతున్నాయి. ఒక బిడ్డ ఇంకా శిశువే, మరియు కేతిని రాత్రి పూట లేపుతుంటుంది. పిల్లలు లేచుటకు ముందు ప్రతి ఉదయమున పడక మీద నుండి లేచుటను కేతి కష్టముగా భావిస్తుంది. రాత్రివేళ, ప్రార్థన మరియు బైబిలు మీద దృష్టిపెట్టుటకు ఆమె బాగా అలసిపోతుంది.

ఆదివారము వచ్చినప్పుడు కేతి సంతోషిస్తుంది. ప్రతి ఆదివారమున, ఆరాధన సమయములో ఆమె ఆత్మీయ శక్తిని పొందుతుంది, కాని వారములోని మిగిలిన రోజులలో ఆమె నిరుత్సాహమును ఎదుర్కొంటుంది. ఆమె ఆత్మీయ జీవితము పూర్తిగా విఫలమైపోయింది అని ఆమె భావిస్తుంది.

» ఆమె ఆత్మీయ జీవితమును గూర్చి కేతికి ఒక ఆచరణాత్మక సలహాను ఇవ్వండి.

ఆరాధనలో లేఖనము యొక్క అధ్యయనముతో ఈ పాఠమును మనము అరంభించము. ఆరాధనలో ప్రార్థనను గూర్చి అధ్యయనము చేస్తూ మనము కొనసాగిద్దాము. లేఖనములో, దేవుడు మనతో మాట్లాడతాడు; ప్రార్థనలో, మనము దేవునికి స్పందిస్తాము. లేఖనము మరియు ప్రార్థన మన ఆరాధనలో మిళితమైపోవాలి.

## బైబిలానుసారమైన ఆరాధనలో బహిరంగ మరియు వ్యక్తిగత ప్రార్థన

కీర్తనల గ్రంథము యూదుల ఆరాధనకు పాటల పుస్తకముగా ఉన్న విషయమును మనము చూశాము. అది యూదుల ఆరాధనకు "ప్రార్థనా పుస్తకముగా" కూడా ఉండినది. కీర్తనలలో బహిరంగ ఆరాధన కొరకు ప్రార్థనలు మరియు వ్యక్తిగత ప్రార్థనలు ఉండినవి. యూదుల ఆరాధనకు బహిరంగ మరియు వ్యక్తిగత ప్రార్థనలు రెండు ప్రాముఖ్యమైనవిగా ఉండెను.

---

63 Kathy's story is borrowed from Keith Drury, *The Wonder of Worship,* (Fishers, IN: Wesleyan Publishing House, 2002), 17.

ఇంటి యొద్ద, నమ్మకమైన యూదులు రోజుకు మూడుసార్లు ప్రార్థన చేశారు (దానియేలు 6:10).[64] అనేక కీర్తనలు వ్యక్తిగత ప్రార్థనలుగా ఉన్నవి. వీటిని ప్రార్థనలో **మేముకు** బదులుగా **నేను** అను మాట యొక్క ఉపయోగము ద్వారా గుర్తించవచ్చు. వ్యక్తిగత ప్రార్థన కొరకు కీర్తనలకు కొన్ని ఉదాహరణలు ఏవనగా:

- 18వ కీర్తన – కృతజ్ఞత ప్రార్థన
- 32వ కీర్తన – క్షమాపణ కొరకు ఆనంద ప్రార్థన[65]
- 38వ కీర్తన – మారుమనస్సు ప్రార్థన
- 41వ కీర్తన – కనికరము కొరకు ప్రార్థన
- 51వ కీర్తన – మారుమనస్సు ప్రార్థన
- 88వ కీర్తన – శ్రమల కాలములో విలాపము
- 116వ కీర్తన – దేవుడు చూపిన శ్రద్ధను బట్టి కృతజ్ఞత పాట

దేవాలయములో, యూదా అరాధకులు బహిరంగ ప్రార్థనలో కూడుకునేవారు. దేవాలయ ప్రతిష్ఠ దినమున, ప్రజల మీద దేవుని కటాక్షము కలుగునట్లు సొలొమోను జాతీయ ప్రార్థనను నడిపించాడు (2 దిన. 6). యెషయా దేవుని సందేశమును యూదా దేశమునకు తెలిపాడు: “నా మందిరము సమస్తజనులకు ప్రార్థనమందిరమన బడును” (యెషయా 56:7). చెర కాలము తరువాత, సమాజమందిర ఆరాధన ధర్మశాస్త్ర అధ్యయనము మరియు ప్రార్థన మీద దృష్టిపెట్టింది. సమాజమందిరములో కూడికలు కొన్ని ప్రార్థనలతో ఆరంభమైనవి.

హెబ్రీయుల ప్రార్థనా విధానము ఆదిమ సంఘములో కూడా కొనసాగింది. మొదటి శతాబ్దపు క్రైస్తవులు తమ ఇండ్ల యొద్ద రోజుకు మూడుసార్లు ప్రార్థించేవారు. ఆరాధన కొరకు క్రైస్తవులు కూడుకొనినప్పుడు, వారు ఒకే శరీరముగా ప్రార్థించేవారు. ప్రతి ఆరాధన కూడికలో పరలోక ప్రార్థన భాగముగా ఉండేది. ప్రతి ఆరాధన కూడికలో ఇతర ప్రార్థనలు కూడా అర్పించబడేవి.

> **“చాలా మంది క్రైస్తవులు వ్యక్తిగత ధ్యాన సమయములను పాటించరుగాని వాటిని నమ్ముతారు.”**
>
> **కీత్ డ్రూరి**

## నేటి ఆరాధనలో ప్రార్థన

బైబిలు ఆరాధనలో ప్రార్థన ప్రాముఖ్యమైయుంటే, నేడు మన ఆరాధనలో కూడా ప్రార్థన ప్రాముఖ్యమైయుండాలి. బహిరంగ మరియు వ్యక్తిగత ప్రార్థనలు రెండు ప్రాముఖ్యమైయున్నవి.

**వ్యక్తిగత ప్రార్థన** మనలను ద్రాక్షవల్లితో జతపరచి, మన ఆత్మీయ జీవితములకు పోషణను ఇస్తాయి. వ్యక్తిగత ప్రార్థన లేకపోవుట అనేక సంఘములలో ఆత్మీయ శక్తి యొక్క లేమిని వివరిస్తుంది. తన భూలోక పరిచర్య కాలములో యేసుకు వ్యక్తిగత ప్రార్థనా సమయము అవసరమైయుంటే, ఆత్మీయ పోషణ మరియు పరిచర్యలో శక్తి కొరకు ప్రార్థన మీద మనము ఇంకా ఎంత ఎక్కువగా ఆధారపడవలసియున్నది.

---

64 నమ్మకమైన యూదుల మధ్య దానియేలు ఆచరణ సాధారణంగా కనిపించేది.

65 ఈ కీర్తన బహుశా 51 వ కీర్తనలో దావీదు పశ్చాత్తపపడిన వెంటనే వ్రాయబడియుండవచ్చు.

**బహిరంగ ప్రార్థన** ఆరాధనలో ఒక ప్రాముఖ్యమైన మూలకమైయున్నది. కొన్ని సంఘములు ప్రార్థనకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తాయి. ఒక సంఘ కాపరి ఇలా చెబుతూ తమ సంఘములో బహిరంగ ప్రార్థనల యొక్క కొరతను సమర్థించాడు, "వారి కన్నులు మూయబడియున్నప్పుడు మీరు ప్రజల ఆసక్తిని ఆకర్షించలేరు."[66] దేవుని సంతోషపరచుట కంటే మనుష్యులను సంతోషపరచుట ప్రాముఖ్యమైయున్నదని అతడు నమ్మాడు.

సామూహిక ప్రార్థన, క్రైస్తవ్యము కేవలం నన్ను గూర్చి మరియు దేవునితో నా సంబంధమును గూర్చినది అను అబద్ధ ఆలోచనను సరిచేస్తుంది. మనము ప్రార్థనా విన్నపములను వినుచు, సామూహిక ఆరాధనలో పాలుపంచుకొనుచుండగా, తోటి క్రైస్తవుల బలహీనతలు, మానసిక గాయములు, మరియు జీవిత పరిస్థితులను గూర్చి మనకు అవగాహన కలుగుతుంది. సంఘములోని సభ్యులు ఏక శరీరమైయున్నారు అని సామూహిక ప్రార్థన మనకు జ్ఞాపకము చేస్తుంది. దేవుడు శరీరముగా సంఘమును గూర్చి పట్టించుకుంటాడు అని సామూహిక ప్రార్థన మనకు జ్ఞాపకము చేస్తుంది.

ఆరాధన కూడిక అంతటిలో లేఖనమును ఉపయోగించవలసియున్న విధముగానే, ఆరాధన కూడిక అంతటిలో ప్రార్థనను కూడా మనము చేయవలసియున్నది. మన కూడికలో దేవుని సన్నిధిని ఆహ్వానించు ఆరంభ ప్రార్థన నుండి, ప్రజల యొక్క అవసరతల కొరకు గురిగల ప్రార్థనా సమయము, లోకములో పరిచర్య చేయుటకు సభ్యులు వెళ్లుచుండగా చేయు చివరి ఆశీర్వాద ప్రార్థన వరకు, ప్రార్థన మన ఆరాధనలో భాగమైయుండాలి.

## ఆరాధనలో ప్రార్థనను కేంద్రముగా చేయుట

ప్రార్థనను బహిరంగ ఆరాధనలో అర్థవంతమైన భాగముగా చేయగల కొన్ని ఆచరణాత్మకమైన విధానములు ఏవి? ఆరు ఆచరణాత్మక సలహాలు ఇక్కడ ఇవ్వబడినవి.

> "క్రైస్తవ జీవితములో ఒక ముఖ్యమైన విషయము అనుదినము ఆరాధనను అనుభవించుట మరియు మన వ్యక్తిగత ఉనికికి కేంద్రముగా దేవుని ఘనపరచుట."
>
> డెన్నిస్ కిన్లా

### మీ వ్యక్తిగత ప్రార్థనా జీవితమును బలపరచుకొనుడి

అతడు లేక ఆమె మొదట ఆరాధించకుండా ఇతరులను ఆరాధనలోనికి నడిపించుటకు ఏ ఒక్కరు సిద్ధపడలేరు. అతడు లేక ఆమె వ్యక్తిగతముగా ప్రార్థించకుండా ఇతరులను బహిరంగ ప్రార్థనలో నడిపించుటకు ఏ ఒక్కరు కూడా సిద్ధపడలేరు. వ్యక్తిగత ప్రార్థనా జీవితమును అభివృద్ధి చేసుకున్నప్పుడే మనము బహిరంగ ప్రార్థనను చేయుటకు సిద్ధపడతాము. ఒక ఆరాధన నాయకునిగా, అనుదిన వ్యక్తిగత ప్రార్థన క్రమశిక్షణకు మిమ్మును మీరు సమర్పించుకోండి.

---

66 Quoted in Keith Drury, *The Wonder of Worship,* (Fishers, IN: Wesleyan Publishing House, 2002), 28.

## ఎలా ప్రార్థించాలో నేర్చుకోండి

యేసు శిష్యులు “మాకు ప్రార్థనను నేర్పుము” (లూకా 11:1) అని ఆయనను అడిగారు. జవాబుగా, పరలోక ప్రార్థన అను ఒక మాదిరికరమైన ప్రార్థనను యేసు బోధించాడు. ప్రార్థనను నేర్చుకోవచ్చు.

కొంత వరకు, ప్రతి దేవుని బిడ్డకు ప్రార్థన స్వభావికముగా వస్తుంది; అయితే, ప్రార్థనను నేర్చుకోవచ్చు కూడా. ఒక యౌవ్వన బిడ్డ మాట్లాడు పాఠములను తీసుకోకుండానే మాట్లాడుట నేర్చుకుంటాడు. అయితే, ఒక బిడ్డ ఎదుగుచుండగా, వారు భాషను, మాటలను, మరియు సరియైన వాక్యములను నేర్చుకుంటుంది. ఇదే విధముగా, ఒక యౌవ్వన క్రైస్తవుడు స్వభావికముగా దేవునితో మాట్లాడగోరతాడు, కాని మనము విశ్వాసములో ఎదుగుచుండగా, ప్రార్థనను గూర్చి మనకున్న అవగాహన మరియు మర్యాద బలపడుతుంది.

ప్రార్థనను గూర్చి వ్రాయబడిన పుస్తకములు ప్రార్థనను గూర్చి మీకున్న అవగాహనను బలపరచగలవు. ప్రతి క్రైస్తవునికి ఉపయోగపడు కొన్ని ప్రార్థనను గూర్చిన ప్రఖ్యాతిగాంచిన పుస్తకములు ఏవనగా:

- *Power Through Prayer* by E.M. Bounds
- *With Christ in the School of Prayer* by Andrew Murray
- *Mighty Prevailing Prayer* by Wesley Duewel

## లేఖనములోని మాటలను ప్రార్థించండి

లేఖనము తప్ప ప్రార్థనను నేర్చుకొనుటకు మరొక ఉత్తమమైన స్థలము లేదు. ప్రార్థనకు మొట్టమొదటి పాటశాల బైబిల్. కీర్తనలు మరియు ఇతర బైబిలు ప్రార్థనలు ప్రభావవంతముగా ప్రార్థించుటను మనకు నేర్పుతాయి. సంఘ చరిత్ర అంతట, గొప్ప క్రైస్తవులు తమ ప్రార్థనలను లేఖనముతో నింపియున్నారు. బైబిలులోని కొన్ని గొప్ప ప్రార్థనలు ఏవనగా:

- ***కొనియాడు పార్థనలు***. నిర్గమ. 15:1-18, 1 సమూ. 2:1-10, 1 దిన. 29:11-20, లూకా 1:46-55, లూకా 1:68-79, I తిమోతి 6:15-16, మరియు ప్రకటన 4:8-5:14.

- ***ఒప్పుకోలు ప్రార్థనలు***. ఎజ్రా 9:5-15, కీర్తనలు 51, మరియు దానియేలు 9:4-19.

- ***విజ్ఞాపన ప్రార్థనలు***. ఆది. 18:23-33, నిర్గమ. 32:11-14, ఎఫెసీ. 1:15-23, మరియు ఫిలిప్పీ. 1:9-11.

## దేవునితో సహవాసము చేయుట మీద దృష్టిపెట్టుడి

చాలాసార్లు, మన ప్రార్థన దేవునికి కేవలం విన్నపములను చేస్తుంది. కొందరు దేవునికి కొన్ని విన్నపముల పట్టికను ఇస్తారు, నిన్నటి విన్నపములకు జవాబు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతారు, తరువాత “ఆమెన్” చెబుతారు. నిజమైన ప్రార్థన కేవలం కొన్ని విన్నపముల జాబితాగా మాత్రమే ఉండకూడదు; ప్రార్థన దేవునితో సహవాసమైయున్నది.

పరలోక ప్రార్థన ప్రార్థన కొరకు ఒక మాదిరిని ఇస్తుంది (మత్తయి 6:9-13). పరలోక ప్రార్థనలో ఈ విషయములు ఉన్నాయి:

- **స్తుతి**: "పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక."
- **సమర్పణ**: "నీ రాజ్యమొచ్చును గాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు, భూమియందును నెరవేరుగాక."
- **విన్నపము**: "మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము."
- **ఒప్పుకోలు**: "మా ఋణస్తులను మేము క్షమించియున్న ప్రకారము, మా ఋణములను క్షమించుము."
- **నడిపింపు కొరకు ప్రార్థన**: "మమ్మును శోధనలోనికి తేక, కీడు నుండి తప్పించుము:"
- **స్తుతి**: "ఏలయనగా రాజ్యము, బలము, మహిమ సదా నీవైయున్నది, ఆమెన్."

చాలామంది క్రైస్తవులు యేసు ఇచ్చిన మాదిరికరమైన ప్రార్థనలోని ప్రతి భాగమును కలిగియున్న నాలుగు-భాగముల పద్ధతిని అనుసరిస్తారు: స్తుతి, ఒప్పుకోలు, కృతజ్ఞత, మరియు విన్నపము.

## స్తుతి

ప్రార్థనలో ఎన్నడును స్తుతులను మరియు స్తోత్రములను విసర్జించకూడదు. స్తుతించుటతో ఆరంభించుట ద్వారా, మన ప్రార్థనలు కేవలం సహాయము కొరకు విన్నపములు మాత్రమే కాకుండా ఉండునట్లు చూస్తాము. కీర్తనలు స్తుతుల మీద ఆధారపడియున్న ప్రార్థనకు మాదిరిని ఇస్తాయి. విలాప కీర్తనలలో కూడా స్తుతి ఉంటుంది. ప్రార్థన నిజమైన ఆరాధన అయితే, దానిలో దేవుని స్తుతించుట భాగమైయుంటుంది.

## ఒప్పుకోలు

మనము దేవుని చూసినప్పుడు (స్తుతి), మనలను మనము చూసుకుంటాము అని యెషయా 6 వ అధ్యాయము తెలియజేస్తుంది. దేవుని యొక్క పరిపూర్ణ శుద్ధత యొక్క వెలుగులో మనలను మనము చూచుకున్నప్పుడు, ఒప్పుకొనుట కొరకు మనకున్న అవసరతను మనము గ్రహిస్తాము. ఎంత పరిపక్వత కలిగిన క్రైస్తవుడైనా, దేవునితో అతని నడక ఎంత లోతుగా ఉన్నను ఏ క్రైస్తవుడు ఇలా చెప్పు స్థాయికి చేరకూడదు, "నేను ఒప్పుకోవలసిన పని లేదు. న పూర్ణత సంపూర్ణమైనది." యేసు తన శిష్యులతో ఇలా అన్నాడు, "మేము మాకచ్చియున్న ప్రతి వానిని క్షమించుచున్నాము గనుక మా పాపములను క్షమించుము; మమ్మును శోధనలోనికి తేకుము అని ప్రార్థించుడి" (లూకా 11:4). నిజమైన ఆరాధనలో ఒప్పుకోలు భాగమైయుంటుంది.

## కృతజ్ఞత

స్తుతి దేవుని వ్యక్తిత్వమును బట్టి ఆయనను స్తుతిస్తుంది; కృతజ్ఞత మన లోకములో దేవుడు చేయుచున్న కార్యమును బట్టి ఆయనను స్తుతిస్తుంది. శ్రేష్ఠమైన ప్రతి యీవి, సంపూర్ణమైన ప్రతి వరము పైనుండి వస్తుంది అని కృతజ్ఞత గుర్తిస్తుంది (యాకోబు 1:17). కృతజ్ఞతలో, మన జీవితములో ఆయన చేసిన కార్యమును బట్టి మనము దేవునికి కృతజ్ఞతలు తెలుపుతాము. పదిమంది కుష్టువ్యాధిగలవారి యొక్క కథ కృతజ్ఞత యొక్క ప్రాముఖ్యతను మనకు తెలియజేస్తుంది (లూకా 17:12-19).

## విన్నపము

పరలోక ప్రార్థనలో, దేవుడు తన పిల్లల యొక్క విన్నపములను గౌరవిస్తాడు అని యేసు చూపాడు. దేవుడు ఒక సాధారణ పౌరుని యొక్క అవసరతలను పట్టించుకొని ఒక భూసంబంధమైన నాయకుని వంటివాడు కాడు. బదులుగా, దేవుడు తన పిల్లలకు మంచి వరములను ఇచ్చుటయందు సంతోషించు ఒక పరిపూర్ణమైన తండ్రి. పరలోక ప్రార్థనలో, సాధారణ అవసరతల కొరకు ("మా అనుదిన ఆహారము మాకు దయచేయుము") మరియు ఆత్మీయ నడిపింపు కొరకు ("మమ్ము ను శోధనలోనికి తేకుము") ప్రార్థించాలని మనము ప్రోత్సహించబడితిమి.

పరలోక ప్రార్థనలో, మనము విన్నపములను చేసినప్పుడు మన చిత్తమును దేవుని చిత్తముకు సమర్పించుకొనుటను మనము నేర్చుకుంటాము. నమ్మ పిల్లలముగా, ఆయన చిత్తము పరిపూర్ణమైనది అని మనము నేర్చుకుంటాము; ఆయన "కాదు" అని చెప్పుట మన మేలు కొరకే. ప్రార్థన అనునది మన చిత్తమును చేయునట్లు దేవుని బలవంతము చేయు ఒక మాయా పరికరము కాదు. ప్రార్థన అనునది మనలను దేవుని చిత్తమునకు సంతోషముగా లోబడునట్లు చేయు ఒక ఆత్మీయ క్రమశిక్షణ.

## మీ ప్రాధాన్యతలను దేవుని ప్రాధాన్యతలతో జతకలుపుము

ప్రార్థన చాలాసార్లు మన కొరకు ప్రాముఖ్యమైయున్న విషయమును తెలియజేస్తుంది. మన నిజాయితీగల ప్రార్థనలను పురికొల్పునది ఏమిటి, శారీరిక అవసరతలా లేక ఆత్మీయ అవసరతలా?

థెస్సలొనీకయలో ఉన్న క్రైస్తవుల కొరకు తాను చేసిన ప్రార్థనలో, పౌలు ఇలా వ్రాశాడు, "అందువలన మన దేవునియొక్కయు ప్రభువైన యేసు క్రీస్తుయొక్కయు కృపచొప్పున మీయందు మన ప్రభువైన యేసు నామమును, ఆయనయందు మీరును మహిమనొందునట్లు, మేలుచేయవలెనని మీలో కలుగు ప్రతి యాలోచనను, విశ్వాసయుక్తమైన ప్రతి కార్యమును బలముతో సంపూర్ణముచేయుచు, మనదేవుడు తన పిలుపునకు మిమ్మును యోగ్యులుగా ఎంచునట్లు మీకొరకు ఎల్లప్పుడును ప్రార్థించుచున్నాము." (2 థెస్సలొనీకయులకు 1:11-12) వారి జీవితములలో దేవుడు తన చిత్తమును నెరవేర్చాలని పౌలు ఆశించాడు. ఈ క్రైస్తవులు హింసింపబడుతున్నారు, అయితే దేవుడు వారిని శ్రమలలో నుండి విడిపించాలని పౌలు ప్రార్థించలేదు. బదులుగా, వారి ద్వారా ప్రభువైన యేసు నామము మహిమపరచబడాలని అతడు ప్రార్థించాడు.

మన విన్నపములు మన ప్రాధాన్యతలను చూపు విధముగానే, మన కృతజ్ఞత కూడా మన ప్రాధాన్యతలను చూపుతుంది. మన కృతజ్ఞతలు చాలా వరకు భౌతిక ఆశీర్వాదముల కొరకు అయితే, మనము భౌతిక ఆశీర్వాదములకు ఎక్కువ విలువనిచ్చువారము కావచ్చు. మన కృతజ్ఞతలు చాలా వరకు మన ఆత్మీయ జీవితములో దేవుడు చేయు సహాయము కొరకు అయితే, మనము ఆత్మీయ ఎదుగుదలకు ఎక్కువ విలువనిస్తాము.

థెస్సలొనీకయుల కొరకు తాను చేసిన ప్రార్థనలో, పౌలు దేవునికి కృతజ్ఞతలు తెలిపాడు ఎందుకంటే వారి విశ్వాసము బహుగా వృద్ధిచెందుతుంది, మరియు వారు ఒకరిపట్ల ఒకరు కలిగియున్న ప్రేమ ఎదుగుచుండినది (2 థెస్స. 1:3). అతని కృతజ్ఞతలకు ముఖ్య కారణము తాత్కాలిక ఆశీర్వాదముల కొరకు కాదు; వారి ఆత్మీయ ఎదుగుదలను బట్టి అతడు బహుగా కృతజ్ఞతలు తెలిపాడు. మీరు కృతజ్ఞతలు తెలుపుటకు అతి పెద్ద కారణము ఏమిటి, ఆర్థిక ఆశీర్వాదమా లేక మీ జీవితములో ఆత్మీయ ఎదుగుదలా?

## దేవునితో మాట్లాడండి, సంఘ ప్రజలతో కాదు

లేఖనము ద్వారా, దేవుడు సంఘముతో మాట్లాడతాడు. ప్రార్థనలో, సంఘము దేవునితో మాట్లాడుతుంది. బహిరంగ ప్రార్థనా సమయము నాయకుడు తాను చెప్పాలని కోరు మాటలను ప్రజలకు చెప్పు (ప్రార్థన ద్వారా) సమయము కాదు! ప్రార్థన దేవునితో మాట్లాడుతుంది.

నిజమైన ఆరాధన ఆత్మతో ఎలా ప్రార్థించాలో యేసు తన శిష్యులకు తెలిపాడు:

> మరియు మీరు ప్రార్థనచేయునప్పుడు వేషధారుల వలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజమందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము; వారు తమ ఫలము పొంది యున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్లి తలుపువేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థనచేయుము; అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు; మీరు వారివలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును (మత్తయి 6:5-8).

నిజమైన ప్రార్థన దేవుని లేక సంఘమును మెప్పించుటకు ప్రయత్నించదు; అది సులువుగా మరియు స్పష్టముగ మన పరలోకపు తండ్రితో మాట్లాడుతుంది.

» మీ వ్యక్తిగత ప్రార్థనా జీవితములో ఎదుగుటకు మీరేమి చేయగలరు? మీ సంఘములోని బహిరంగ ఆరాధనలో మీరు ప్రార్థనను ఒక అర్థవంతమైన భాగముగా ఎలా చేయగలరు?

## దేవుని వాక్యమునకు ప్రతిస్పందనగా కానుక

ప్రార్థన అనునది దేవుని వాక్యమునకు స్వాభావిక స్పందన అయ్యున్నది. ఇందుచేతన, లేఖన అధ్యయనము మరియు ప్రసంగము తరువాత మనము ప్రార్థన చేయాలి. ప్రార్థనలో, దేవుని వాక్యము నుండి మనము స్వీకరించిన సత్యమునకు మనము స్పందిస్తాము; మనలను మనము విధేయతకు సమర్పించుకుంటాము.

కానుక కూడా దేవుని వాక్యమునకు ప్రతిస్పందన అయ్యున్నది. పాత నిబంధనలో, బలి (అర్పణ లేక కానుక) అనునది ధర్మశాస్త్రమునకు (దేవుని వాక్యమునకు) ఆరాధకుడు ఇచ్చిన స్పందన అయ్యుండెను. క్రొత్త నిబంధనలో, మన సర్వమును దేవునికి సమర్పించుకొనుటకు కానుక గురుతుగా ఉన్నది.

కానుక అనునది ఆరాధనలో భాగమైయున్నది. అర్పణలతో ఆయన సన్నిధికి రమ్మని కీర్తనకారుడు ఆరాధకులను పిలచాడు (కీర్తనలు 96:8). హెబ్రీ పత్రిక రచయిత ఆరాధనను ఇచ్చుటతో జతపరచాడు; “ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవుని కిష్టమైనవి” (హెబ్రీయులకు 13:16). వారు పౌలుకు ఇచ్చిన బహుమానము పరిమళ సువాసనగల అర్పణ అని, దేవునికి అంగీకారయోగ్యమైన బలి అని అతడు ఫిలిప్పీయులకు చెప్పాడు (ఫిలిప్పీ. 4:18).

## ఆరాధనలో ఇచ్చుట అను వేదాంతశాస్త్రము

చాలామంది సంఘస్తులు కానుకలను సంఘ నిర్వహణ కొరకు ఇచ్చు ధనముగా ప్రధానముగ పరిగణిస్తారు. ఇది కానుకను ఒక ఆత్మీయ ఆరాధన కర్యముగాగాక ఓకే ఆర్థిక లావాదేవీగా చేస్తుంది. క్రైస్తవ ఉగ్రాణాధిపత్యమును ఆరాధనలో భాగముగా అర్థము చేసుకోవాలి. మన ఇచ్చు వేదాంతశాస్త్రములో ఈ క్రింది నియమములలో ప్రతిది భాగమైయుండాలి.

### ఆరాధనలో ఇచ్చుట కృప ద్వారా పురికొల్పబడుతుందిగాని, భయము ద్వారా కాదు.

ఆరాధన కార్యముగా ఇచ్చుట దేవుని కృపకు చూపు కృతజ్ఞత ద్వారా పురికొల్పబడుతుంది. యెరూషలేములో అవసరతలో ఉన్న క్రైస్తవులకు సహాయము చేయుటకు ఇవ్వమని పౌలు కొరింథీయులను కోరాడు. అతడు వారిని ఇలా భయపెట్టలేదు, "మీరు ఏదో ఒక రోజున సహాయం అవసరమవుతుంది కాబట్టి మీరు ఇవ్వాలి." బదులుగా, అతడు తన విన్నపమును స్తోత్రముతో ముగించాడు, "చెప్ప శక్యము కాని ఆయన వరమునుగూర్చి దేవునికి స్తోత్రము" (2 కొరింథీయులకు 9:15). దేవుడిచ్చిన కృపావరమునకు కృతజ్ఞతగా వారి ఇచ్చుట పురికొల్పబడుతుంది. ఒక అర్పణ నిజమైన ఆరాధన అయితే, అది సుముఖతగల హృదయములో నుండి పుడుతుంది.

### ఆరాధనలో ఇచ్చుట ప్రతిఫలము ద్వారా పురికొల్పబడదుగాని, ప్రేమ ద్వారా పురికొల్పబడుతుంది.

నిజమైన ఆరాధన **దేవుని యెడల ప్రేమ** ద్వారా పురికొల్పబడుతుందిగాని, ప్రతిఫలము కొరకు ఆశ ద్వారా కాదు. ధన కానుకలు మనలను మనము దేవునికి అర్పించుకొనుటకు చిహ్నముగ ఉన్నవి. పౌలు మాసిదోనియాలో ఉన్న క్రైస్తవులను మెచ్చుకున్నాడు ఎందుకంటే వారు "మొదట ప్రభువునకును, దేవుని చిత్తమువలన మాకును, తమ్మును తామే అప్పగించుకొనిరి" (2 కొరింథీ. 8:5). వారి బహుమతులు దేవుని యెడల మరియు వారి ప్రాంతమునకు సువార్తకు తెచ్చిన అపొస్తులుల యెడల వారు కలిగియున్న ప్రేమకు చిహ్నముగా ఉన్నవి.

సరికాని కారణముల కొరకు సంగీతము లేక ఇతర ఆరాధన కార్యములు చేయుట సాధ్యమైన విధముగానే, ఇచ్చుట కూడా దేవుని యెడల ప్రేమ ద్వారాగాక ప్రతిఫలము కొరకు ఆశించుట ద్వారా పురికొల్పబడగలదు. వారిచ్చు ధన కానుకలకు దేవుడు ఆర్థిక ఆశీర్వాదములను ఇస్తాడు అని కొందరు సువార్తికులు వాగ్దానము చేస్తారు. లేఖన భాగములను బైబిలు నేపథ్యములో నుండి తీసుకొని మరల్చుట ద్వారా, దేవునికి ఇచ్చు కానుకలకు నూరంతల ఫలితము ఉంటుంది అని వారు వాగ్దానము చేస్తారు. ఆ విధముగా ఇచ్చుట ప్రేమగల ఆరాధన కార్యము కాదుగాని, అది లాటరీలో జాక్పోట్ కొట్టుటకు ఆశించు సార్వత్రిక లాటరీ టికట్ ను పోలియున్నది! బైబిలు ఎక్కడ కూడా ఈ విధముగా ఇచ్చుటను మెచ్చుకోదు.

బదులుగా, మరియ ఇచ్చినదానిని బైబిలు మెచ్చుకుంటుంది. ఆమె యేసును అభిషేకించినప్పుడు, ఆమె కనుచూపుమేరలో ఎలాంటి ప్రతిఫలము కనిపించలేదు. ఆమె తాను పొదుపు చేసుకొనినదానిని ఫలితము ఆశించకుండా ధారపోసింది. ఆమె చేస్తున్న ఆ వృధాను చూసి శిష్యులకు కూడా కోపం వచ్చింది. కేవలం యేసు మాత్రమే ఆమె వరమును చూసి, ఆమెను మెచ్చుకున్నాడు, ఆ బహుమానము ప్రేమ ద్వారా మాత్రమే పురికొల్పబడినది (మత్తయి 26:6-13).

ఆరాధనలో ఇచ్చుట కేవలం దేవుని ప్రేమ ద్వారా మాత్రమే పురికొల్పబడదుగని, **ఇతరుల యెడల ప్రేమ** ద్వారా కూడా పురికొల్పబడుతుంది. నిజమైన ప్రేమ మాటల కంటే గొప్పది అని యోహాను తన పాఠకులకు జ్ఞాపకము చేశాడు; అది క్రియలు. పౌలు యెడల ఫిలిప్పీయులు కలిగియుండిన ప్రేమ వారి ఇచ్చుటలో కనిపిస్తుంది. ఇతరుల యెడల విశ్వాసి కలిగియుండు ప్రేమ ఇచ్చుటలో కనబడుతుంది.

> ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము (1 యోహాను 3:17-18).

### ఆరాధనలో ఇచ్చుట ఔదార్యముగా ఉంటుందిగాని, పిసినారితనముగా ఉండదు.

ఇలా చెబుతూ పౌలు కొరింథీ సంఘమును ఔదార్యముగా ఇవ్వమని సవాలు చేశాడు, "అట్టి ఔదార్యమువలన మాద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును." వారి ఔదార్యము వారు దేవునికి తెలుపు కృతజ్ఞతల వ్యక్తీకరణ అయ్యున్నది. "ఏలయనగా ఈ సేవనుగూర్చిన పరిచర్య పరిశుద్ధుల అక్కరలకు సహాయము కలుగజేయుట మాత్రము కాకుండ, అనేకులు దేవునికి చెల్లించు కృతజ్ఞతాస్తుతుల మూలముగా విస్తరించుచున్నది" (2 కొరింథీయులకు 9:11-12). ఇచ్చుట నిజమైన ఆరాధనగ ఉండుటకు, అది ఔదార్యము కలిగి ఉండాలి.

### ఆరాధనలో ఇచ్చుట తగ్గింపు స్వభావము ద్వారా పురికొల్పబడుతుందిగాని, గర్వము ద్వారా కాదు.

» మత్తయి 6:1-4ను చదవండి.

కొండ మీద ప్రసంగములో, ఇచ్చుటకు సరికాని హేతువులను గూర్చి యేసు హెచ్చరించాడు. కొందరు ఇతరుల నుండి మెప్పును పొందుటకు ఇస్తారు; వారి ప్రతిఫలము మెప్పు. "వారు తమ ప్రతిఫలమును పొందుకొనియున్నారు." కొందరు మౌనముగా ఇస్తారు, మరియు వారి తగ్గింపును బట్టి తమను తాము ఘనపరచుకుంటారు; వారి ప్రతిఫలము స్వయం-సంతృప్తి. యేసు ఇలా సెలవిచ్చాడు, "నీ కుడిచెయ్యి చేయునది నీ యెడమచేతికి తెలియకయుండవలెను." మీ ఔదార్యమును బట్టి మిమ్ము్మను మీరే మెచ్చుకోవద్దు. బదులుగా, మీ పరలోకపు తండ్రి మిమ్ము్మను చూచి ఆయనకు నచ్చిన విధముగా మీకు ప్రతిఫలమిచ్చుటకు ఆయనకు అవకాశం ఇవ్వండి.

## ఆనందముగా ఇచ్చుటను గూర్చిన కథ

జాన్ వెస్లీ తన గది కొరకు మంచి చిత్రములను కొనుట పూర్తిచేసిన వెంటనే పని మనిషి అతని ద్వారము యొద్దకు వచ్చింది. ఆ రోజు చాలా చలిగా ఉంది మరియు ఆమె కేవలం ఒక పలచటి గౌను మాత్రమే ధరించియున్నది. ఒక కోటు కొనుక్కొనుట కొరకు ఆమెకు డబ్బు ఇచ్చుట కొరకు అతడు తన జేబులో చేతులు పెట్టాడు, మరియు అతని యొద్ద ఎక్కువ డబ్బు లేదని గ్రహించాడు. "ఈ పేదరాలిని చలి నుని కాపడగల వస్త్రములను కొనుటకు ఉపయోగపడు డబ్బుతో నేను నా గోడలను అలంకరించాను."

పేదలకు ఇచ్చుటకు ధనమును పోగుచేయుటకు వెస్లీ తన ఖర్చులను తగ్గించుకొనుట ఆరంభించాడు. తన దినచర్యలో, ఒక సంవత్సరము తన ఆదాయం £30 కాగా, అతడు £28 ఖర్చుపెట్టాడు, కాబట్టి £2 అతని యొద్ద ఇతరులకు ఇచ్చుటకు మిగిలినది. తరువాత సంవత్సరము, ఆదాయము రెండింతలు అయ్యింది, అయినప్పటికీ

అతడు £28 ఉపయోగించి జీవించాడు మరియు £32 ఇతరులకిచ్చాడు. మూడవ సంవత్సరములో, అతని ఆదాయం £90 అయ్యింది; మరలా అతడు £28 ఖర్చుపెట్టుకొని, £62 ఇతరులకు ఇచ్చాడు. నాలుగవ సంవత్సరములో, అతడు £120 సంపాదించాడు, మరలా £28తో జీవించి, £92ను పేదలకు ఇచ్చాడు.

క్రైస్తవులు కేవలం దశమభాగమును ఇచ్చుట మాత్రమేగాక, ఇంకా ఎక్కువ ఇవ్వాలని వెస్లీ ప్రకటించాడు. ఆదాయము ఎదుగుచున్న కొలది, మనము ఇతరులకు ఇచ్చుట కూడా పెరగాలని అతడు నమ్మాడు. అతడు దీనిని తన జీవితకాలమంతా ఆచరించాడు. అతని ఆదాయము కొన్ని వేల పౌండ్లు అయినప్పుడు కూడా, అతడు సామాన్యముగా జీవించి, మిగిలిన ధనమును ఇతరులకు ఇచ్చివేశాడు. ఒక సంవత్సరము అతని ఆదాయం £1,400 దాటింది. £30 తన యొద్ద ఉంచుకొని, మిగిలిన ధనమంతటిని అతడు ఇచ్చివేశాడు.[67] అతడు £100 కంటే ఎక్కువ ఏనాడూ ఉంచుకోలేదు అని అతడు చెప్పాడు. అతడు తన జీవిత కాలములో సంపాదించిన £30,000లో చాలా వరకు ఇతరులకు ఇచ్చివేశాడు.[68]

ఈ కథ యొక్క ఉద్దేశ్యము పేదలకు ఇచ్చుటను గూర్చి హేతుబద్ధముగా ఆజ్ఞాపించుట కాదు! దేవునికి సంతోషముగా మరియు హృదయపూర్వకముగా విధేయత చూపుట ఇక్కడ ముఖ్య విషయమైయున్నది. దేవుడు ప్రతి ఒక్కరికి జాన్ వెస్లీ సంపాదించినంత ఆదాయమును ఇవ్వడు; జాన్ వెస్లీ ఇచ్చిన విధముగా ఇచ్చుటకు కూడా దేవుడు ప్రతి ఒక్కరిని పిలువడు. "నేను ఇతరులు ఇచ్చుచున్నంత ఇస్తున్నానా?" అనునది ఇక్కడ పరీక్ష కాదు. "నేను సంతోషముగా దేవునికి విధేయత చూపుతూ ఇస్తున్నానా?" అనునది ఇక్కడ పరీక్షించవలసిన విషయమైయున్నది. త్యాగపూరితముగా ఇచ్చుట ద్వారా ఆరాధించుటకు దేవుడు మనలను పిలుచుచున్నాడు.

## ఇచ్చు అభ్యాసము

ఇచ్చుట ఆరాధన కార్యము కాబట్టి, ఆరాధన ఆత్మకు సహాయపడు విధానములలో కానుకలను సేకరించాలి. క్రింద ఇవ్వబడిన ఆచరణాత్మక ఆలోచనలను పరిగణించండి.

### కానుకలలో ఉద్ఘాటన అవసరతల మీదగాక, ఆరాధన మీద ఉండాలి.

అనేకమంది క్రైస్తవులు కానుకలను సంఘ అవసరతలు తీర్చుటకు మార్గముగా భావించుటకు కారణము, కానుకలు పట్టునప్పుడు సంఘ అవసరతల మీద ఉద్ఘాటన ఉంచబడుతుంది! ఒక ఆర్థిక సంక్షోభం మనము ఇలా చెప్పునట్లు మనలను పురికోల్పితే ఇది ఇంకా తీవ్రమవుతుంది, "సంఘమునకు మూతవేయబడుతుంది" లేక దాతృత్వముతో ఇవ్వని యెడల "మనము మిషనరీని పంపలేము." కొన్నిసార్లు సంఘ కాపరి కానుకలను అడిగినందుకు క్షమాపణ కోరతాడు; "మేము మిమ్ములను డబ్బు కొరకు అడగకుండా ఉంటే బాగుండు." బదులుగా, కానుక అనునది సంతోషముగా కృతజ్ఞతలు తెలుపుటకు వ్యక్తీకరణగా ఉండాలి.

---

67 నేటితో పోల్చిచూస్తే, ఇది $200,000 సంపాదించి, $5000 తన వద్ద ఉంచుకొని మిగిలినదంతా ఇచ్చివేయుటను పోలియున్నది. తన జీవిత కాలములో, నేటి ధనముతో పోల్చితే వెస్లీ సంపాదించిన ధనములో $30,00,000 ఇతరులకు ఇచ్చివేశాడు.

68 This story is adapted from Charles Edward White, "Four Lessons on Money from One of the World's Richest Preachers" Christian History 19 (Summer 1988): 24. Available at https://christianhistoryinstitute.org/uploaded/50cf76d05900d6.14390582.pdf July 22, 2020.

కానుక పట్టునప్పుడు, ఉద్ఘాటన ఆరాధన మీద ఉండాలి. కానుక యొక్క ఉద్దేశ్యమును ఆరాధకునికి జ్ఞాపకము చేస్తూ ఒక లేఖన భాగమును ఉపయోగించి కానుకను పరిచయం చేయవచ్చు. 2 కొరింథీ. 8:9, 2 కొరింథీ. 9:7, నిర్గమ. 25:2, అపొ. 20:35, మరియు యోహాను 3:16 వంటి వాక్యభాగములు ఇచ్చుటకు నిజమైన పురికొల్పు వైపుకు చూపుతాయి.

### కానుక అనునది స్వయంగా ఆరాధన కూడికలో భాగమైయుండాలి.

కొన్ని సంస్కృతులలో, కూడికలో కాకుండా ఇతర సమయములలో ప్రజలను కానుకలను ఇవ్వమని ప్రోత్సహించుట కూడా చాలా సాధారణమైన విషయం. ఇది అందరికి చూపుటను నివారించుటకు లేక కూడికలో సమయమును ఆదా చేయుటకు చేయబడుచున్నప్పటికీ, ఇది ఇచ్చుటను ఆరాధన నుండి వేరు చేసే ప్రమాదం ఉంది. కానుకలను ఆరాధనలో భాగముగా పరిగణించుట, ఆరాధకులు ఇచ్చుటను ఒక ఆరాధన కార్యముగా అర్థము చేసుకొనుటలో సహాయము చేస్తుంది.

కానుక మనము దేవునికి ఇచ్చు ప్రతిస్పందన అయ్యున్నది కాబట్టి, ప్రసంగమునకు ముందుగాక ప్రసంగమునకు తరువాత మీరు కానుక పట్టుటను పరిగణించవచ్చు. "ఆయన వాక్యమునకు స్పందిస్తూ మేము దీనిని దేవునికి ఇచ్చుచున్నాము" అని ఇది సూచిస్తుంది.

### తల్లిదండ్రులు ఆరాధనలో ఇచ్చు కార్యమును పిల్లలకు పరిచయం చేయాలి.

మన పిల్లలకు మనము పాడుటను, ప్రార్థించుటను మరియు లేఖనము చదువుటను మరియు ప్రసంగమును వినుటను నేర్పు విధముగానే, మన పిల్లలకు మనము ఆనందముగా ఇచ్చుటను నేర్పించాలి. ఇచ్చుట అనునది ఆనందముగా చేయు స్తుతి కార్యము అని మన పిల్లలు నేర్చుకొనుచుండగా, వారు కూడా ఆరాధకులు అవుతారు.

### కానుకల సమయములోని సంగీతము ఆరాధన అయ్యుండాలి.

కానుక ఆరాధన అయ్యుంటే, కానుకల సమయములో సంగీతము కూడా ఆరాధన అయ్యుండాలి. ఈ సంగీతము కేవలం సంగీతము కావచ్చు లేక పాట కావచ్చు; అది సోలో పాట కావచ్చు లేక సంఘముగా కలిసి పాడుట కావచ్చు; అది మౌనముగా, ధ్యానపూర్వకమైనది కావచ్చు లేక సంతోషముగా, ఉత్సాహముగా పాడునది కావచ్చు; శైలితో నిమిత్తము లేకుండా, అది ఆరాధనలో భాగమైయుండాలి. కానుకల సమయములో సంగీతము అందించువారు, ఒక ఆరాధన నాయకుడు ఆత్మీయ నడిపింపు కొరకు ప్రార్థించు విధముగానే ఆత్మీయ నడిపింపు కొరకు ప్రార్థించాలి. ఆరాధనలో ఏ భాగమును కూడా తేలికగా తీసుకోకూడదు.

### కానుక తరువాత సమర్పణ ప్రార్థన ఉండాలి.

కానుక దేవునికి ఇచ్చు బహుమానము కాబట్టి, కానుక తరువాత సమర్పణ ప్రార్థనను చేయాలి. ఇది ఆరాధకునికి ఇచ్చుట వెనుక ఉద్దేశ్యమును అందించి, ఇచ్చుట ఆరాధనగా ఉన్నది అనుటకు ఒక దృశ్య ఆదారమును ఇస్తుంది.

### సంఘ నాయకులు ప్రజలు ఇచ్చు బహుమానములకు మంచి ఉగ్రాణాధిపతులుగా ఉండాలి.

కానుకల ద్వారా, ఆరాధకులు తమబహుమతులను సంఘ నాయకుల పర్యవేక్షణకు అప్పగించుచున్నారు. సంఘ నాయకులు బహుమతులను జాగ్రత్తగా కాపాడాలి. డబ్బు ఉపయోగించబడిన విధానమును గూర్చి సంఘమునకు లెక్క అప్పగించుట, కానులకు దేవుని పని కొరకు ఉపయోగించబడుచున్నవి అని చూపుతుంది. ఇది ఇచ్చుటను ప్రోత్సహించి, సంఘ నాయకత్వములో నిజాయితీలేకుండా ఉండు శోధనను తగ్గిస్తుంది. క్రైస్తవ నాయకుల మీద అంతగా నమ్మకముంచని ఈ లోకములో, మనలను మనము నిర్దోషులముగా చూపుకొనుటకు మనము చేయగలిగినదంతా చేయాలి.

కానుక అనునది కేవలం సంఘ అవసరతలను తీర్చుట కొరకు మాత్రమే కాదు; అది ఒక ఆరాధన కార్యము. ఆయన వాక్యము ద్వారా, దేవుడు తనను తాను ఆరాధకులకు బయలుపరచుకున్నాడు. మనము సంతోషకరమైన హృదయములతో ఇవ్వబడు త్యాగపూరిత బహుమతులతో స్పందిస్తాము. ఇది నిజమైన ఆరాధన.

### చెకప్

మీ సంఘములోని ప్రజలు ఇచ్చుచున్నప్పుడు ఆరాధించుచున్నట్లు భావిస్తారా, లేక వారు కేవలం సంఘ అవసరతల కొరకు డబ్బు ఇచ్చుచున్నారా? కానుకను ఒక ఆరాధన కార్యముగా చేయుటకు ఎలాంటి ఆచరణాత్మక అడుగులను మీరు వేయగలరు?

## ప్రభువు బల్ల

» మీ సంఘము సంస్కారమును ఆచరించుటను చర్చించండి. మీరు ఎంత తరచుగా ప్రభువు బల్లను జరుపుకుంటారు? మీరు సంస్కారమును ఆచరించినప్పుడు, అది ఆరాధనలో ముఖ్య భాగముగా ఉంటుందా?

దేవుడు **వ్రాయబడిన** వాక్యములో (లేఖనమును చదువుటలో) మరియు **పలుకబడిన** వాక్యములో (ప్రకటించు వాక్యములో) బయలుపరచబడిన విధముగానే, ఆయన **కనుపరచబడిన** వాక్యమైన ప్రభువు బల్లలో కూడా తనను తాను బయలుపరచుకున్నాడు.[69] ప్రభువు బల్ల యేసు యొక్క ప్రాయశ్చిత్త మరణమునకు జ్ఞాపకము మరియు ఆయన పునరుత్థానమును వేడుకగ జరుపుకొనుట అయ్యున్నది. ప్రభురాత్రి భోజనము పస్కా పండుగతో సంబంధము కలిగియున్నది, కానీ అది క్రొత్త నిబంధనలో ఆరంభించబడినది.

> "ప్రభువు బల్ల అనునది తన ప్రజలతో దేవుడు నియమించిన సమయము. క్రీస్తుతో ఈ నియామక సమయమును పాటించువారు, నిశ్చయముగా ఆయన వారిని కలుసుకొనుటకు వస్తాడని నమ్మవచ్చు."
>
> ఫ్రాన్క్లిన్ సెగ్లేర్ మరియు రండాల్ బ్రాడ్లీ

» మత్తయి 26:17-30 మరియు 1 కొరింథీ. 11:17-34ను చదవండి.

ప్రభువు బల్లను గూర్చి క్రొత్త నిబంధనలో సువార్తలలోను, కొరింథులోని సంఘమునకు పౌలు ఇచ్చిన హెచ్చరికలలోను మనము చూస్తాము.



ప్రభువు బల్లను ఆచరించుటను గూర్చి తరచుగా మూడు ప్రశ్నలు తలెత్తుతాయి.

- ప్రభువు బల్ల యొక్క అర్థము ఏమిటి?
- ఎంత తరచుగా ప్రభువు బల్లను ఆచరించాలి?
- ప్రభువు బల్లను ఎలా ఆచరించాలి?

69 Franklin M. Segler and Randall Bradley, *Christian Worship: Its Theology and Practice* (Nashville: B&H Publishing, 2006), 178

## ప్రభువు బల్ల యొక్క అర్థము ఏమిటి?

సంస్కారమును ఆచరించుట ఆరాధనలో ఒక అర్థవంతమైన భాగమైయున్నది.[70] కొరింథులో ఉన్న సంఘమునకు వ్రాస్తూ, ప్రభువు బల్లలో మనము ఇలా చేస్తాము అని పౌలు చూపాడు:

1. మనము క్రీస్తు మరణమును వెనుదిరిగి చూస్తాము ("మీరు ప్రభువు మరణమును ప్రకటించుచున్నారు").
2. మనము క్రీస్తు యొక్క రాకడ కొరకు ఎదురుచూస్తాము ("ఆయన తిరిగివచ్చువరకు").

మనము సంస్కారమును జరుపుకొనుచుండగా, మనము అయన బలిని జ్ఞాపకము చేసుకొని, ఆయన వాగ్దానము చేసిన రాకడ కొరకు ఎదురుచూస్తాము. సంస్కారములోని వస్తువులు క్రీస్తు శరీరము మరియు రక్తమును సూచిస్తాయి మరియు మనము ప్రభువు మరణములో పాలుపంచుకొనుటను అవి మనకు జ్ఞాపకము చేస్తాయి. "మనము దీవించు ఆశీర్వచనపు పాత్ర లోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొను టయేగదా? –మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా?" (1 కొరింథీయులకు 10:16). ప్రభువు బల్ల అనునది సిలువవేయబడిన తిరిగిలేచిన ప్రభువు యొక్క కొనసాగు సన్నిధికి బలమైన చిహ్నముగా ఉన్నది.

## ఎంత తరచుగా ప్రభువు బల్లను ఆచరించాలి?

లేఖనము లేక సంఘ చరిత్ర ఏదియు ఈ ప్రశ్నకు ఖచ్చితమైన జవాబును ఇవ్వదు. ఆదిమ సంఘములో ప్రభువు బల్లను ప్రతి ఆదివారము తీసుకున్నట్లు కనిపిస్తుంది. నేడు, కొన్ని సంఘములు సంస్కారమును ప్రతి వారము, మరికొన్ని సంఘములు సంవత్సరమునకు ఒకటి లేక రెండు సార్లు ఆచరిస్తాయి.

ప్రభువు బల్ల ఆరాధనలో గౌరవనీయమైన కార్యముగా మిగిలియున్నంత వరకు, ప్రతి వారము ఆరాధనలో బైబిలును చదువుట లేఖనము యొక్క ప్రాముఖ్యతను తగ్గించని విధముగానే, ప్రభువు బల్లను తరచుగా ఆచరించుట దాని యొక్క అర్థమును తగ్గించదు.

## ప్రభువు బల్లను ఎలా ఆచరించాలి?

"అయోగ్యమైన రీతిలో" తినుట మరియు త్రాగుటను గూర్చి పౌలు కొరింథీయులను హెచ్చరించాడు (1 కొరింథీ. 11:27).[71] క్రైస్తవులకు దాని యొక్క ప్రాముఖ్యతకు యోగ్యమైన విధముగా ప్రభువు బల్లను ఆచరించుటకు కొన్ని ఆచరణాత్మక అడుగులు మనకు సహాయము చేయగలవు.

---

70 Image: "The Lord's Supper" taken by Allison Estabrook on Oct. 14, 2022, retrieved from https://www.flickr.com/photos/sgc-library/52476662295/, licensed under CC BY 4.0.

71 KJVలోని "అయోగ్యముగా త్రాగుట" అను మాట కొన్నిసార్లు ఒక వ్యక్తి ప్రభువు బల్ల విషయములో అయోగ్యుడు అని సూచించునట్లు అనువదించబడింది. అయితే, "అయోగ్యమైన రీతిలో" అనునది ఉత్తమమైన అనువాదముగా ఉన్నది. యేసు త్యాగమునకు ఏ ఒక్కడు అర్హుడు కాడు. కొరింథులో సరిచేయవలసిన సమస్య ఒక ఆరాధకుని యొక్క అయోగ్యతను సరిచేయుట కాదుగాని, ఈ పవిత్రమైన భోజనమును వారు అమర్యాదగా, అయోగ్యమైన రీతిలో తీసుకొనుట అయ్యున్నది.

### సంస్కారము అనునది ఆరాధన కూడికలో ఒక కేంద్ర భాగముగా ఉండాలిగాని, ఒక అదనపు కార్యముగా ఉండకూడదు.

ప్రభువు బల్లను ఆచరించుటకు స్వాభావిక సమయము ప్రసంగము తరువాత అయ్యున్నది. ఈ సందర్భములో, ప్రసంగము మనలను ప్రభువు బల్లను గూర్చిన లోతైన అవగాహనలోనికి నడిపించాలి. ఇది సూటిగా ప్రభువు బల్లను గూర్చి మాట్లాడు ప్రసంగమును బోధించుట ద్వారా కావచ్చు, లేక దానికి సంబంధించిన ఒక అంశము మీద మాట్లాడుట ద్వారా కావచ్చు (విమోచన, ప్రాయశ్చిత్తము, కృప, శిష్యరికము). ప్రభువు బల్లను తరచుగా జరుపుకొను సంఘములు, ప్రతి కూడిక యొక్క అంశము సంస్కారమును గూర్చినదిగా ఉండుట యుక్తము కాదు. అయితే, సంస్కారమును ఆచరించుట మరియు దానికి ముందు జరిగిన కార్యక్రమము మధ్య స్పష్టమైన సంబంధము ఉండాలి.

### సంస్కారము ఒక పవిత్రమైన మరియు ఆనందకరమైన సన్నివేశము అయ్యున్నది.

సంస్కారము పవిత్రమైన రీతిలో స్వపరీక్ష చేసుకొని, దేవుని కృపను గూర్చి సంతోషముగా వేడుక చేసుకొను సమయమైయున్నది. ఈ భోజనము ప్రభువు మరణము జ్ఞాపకము చేసుకొనుటకు చేయబడుతుంది అను విషయములో దీని యొక్క పవిత్రత ప్రతిబింబించబడుతుంది. ఆచరించుటలోని ఆనందము ప్రభువు రాకడను గూర్చిన వాగ్దానములో ప్రతిబింబించబడుతుంది.

అప్పుడప్పుడు, సంస్కారములో పునరుత్థానమును బట్టి ఆనందించుట మరియు క్రీస్తు రాకడ కొరకు ఎదురుచూచుట ప్రధానమైన దృష్టిగా ఉండవచ్చు. ఇతర సమయములలో, యేసు మరణము యొక్క పవిత్రత మరియు స్వపరీక్ష యొక్క ప్రాముఖ్యత మీద దృష్టిపెట్టవచ్చు. ఈ రెండు విషయములో దీనిని ఆచరించుటలో భాగమైయున్నవి.

ప్రభువు బల్ల దేవుని కృప ద్వారా సాధ్యపరచబడినది కాబట్టి మనము సంస్కారములో ఆనందిస్తాము. ప్రభువు బల్లలో, కృప మాత్రమే మనకు రక్షణను అనుగ్రహిస్తుంది అని మనము జ్ఞాపకము చేసుకుంటాము. మనము సంస్కారము యొక్క పవిత్రతను గుర్తిస్తాము, ఎందుకంటే ప్రభువు బల్లలో మన పాలుపంపులు పాపము నుండి పారిపోవుట పట్ల సమర్పణను సూచిస్తాయి. ప్రభువు బల్లలో, ప్రతి ఆరాధకుడు తనను తాను పరీక్షించుకోవాలి.

### సంస్కారము సంఘము యొక్క ఐక్యతను ప్రతిబింబించాలి.

సంఘము యొక్క ఐక్యత కొరకు ఉద్దేశించబడిన ఆజ్ఞ అయిన సంస్కారము, కొన్నిసార్లు విభజనకు కారణమవుతుంది అను విషయం చాలా విచారకరం. ప్రభువు బల్ల ఆచరించబడు విధానమును గూర్చి భిన్నత్వములు (వ్యక్తిగత గిన్నెలు, అందరికి ఒకే గిన్నె, గిన్నెలో రొట్టెను ముంచుట) మరియు ఎవరు పాలుపంచుకోగలరు అను విషయమును గూర్చి భిన్నత్వములు (నమ్మిన విశ్వాసులందరు, కేవలం బాప్తిస్మము పొందిన విశ్వాసులు, స్థానిక సంఘములోని సభ్యులు మాత్రమే) సంఘముల మధ్య విభజనలకు దారితీసాయి.

వారు ఒకే రొట్టెలో పాలుపంచుకొనుచున్న విధముగా, వారు ఏక శరీరముగా ఉండాలని పౌలు కొరింథీ సంఘమునకు జ్ఞాపకము చేశాడు. "మన మందరము ఆ యొకటే రొట్టెలో పాలుపుచ్చుకొనుచున్నాము; రొట్టెయొక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము" (1 కొరింథీయులకు 10:17).

సంస్కారములో, ఆరాధన ప్రాధమికమైనది, మిగిలినవన్నీ తరువాత విషయములని మనము గుర్తుంచుకోవాలి. సంఘము సువార్తలు మరియు 1 కొరింథీ పత్రికకు అనుగుణంగా ఉన్న ఆచారములను పాటించాలి. అయితే, ప్రభువు బల్లను ఏ విధముగా ఇచ్చినప్పటికీ, అది విభజనలను కలిగించునదిగా ఉండకూడదు. ప్రభువు బల్లలో, మనము దేవుని కుటుంబము యొక్క ఐక్యతను జరుపుకుంటాము.

## ముగింపు: ఆరాధన యొక్క బలమైన ప్రభావము

ఆరాధన ప్రాముఖ్యమేనా? ఒక సామాన్యమైన వ్యక్తి ప్రార్ధనలో ఆరాధించినప్పుడు ఏమి జరుగుతుందో చూపు 1945లో జరిగిన ఈ సాక్ష్యమును వినండి.

రెండవ ప్రపంచ యుద్ధము సమయములో, జపాను దేశము నుండి అమెరికాలో స్థిరపడి బౌద్ధ మతము నుండి మారుమనస్సుపొందిన ఒక విద్యార్థి బయ్లోర్ విశ్వవిద్యాలయములో ఉజ్జీవమునకు కారకుడయ్యాడు. రెయిజి హోషికాజి తన విద్యాలయ ఫీజును కట్టుటకు పాచిపని చేసేవాడు. అతడు తరగతి గదులను శుభ్రం చేయుచుండగా, ప్రతి బల్ల దగ్గర అతడు ప్రార్ధించుట ఆరంభించాడు.

కొన్ని వారముల పాటు ప్రార్ధన చేసిన తరువాత ఒక రోజున, రెయిజి తరగతిలో కూర్చొనియున్నప్పుడు, తన తోటి విద్యార్ధులను గూర్చి గొప్ప భారము కలిగి మొకాళ్ళూని యేడ్చుచు ప్రార్ధించుట ఆరంభించాడు. "రెయిజికి ఏమైయ్యింది?" అని విద్యార్ధులు అడిగారు. రెయిజికి ఏమి కాలేదు; అతని కుర్చీ అతనికి బలిపీఠం అయ్యింది.

రెయిజి చేసిన ప్రార్ధనల ద్వారా, బయ్లోర్ విశ్వవిద్యాలయములో మరియు అక్కడ నుండి టెక్సాస్ రాష్ట్రమంతా ఉజ్జీవము వ్యాపించింది. అక్కడ నుండి నైరుతి అమెరికా ప్రదేశమంతా ఉజ్జీవమును తీసుకొనివెళ్లుటకు కొన్ని డజన్ల విద్యార్ధులైన సువార్తికులు బయ్లోర్ క్యాంపస్ విడచి వెళ్లారు. ప్రార్ధన ఆరాధనలో ప్రాముఖ్యమైన భాగమైయున్నది. మనము ఆరాధించినప్పుడు, దేవుని శక్తి ద్వారా మన లోకము మార్చబడుతుంది.

## పాఠం 7 సమీక్ష

1. మన ఆరాధనలోని ప్రతి భాగములో లేఖనమును చేర్చుట ద్వారా మనము ఆరాధనలో లేఖనమును కేంద్రముగా చేయవచ్చు.

2. లేఖనము ఆరాధనలో కేంద్రముగా ఉన్నది కాబట్టి, దానిని స్పష్టముగా, వ్యక్తపరచు విధముగా, మరియు అధ్యయనమును తాజాగ ఉంచునట్లు విభిన్నమైన రీతిలో మనము చదవాలి.

3. ప్రసంగము ఆరాధనలో భాగమైయున్నది కాబట్టి:

    - ప్రసంగము కొరకు జాగ్రత్తగా సిద్ధపడుట అవసరమైయున్నది.
    - ప్రసంగము సంఘ ప్రజల నుండి ప్రతిస్పందనను కోరుతుంది.
    - ప్రసంగము ప్రసంగీకుని నుండి ప్రత్యుత్తరమును కోరుతుంది.
    - ప్రసంగీకుడు పరిశుద్ధాత్మతో నింపబడాలి.

4. బహిరంగ ఆరాధనలో ప్రార్థనను అర్థవంతమైన భాగముగా చేయుటకు ఆచరణాత్మక మార్గములు:

- మీ వ్యక్తిగత ప్రార్థనా జీవితమును బలపరచుకోండి.
- ఎలా ప్రార్థించాలో నేర్చుకోండి.
- లేఖనములోని మాటలను ప్రార్థించండి.
- దేవునితో సహవాసము చేయుట మీద దృష్టిపెట్టండి.
- మీ ప్రాధాన్యతలను దేవుని ప్రాధాన్యతలతో అనుసంధానము చేయండి.
- సంఘ ప్రజలతో కాదు, దేవునితో మాట్లాడండి.

5. కానుక ఆరాధనలో భాగమైయున్నది కాబట్టి:

- ఇచ్చుట అనునది భయము ద్వారాగాక, కృప ద్వారా పురికొల్పబడాలి.
- ఇచ్చుట అనునది ప్రతిఫలము కొరకుగాక, ప్రేమ ద్వారా పురికొల్పబడాలి.
- ఇచ్చుట అనునది పిసినారితనముతో గాక, ఔదార్యముతో నిండియుండాలి.
- ఇచ్చుట అనునది గర్వముతో గాక, తగ్గింపు ద్వారా పురికొల్పబడాలి.
- మనము కానుకలను సేకరించు విధానం ఆరాధన ఆత్మకు తోడ్పడాలి.

6. ప్రభువు బల్ల

- వెనుదిరిగి క్రీస్తు మరణమును చూస్తుంది.
- క్రీస్తు రాకడ కొరకు ఎదురుచూస్తుంది.
- యోగ్యమైన రీతిలో దీనిని ఆచరించాలి.
- పవిత్రమైన మరియు సంతోషకరమైన రీతిలో దీనిని ఆచరించాలి.
- సంఘము యొక్క ఐక్యతను ప్రతిబింబించు విధముగా దీనిని ఆచరించాలి.

## పాఠం 7 అభ్యాసములు

1. ఆరవ పాఠములో, మీరు ఐదు విభిన్నమైన అంశములను గూర్చి పాటలను ఎంపికచేసుకున్నారు. ఈ ఐదు అంశముల కొరకు, ఆ అంశమును గూర్చి మాట్లాడు 3-4 లేఖన భాగములను కనుగొనండి. తరువాత పాఠములో మీరు ఒక ఆరాధన కూడికను రూపొందించుచుండగా మీ జాబితాలు ఉపయోగించబడతాయి.

    - దేవుని స్వభావమును గూర్చి 3-4 వచనములు
    - యేసు మరియు ఆయన మరణ పునరుత్థానములను గూర్చి గూర్చి 3-4 వచనములు
    - పరిశుద్ధాత్మ మరియు సంఘమును గూర్చి గూర్చి 3-4 వచనములు
    - దేవుని ప్రజలను సమర్పణగల, పరిశుద్ధమైన జీవితము కొరకు పిలచు 3-4 వచనములు
    - సువార్త ప్రకటన మరియు పరిచర్యను గూర్చి 3-4 వచనములు

2. తరువాత పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠం ఆధారముగా మీరు ఒక పరీక్ష వ్రాయవలసియుంటుంది. సిద్ధపాటు కొరకు పరీక్ష ప్రశ్నలను జాగ్రత్తగా అధ్యయనం చేయండి.

## పాఠం 7 పరీక్ష

1. ఆరాధనలో లేఖనము యొక్క ప్రాముఖ్యతను చూపు మూడు ఉదాహరణలను ఇవ్వండి.

2. లేఖనము ఉపయోగించబడగల ఆరాధనలోని మూడు భాగముల పేర్లను ఇవ్వండి.

3. ప్రసంగము *ఆరాధన* అను నియమమునకు నాలుగు ఆచరణాత్మక అంతర్భావములను తెలుపండి.

4. బహిరంగ ఆరాధనలో ప్రార్థనను ఒక అర్థవంతమైన భాగముగా చేయుటకు మూడు ఆచరణాత్మక సూచనలను ఇవ్వండి.

5. ఆరాధించుచు ఇచ్చుటను గూర్చి నాలుగు వేదాంతశాస్త్ర నియమాలను వ్రాయండి.

6. ఇచ్చుటను ఒక ఆరాధన కార్యముగా చేయుటకు నాలుగు ఆచరణాత్మక ఆలోచనలను వ్రాయండి.

7. 1 కొరింథీ పత్రికలో గుర్తించబడిన ప్రభువు బల్లలోని రెండు విషయములను వ్రాయండి.

8. మీరు కంఠస్థం చేసిన మత్తయి 6:5-8ని వ్రాయండి.

## పాఠం 8

# ఆరాధన ప్రణాళికను సిద్ధపరచుట మరియు నడిపించుట

### పాఠ్య ఉద్దేశ్యములు

1. ఆరాధనను నడిపించుటకు ఆత్మీయముగ సిద్ధపడుట యొక్క ప్రాముఖ్యతను గుర్తించుట.
2. ఆరాధన కూడికలలో క్రమము మరియు అంశము యొక్క భూమికను అర్థము చేసుకొనుట.
3. క్రీస్తు శరీరము అంతటితో మాట్లాడు సమతుల్యమైన ఆరాధన కూడికల కొరకు ప్రణాళికను సిద్ధపరచుట.
4. ఆరాధన నాయకునిలో ఉండవలసిన లక్షణములను మెచ్చుకొనుట.
5. ఆరాధనను నడిపించుట మరియు నియంత్రించుట మధ్య ఉన్న తేడాను కనుగొనుట.
6. ప్రభావవంతమైన ఆరాధన నాయకత్వమునకు ఆచరణాత్మక అడుగులను అనువర్తించుట.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*2 దిన. 5:13-14ను కంఠస్థం చేయండి.*

## పరిచయం

» ప్రతి వారపు ఆరాధన కూడిక కొరకు ప్రణాళికను సిద్ధపరచుటకు మీరు ఎంత సమయమును గడుపుతారు? మీరు పాటలు మరియు ప్రసంగము మధ్య సంబంధము కనుగొంటారా? ఇట్టి విధముగా ప్రణాళికను సిద్ధపరచుట అవసరమా లేక ఈ విధముగా ముందుగానే ప్రణాళికను సిద్ధపరచుట ఆరాధనలో పరిశుద్ధాత్మ యొక్క స్వాతంత్ర్యమునకు ఆటంకము కలిగిస్తుందా?

విశేష అతిథుల కొరకు భోజనమును సిద్ధపరచుచున్న ఒక స్త్రీని గూర్చి ఊహించండి. అతిథులు భోజనానికి వచ్చినప్పుడు, ఆమె ఇలా చెప్పినది అనుకోండి, "భోజనమును సిద్ధపరచుటకు ఎక్కువ సమయమును గడుపుట నాకు ఇష్టం ఉండదు. ఇవిగో మిగిలిపోయిన రొట్టె, మాంసం, మరియు కూరలు ఇక్కడ ఉన్నాయి. వాటిని మీకు నచ్చిన విధముగా తినండి." విశేష అతిథులతో మీరు ఇలా చేస్తారా? ఖచ్చితముగా చేయరు! మీ అతిథులకు మీరు మీ ఉత్తమమైన దానిని ఇవ్వాలని కోరతారు.

ఒక సంఘ కాపరి ఆరాధనను దేవునికి కొరకు బహుమానముగ అర్పించగోరుచున్నాడు అని భావించండి. అతడు ఇలా అంటాడు, "ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుటకు ఎక్కువ సమయము గడుపుట నాకు ఇష్టం ఉండదు. నా ద్వారా మాట్లాడుటకు పరిశుద్ధాత్మకు నేను స్వాతంత్ర్యమును ఇవ్వగోరుచున్నాను, కాబట్టి నేను ఏ విధమైన ప్రణాళికనూ సిద్ధపరచను. ఆత్మ నన్ను నడిపించుటకు నేను అవకాశం ఇస్తాను."

చాలా-బాగా సిద్ధపరచిన ప్రసంగము లేక చక్కగా ప్రణాళిక సిద్ధపరచబడిన కూడిక ద్వారా పరిశుద్ధాత్మ కార్యము చేయలేడు అని కొందరు నాయకులు నమ్ముతారు. అయితే, ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుట యొక్క విలువను బైబిలు మనకు చూపుతుంది. దేవాలయములో ఆరాధించుటకు సంగీతకారులను జాగ్రత్తగా సిద్ధపరచుట నుండి, కొరింథు సంఘమునకు ఆరాధనను గూర్చి పౌలు ఇచ్చిన నిర్దేశముల వరకు, పరిచర్యలో నడిపించుట కొరకు ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను లేఖనము చూపుతుంది. ఎలాంటి వెల చెల్లించవలసిన అవసరతలేని కానుకను మనము అర్పించకూడదు. ఆరాధన దేవునికి మనము అర్పించు అర్పణ కాబట్టి, దేవుడు మన ఉత్తమమైన కానుకకు అర్హుడు.

ఈ పాఠములో మనము ఆరాధనను నడిపించుటలోని రెండు విషయములను చూద్దాము. మొదటిగా, ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుట యొక్క ప్రాముఖ్యతను మనము చదువుదాము. తరువాత, ఆరాధన కూడికలో ప్రభావవంతమైన నాయకత్వమును మనము చూద్దాము.

## ఆరాధన కూడిక కొరకు సిద్ధపరచుట

» నిర్గమ. 28-29 అధ్యాయములను చదవండి. ఇశ్రాయేలును ఆరాధనలో నడిపించువారు జాగ్రత్తగా సిద్ధపడిన విధానమును గమనించండి. ఆరాధనను నడిపించుటకు మీరు ఆత్మీయముగా, మానసికముగా, మరియు భావనాత్మకముగా ఎలా సిద్ధపడతారు?

## ఆరాధన నాయకుని సిద్ధపరచుట

ఆరాధన కూడిక కొరకు ప్రణాళికను సిద్ధపరచుట ప్రాముఖ్యమైయున్నది; **ఆరాధన నాయకుని** సిద్ధపరచుట ఇంకా ప్రాముఖ్యమైయున్నది. మనకు అనుభవము లేని చోట మనము ప్రజలను నడిపించలేము. ఇందువలన, ఇతరులను ఆరాధనలో నడిపించుటకు ముందు మనము మన హృదయములను సిద్ధపరచుకోవాలి.

> **"ఇతరులను రాజు యొక్క సన్నిధిలోనికి నడిపించు వ్యక్తి రాజు యొక్క దేశములోనికి దూరము వరకు ప్రయాణించి, తరచుగా ఆయన ముఖమును చూసినవానిగా ఉండాలి."**
>
> **చార్లెస్ స్పర్జెన్**

రెండవ పాఠములో, ఆరాధకుల కొరకు దేవుడు కోరిన అర్హతలను గూర్చి మనము చూశాము. శుద్ధమైన చేతులు మరియు పవిత్రమైన హృదయమును కలిగియుండమని దేవుడు తన ఆరాధకులను పిలచుచున్నాడు. ఆరాధన కూడిక కొరకు సిద్ధపడుటను ఆరంభించుటకు ముందు, ఆరాధన నాయకులముగా మనలను మనము సిద్ధపరచుకోవాలి. ఆరాధనను నడిపించుటకు మనము ఆత్మీయముగా సిద్ధపడాలి.

ప్రార్థన మరియు లేఖన అధ్యయనముతో ఆరాధన ప్రణాళికను సిద్ధపరచండి. మీ వ్యక్తిగత ఆత్మీయ అభివృద్ధి కొరకు దేవుని వాక్యములో సమయము గడపండి. ఆరాధన నాయకులు తరచుగా ఎదుర్కొనే ఒక అపాయము ఏమిటంటే, వారు వ్యక్తిగత ఆత్మీయ అభివృద్ధిని పణంగా పెట్టి పరిచర్య కొరకు సిద్ధపడుతుంటారు. ఇతరుల కొరకు ప్రసంగములను సిద్ధపరచుటకు బైబిలు చదువుతూనే, మన వ్యక్తిగత ఆత్మీయ అవసరతలతో మాట్లాడుటకు దేవుని వాక్యమునకు అనుమతినిచ్చుటలో విఫలమవుతుంటాము.

సంఘమునకు దేవుని వాక్యమును గూర్చి మాట్లాడు లేఖనములు మరియు పాటలను ఎన్నుకొనుటకు ముందు, దేవుని వాక్యము మరియు దేవుని ఆత్మ వ్యక్తిగతముగా మీతో మాట్లాడునట్లు అనుమతించుటకు సమయము కేటాయించండి. తరువాత ఆదివార ఆరాధన కొరకు మీరు ప్రణాళికను సిద్ధపరచుటను ఆరంభించినప్పుడు, ప్రజల యొక్క అవసరతలతో మాట్లాడు లేఖనములు, ప్రసంగ అంశము, మరియు సంగీతములోనికి మిమ్మును నడిపించమని దేవుని కోరండి.

### చెకప్

మీ జీవితములో ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిగత ఆరాధనను మీరు ఎలా అభివృద్ధిచేసుకోగలరు? మీరు ఎలాంటి ఆటంకములను ఎదుర్కొంటారు? ఆ ఆటంకములకు మీరు ఎలా స్పందిస్తారు?

## ఆరాధన కూడిక కొరకు ప్రణాళికను సిద్ధపరచుట[72]

తాను పరిచర్యను నేర్చుకొనిన సేవకుడైన లోయిడ్ జాన్ ఒగిల్వి యొక్క సిద్ధపాటును ఫ్రెడ్ బాక్ వర్ణించాడు. డా. ఒగిల్వి సంవత్సరమంతటి కొరకు తన ప్రసంగములను సిద్ధపరచేవాడు. చాలాసార్లు, జనవరిలో ఎన్నుకొనబడిన ప్రసంగ అంశము, జూలైలో ప్రకటించబడినప్పుడు సంఘములోని ప్రజల యొక్క అవసరతలకు చక్కగా సరిపోయేది. ఎందుకని? "మన దేవుడు నిన్న, నేడు, రేపు ఏకరీతిగా ఉన్న దేవుడు. ఆయనకు మన అవసరతలు ముందు నుండే తెలుసు, మన కంటే చాలా ముందే తెలుసు....మరియు మనము సిద్ధపడినప్పుడు మరియు క్రమమును అనుసరించినప్పుడు, అది మనలను పరిశుద్ధాత్మ కొరకు ఉపయోగకరమైన, అర్థమైన పాత్రగా చేస్తుంది."[73] మీ

72 Much of the content on planning worship comes from "The Nuts and Bolts of Worship Planning" available at http://worship.calvin.edu/resources/resource-library/the-nuts-and-bolts-of-worship-planning accessed July 22, 2020.

73 Lois and Fred Bock, *Creating Four-Part Harmony*, (Carol Stream: Hope Publishing, 1989), 43

కూడికలో ఎవరు హాజరవుతారో పరిశుద్ధాత్మకు తెలుసు; వారి అవసరతలతో మాట్లాడు పాటలు మరియు లేఖనముల వైపుకు ఆయన మిమ్ముని నడిపించగలడు.

బహుశా మీరు ఒకేసారి సంవత్సరము అంతటి కొరకు ప్రణాళిక రూపించవలసిన అవసరత లేకపోవచ్చు, కాని ఆరాధన కొరకు ప్రణాళికను కలిగియుండుట ప్రాముఖ్యమైయున్నది. జాగ్రత్తగా ప్రణాళికను సిద్ధపరచుట కూడిక సమయములో "తరువాత ఏమి జరుగుతుంది?" అని చింతించకుండా ఆరాధన మీద దృష్టి పెట్టుటకు మనకు అవకాశం ఇస్తుంది. మనము ప్రణాళికను సిద్ధపరచనప్పుడు, మనము గత వారము చేసినదాని మీద ఆధారపడునట్లు శోధింపబడతాము. ప్రణాళికను కలిగియుండుట మనము సృజనాత్మకముగా ఉండుటకు అవకాశమునిస్తుంది.

> **"క్రమములేకుండా అప్పటికప్పుడే కార్యములు చేయుట గలిబిలిని కలిగిస్తుంది, మరియు అప్పటికప్పుడే చేయు కార్యములు లేకుండా ఉండు క్రమము నిర్జీవముగా ఉంటుంది."**
>
> **ఫ్రాన్కిస్ సెగ్లర్ మరియు రండాల్ బ్రాడ్లీ**

### ఒక క్రమముతో ఆరంభించండి.

మనలో చాలామందిమి జీవితములో క్రమమును ఇష్టపడతాము. ఉదయకాలమున బ్రేక్ఫాస్ట్, సాయంకాలమున మనము డిన్నర్ చేయగోరతాము. మనము సాధారణంగా పుస్తకములను అక్కడక్కడ చదవకుండా, మొదటి అధ్యాయము నుండి చివరి వరకు చదువుతాము. ఏ ప్రయాణికుడు కూడా ఒక అంతర్జాతీయ విమానం ఎక్కి, పైలెట్ ఈ మాటలు చెప్పుటను వినుట ఇష్టపడడు, "ఈ రోజు ఎటు వెళ్లాలో మేము ఇంకా నిర్ణయించలేదు. ముందు టేక్ ఆఫ్ చేద్దాము, తరువాత ఎటు వెళ్లాలో చూద్దాము." మనకు క్రమము ఇష్టము.

పరిశుద్ధాత్మ మన ప్రణాళికలను మార్చినప్పుడు ఆరాధనలో క్రమము దానిని అనుసరించు మన స్వాతంత్ర్యమును పరిమితము చేయదు! క్రమము మీ ఆరాధనకు ఒక దిశను చూపుతుంది, కాని అదే సమయములో పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు అ క్రమమును మార్చినప్పుడు మేరు మారుటకు కూడా అవకాశమునిస్తుంది. దేవాలయము ప్రతిష్టించబడినప్పుడు, ఒక నిర్ణిత క్రమము ఉండినది, కానీ దేవుని సన్నిధి కూడిక యొక్క క్రమమును మార్చివేసింది (2 దిన. 5:13-14).

ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచునప్పుడు కొందరు నాయకులు ఉపయోగించు ఆకారములు అనుబంధము Aలో ఇవ్వబడినవి. మీ కూడికల కొరకు వాటిలో ఒకదానిని మీరు అనువర్తించుకోవచ్చు. ఇవి ఖచ్చితముగా అనుసరించవలసిన క్రమములు కాదుగాని, మీ అవసరతలకు తగినట్టుగా వాటిని మీరు క్రమపరచుకోవచ్చు.

ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుటలో కొన్ని సాధారణ క్రమములు ఏవనగా:[74]

---

74 ఇక్కడ నేను ఇచ్చుచున్న క్రమములు కూడిక అంతటి కొరకు ఉద్దేశించబడినవి. కొందరు ఆరాధన నాయకులు క్రమములను కూడికలోని సంగీత భాగము కొరకు మాత్రమే ఉపయోగిస్తారు. ఇవి ఆరాధనను మిగిలిన కూడిక అంతటితో వేరుచేయునట్లు ఉన్నాయి కాబట్టి వీటిని నేను ఇక్కడ చేర్చలేదు. బైబిలులో, ఆరాధనలో కూడిక అంతా భాగమైయుంటుంది, విశేష సంగీత ఆరాధన ప్రసంగమును వేరుచేయదు.

**1. ప్రసంగము మీద కేంద్రీకృతమైన క్రమము**

- సత్యమును ప్రకటించుట: పాటలు, లేఖనము, ప్రసంగం
- సత్యమునకు ప్రతిస్పందన: ఆహ్వానము, కానుక, చివరి పాట

**2. ఆరాధనలో దేవుని ప్రజల క్రియాకలాపాల మీద ఆధారితమైన నిర్మాణము**

- దేవుని ప్రజలు కూడుకొనుట: ఆరాధన కొరకు పిలుపు, స్తుతి పాటలు, ప్రార్థన
- దేవుని ప్రజలు వాక్యమును వినుట: లేఖన పఠనము మరియు ప్రసంగము
- దేవుని ప్రజలు వాక్యమునకు స్పందించుట: ఆహ్వాన పాట, కానుక
- దేవుని ప్రజలు పంపబడుట: చివరి పాట, ఆశీర్వాదము

**3. దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య సంభాషణను చూపు నిర్మాణము (యెషయా 6వ అధ్యాయము మీద ఆధారితము)**

- దేవుడు తనను తాను బయలుపరచుకొనుట (1వ వచనము): ఆరాధన కొరకు పిలుపు
- స్తుతి మరియు ఒప్పుకోలుతో దేవుని ప్రజలు స్పందించుట (3-5 వచనములు): పాటలు మరియు ప్రార్థన
- దేవుడు తన ప్రజలతో మాట్లాడుట (6-8 వచనములు): లేఖనము మరియు ప్రసంగము
- దేవుని ప్రజలు సమర్పణతో స్పందించుట (8వ వచనము): పాట మరియు కానుక
- దేవుడు తన ప్రజలను పంపుట (9వ వచనము): ఆశీర్వాదము

**4. 95వ కీర్తన మీద ఆధారితమైన క్రమము**

- ఆనందముతో కృతజ్ఞతలు చెల్లించుచు ప్రవేశించుట (1-5 వచనములు): ఆరాధన కొరకు పిలుపు, స్తుతి పాటలు
- గౌరవనీయమైన ఆరాధనలో కొనసాగుట (6-7 వచనములు): పవిత్రపరచు కీర్తనలు, ప్రార్థన
- దేవుని స్వరమును వినుట (7-11 వచనములు): లేఖనము మరియు ప్రసంగము

### ఐక్య సందేశమును ప్రకటించుట

ఆరాధన దేవునితో మాట్లాడుతుంది, కాని అది సంఘు ప్రజలతో కూడా మాట్లాడుతుంది. ఆరాధనలో, మనము దేవుని వాక్యమును ఆరాధకుల యొద్దకు తీసుకొని వస్తాము. ఒక కూడిక కొరకు ప్రణాళికను సిద్ధపరచునప్పుడు, మనము ఈ విధముగా అడుగుట సహాయకరముగా ఉంటుంది, "ఈ కూడికలో దేవుడు తన ప్రజలకు ఏ సందేశమును అందించగోరుచున్నాడు?"

ఇలాంటి ఆరాధనకు మీరు ఎప్పుడైనా హాజరైయ్యారా?

| | |
|---|---|
| **పాటలు** | • వాట్ ఏ ఫ్రెండ్ వి హావ్ ఇన్ జీసస్ (ప్రార్థన యొక్క ప్రయోజనములు)<br>• షౌట్ టు ది లార్డ్ (ఆరాధన కొరకు పిలుపు)<br>• వెన్ వి ఆల్ గెట్ టు హీవెన్ (పరలోకమునందు మన నిరీక్షణ) |
| **ప్రత్యేకమైన పాట** | కం, హోలీ స్పిరిట్ (పరిశుద్ధాత్మను మన జీవితములలోనికి ఆహ్వానించుట) |
| **ప్రసంగము** | నీనెవెకు వెళ్లుటకు యోనాకు ఇవ్వబడిన పిలుపు-సువార్త ప్రకటన కొరకు సవాలు |
| **చివరి పాట** | కం, నౌ ఇస్ ది టైం టు వర్షిప్ (ఆరాధనకు పిలుపు) |

ఆరాధకులతో ఏ సందేశము మిగిలియుంటుంది? నాకు తెలియదు. 90 నిమిషాలలో, మనము సమస్యల మధ్య ఆదరణ, పరలోకం, పరిశుద్ధాత్మ, మరియు ఆరాధన కొరకు పిలుపును గూర్చి పాడాము – ఇవన్నీ సువార్త ప్రకటనను గూర్చిన ప్రసంగము చుట్టూ ఉన్నాయి. తరువాత వారములో, ప్రజలు సువార్త ప్రకటన కొరకు ఇవ్వబడిన సవాలును జ్ఞాపకము చేసుకుంటారా? బహుశా; కానీ కూడిక యొక్క క్రమము ఈ అంశమును ఉద్ఘాటించలేదు.

"నీనెవెకు వెళ్లుటకు యోనాకు ఇవ్వబడిన పిలుపు" అను అంశము మీద ఆధారపడియున్న ఈ కూడికను పరిగణించండి

| | |
|---|---|
| **పాటలు** | • కం, నౌ ఇస్ ది టైం టు వర్షిప్ (ఆరాధనకు పిలుపు)<br>• ఓ ఫర్ ఎ థౌసండ్ టంగ్స్ టు సింగ్ (మన స్తుతిని సువార్త ప్రకటనతో అనుసంధానం చేస్తుంది)<br>• జీసస్ సేవ్స్ (మన సువార్త ప్రకటన సందేశములోని విషయములను సంగ్రహిస్తుంది)<br>• పీపుల్ నీడ్ ది లార్డ్ (సువార్త ప్రకటన యొక్క అవసరతను చూపుతుంది) |
| **ప్రసంగము** | నీనెవెకు వెళ్లుటకు యోనాకు ఇవ్వబడిన పిలుపు – సువార్త ప్రకటన కొరకు సవాలు |
| **ప్రత్యేకమైన పాట** | సో ఐ సెండ్ యు (సువార్త ప్రకటించమని ఆజ్ఞ) |
| **చివరి పాట** | ఐ విల్ గో వేర్ యు వాంట్ మీ టు గో (ఆ ఆజ్ఞకు ప్రతిస్పందన) |

ఒక అంశమును తెలియపరచుటకు నాయకులు కూడికను క్రమపరచారు కాబట్టి, ప్రజలు వారమంతా దేవుని స్వరమును విను అవకాశం ఉంది, మరియు అది సువార్త ప్రకటన కొరకు పిలుపును వారికి జ్ఞాపకము చేస్తుంది. నిష్ఫలంగా ఉన్న ప్రజల జీవితములను వారు చూసినప్పుడు, "ప్రజలకు ప్రభువు కావాలి" అను విషయమును వారు జ్ఞాపకము చేసుకోవచ్చు. వారు మంగళవారమున పని చేయునప్పుడు, "యేసు రక్షించుచున్నాడు" అను విషయమును జ్ఞాపకము చేసుకొని వారు ఆనందించవచ్చు, మరియు యేసు మనలను రక్షించాడు కాబట్టి, ఈ ఆనందమును మనము ఇతరులకు పంచాలని గుర్తుచేసుకోవచ్చు.

ఎలాంటి కేంద్ర అంశములేని కూడికలో దేవుడు పని చేయగలడా? చేయగలడు! అయితే, మనము జాగ్రత్తగా ప్రణాళికను సిద్ధపరచుటకు సమయము కేటాయించినప్పుడు, మన సంఘ ప్రజలు సందేశము మీద దృష్టిపెట్టుటకు

మనము సహాయము చేస్తాము. ఇది ఎల్లప్పుడూ అవసరమేనా? కాదు. ఒక కూడికలో కొన్నిసార్లు విభిన్నమైన అంశములు ఉంటాయి, అవి సంఘములోని విభిన్నమైన అవసరతలను గూర్చి మాట్లాడతాయి. దేవుడు ఒక ఒక్క క్రమము ద్వారా మాట్లాడతాడు అని ఆలోచించు ఉచ్చులో మనము ఎన్నడును పడిపోకూడదు. అయితే, ఒక ఐక్య అంశము ఆరాధకులు కూడిక యొక్క సందేశము మీద దృష్టిపెట్టుటలో సహాయము చేస్తుంది.

## ఆరాధనలో సమతుల్యతను కలిగియుండండి.

మనందరికీ నచ్చిన విషయములు ఉంటాయి: నచ్చిన ఆహారము, నచ్చిన సంగీతం, నచ్చిన పుస్తకములు, నచ్చిన ఆటలు, మరియు నచ్చిన బైబిలు పుస్తకములు. ఆరాధన ప్రణాళికను సిద్ధపరచునప్పుడు, నాయకుడు కేవలం తనకు నచ్చిన పాటలు, లేఖనములు, మరియు ప్రసంగ అంశములను మాత్రమే ఉపయోగించకుండా జాగ్రత్తపడాలి. సమతుల్యమైన ఆరాధన సంపూర్ణ సువార్తను సంపూర్ణ సంఘ ప్రజలతో మాట్లాడుతుంది.

### 1. సమతుల్యమైన ఆరాధన మన మధ్య దేవుని ఔన్నత్యమును మరియు దేవుని సన్నిధిని రెంటిని చూపుతుంది.

దేవుడు సర్వభూమిని పాలించు హెచ్చించబడియున్న దేవుడు; దేవుడు తన ప్రజల మధ్య నివసించు దేవుడు కూడా అయ్యున్నాడు. ఈ సమతుల్యతను మనము లేఖనమంతటిలో చూస్తాము.

యెర్ర సముద్రమును దాటిన తరువాత, ఇశ్రాయేలు ప్రజలు దేవుని శక్తిని గూర్చి పాడారు; "యెహోవా, వేల్పులలో నీవంటివాడెవడు పరిశుద్ధతనుబట్టి నీవు మహానీయుడవు స్తుతికీర్తనలనుబట్టి పూజ్యుడవు అద్భుతములు చేయువాడవు నీవంటివాడెవడు?" వారు దేవుని పోషణను గూర్చి పాడారు; "నీవు విమోచించిన యీ ప్రజలను నీ కృపచేత తోడుకొనిపోతివి నీ బలముచేత వారిని నీ పరిశుద్ధాలయమునకు నడి పించితివి." (నిర్గమకాండము 15:11-13)

పరమందు తన సింహాసనమందు ఆసీనుడైయున్న ప్రభువును యెషయా చూశాడు. ఆయన భూమి కంటే ఉన్నతముగా అద్భుతముగా ఉన్నాడు. యెహోవా ఘనపరచబడియున్నాడు, కాని యెషయాను పంపుటకు ఆయన అతనితో వ్యక్తిగతముగా మాట్లాడాడు, "వెళ్లి, నా ప్రజలకు ఇలాగు సెలవిమ్ము..." (యెషయా 6:1-13).

కీర్తనకారుడు ఘనుడైన దేవుని స్తుతించాడు: "ఓ దేవా, మ ప్రభువా భూమియందు నీ నామము ఎంత మహోన్నతమైనది! నీవు నీ మహిమను ఆకాశముల మీద ఉంచియున్నావు." ఈ మహోన్నతమైన దేవుడు క్రిందికి దిగివచ్చి నరులతో సహవాసము చేశాడు; "నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటి వాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?" (కీర్తనలు 8)

ఆరాధనలో, దేవుని మహత్వము మరియు మనతో ఉన్న దేవుని సన్నిధికి రెంటి మీద మనము దృష్టిపెడతాము. మన ఆరాధన దేవుని మహత్వమును మరచిపోయినప్పుడు, ఆయన ఇక విధేయతను మరియు సేవను కోరని ఒక సాధారణ మిత్రుడవుతాడు. మన ఆరాధన మనతో దేవుని యొక్క ప్రస్తుత పాలుపంపులను మరచిపోయినప్పుడు, మన విషయములను గూర్చి అస్సలు పట్టించుకొని దూరమునున్న దేవునిగా మనము ఆయనను ఆరాధిస్తాము. ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుటలో, మానవాళితో దేవునికున్న సంబంధములోని రెండు విషయముల మీద మనము దృష్టిపెట్టాలి. మనము దేవునికి భయపడతాము అని మనము ఆరాధకులకు జ్ఞాపకము చేయాలి; మనము దేవుని యందు ఆనందిస్తాము అని కూడా జ్ఞాపకముంచుకోవాలి.

### దీనిని ఆచరణలో పెట్టండి

మహోన్నతమైన మరియు మన మధ్యన ఉన్న దేవుని ఆరాధించుట అనగా ఆయన మహత్వమును గుర్తించు పాటలను ("ఓ రాజును ఆరాధించుడి") మరియు మానవాళితో ఆయనకున్న సంబంధమును గుర్తించు పాటలను ("ఇమ్మానుయేలు, మనతో ఉన్న దేవుడు") పాడుట అయ్యున్నది. ప్రార్థనలో, ఆయన చేసిన గొప్ప కార్యములను బట్టి మనము ఆయనను స్తుతిస్తాము, మరియు మన వ్యక్తిగత సన్నిహిత అవసరతలను ఆయన యొద్దకు తీసుకొనివస్తాము.

**2. సమతుల్యమైన ఆరాధన సమోహికమైనది మరియు వ్యక్తిగతమైనది.**

కీర్తనల గ్రంథములో సామూహిక స్తుతులు మరియు వ్యక్తిగత స్తుతులు రెండు భాగమైయున్నవి. కొన్ని కీర్తనలు "మన" స్తుతులను గూర్చి మాట్లాడతాయి; కొన్ని కీర్తనలు "నా" స్తుతులను గూర్చి మాట్లాడతాయి. దేవాలయములో, హెబ్రీ ఆరాధకులు కలిసి ఆరాధించారు; ఇంటి యొద్ద, వారు వ్యక్తిగతముగా ప్రార్థించారు. యేసు తరచుగా సామూహిక ఆరాధన కొరకు సమాజమందిరమునకు వెళ్లేవాడు; తన తండ్రితో ఒంటరిగా సమయమును గడుపుటకు అయన ఏకాంత స్థలమునకు కూడా వెళ్లేవాడు (లూకా 4:16 మరియు మార్కు 1:35). బైబిలు ఆరాధన సామూహికమైన మరియు వ్యక్తిగతమైనది. ఆరాధనలో, ఒక శరీరముగా ఆరాధించుటకు మరియు దేవుని పట్ల వ్యక్తిగత భక్తిని వ్యక్తపరచు విధముగా వ్యక్తిగతముగా ఆరాధించుటకు మనము సంఘ ప్రజలకు అవకాశములను ఇవ్వాలి.

### దీనిని ఆచరణలో పెట్టండి

సామూహికమైన మరియు వ్యక్తిగత ఆరాధాన కూడికలోని ప్రతి భాగమును ప్రభావితము చేస్తుంది. మనము శరీరమంతటి కొరకు పాటలు పడతాము ("హౌ గ్రేట్ ఇస్ అవర్ గాడ్"); మనము వ్యక్తిగత ఆరాధన పాటలు పాడతాము ("యు ఆర్ మై కింగ్"). మనము మన "పరలోకమందున్న తండ్రికి" ప్రార్థిస్తాము; శరీరములో ప్రతి వ్యక్తి వ్యక్తిగతముగా ప్రార్థించు సమయములను మనము కలిగియుంటాము.

చరిత్రలో మునుపెన్నడూ లేని విధముగా, సామూహిక ఆరాధన నేడు ఒక సవాలుగా మారింది. సెల్ ఫోన్లు, టాబ్లెట్లు, మెసేజ్లు, మరియు ఎల్లప్పుడూ ఉండు ఇంటర్నెట్ సదుపాయం యుగములో, మానసికముగా మరియు ఆత్మీయముగా దూరముగ ఉంటూనే మనము ఆరాధనలో కూర్చోనవచ్చు. సామూహిక ఆరాధన కొరకు సమర్పణ కలిగియుండుటకు మనము అవరోధములను నివారించాలి మరియు శరీరముతో కలిసి ఆరాధించాలి.

**3. సమతుల్యమైన ఆరాధనలో సుపరిచితమైన మరియు నూతనమైన విషయములు భాగమైయున్నవి.**

ఈ సమతుల్యత వేదాంతపరమైనది కాదుగాని ఆచరణాత్మకమైనది, కాని ఆరాధనలో సంఘ ప్రజలు పాలుపంచుకొనునట్లు చేయాలి అంటే ఇది చాలా ప్రాముఖ్యమైయున్నది. ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుటలో, మనము సుపరిచిత మరియు నూతన విషయముల మధ్య సమతుల్యతను కలిగియుండాలి.

క్రొత్త విషయములను ఎక్కువగా ఉపయోగించుట సంఘ ప్రజలు ఆరాధకులు కాకుండా, కేవలం గమనించువారిగా మారునట్లు చేస్తుందిల; వారికి పాటలు రావు కాబట్టి వారు పాలుపంచుకోలేరు. “యేసు పేతురుకు ‘న మందను మేపుము’ అని చెప్పాడుగాని ‘నా విన్యాసములు చేయు కుక్కలకు క్రొత్త ట్రిక్కులు’ నేర్పమని చెప్పలేదని” చాలామంది సేవకులు మరచిపోతారని సి.ఎస్. లూయిస్ ఒకసారి ఫిర్యాదు చేశాడు. ఎక్కువగా క్రొత్త విషయములను చేర్చుట ఆరాధన మీద దృష్టిపెట్టుటను కష్టతరము చేస్తుంది.

అధికముగా పరిచితమైన విషయములుఅర్థములేని విధముగా పునరావృతము చేయుటకు నడిపిస్తుంది. పూర్తిగా ముందుగా ఊహించిన విధముగా ఉండు ఆరాధన సంఘ ప్రజలు ధ్యాసను కోల్పోయి, ఆరాధన నుండి దూరమగుటకు దారితీస్తుంది.

ఆరాధన ప్రణాళికలో సుపరిచితమైన మరియు క్రొత్త విషయములు రెండు భాగమైయుండాలి. ఉదాహరణకు, “మన కొరకు తండ్రి ప్రేమ ఎంత లోతైనది” అనునది ప్రాయశ్చిత్తము కొరకు ఒక క్రొత్త పాట అయ్యున్నది. పాట ఇలా ముగుస్తుంది, “ఆయన గాయములు నా వెలను చెల్లించాయి.” ప్రాయశ్చిత్తము యొక్క వెలను చూపు ఈ క్రొత్త పాటకు బదులుగా “యేసు సమస్తమును చెల్లించియున్నాడు” అను సుపరిచితమైన పాటను పాడి, యేసు చేసిన త్యాగమునకు స్పందించమని పిలుపునివ్వవచ్చు. సుపరిచితమైన మరియు క్రొత్త పాటల మధ్య సమతుల్యత క్రియాత్మకముగా ఆరాధించుటకు సంఘమును ప్రోత్సహిస్తుంది.

## దీనిని ఆచరణలో పెట్టండి

సుపరిచితమైన మరియు నూతన విషయములను సమతుల్యము చేయు ఆరాధనలో పాత మరియు క్రొత్త పాటలు రెండు ఉంటాయి. దానిలో సుపరిచితమైన మరియు అంతగా పరిచితముకాని లేఖన భాగములు రెండు భాగమైయుంటాయి. నూతన జన్మను గూర్చి యేసు బోధించిన యోహాను 3:1-21 వంటి సుపరిచితమైన వాక్యభాగమును చదువుటకు ముందు, యెహే. 36:16-38 వంటి తక్కువ సుపరిచితమైన ఒక వాక్యభాగమును మనము చదవవచ్చు, దానిలో అయన ఇశ్రాయేలును నీటితో శుద్ధిచేసి, తన ప్రజలకు నూతన హృదయమును ఇచ్చుదును అని వాగ్దానము చేశాడు. ఈ రెండు వాక్యభాగములు అంశము విషయములో దగ్గర సంబంధమును కలిగియున్నవి. వాటిని కలిపి చదువుట యోహాను 3వ అధ్యాయములో యేసు చేసిన బోధనను గూర్చి సంఘమునకు ఉన్న అవగాహనను బలపరుస్తుంది.

మీరు ఒక క్రొత్త పాటను పరిచయం చేస్తుంటే, క్రొత్త పాటను సుపరిచితమైన పాటలతో కలపండి. మనము ఆరాధనను ఒక క్రొత్త పాటతో ఆరంభించినప్పుడు, కూడిక ఒక అనిశ్చితితో ఆరంభమవుతుంది. ఒక సుపరిచితమైన పాటతో ఆరంభించి, తరువాత క్రొత్త పాటను పరిచయం చేయుట జ్ఞానయుక్తమైన పని.

పాటలను పరిచయం చేయు విషయములో తైవాన్ లోని ఒక సంఘము సృజనాత్మకమైన విధానమును ఉపయోగిస్తుంది. వారి సంఘములో ఎక్కువమంది క్రొత్త విశ్వాసులు మరియు వారు పాడు చాలా పాటలు వారికి తెలియదు. ప్రతి కూడికకు ముందు ఈ సంఘము రిహార్సల్ చేస్తుంది. ఆరాధనకు ఇరవై నిమిషములు ముందు, ఆరాధన కూడికలో భాగమైయుండు పాటలను ప్రజలు పడేవారు. ప్రతి ఒక్కరు రాగమును నేర్చుకొనుటకు సంగీతకారుడు కీబోర్డు మీద రాగమును వాయించేవాడు. ఇది రిహార్సల్ కాబట్టి, సంఘము దానిని నేర్చుకొను వరకు నాయకుడు కొన్ని చోట్ల ఆపి ఒక వాక్యమును మరలా పాడేవాడు. పది గంటలు అయ్యే సరికి, ప్రజలు క్రొత్త పాటలను కూడా నిశ్చయత కలిగి పడేవారు.

### ఒక బృందముగా ప్రణాళిక సిద్ధపరచండి

ప్రసంగి గ్రంథము ఒక ఆచరణాత్మక సలహాను ఇస్తుంది: "ఇద్దరి కష్టముచేత ఉభయులకు మంచిఫలముకలుగును గనుక ఒంటిగాడైయుండుటకంటె ఇద్దరు కూడి యుండుట మేలు" (ప్రసంగి 4:9). ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుట ఒక బృందముగా చేయు కార్యమైయుండాలి. ఆరాధన కూడిక యొక్క నాయకత్వములో భాగమైయున్న ప్రతి ఒక్కరు ప్రణాళికను సిద్ధపరచుటలో పాత్రను కలిగియుండాలి.

ఒక సంఘు కాపరి, పాటల నాయకుని, మరియు ఇతర సంఘు నాయకులు కూడిక కొరకు దేవుని చిత్తమును కనుగొనుటకు కలుసుకొనుచుండగా, ప్రతి వ్యక్తి యొక్క వరములు కలపబడతాయి. ఒక బృందముగా పని చేయుట వలన, సంఘు నాయకత్వములోని ప్రతి సభ్యుని యొక్క బలములు ఆరాధనకు తోడ్పడతాయి.

## సుదీర్ఘ సమయము కొరకు ప్రణాళికను సిద్ధపరచండి.

ఏ ఒక్క కూడికలో కూడా బైబిలులోని సందేశమంతా భాగమైయుండదు, కానీ కాలక్రమములో, సువార్తలోని అన్ని విషయములను మనము మన ఆరాధకులకు తెలియపరచాలి. మనలో ప్రతి ఒక్కరికి నచ్చిన అంశములు ఉంటాయి; మనకు అంతగా నచ్చని అంశములను గూర్చి ప్రసంగించుటకు మరియు పాడుటకు మనలో ప్రతి ఒక్కరు సిద్ధపడాలి.

కొందరు కాపరులు మరియు ఆరాధన నాయకులు మూడు సంవత్సరములలో బైబిలు అంతటిని బోధించుటకు క్యాలెండర్ ను మరియు నిర్ణిత అంశములను కలిగియుంటారు.[75] ఇతరులు ప్రతి వారము ప్రణాళికను సిద్ధపరుస్తారు, కాని కొంత కాల వ్యవధిలో లేఖనము యొక్క సందేశము అంతటిని బోధించునట్లు జాగ్రత్తపడతారు.

మీరు ఒక బోధించు క్యాలెండర్ ను ఖచ్చితముగా అనుసరించకపోయినప్పటికీ, క్రైస్తవ సంవత్సరములోని ప్రధానమైన కాలములను గూర్చి అవగాహన కలిగియుండుట సువార్తలోని ప్రాముఖ్యమైన అంశములను బోధించుటలో మీకు సహాయము చేస్తుంది. క్రైస్తవ సంవత్సరములో ప్రాముఖ్యమైన కాలములు ఏవనగా:

- **రాకడ** (క్రిస్మస్ కు ముందు నాలుగు ఆదివారములు): క్రీస్తు యొక్క మొదటి మరియు రెండవ రాకడల మీద దృష్టి.
- **క్రిస్మస్**: క్రీస్తు నరావతారము మరియు జననము మీద దృష్టి.
- **శ్రమదినాలు** (ఈస్టర్ కు ముందు ఆరు ఆదివారములు): క్రీస్తు శ్రమలు మరియు మరణము, అలాగే ప్రతి విశ్వాసి కొరకు శిష్యరిక అర్హతల మీద దృష్టి.
- **ఈస్టర్**: క్రీస్తు పునరుత్థానము మరియు ఆరోహణము మీద దృష్టి.
- **పెంతెకొస్తు**: పరిశుద్ధాత్మ మరియు సంఘుము మీద దృష్టి.

మీరు ఒక అధికారిక క్రమమును అనుసరించినా లేక ప్రతి వారము ప్రణాళికను సిద్ధపరచినా, ఆరాధనలో భాగముగా మీ సంఘు ప్రజలు సువార్త అంతటిని వినునట్లు చూడండి.


## సమాధానకరముగా ప్రణాళికను సిద్ధపరచండి

ఆరాధన మనలను గూర్చినది కాదు; ఆరాధన మనము దేవునికి అర్పించు బలి అయ్యున్నది మన ఆరాధన ఆ అర్పణలో భాగమైయున్నది. దోషభావనతో నిండియున్న "ఇది సరిపోతుందా?" అను ఆలోచనతో మనము ఆరాధన ప్రణాళికను సిద్ధపరచము. మనము కృపగల దేవుని ఆరాధిస్తాము. కానుక అనునది సరిపోతుంది

75 Available online at http://lectionary.library.vanderbilt.edu/calendar.php July 22, 2020.

కాబట్టి స్వీకరించబడదుగాని, తన పిల్లల ఇష్టపూర్వకముగా ఇచ్చు కానుకను దేవుడు అంగీకరిస్తాడు కాబట్టి స్వీకరించబడుతుంది.

“మనము ఫలానా సంఘముతో పోటిపడి ఉండాలి” అను ఒత్తిడిని నివారించుట ప్రాముఖ్యమైయున్నది. నేడు టెక్నాలజీ మరియు మల్టీ-మీడియా లోకములో, అనేకమంది సంఘ నాయకులు ఇతర సంఘముల వలె అందరికంటే ముందు ఉండాలి అనే స్థిరమైన ఒత్తిడిని ఎదుర్కొంటారు. సంఘ కాపరులు అత్యాధునిక టెక్నాలజీ కొరకు ప్రయాసపడుతుంటారు. సరిక్రొత్త పాటలు పాడుటకు సంగీత దర్శకులు పోటీపడుతుంటారు. అరాధకులు క్రొత్త ఆకర్షణల కొరకు సంఘముల చుట్టూ తిరుగు షాపర్స్ వలె ఉంటారు.





మీ కానుకలతో దేవుని మెప్పించుటకు ప్రయత్నించు శోధనకు తలొగ్గవద్దు. సంగీతము మరియు టెక్నాలజీ వంటి ఆరాధన పరికరములు వాస్తవిక ఆరాధన యొక్క స్థానమును తీసుకొనుటకు అనుమతి ఇవ్వవద్దు. మీ కానుక యొక్క సువాసనను బట్టి కృపగల దేవుడు ఆనందిస్తాడు అని తెలుసుకొని ఉత్తమమైన దానిని ఆయన యొద్దకు తీసుకొని రండి. ఉత్తమమైన దానిని ఆయనకు ఇవ్వండి, మరియు ఆయన మీ కానుకను అంగీకరిస్తాడు అని నమ్మండి. ఆరాధన అనునది ఇతర సంఘములతో పోటీపడుట కాదు; అది దేవుని వరమైయున్నది.

## ఆరాధన కూడికను నడిపించుట

### అత్యంత ప్రాముఖ్యమైన ప్రశ్న: వీక్షకులు ఎవరు?

» ఆరాధనలో సంఘ ప్రజల యొక్క భూమిక ఏమిటి? ఆరాధన నాయకుల యొక్క భూమిక ఏమిటి? దేవుని భూమిక ఏమిటి?




చాలామంది ఆరాధనను ఒక పాటకచేరి వలె చూస్తుంటారు. సంఘ కాపరి మరియు సంగీతకారులు ప్రదర్శించుచుండగా సంఘ ప్రజలు వింటుంటారు. మందిరము పాటకచేరి హాల్ అవుతుంది.

బ్యారీ లిష్ ఆరాధనను గూర్చిన ఈ అభిప్రాయమును ఒక ఫుట్బాల్ ఆటతో పోల్చాడు:[76]

- ఆరాధన నాయకులు ఆరాధన చేయుచున్న ఆటగాళ్లు అయ్యున్నారు.

76 Barry Liesch, *The New Worship*, 2nd edition (Grand Rapids: Baker Books, 2001), 123

- సంఘు ప్రజలు కుర్చీలలో కూర్చొని ఆటను వీక్షించుచున్న వీక్షకులు.
- ఆరాధన నాయకులకు ఏమి చేయాలో చెప్పు కోచ్ దేవుడు.


ఆరాధన కొరకు బైబిలు చిత్రము చాలా భిన్నముగా ఉన్నది. బైబిలు ఆరాధనలో, ఆరాధన నాయకులు కోచ్ ల వలె పని చేయుచు ఆరాధనను నడిపించుచుండగా సంఘు ప్రజలు ఆరాధిస్తారు.

- ఆరాధన నాయకుడు సంఘు ప్రజలను నడిపించుచున్న కోచ్.
- ఆరాధకులు ఆరాధన చేయుచున్న ఆటగాళ్లు.
- దేవుడు మన ఆరాధనను స్వీకరించు వీక్షకుడు.

ఒక నాటికను ప్రదర్శించునప్పుడు, దర్శకుని మనము ఎన్నడును చూడము. దర్శకునికి నాటికలోని ప్రతి వాక్యము మరియు ప్రతి నటుడు ఎప్పుడు ప్రవేశించాలో తెలుసు. ఆమె తన పనిని సరిగా చేస్తే, వీక్షకులు ఆమెను ఎన్నడును *గుర్తించరు.* ఆరాధన నాయకుల యొక్క భూమిక ఇదే. ప్రజల కొరకు ఆరాధించుట మన పని కాదు; సంఘు ప్రజలను ఆరాధనలో నడిపించుట మన పని అయ్యున్నది. సంఘు ప్రజలు దేవుని సన్నిధిలో సంఘు కాపరి మరియు సంగీత నాయకునితో కలిసి ఆరాధిస్తారు. ఆరాధనలో మన లక్ష్యము దేవుని సంతోషపరచుట అయ్యున్నది. ఆరాధన కొరకు బైబిలు మాదిరిలో, మన ఆరాధనను వీక్షించువాడు దేవుడే.

అయితే, దేవుడు కేవలం వీక్షకుడు మాత్రమే కాదు; ఆరాధనలో మనము చేయు సమస్తమును దేవుడు బలపరుస్తాడు. మరియు, ఆరాధన నాయకుడు ఒక కోచ్ లేక దర్శకుడు మాత్రమే కాదు. ఆరాధన నాయకుడు దర్శకుడు మరియు ఆరాధకుడు అయ్యున్నాడు. ఆరాధనలో విభిన్నమైన సంబంధములు భాగమైయున్నాయి:

- దేవుడు ఆరాధకులను ఆహ్వానిస్తాడు, ఆరాధనను అందుకుంటాడు, మరియు సంఘు ప్రజలకు పరిచర్య చేయుచుండగా ఆరాధన నాయకులను నడిపిస్తాడు.
- ఆరాధన నాయకులు సంఘు ప్రజలను ఆరాధనలో నడిపిస్తారు, దేవుని స్వరమును వింటారు, మరియు ఆరాధకులుగా అభ్యసిస్తారు.
- సంఘు ప్రజలు దేవుని ఆరాధిస్తారు, దేవుని మాటను వింటారు, మరియు ఆరాధనలో ఒకరితో ఒకరు మాట్లాడుకుంటారు.



## ఒక ప్రదర్శనగా[77] ఆరాధనను నివారించుట ఎలా

1. ప్రజలు తెలిసిన లేక సులువుగా నేర్చుకోగల పాటలను పాడండి. వాటిని సంఘమంతా పాడే లయలో పాడండి. క్రొత్త పాటలను అప్పుడప్పుడు వాడండి.

2. దేవుని శక్తి, మహిమ, మరియు రక్షణను గూర్చి సంతోషముగా పాడండి. మీ సంఘ ప్రజలకు సేవ చేయండి. వారిని దేవుని వాక్యముతో నింపండి. చెడ్డ మాటలు లేక బలహీనమైన వేదాంతశాస్త్రము ఉన్న పాటలను పాడవద్దు.

3. గదిలో వెలుగు సరిగా ఉండునట్లు చూడండి. తక్కువ మాట్లాడండి. సువార్త యొక్క కేంద్ర స్థానమునకు బదులుగా లైట్లు/ఆకర్షణలు/రంగురంగుల వెలుగులు మీ సృజనాత్మకతకు నిదర్శనములుగా ఉండకుండా చూడండి.

4. మీ ఆరాధన నాయకత్వము మరియు మీరు ఎంచుకొను పాటలు మీ సంఘములోని ఎక్కువమందికి అనువర్తించబడే విధముగా చూడండి. ఒక కాపరిగా నడిపించండి.

5. యేసు వైపుకు చూపండి. మీ వైపుకు ఆకర్షించుకోవద్దు.

## ఆరాధన నాయకుని యొక్క అర్హతలు

మీ బిరుదుతో నిమిత్తము లేకుండా, ఒక ఆరాధన నాయకునిగా మీరు ఒక కాపరి భూమికను పోషిస్తారు. మీరు ఒక కాపరి అయితే, దీనిని మీరు ఇప్పటికే అర్థము చేసుకుంటారు. మీరు ఒక సంఘ పెద్ద అయితే, మీ భూమిక మిమ్ములను ఆత్మీయ నాయకత్వ స్థానములో ఉంచుతుంది అని అర్థము చేసుకోండి.

ఒక ఆరాధన నాయకుని ఎన్నుకొనుటలో, మనము ఆత్మీయ అర్హతలను పరిగణించాలిగాని, సంగీత లేక వ్యక్తిగత అర్హతలను మాత్రమే చూడకూడదు. గ్రీకు విధావరాండ్రను సేవించుటకు అపొస్తలులు పరిచారకులను ఎన్నుకొనినప్పుడు, వారు మంచి పేరు, ఆత్మ మరియు జ్ఞానముతో నింపబడియున్న పురుషుల కొరకు వెతికారు (అపొ. 6:3). నైతిక, ఆత్మీయ, మరియు న్యాయ అర్హతలు ప్రాముఖ్యతను కలిగియుండినవి.

కొన్ని సంఘములలో, పాటల నాయకులు, సంగీతకారులు మరియు ఇతర నాయకత్వ భూమికలను ఎంచుకొనుట ఖ్యాతి మీద ఆధారపడియుంటుంది. బల్లల యొద్ద సేవ చేయు పరిచారకులు వారి ఆత్మీయ అర్హతల అనుగుణంగా ఎన్నుకొనబడితే, నిశ్చయముగా ఆరాధన నాయకులను వారి ఆత్మీయ అర్హతల ఆధారముగా ఎన్నుకోవాలి.

మీరు మీ సంఘములో ఆరాధనను నడిపించుచుంటే (ఒక కాపరి, సంగీతకారుడు, లేక ఆరాధనలో ఇతర నాయకుని వలె), ఒక ప్రభావవంతమైన ఆరాధన నాయకునికి ఉండవలసిన అర్హతలను అభివృద్ధి చేయుటకు మీరు ప్రయత్నించాలి.

---

77 Adapted from Jamie Brown, "Are We Headed For A Crash? Reflections on the Current State of Evangelical Worship." Available at https://worthilymagnify.com/2014/05/19/crash/ July 22, 2020.

- **ఆత్మీయ వివేచన**. "పరిశుద్ధాత్మ నడిపింపుకు నేను లోబడుతున్నానా?"
- **సున్నితత్వము**. "సంఘ ప్రజల యొక్క అవసరతలను గూర్చి నేను పట్టించుకొనుచున్నానా? ఆ అవసరతలతో మాట్లాడు పాటలను మరియు లేఖనములను నేను ఎన్నుకొనుచున్నానా?"
- **సహకారము**. "నేను బృందములో ప్రభావవంతమైన సేవ చేయుచున్నానా? చివరి పాటను మార్చమని కాపరి అడిగినప్పుడు నేను సహకరిస్తున్నానా? బృందమంతటి యొక్క అవసరతలకు నేను స్పందించుచున్నానా?"
- **జ్ఞానము**. "దేవుని వాక్యమును గూర్చి నాకున్న జ్ఞానములో నేను ఎదుగుచున్నానా? నేను దేవుని వాక్యమును ఆరాధనలో కేంద్రముగా చేస్తున్నానా?"
- **వివేకము**. "ఆరాధన విషయములో ఎదురైయ్యే వివాదములను అర్థము చేసుకొని స్పందించు విధముగా నేను వివేకములో ఎదుగుచున్నానా? విను విషయములో త్వరపడి, మాట్లాడు విషయములో నిదానించు విధముగా నేను క్రమశిక్షణ కలిగియున్నానా?" (యాకోబు 1:19)
- **సహనం**. "కూడిక కొరకు నేను కలిగియున్న ప్రణాళికకు సంఘము నిదానముగా స్పందించినప్పుడు నేను సహనము కలిగియుంటున్నానా?"
- **వినయము**. "నా సంఘములో తక్కువ తర్ఫీదు ఉన్న సభ్యుల అవసరతలను తీర్చు పాటలను పాడుటకు నేను సిద్ధముగా ఉన్నానా? నా సంఘములో విద్యలేని సభ్యుల అవసరతలను తీర్చు విధముగా సులువైన రీతిలో బోధించుటకు నేను సిద్ధముగా ఉన్నానా? నేను తగ్గింపుతో నడిపిస్తున్నానా, లేక దేవుడు నన్నుంచిన సంఘము కంటే నన్ను నేను ఉన్నతమైన వ్యక్తిగా భావించుకొనుచున్నానా?" ఆరాధన నాయకునిగా, మీ సృజనాత్మకత మీ కాపరి బాధ్యతకు స్పందించాలి. ప్రజలకు సేవ చేయుట మీ మొదటి బాధ్యత అయ్యున్నది.
- **సృజనాత్మకత**. "ఆరాధనను అర్థవంతముగా చేయుటకు విధానముల కొరకు నేను అన్వేషిస్తానా? ప్రతి కూడిక ఒకే విధముగా ఉండు పునరావృత పద్ధతిలో పడకుండా నేను నివారించుచున్నానా?"
- **క్రమశిక్షణ**. "ఆరాధన నుండి దారిమళ్ళకుండా నా సృజనాత్మకతను నేను క్రమశిక్షణలో పెడుతున్నానా? ప్రజలు తమ ధ్యాసను దేవుని మీద పెట్టలేని విధముగా నేను ప్రతి కూడికను చాలా క్రొత్తగా చేయుచున్నానా?"
- **నైపుణ్యత**. "నేను ప్రతి వారము ఉత్తమమైన కానుకను తెచ్చుచున్నానా? ఒక ఆరాధన నాయకునిగా నేను తరచుగా ఎదుగుచున్నానా?"[78]

---

78 నైపుణ్యత అను లక్షణము అనగా, అధికారికముగా తర్ఫీదు పొందినవారు మాత్రమే ఆరాధనను నడిపించగలరు అని కాదు. హెరాల్డ్ నైపుణ్యతను ఈ విధముగా ఉత్తమమైన రీతిలో నిర్వచిస్తున్నాడు, అది "నేను మునుపటి కంటే ఉత్తమమైన రీతిలో మార్పు చెందు ప్రక్రియ." ఆరాధన మనకు దేవునికి అర్పించు అర్పణ అయ్యున్నది కాబట్టి, మనము మునుపటి కంటే ఉత్తమముగా మారుటకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంటాము. Harold Best, *Music through the Eyes of Faith* (San Francisco: Harper Books, 1993), 108

## ఆరాధనను నడిపించుటలో ఆచరణాత్మక అడుగులు

ఒక నాయకుడు ఆరాధించుటకు ప్రజలను బలవంతం చేయలేడు; అయితే, ఆరాధన మీద ధ్యాస పెట్టుటను ఒక నాయకుడు సంఘ ప్రజల కొరకు సులభతరము చేయగలడు.

### మాదిరికరముగా నడిపించుట

ఆరాధనలో నడిపించుటలో ఒక ధన్యత ఏమిటంటే, సంఘము తో కలిసి ఆరాధించు అవకాశం. సంఘమును ఆరాధనలో నడిపించునప్పుడు నాయకుడు ఆరాధించాలి.

విచారకరముగా, ఆరాధన ఆరాధన నాయకునికి కఠినముగా మారవచ్చు. మనము ఆరాధనను నడిపించు విషయములో పూర్తిగా నిమగ్నమై, ఆరాధించు విషయములో విఫలము కావచ్చు! మీరు సంగీత దర్శకుడు అయితే, ఈ ఆలోచనలను చేయుచు మీరు ఆరాధన చేయుటకు ప్రయత్నించుచుండవచ్చు:

- "సొలో పాట పాడు వ్యక్తి ఆలస్యము చేస్తున్నది. ప్రత్యేకమైన పాటకు ముందు ఆమె వస్తుంది అని ఆశించుచున్నాను!"
- "మొదటి పాటను ప్రజలు సరిగా పడలేదు. అ పాట మన సంఘము కొరకు చాలా కష్టమైన పాటా?"
- "మనము చాలా నిదానముగా పాడుతున్నట్లున్నాము. తరువాత చరణమును నేను కొంచెం వేగముగా పాడాలా?"

మీరు కాపరి అయితే, మీరు ఇలా ఆలోచన చేస్తూ పాడే అవకాశం ఉంది:

- "ఈ వారం పది మంది తక్కువ వచ్చారు. వారెక్కడ ఉన్నారు?"
- "నేను ప్రసంగమును ఒక ఆహ్వానముతో ముగించాలా?"
- "ఆ పాట నా ప్రసంగమునకు సరిపోదు! పరలోక పాట నుండి తీర్పును గూర్చిన ప్రసంగములోనికి నేను ఎలా వెళ్లగలను?"

కూడికను నడిపించుటలోని విషయములు మన జీవితములలో ఆరాధన యొక్క స్థానమును తీసుకొనుటకు మనము అనుమతి ఇవ్వకూడదు. మనము ఆరాధనను నడిపించుచుండగా, మనము ఆరాధించాలి. ఇది సంఘ ప్రజల ఆరాధన ద్వారా ప్రేరేపించబడుతుంది. ఒక వ్యక్తి ఇలా చెప్పాడు, "ఆరాధన నాయకులముగా మనము మనకు నచ్చిన విధానములో సంఘమును బలవంతముగా నడిపించుటకు వారి మడిమెలను మొత్తు **గొర్రెలను కాయు కుక్కలము** కాము. మనతో కలిసి దేవుని సన్నిధిలోనికి వెళ్లుటకు సంఘ ప్రజలను ఆహ్వానించు **ఆరాధకులము** మనము." నాయకుడు చెప్పినప్పుడు సంఘము ఆరాధించదు; నాయకుడు ఆరాధించునప్పుడు వారు ఆరాధిస్తారు. ఆరాధన నాయకుడు మాదిరికరముగా నడిపిస్తాడు.

### ప్రోత్సహించుచు నడిపించుట

సుసన్న అనారోగ్యముగా ఉన్న తన బిడ్డకు పరిచారము చేస్తూ ఉదయము మూడు గంటల వరకు మెలకువగా ఉంది. మూడు గంటలు పడుకున్న తరువాత, ఆమె లేచి భోజనము సిద్ధపరచి, సంఘమునకు వెళ్లుటకు సిద్ధపడింది. నిద్రలేమి వలన అలసి, తన కుమారుడు బొమ్మను విడిచిపెట్టకపోవుట వలన అతనిని గద్దించుట

వలన నిరుత్సాహముతో, మరియు గత వారములో దేవునితో ఒంటరిగా గడుపుటకు సమయము దొరకకపోవుట వలన ఆత్మీయముగా ఆవిరైపోయి సంఘమునకు వచ్చింది.

పాస్టర్ జోయెల్ సంఘ ఆరాధనలో ఎక్కువ పాలుపంపులను కోరుచున్నాడు. మొదటి పాట తరువాత, అతడు బలిపీఠం ఎక్కి, "ఈ రోజు ప్రజలకు ఏమైయ్యింది? మనము దేవుని సన్నిధిలో ఉన్నాము. మనము రాజును ఆరాధించుచున్నాము, మరియు మీలో కొంతమంది ఇక్కడికి రాకుండా ఇంటి వద్దే ఉండి పడుకుంటే బాగుండేది! మీకు సిగ్గు ఉండాలి. ఆరాధనలో పాలుపంచుకోండి!"

పాస్టర్ జోయెల్ యొక్క ఉద్దేశ్యములు మంచివే. తన సంఘము క్రియాత్మకముగా ఆరాధనలో పాలుపంచుకోవాలని అతడు కోరాడు, కానీ సుసన్న ఏమి విన్నది? "నేను ఒక తల్లిగా విఫలమయ్యాను; నేను నా కుమారుని ఎక్కువ మందలించాను. ఒక క్రైస్తవునిగా నేను విఫలమయ్యాను; నిన్న నేను నా వ్యక్తిగత ధ్యానమును చేయలేకపోయాను. నేను సంఘములో హాజరగు విషయములో కూడా విఫలమయ్యాను' నేను పాడలేదు కాబట్టి దేవుడు కోపముతో ఉన్నాడు." దోష భావనను పురికొల్పుగ ఉపయోగించి, పాస్టర్ జోయెల్ సుసన్న కొరకు ఆరాధనను మరింత కఠినముగా మార్చాడు.

ఆరాధన నాయకులముగా, మనము ఆరాధనను ప్రోత్సహించాలి; మన వ్యక్తిగత జీవితములో మనము ఆరాధన మాదిరిని కలిగియుండాలి; తరువాత మనము ఫలితములను దేవుని చేతికి అప్పగించవచ్చు. దేవుని కృప ఆరాధనను సాధ్యపరుస్తుంది; దేవుని కృప నిజమైన ఆరాధనను బలపుస్తుంది; దేవుని కృప ఆరాధకుని యొక్క హృదయమును ఆకర్షిస్తుంది.

అనుకూలమైన మాటలతో మనము ఆరాధనను ప్రోత్సహించాలిగాని, దోష భావనతో లేక భావనలను రేపుటకు ప్రయత్నించుట ద్వారా మనము ఆరాధకులను నియంత్రించకూడదు. ఆరాధకులను దేవుని వైపుకు త్రిప్పుట మన లక్ష్యమైయున్నది. ఆయన ఆరాధనను ప్రేరేపిస్తాడు; ఆరాధన అనగా మన పురికొల్పే విధానములు లేక భావనాత్మక వంచన మీద ఆధారపడుట కాదు. ఆరాధన నాయకులముగా మనము దేవుని పనిని చేయనవసరము లేదు!

ఈ భాగము సుసన్న యొక్క కథతో ఆరంభమైయ్యింది. ఒక వినయముగల ప్రోత్సహించు ఆరాధన నాయకుని గూర్చిన నిజమైన కథతో ఈ భాగమును ముగిద్దాము. డేవిడ్ ఆరాధనలో యౌవ్వనులు పాలుపొందునట్లు చేయు విషయములో ఇబ్బందిపడుతున్నాడు. వారు ఆరాధన కంటే ఫోన్ మెసేజ్ల మీద ఎక్కువ ఆసక్తి కలిగియున్నారు అని అతడు కనుగొన్నాడు. కొందరు నాయకులు కూడికను ఈ విధముగా ఆరంభించియుంటారు: "పిల్లలు, మనము ఇక్కడ ఆరాధన చేయుటకు వచ్చియున్నాము. ఆ ఫోన్లను ప్రక్కనపెట్టి, ఆరాధన మీద దృష్టిపెట్టండి. మీరు దేవునికి అమర్యాదను తెస్తున్నారు!"

డేవిడ్ చాలా భిన్నమైన ఒక పనిని చేశాడు. గిటార్ వాయించు వ్యక్తి ఒక మౌన ఆరాధన పాటను వాయించుచుండగా, డేవిడ్ నెమ్మదిగా ఇలా అన్నాడు, "మనము దేవుని సన్నిధిలోనికి ప్రవేశించుచుండగా, మీ ప్రక్కన ఉన్న వ్యక్తి ఆరాధనకు మీరు ఆటంకము కలిగించుటకు ఇష్టపడరని నేను నమ్ముచున్నాను. మనమంతా మన ఫోన్లను ప్రక్కనపెట్టి, ఈ ఉదయకాల సమయములో దేవుని స్వరమును విందాము." గదిలో ఒక్క ప్రతి వ్యక్తి తన ఫోన్ ను ప్రక్కన పెట్టాడు. డేవిడ్ తగ్గింపుతో తన సంఘ యౌవ్వనులకు ఆరాధనను నేర్పాడు.

## నడిపించుటా లేక నియంత్రించుటా?

సమకాలీన ఆరాధన నాయకుని యొక్క సాక్ష్యమును వినండి:

“మొదటి సంవత్సర విద్యార్థిగా నేను మా యూనివర్సిటీలో ఉన్న సంఘమునకు వెళ్లాను; అక్కడ మెరుస్తున్న లైట్లు మరియు ఎక్కువ శబ్దముగల సంగీతము ఆసక్తిని కలిగించాయి. ఆరాధన నాయకుని జుట్టు చాలా స్టైల్ గా ఉంది, అతడు జీన్స్ వేసుకొని, వెలగల గిటార్ ను ఉపయోగించుచున్నాడు. కూడిక యొక్క ఆరంభములో, అతని నడుము ఎత్తున ఒక ఉపయోగములో లేని మైక్రోఫోన్ నేను గమనించాను. ‘అది అక్కడ ఎందుకు ఉంది?’ అని నేను ఆలోచించాను, తరువాత న చేతులు పైకెత్తి ఆ ఆలాపనలలో మైమరచిపోయాను.

“శబ్దము అద్భుతముగా ఉన్నది, స్తుతి బృందము చాలా అమోఘముగా ఉన్నది, మరియు సంగీతము చివరి పాట వరకు చాలా చక్కగా ప్రణాళిక ప్రకారం జరిగింది. నాయకుడు చివరి మాటలను పాడుచుండగా (‘మొకాళ్ళూని, నా సమస్తమును అర్పించుచున్నాను’), అతడు మొకాళ్ళూనాడు. అప్పుడు నేను అక్కడ ఉపయోగములో లేని మైక్రోఫోన్ యొక్క ఉద్దేశ్యమును గుర్తించాను. నాయకుడు మోకాళ్ళ మీద పాడుటకు మరియు గిటార్ వాయించుటకు అనువుగా అది అక్కడ సరియైన ఎత్తులో పెట్టబడింది. ఈ సంఘము యొక్క ఉద్దేశ్యములను నేను విమర్శించగోరుట లేదుగాని, ఈ భావనాత్మక సమయమునకు స్పందించునట్లు నన్ను నియంత్రించుచున్నారు అని నేను భావించుట ఆరంభించాను, ఎందుకంటే ఇది చాలా ముందుగానే స్పష్టముగా నిర్ణయించబడింది.”[79]

ఈ ఉదాహరణ సమకాలీన ఆరాధనలో నుండి వస్తుంది, కాని మనము సాంప్రదాయిక ఆరాధనలో నుండి కూడా ఉదాహరణలను చూడవచ్చు. నియంత్రించు సమస్య కేవలం ఒకే ఆరాధన శైలికి పరిమితము కాదు. మన సంగీత శైలి లేక నిజాయితీగల ఉద్దేశ్యములతో నిమిత్తము లేకుండా, మనము సంఘ ప్రజలను మనకు నచ్చిన భావనాత్మక స్పందనలోనికి నడిపించునట్లు వారిని తోలుబొమ్మలగా భావించవచ్చు.

ఆరాధనలో భావనలు తప్పా? కాదు; ఆరాధనలో భావనాత్మక ప్రభావమునకు అనేక బైబిలు ఉదాహరణలను మనము చూడవచ్చు. భావనాత్మక ప్రతిస్పందనను ప్రేరేపించునట్లు ప్రయత్నించుట తప్పా? కాదు; మంచి సంభాషణ మనస్సు మరియు భావనలు రెంటి మీద ప్రభావము చూపుతుంది. అయితే, మనము జాగ్రత్తపడని యెడల, పరిశుద్ధాత్మ కార్యమునకు భిన్నముగా మనము ఒక విధమైన మానసిక ప్రభావమును సృష్టించుటకు ప్రయత్నించవచ్చు.

ఆరాధన నాయకత్వము మరియు నియంత్రణ మధ్య తేడాను మనము ఎలా కనుగొనగలము? సంఘ ప్రజల యొక్క ప్రతిస్పందన పరిశుద్ధాత్మ యొక్క శక్తి మీదగాల నాయాకుల క్రియల యొక్క ప్రభావము మీద ఆధారపడినప్పుడు నియంత్రణ జరుగుతుంది. వాస్తవానికి నడిపించుట మరియు నియంత్రణ మధ్య సంపూర్ణముగా వ్యత్యాసమును మనము చూపలేము, కాని మనము నియంత్రణలోనికి గీత దాటుతున్నాము అని సూచించు కొన్ని గురుతులు ఉన్నాయి.

1. **భావనలను ఆరాధనగా పరిగణించినప్పుడు మనము ఆరాధనను నియంత్రించు అపాయమును ఎదుర్కొంటాము.** భావనాత్మక ప్రతిస్పందనను సృష్టించు బాధ్యత మనది అని భావించుట అరంభిస్తాము.

79 Joel Wentz, “Confessions of a Former Worship Leader.” Available at https://relevantmagazine.com/life5/1301-confessions-of-a-former-worship-leader/ July 22, 2020.

కొందరు ఆరాధన నాయకులు ఇలా కూడా చెప్పారు, "అది వాస్తవమగువరకు నటించుడి. ప్రజలు దానిని వాస్తవమని భావించు వరకు భావనలను నటించుడి." ఆరాధనను సృష్టించుటకు భావనలను ఉపయోగించుట మన పని అని ఇది భావిస్తుంది. ఆరాధన నాయకులు ఆరాధనను నడిపిస్తారు; వారు ఆరాధనను సృష్టించరు.

2. **హృదయములో మార్పు కలుగుటకు ఉన్నతమైన భావనలు అవసరమని మనము ఊహించినప్పుడు ఆరాధనను నియంత్రించు అపాయములో మనము పడిపోతాము.** భావనలతో నిండియున్న సంఘ కూడికలో దేవుడు కార్యము చేస్తాడు, కాని అయన ఇంటి యొద్ద మౌనముగ గడుపు సమయములలో కూడా కార్యములు చేయగలడు. మన ప్రయత్నముల ద్వారా మాత్రమే దేవుడు మనము సేవించు ప్రజల గుండెలలో మార్పు తీసుకొని రాగలడు అని మనము భావించినప్పుడు మనము సంఘ ప్రజలను నియంత్రించు అపాయములో పడిపోతాము.

3. **ఒక శారీరిక కార్యమును ఆరాధనతో సమానము చేసినప్పుడు ఆరాధనను నియంత్రించు అపాయములో మనము పడిపోతాము.** కొన్నిసార్లు ప్రజలు స్పందించాలని నాయకుడు కోరతాడు, కాబట్టి అతడు ఇలా అంటాడు, "మీరు నిజముగా యేసును ప్రేమిస్తే, చేతులు పైకెత్తండి." స్పష్టముగా, యేసును నిజముగా ప్రేమించని సంఘములో ఒక వ్యక్తి కూడా చేతులు పైకెత్తే అవకాశం ఉంది! లేక, స సంఘములో యేసును ప్రేమించు ఒక వ్యక్తి తన చేతులను పైకెత్తకుండా ఉండు అవకాశం కూడా ఉంది. ఆరాధన అనునది ఒక శారీరిక క్రియతో పోల్చబడదు. ప్రార్థన సమయములో మౌనముగా కూర్చొనియుంటే ప్రార్థించుటను ఏ విధముగా నిరూపించదో పాడు సమయములో చప్పట్లు కొట్టుట మనము ఆరాధించుచున్నామని నిరూపించదు. ఆరాధకుని యొక్క హృదయమును కేవలం దేవుడు మాత్రమే చూస్తున్నాడు. **"ఆరాధన నాయకుడు అంతరంగ వైఖరులకు బాహ్య క్రియలను ముఖ్య పరీక్షగా చేసినప్పుడు, మనము అపాయకరమైన స్థలములోనికి వెళ్లుచున్నాము అని అర్థం."**[80]

4. **వేరొక స్థలము లేక సమయములో దేవుడు చేసినదానిని అనుకరించుటకు ప్రయత్నించినప్పుడు ఆరాధనను నియంత్రించు అపాయములో మనము పడిపోతాము.** గత వారములో దేవుడు ఒక పాటను దీవించాడు కాబట్టి, ఈ వారము కూడా దేవుడు అదే పాటను దీవిస్తాడు అని మనము ఊహించకూడదు. దేవుడు కార్యములు చేయునప్పుడు, ఆయనకు నచ్చినట్లు ఆయన కార్యములు చేస్తాడు. ఆయనకు నచ్చిన విధముగా కార్యములు చేయుటకు ఆరాధన నాయకులు దేవునికి అవకాశం ఇవ్వాలి. ప్రతి పరిస్థితిలోను అదే ఆత్మీయ స్పందనను కలిగించు ఒక మాయా విధానము లేదు.

5. **ప్రజల యొద్ద నుండి మనము పొందు స్పందన ఆధారముగా మన పరిచర్యను మనము కొలచుటకు ప్రయత్నించినప్పుడు ఆరాధనను నియంత్రించు అపాయములో మనము పడిపోతాము.** ప్రతి బహిరంగ ప్రసంగీకుడు లేక సంగీతకారుడు ప్రజల స్పందనను పొందాలని కోరతాడు; ఇది సాధారణ విషయమే. అయితే ఈ ప్రతిస్పందనల ఆధారముగా మనము మన పరిచర్య యొక్క ప్రభావమును కొలచుటకు ప్రయత్నించినప్పుడు, మనము పరిశుద్ధాత్మ మీదగాక మన నైపుణ్యత మీద ఆధారపడు అపాయములో పడిపోతాము.

---

80 Warren Wiersbe, *Real Worship* (Grand Rapids: Baker Books, 2000), 215

ఈ అంశము కఠినమైనది. చాలాసార్లు రెండు భిన్నమైన సందర్భములలో మాట్లాడిన అవే మాటలు చాలా భిన్నమైన పురికొల్పులకు దారితీస్తాయి. ఒక వైపున, మనము నిర్లక్ష్యముగా ఉంటే, మనము ఆరాధనలో ఇతరులను నియంత్రించుట ఆరంభిస్తాము. మరొక వైపున, మనము భావనలను గూర్చి ఎక్కువ భయపడితే, మనము ఏ విధమైన నాయకత్వమును కూడా అందించలేము!

ఈ కారణము చేత, మరొక వ్యక్తి యొక్క ఆరాధన నాయకత్వమునకు తీర్పు తీర్చు విషయములో మనము నిదానించాలి మరియు మన వ్యక్తిగత నాయకత్వమును విశ్లేషించుటలో త్వరపడాలి. మనకు నచ్చిన ఒక ప్రతిస్పందనను ఇచ్చునట్లు ఆరాధకులను నియంత్రించకుండా ఆరాధనను నడిపించు విషయములో మనము జాగ్రత్త వహించాలి.

## ఆచరణాత్మక ప్రశ్నలు

### మనము కూడికను ఎలా ఆరంభించాలి?

చెడ్డ ఉదాహరణ:

*10 గంటలకు, కూడికను ప్రారంభించు సమయం. సంఘ కాపరి పాటలలో నడిపించు వ్యక్తి కొరకు వెదకుచున్నాడు. ముగ్గురు స్త్రీలు ఒక వంటకమును గూర్చి మాట్లాడుకొనుచున్నారు. నలుగురు పురుషులు పంటల కొరకు వర్షములు లేకపోవుటను గూర్చి మాట్లాడుతున్నారు. ఈ విషయములన్నిటి నుండి మనము ఆరాధనలోనికి ఎలా కొనసాగుతాము?*

ఆరాధన నాయకుని యొక్క ప్రాముఖ్యమైన బాధ్యతలలో ఒకటి ఆరాధనను ఆరంభించుట. దేవుని ప్రజలను మనము దేవుని సన్నిధిలోనికి ఎలా ఆహ్వానించగలము?

- **కొన్ని సంఘములు కొంతసేపు మౌనముగా ఉండుటతో ఆరంభిస్తాయి**. నాయకుడు సులువైన మాటలతో ఇలా ఆరంభిస్తాడు, "మనము దేవుని సన్నిధిలోనికి ప్రవేశించుచుండగా మౌనముగా ప్రార్థనలో మాతో ఏకీభవించండి."

- **కొన్ని సంఘములు సంగీతపరముగా "ఆరాధనకు పిలుపునిచ్చుట"తో ఆరంభమవుతాయి.** దీనిని క్వయర్ పాడవచ్చు, లేక వ్యక్తులు పాడవచ్చు, లేక సంఘ ప్రజలు అందరు కలిసి పాడే కోరస్ కావచ్చు. కొన్ని సంఘములలో, సంఘ కాపరి స్వయంగా ముందుకు వెళ్లి "కృతజ్ఞతలతో ఆయన సన్నిధికి ప్రవేశించేదము..." వంటి కోరస్ పడుతూ ఆరంభిస్తాడు.

- **కొన్ని సంఘములు లేఖనములోని ఒక వచనముతో ఆరంభిస్తాయి**, ఇవి చాలాసార్లు కీర్తనలు కావచ్చు.

> రండి యెహోవానుగూర్చి ఉత్సాహధ్వని చేయుదము మన రక్షణ దుర్గమునుబట్టి సంతోషగానముచేయు దము కృతజ్ఞతాస్తుతులతో ఆయన సన్నిధికి వచ్చెదము కీర్తనలు పాడుచు ఆయన పేరట సంతోషగానము చేయుదము. (కీర్తనలు 95:1-2)

ఆరాధకులను దేవుని సన్నిధిలోనికి ఆహ్వానించు కీర్తనలు ఏవనగా, కీర్తనలు 15, కీర్తనలు 66:1-4, కీర్తనలు 96:1-4, కీర్తనలు 100, కీర్తనలు 105:1-3, కీర్తనలు 107:1-3, కీర్తనలు 149:1-2, మరియు కీర్తనలు 150.

## ప్రకటనలు ప్రాముఖ్యమైనవేనా?

ఒక స్పానిష్ సంఘ కాపరి ఇలా ప్రశ్నించాడు, "ఆరాధనలో ప్రకటనలు ఎక్కడ ఉండాలి? మా సంఘములో మేము ఆరాధన మీద మరియు దేవుని సన్నిధి మీద దృష్టిపెట్టుటకు ప్రయత్నిస్తాము. మేము అద్భుతమైన కూడికను జరిగించిన తరువాత, విసుగుపుట్టించు ప్రకటనల జాబితాతో ముగుస్తుంది. ఇది కూడిక యొక్క ముఖ్య ఉద్దేశ్యమును ప్రభావితము చేస్తుంది. మనము ప్రకటనలను ఆరాధనలో ఏ విధముగా భాగము చేయగలము?"

మనము మన ప్రకటనలను ఎక్కడ ఉంచినను, అవి కూడికకు ఆటంకము కలిగించగలవు. ప్రకటనలు ఆరాధన కానేరవు; బదులుగా, అవి ఆరాధనకు ఆటంకమును కలిగిస్తాయి. మనము ఏమి చేయగలము? దీనికి ఖచ్చితమైన జవాబు లేదు, కాని కొన్ని సలహాలు సహాయకరముగా ఉండగలవు:

- అవకాశం ఉన్నప్పుడు, ప్రకటనలను బిగ్గరగా చదువుట కంటే వాటిని ప్రింట్ చేసి పెట్టండి. మీరు బహిరంగ ప్రకటనలను చేయవలసివచ్చినప్పుడు, వాటిని క్లుప్తముగా తెలుపండి.
- ఆరాధన కూడిక ఆరంభించబడుటకు ముందు ప్రకటనలను చేయుటకు ప్రొజెక్టర్ ను ఉపయోగించండి.
- కొన్ని సంఘములు ప్రకటనలు చేసి, ప్రార్థనా సమయము తరువాత కూడికను ఆరంభిస్తారు. ఒక సంఘము పది గంటలకు కూడికను ఆరంభిస్తుంది. ఈ సంఘము 9:50కి ప్రకటనలను చేస్తుంది. సంఘ కాపరి ఇలా అన్నాడు, "ఇది రెండు పనులను చేస్తుంది. మొదటిగా, ఇది ప్రజలను ముందుగా వచ్చునట్లు ప్రోత్సహిస్తుంది ఎందుకంటే వారు 9:50కి ముందు సంఘములో లేకపోతే ప్రకటనలను వినలేరు. రెండవదిగా, కూడిక యొక్క మొదటి మాటల నుండి ఆరాధన మీద దృష్టిపెట్టుటకు అది అవకాశం ఇస్తుంది."
- ప్రకటనలు ఆరాధన యొక్క ఉద్దేశ్యమునకు ఆటంకము కలిగించుటకు అనుమతి ఇవ్వవద్దు. బదులుగా, సంఘము యొక్క పరిచర్యను సాధించుటలో భాగముగా ప్రకటనలను పరిగణించి, ప్రకటనలను చేసి, ముందుకు కొనసాగండి. సంఘ కార్యక్రమములు (ప్రార్థనా సహవాసములు, సమాజమునకు సేవ, సువార్త ప్రకటన కార్యక్రమములు, మరియు సంఘ ప్రాజెక్టులు) ఆరాధనలో భాగమని మనము గుర్తించినప్పుడు, ఈ కార్యముల యొక్క ప్రకటనలు కూడా సంఘ ఆరాధనలో భాగమైయున్నవి. వారపు ప్రణాళికలను గూర్చి కుటుంబమునకు జ్ఞాపకము చేస్తూ తండ్రి కుటుంబ ధ్యానములను ముగించు విధముగానే, సంఘ కుటుంబమునకు వారపు కార్యక్రమములను గూర్చి జ్ఞాపకము చేస్తూ కాపరి ఆరాధన కూడికను ముగించవచ్చు. సంఘ కార్యముల యొక్క ప్రకటన మనము కుటుంబము అని జ్ఞాపకము చేస్తుంది; కుటుంబము యొక్క సహవాసము ఆరాధనలో ఒక ప్రాముఖ్యమైన భాగమైయున్నది.

## ఆరాధనలోని అపాయములు: "మేము ఇలా ఎందుకు చేస్తాము అంటే..."

ఆదివారము సాయింత్ర భోజనము కొరకు ఒక యౌవ్వన పెండ్లికుమార్తె మాంసమును ఒండుతుంది. ఆ పెద్ద మాంసపు ముక్కను ఓవెన్ లో పెట్టుటకు ముందు, ఆమె ఆ ముక్కలోని ఒక వైపును కోసి, దానిని చిన్న పాత్రలో పెట్టింది. "నీవు ఎందుకు ఇలా చేశావు?" అని భర్త ప్రశ్నించాడు.

"ఈ మాంసమును ఇలానే ఒండాలి. మా అమ్మ కూడా దీనిని ఒండుటకు ముందు ఇలానే చేసేది. దీని వలన రుచి పెరుగుతుంది." తరువాత ఆ స్త్రీ ఇలా ఆలోచన చేసింది, "ఒక ప్రక్కన కోయుట మాంసము యొక్క రుచి మీద ఎలా ప్రభావము చూపుతుంది?" ఆమె తన తల్లికి కాల్ చేసి ఇలా అడిగింది, "నీవు మాంసములో ఒక వైపున ఎందుకు కోస్తావు?"

"నా తల్లి, నీ అమ్మమ్మ కూడా ఈ మాంసము వండునప్పుడు ఎల్లప్పుడూ ఇలానే చేసేది. దీని వలన రుచి పెరగవచ్చు. ఆమెను అడుగు" అని తల్లి జవాబిచ్చింది.

ఈ యౌవ్వన స్త్రీ తన అమ్మమ్మకు కాల్ చేసింది, అమ్మమ్మ ఇప్పుడు వంట చేయుట లేదుగాని, ప్రశ్నకు జవాబిచ్చింది. "అవును, నేను ఆ మాంసములో ఒక వైపును ఎందుకు కోస్తానో నాకు గుర్తుంది. మీ తాతకు నాకు పెళ్లైనప్పుడు, మేము పెద్ద వంట పాత్రలను కొనుకున్నే స్థితిలో లేము. మ వద్ద మాంసము వేయించుటకు చిన్న పాత్ర మాత్రమే ఉండేది. ఈ మాంసము ముక్క దానిలో పట్టేది కాదు కాబట్టి, ఒక ప్రక్కన దానిని నేను కోసేదానిని!"

యాభై సంవత్సరముల పాటు ఆమె కుమార్తె మరియు మనమరాలు అర్థంపర్థం లేని "ఆచారమును" అనుసరించారు. వారు ఎన్నడును కూడా "ఎందుకు?" అని ప్రశ్నించలేదు.

ఆరాధన నాయకులముగా, కొన్నిసార్లు మనము "ఎందుకు" అని ప్రశ్నించాలి.

సంఘములు కొన్ని విధములుగా పనులను చేయుటకు కారణములు.

1. **గతములో సంఘములు ఇలా చేశాయి**. పారంపర్యాచారమునకు విలువ ఉంది. గతములో సంఘములు ఒక పనిని చేసియుంటే, "వారు అలా ఎందుకు చేశారు?" అని ప్రశ్నించకుండా దానిని మనము విడిచిపెట్టకూడదు. పరంపరను భద్రపరచుటకు మనము మంచి కారణమును కనుగొనవచ్చు; కాని, "గతములో సంఘములు ఇలా చేశాయి" అనునది ఏకైక కారణమైతే, అది సరిపోదు.

2. **పెద్ద సంఘములు ఇలా చేస్తాయి**. ఇతరుల నుండి నేర్చుకొనుటలో విలువ ఉంది. ఒక ఆచారము ఇతర సంఘములలో పని చేస్తే, మనము ఇలా ప్రశ్నించాలి, "ఈ ఆచారము మనకు ప్రయోజనకరముగా ఉంటుందా? వారు ఇలా ఎందుకు చేస్తున్నారు?" ఒక ఆరాధన ఆచారమును అనుకరించుటకు మంచి కారణము ఉన్నదని మనము కనుగొనవచ్చు; కాని "పెద్ద సంఘములు ఇలా చేస్తున్నాయి" అనునది ఏకైక కారణమైతే, అది మన పరిస్థితికి సహాయకరముగా ఉండకపోవచ్చు.

3. **ప్రజలకు అది ఇష్టం**. ఆరాధనలో విలువ ఉన్నది, మరియు అది ప్రజల యొక్క పాలుపంపులను ప్రోత్సహిస్తుంది. "మీ ఆరాధన విసుగుపుట్టించునదిగా ఉండాలి!" అని చెప్పునది లేఖనములో ఏదియు లేదు. మన ప్రజలకు నచ్చిన పాట నిజమైనది మరియు ఆరాధనలో అర్థమైనది అని మనము

కనుగొనవచ్చు. అలాగైతే, అది అద్భుతమైన విషయం; అయితే అబద్ధ సిద్ధాంతమును బోధించు ఒక పాటను ప్రజలు ఇష్టపడితే, ఆ పాటను మనము పాడకూడదు.

4. **దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించుటలో అది మనకు సహాయపడుతుంది.** మనము చేయు సమస్తమునకు ఇది ముఖ్య కారణమైయున్నది. ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుటలో మరియు ఆరాధనను నడిపించుటలో, మనము ఇలా ప్రశ్నించాలి, "దేవుని ఉత్తమమైన రీతిలో ఆరాధించుటకు ఈ పాట మనకు సహాయము చేస్తుందా? ఈ ఆరాధన క్రమము మనలను దేవుని సన్నిధిలోనికి నడిపిస్తుందా? ఈ ప్రసంగమునకు స్పందనను కోరుటకు ఆహ్వానము ఉత్తమమైన విధానమా, లేక మనము స్తుతి పాటతో ముగించాలా? ఈ వారము మనము దేవుని ఆత్మతోను సత్యముతోను ఎలా ఆరాధించగలము?"

## ముగింపు: మనము ఆరాధించుటలో విఫలమైనప్పుడు

సంఘ ప్రజలు అసంపూర్ణ హృదయముతో ఆరంభ పాట పాడారు. క్వయర్ వారు ప్రాక్టీసు చేశారుగని, ఈ ఉదయము సరిగా పాడలేదు. సోలో పాట పాడిన వ్యక్తి మధ్యలో పదములను మరచిపోయింది. కీబోర్డు వాయించు వ్యక్తి తప్పు నోట్స్ వాయించాడు. సంఘ కాపరి యొక్క ప్రసంగము ప్రజలకు అర్థము కాలేదు. ఈ కూడిక పూర్తిగా విఫలమైయ్యింది. ఇలా మీకు ఎప్పుడైనా జరిగిందా? ఆరాధనను నడిపించుటలో మీరు విఫలమైనప్పుడు ఏమి చేస్తారు?

### 1. గుర్తుంచుకోండి, ఆరాధన అంతా రిహార్సల్ యే.

మన ఆరాధన పరలోక ఆరాధనకు రిహార్సల్ గా ఉంది. మనము అసంపూర్ణమైన ప్రజలము, మరియు మన ఆరాధన ఎల్లప్పుడూ అసంపూర్ణముగా ఉంటుంది. "ఆరాధనలో ఉత్తమమైనదానిని అర్పించుటకు మనము పిలువబడితిమిగాని, పూర్ణతను ఇచ్చుటకు కాదు."[81]

### 2. వచ్చే వారము వస్తుంది.

సోమవారము రాజీనామా చేయవద్దు. కూడికను విశ్లేషించుటకు మంగళవారం వరకు ఆగండి. వైఫల్యము నుండి నేర్చుకొని, ముందుకు కొనసాగండి. ఇంతకుముందే వర్ణించబడిన కూడికలో, ఆరంభ పాట సంఘమునకు తెలియదు. వారికి ఆ పాట వచ్చు అని దర్శకుడు భావించాడు; వారికి అది తెలియదు. తన పుస్తకములో అతడు "సంఘ ప్రజలు పాడుటకు ముందు ఈ పాటను క్వయర్ కు నేర్పండి" అని వ్రాశాడు. మీ పొరపాట్ల నుండి నేర్చుకోండి, దేవుని సహాయమును కోరండి, మరియు వచ్చే ఆదివారము మీ ద్వారా కార్యము చేయుటకు దేవునికి అనుమతినివ్వండి.

---

81 This quote and the suggestions in this section come from Franklin Segler and Randall Bradley, *Christian Worship* (Nashville: B&H Publishing, 2006), 274-275.

### 3. గుర్తుంచుకోండి, ఆరాధన కృపను గూర్చినదైయున్నది.

చాలామంది ఆరాధన నాయకులు సంపూర్ణవాదులు; మనము ఎన్నడును సంతృప్తిచెందలేము. ఆరాధన సంపూర్ణతను గూర్చినది కాదు; ఆరాధన కృపను గూర్చినది. మనము ఆయన లక్ష్యములను సాధించు విషయములో విఫలమైనప్పుడు కూడా దేవుడు కార్యములు చేస్తాడు. సమస్తము ఈ విధముగానే పని చేయాలి! దేవుడు ఆరాధనను బలపరుస్తాడు అని మనము గుర్తించినప్పుడు, మనము తగ్గింపు మరియు లోబడు స్థానములోనికి తేబడతాము.

### 4. మనము ఉత్తమమైనదానిని ఇచ్చియుంటే, మనము విఫలము కాలేదు.

ఆ ఆదివారమున, సంఘ నాయకుడు నిరుత్సాహముతో సంఘమును విడిచివెళ్లాడు. అతడు భవనమును విడిచివెళ్లుచుండగా, తిమోతి అతని కొరకు ఎదురుచూస్తున్నాడు. తిమోతి చాలా సిగ్గుగా, తక్కువ మాట్లాడు వ్యక్తి, కాని ఆ ఉదయమున అతడు ఇలా అన్నాడు, “కానుకల కొరకు ‘యేసు నన్ను ప్రేమించుచున్నాడు’ అను పాటను మీరు పాడారు.” (అవును, అతడు ఏమి పాడాడో ఆరాధన నాయకునికి తెలుసు – అతడు సరిగా పాడలేదు!) కాని తిమోతి ఇలా కొనసాగించాడు, “నాకు ఆ పాట చాలా అవసరమైయుండినది. నాకు కాన్సర్ వ్యాధి సోకింది అని ఈ వారము వైద్యుడు చెప్పాడు; యేసు నన్ను ప్రేమించుచున్నాడు అని నేను జ్ఞాపకము చేసుకోవలసిన అవసరత ఉండినది.”

మనము ఉత్తమమైన దానిని ఇచ్చియుంటే, మనము విఫలము కాలేదు. మనము సేవించు ప్రజలతో ఆయన వాక్యమును మాట్లాడుటకు మనము చేయు బలహీనమైన ప్రయత్నముల ద్వారా దేవుడు కార్యము చేస్తాడు.

» సమూహ సంభాషణ. “పాఠం 8 యొక్క సమీక్ష”ను చూడండి. మీరు అసమ్మతి తెలుపు విషయములు ఏవైనా ఉన్నాయా? మీరు వెంటనే ఉపయోగించుటకు ఏ బిందువులు అత్యంత ప్రాముఖ్యమైయున్నవని మీరు భావించుచున్నారు?

## పాఠం 8 సమీక్ష

1. ఒక ఆరాధన కూడిక కొరకు మనము ఎలా సిద్ధపడతాము?

    - దేవునితో సమయము గడుపుతూ ఆరాధన నాయకుడు సిధపడుటతో ఆరాధన కూడిక కొరకు సిద్ధపాటు ఆరంభమవుతుంది.
    - ప్రణాళికను సిద్ధపరచుటకు ఒక పద్ధతి ఆరాధన కూడిక కొరకు క్రమమును అందించుటలో సహాయపడుతుంది.
    - ఆరాధన కూడిక కొరకు అంశము ఒక ముఖ్య సందేశమును అందించుటలో సహాయపడుతుంది.
    - సంపూర్ణ సంఘమునకు సంపూర్ణ సువార్తను మన ఆరాధన ప్రకటించునట్లు సమతుల్యత చూస్తుంది.
        - సమతుల్యమైన ఆరాధన మన మధ్య దేవుని ఔన్నత్యమును మరియు దేవుని సన్నిధిని రెంటిని చూపుతుంది.
        - సమతుల్యమైన ఆరాధన సమోహికమైనది మరియు వ్యక్తిగతమైనది.
        - సమతుల్యమైన ఆరాధనలో సుపరిచితమైన మరియు నూతనమైన విషయములు భాగమైయున్నవి.
    - ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుటలో సంఘ నాయకత్వ బృందం అంతా భాగమైయుండాలి.
    - ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుట సుదూర భవిష్యత్తు మీద దృష్టిపెట్టాలి.
    - ఆరాధన మనలను గూర్చినది కాదు కాబట్టి ఒత్తిడి లేకుండా మనము ప్రణాళికను సిద్ధపరచవచ్చు; ఆరాధన దేవుని గూర్చినది.

2. ఆరాధన కూడికను నడిపించుటలో ప్రాముఖ్యమైన విషయము ఏమిటి?

    - ఆరాధనలో అత్యంత ప్రాముఖ్యమైన వీక్షకుడు దేవుడు.
    - సంఘ ప్రజలు, ఆరాధన నాయకులు, మరియు దేవుడు అందరు ఆరాధన కూడికలో పాలుపంచుకుంటారు. నాయకులు వీక్షకుల కొరకు ఆరాధనను ప్రదర్శించరు.
    - ఆరాధన నాయకుడు ఆరాధించాలి. అతడు మాదిరికరముగా నడిపించాలి.
    - ఆరాధన నాయకుడు ప్రోత్సహించువానిగా ఉండాలిగాని, ఖండించువానిగా కాదు.
    - ఆరాధన నాయకుడు నడిపించాలిగాని, నియంత్రించకూడదు.
    - ప్రకటనలను వీలైనంత తక్కువ ఆటంకము కలిగించు విధముగా చేయాలి.
    - ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచిన తరువాత, ఆయనకు నచ్చిన విధముగా మన కూడికలలోనికి ప్రవేశించుటకు మనము దేవునికి అవకాశం ఇవ్వాలి.

## పాఠం 8 అభ్యాసములు

1. 6 మరియు 7 పాఠములలో, మీరు ఐదు విభిన్నమైన అంశముల మీద మీరు పాటలు మరియు లేఖనములను ఎన్నుకున్నారు. ఈ ఐదు అంశములలో ప్రతిదాని కొరకు ఒక కూడికను సిద్ధపరచండి. ఒక ఐక్య కూడిక కొరకు ప్రణాళికను సిద్ధపరచు విషయములో వీలైనన్ని వివరములను ఇవ్వండి, దానిలో సంఘముగా కలిసి పాడు పాటలు, లేఖనములు, ప్రసంగ అంశము మరియు వాక్యభాగము, మరియు మీ కూడికకు తగిన ఇతర విషయములను కూడా చేర్చండి. ఈ ప్రాజెక్ట్ కొరకు అనుబంధము Aలో ఇవ్వబడిన ఆకారములను ఉపయోగించండి.

2. తదుపరి పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠం ఆధారముగా మీరు ఒక పరీక్ష వ్రాయవలసి ఉంటుంది. సిద్ధపడుట కొరకు పరీక్ష ప్రశ్నలను జాగ్రత్తగా చదవండి.

## పాఠం 8 పరీక్ష

1. ప్రసంగము మీద కేంద్రీకృతమైన ఆరాధన క్రమములోని రెండు ముఖ్య భాగములను తెలుపండి.
2. ఆరాధనలో దేవుని ప్రజలు చేయు కార్యములు మీద కేంద్రీకృతమైన ఆరాధన క్రమములోని నాలుగు ముఖ్య భాగములను తెలుపండి.
3. 95వ కీర్తన మీద కేంద్రీకృతమైన ఆరాధన క్రమములోని మూడు ముఖ్య భాగములను తెలుపండి.
4. సమతుల్యమైన ఆరాధనను గూర్చి ఏ మూడు విషయములను మనము గుర్తుంచుకోవాలి?
5. ఆరాధన కొరకు ఒక బైబిలు పద్ధతిలో, మన ఆరాధనకు శ్రోతలు ఎవరు?
6. ప్రభావవంతమైన ఆరాధన నాయకుని యొక్క మూడు లక్షణములను వ్రాయండి.
7. మనము ఆరాధనను నియంత్రించుచున్నాము అనుటకు మూడు గురుతులు ఏవి?
8. మీరు కంటస్థం చేసిన 2 దిన. 5:13-14ను వ్రాయండి.

## పాఠం 9

# ఇతర ప్రశ్నలు

### పాఠ్య ఉద్దేశ్యములు

1. ఆరాధనలో సాంస్కృతిక భిన్నత్వములను గౌరవిస్తూనే, లేఖనమునకు నమ్మకముగా ఉండుట యొక్క ప్రాముఖ్యతను గుర్తించుట.

2. లేఖనము మరియు సంస్కృతితో సంబంధములో ఆరాధనను సమీక్షించుట.

3. సంగీత శైలిని విశ్లేషించుటకు విశేషమైన సవాళ్లను అర్థము చేసుకొనుట.

4. రోమా. 14లోని నియమములను ఆరాధనకు అనువర్తించుట.

5. ఆరాధనలో పిల్లలు మరియు యౌవ్వనులను పాలుపంచుకొనునట్లు చేయుట యొక్క ప్రాముఖ్యతను మెచ్చుకొనుట.

6. ఆరాధనలో భావనలను అతిగా ఉద్ఘాటించుట లేక తక్కువ ఉద్ఘాటించుటను గూర్చి జాగ్రత్తపడండి.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు

*1 కొరింథీ. 14:15-17ను కంటస్థం చేయండి.*

## పరిచయం

ఆరాధనను అర్థము చేసుకొనుటలో విఫలమైన సంఘముతో తన అనుభవమును గూర్చి వారెన్ వియర్స్బి వ్రాశాడు:

> టెలివిషన్ ఆట అయిన మీలో ఎవరు కోటీశ్వరులు స్వరం మరియు నవ్వుతో, “సాయంత్రం కూడికకు తప్పక హాజరుకండి” అని ఆరాధన నాయకుడు చెప్పాడు. “మనము సాయంత్రం చాలా వినోదమును అనుభవించబోతున్నాము” అన్నాడు.

> ఆదివారము మధ్యాహ్న సమయములో ఆ వ్యాఖ్య యొక్క అర్థము ఏమిటా అని నేను ఆలోచన చేస్తూ కూర్చున్నాను. "మనము వినోదమును అనుభవించబోతున్నాము" అను మాట బర్త్ డే పార్టీ ఆహ్వానములో సరిపోతుందిగాని, మహిమగల ప్రభువును ఆరాధించుటకు కూడుకొను క్రైస్తవ విశ్వాసుల సమూహమునకు ఈ వ్యాఖ్య ఏ విధముగా సరిపోతుంది? సీనాయి పర్వతము యొద్ద సమకూడినప్పుడు మోషే మరియు ఇశ్రాయేలు ప్రజలు వినోద సమయమును గడపలేదు.
>
> యోహాను పత్మోసు ద్వీపములో నాటకీయమైన అనుభవమును ఎదుర్కొన్నాడు, కాని అతడు వినోదవంతమైన సమయమును గడిపాడని నేననుకొనుటలేదు.[82]

ఈ పాఠములలో, ఆరాధన కేవలం వినోద సమయము మాత్రమే కాదు, కేవలం ఆచారము కంటే గొప్పది, మరియు కేవలం ఆదివారం ఉదయకాల కార్యము మాత్రమే కాదు అని మనము చూశాము. ఆరాధన అనగా దేవునికి చెందవలసిన మహిమను ఆయనకు ఇచ్చుట అయ్యున్నది. పైకి, ఇది చాలా సులభముగా కనిపిస్తుంది; కాని వాస్తవిక జీవితములో, ఇది ఒక సవాలు కావచ్చు. ఈ పాఠములో, ముఖ్యమైన ప్రశ్న "నాకు ఏమి ఇష్టం?" అనునది కాదుగాని, "దేవుడు ఎలాంటివాడు? ఆయనకు మహిమ ఘనతను ఏమి తీసుకొని వస్తుంది?" అనునది ప్రాముఖ్యమైన ప్రశ్న అయ్యున్నది.

## ఆరాధన మరియు సంస్కృతి

» మీ సంఘము యొక్క ఆరాధన శైలిని చర్చించండి. లేఖనములో మీ ఆరాధనలోని ఏ అంశమును ఆజ్ఞాపించబడినవి మరియు ఏవి సంస్కృతి ద్వారా నిర్ధారించబడినవి?

*"మ దేశములో ఆరాధన ఎదుర్కొను అతి పెద్ద సమస్య సాంస్కృతిక ఔచిత్యము. చాలా సంఘములు ఆరాధన శైలిని ఇతర దేశముల నుండి తెచ్చుకొనుచున్నారు-అది సమకాలీన ఆరాధన కావచ్చు లేక సాంప్రదాయిక ఆరాధన కావచ్చు. వారు సమకాలీన స్థాయిలో ఉండాలి కాబట్టి పాశ్చాత్య శైలిని మన ప్రజలు అలవరచుకుంటారు, కాని "'సాంప్రదాయిక' మరియు 'సమకాలీన' రెండు ఆరాధనలు అన్య దేశమునకు చెందినవి కాబట్టి అవి మన ప్రజలను ఆకర్షించలేవు. దేవుని మహిమపరచు విధముగా మరియు మనము సేవ చేయు లోకముతో మాట్లాడు విధముగా మనము దేవుని ఎలా ఆరాధించగలము?"*

## సంస్కృతి లేక బైబిల్?

వధువు మరియు వరుడు రెండు విభిన్నమైన సంస్కృతులకు చెందినవారు. వివాహ విందులో, వధువు సంస్కృతికి చెందిన ఆహారము పంచిపెట్టబడినది. ఒక వంటకము అతనికి వడ్డించబడినప్పుడు, "ఇది ఏమిటి?" అని వరుడు అడిగాడు. "ఇది మా ఊరులో శ్రేష్టమైన ఆహారం" అని వధువు జవాబిచ్చింది. "మా దేశములో, ఇది చాలా రోత పథార్థము" అని అతడు విసుగుగా జవాబిచ్చాడు. సాంస్కృతిక భిన్నత్వములు కష్టమైనవి.

మనమంతా మన సంస్కృతి ద్వారా ప్రభావితము చేయబడతాము. కొందరు క్రైస్తవులు చోప్స్టిక్స్ కాకుండా ఫోర్క్స్ ఉపయోగించుటకు కారణం ఫోర్క్స్ ఎక్కువ బైబిలానుసారమైనవి లేక ఎక్కువ ప్రభావంతమైనవి అని కాదు.

---

82 Warren Wiersbe, *Real Worship* (Grand Rapids: Baker Books, 2000), 169-170

వారు ఫోర్క్స్ ఉపయోగించు సంస్కృతిలో పెరిగారు కాబట్టి, వారు ఫోర్క్స్ తో తింటారు. లోకములోని ఇతర ప్రాంతములలో ఉన్న వారి క్రైస్తవ స్నేహితులు ఫోర్క్స్ కంటే చోప్స్టిక్స్ ను ఎక్కువ ఉపయోగకరముగా భావిస్తారు.

మన ఆరాధన మన సంస్కృతి ద్వారా ప్రభావితము చేయబడుతుంది. మన ఆరాధనలోని చాలా విషయములు సంస్కృతికి సంబంధించినవి. సాంప్రదాయిక అమెరికన్ సంఘములో ఎదిగిన ఒక వ్యక్తికి సంఘములో వాయించు ఆర్గాన్ యొక్క శబ్దము నచ్చవచ్చు. సంఘ ఆర్గాన్ గిటార్ కంటే ఎక్కువ బైబిలానుసారమైనది కాదు; ఇది ఒక సాంస్కృతిక అంశమైయున్నది.

లెసోతోలో, సంఘము నాయకుడు మరియు సంఘ ప్రజల మధ్య ఉత్తర ప్రత్యుత్తరముగా పాడుతుంది. ఈ శైలిలో, నాయకుడు ఒక వరుసను పాడితే, సంఘ ప్రజలు తరువాత వరుసను పాడతారు. ఇట్టి అందమైన పాటల శైలి అమెరికా సంఘములలో అస్సలు వినిపించకపోవచ్చు. అమెరికా సంఘములోని సంగీత దర్శకుడు ఈ సంగీతమును ప్రయత్నిస్తే, సంఘ ప్రజలు సందిగ్ధతలో పడిపోతారు. *కలిసి పాడుట* మరియు *ఉత్తర ప్రత్యుత్తరముగా పడుట* సాంస్కృతిక విషయమేగాని, బైబిలు నియమము కాదు.

ఆరాధన శైలిని మనము పరీక్షించునప్పుడు మనము మూడు ప్రశ్నలను అడగాలి:

1. మనము సంస్కృతిని మరియు లేఖనమును సందిగ్ధములో పెడతామా?
2. మన సంస్కృతి లేఖనమునకు భిన్నముగా ఉన్నదా?
3. దేవుడు మనలను ఉంచిన సంస్కృతిలోని ప్రజలతో మన ఆరాధన అత్యంత ప్రభావవంతముగా ఎలా మాట్లాడగలదు?

## మనము సంస్కృతిని మరియు లేఖనమును సందిగ్ధములో పెడతామా?

మన కంటే భిన్నమైన ఒక ఆరాధన ఆచారమును సమీక్షించునప్పుడు ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యమైయున్నది. ఆ పరిస్థితిలో, మనము సంస్కృతి మరియు లేఖనము మధ్య సందిగ్ధతను కలిగించకుండా చూచుకోవాలి. మన సాంస్కృతిక విలువలను లేఖనములోనికి చదువి, అందరు బైబిలును అదే విధముగా చదవాలి అని కోరుట చాలా సులభమే. మన విధానము బైబిలు విధానము అని ఊహించునట్లు మనము శోధింపబడతాము.

కొందరు ఇలా అనవచ్చు, "సంఘ సంగీతము కొరకు ఆర్గాన్ సరియైన వాయిద్యం. ఆరాధనలో గిటార్లకు స్థానము లేదు." అయితే, లోకములోని అనేక స్థలములలో, ఆర్గాన్ ఉపయోగించుట సాధ్యము కాదుగాని, ఒక సులువుగా మోయగల గిటార్ ను పాటల కొరకు ఉపయోగించవచ్చు. రెండవ శతాబ్దములోని గృహ సంఘములు పైప్ ఆర్గాన్ లను ఉపయోగించినట్లు ఎవరు వాదించలేరు! ఒకనికి పైప్ ఆర్గాన్ అంటే ఇష్టం కావచ్చు, కాని వారు తమ సాంస్కృతిక ఇష్టతలను బైబిలు నియమములుగా ఊహించుకోకూడదు.

సంఘము యొక్క మొదటి రెండు శతాబ్దములలో కూడా, విభిన్న రకములైన ఆరాధన విధానములు ఉండినవి అని ఆరాధన చరిత్రకారుడైన పాల్ బ్రాడ్షా చూపాడు. సంఘము వ్యాపించుచుండగా, ప్రతి నేపథ్యములోను ఆరాధన ఒకే విధముగా ఉండుట సాధ్యము కాదు.[83]

83 Paul Bradshaw, "The Search for the Origins of Christian Worship" in Robert Webber, *Twenty Centuries of Christian Worship* (Nashville: Star Song Publishing, 1994), 4

ఈ ప్రశ్న యొక్క ఆచరణాత్మక ప్రభావము ఏమిటి? ఇతరుల యొక్క ఆరాధన శైలులను సమీక్షించునప్పుడు లేక మన సొంత సంస్కృతులలో క్రొత్త ఆలోచనలకు స్పందించునప్పుడు, మనము సంస్కృతిని లేఖనముగా భావించకూడదు. ఒక ఆలోచన మన సాంస్కృతిక ఇష్టతలకు భంగము కలిగిస్తుంది కాబట్టి మనము దానిని తిరస్కరించకూడదు. ఒక ఆరాధన ఆచారము బైబిలు నియమములను ఉల్లంఘించకపోతే, **వారికి నచ్చిన విధముగా ఆరాధించుటకు మనము ఇతరులకు అనుమతి ఇవ్వాలి.**

అనగా ప్రతి ఆరాధన శైలి ప్రతి సంఘమునకు సరిపోతుంది అని అర్థము కాదు. జ్ఞానియైన ఆరాధన నాయకుడు తాను నాయకత్వము వహించుచున్న ప్రజలకు అనుగుణముగా ఉన్న విధానములో నడిపిస్తాడు.

### చెకప్

బైబిలు నియమములు గాక, మీ సాంస్కృతిక ఇష్టతలు వలన మీరు తిరస్కరించిన ఆరాధన ఆచారములు ఏవైనా ఉన్నాయా? అలా అయిన యెడల, లేఖనమును ఉల్లంఘించనంత వరకు వారికి నచ్చిన విధానములో ఆరాధించుటకు మీరు ఇతర విశ్వాసులకు స్వాతంత్ర్యమును ఇవ్వగోరుచున్నారా?

## మన సంస్కృతి లేఖనమునకు భిన్నముగా ఉన్నదా?

మన సంస్కృతిలో అది సాధారణమైనది కాబట్టి మనము ఒక ఆరాధన ఆచారమును సమర్థించుటకు ప్రయత్నించినప్పుడు ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యమైనది. మన సంస్కృతిలో సామాన్యమైన విషయము లేఖనమును వ్యతిరేకిస్తుంది అని మనము కనుగొనినప్పుడు, **మన సంస్కృతి యొక్క ఆకాంక్షల కంటే ఎక్కువగా మనము లేఖనమునకు విధేయత చూపాలి.**

ఆరాధనలో నాటకీయమైన మార్పులను చేసినప్పుడు సంస్కర్తలు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. మధ్యకాల సంస్కృతి ఇలా అన్నది, "సామాన్య విశ్వాసులు బైబిలు చదవకూడదు; వారు దానిని అర్థము చేసుకోలేరు." విక్లిఫ్, హస్స్, లూథర్, మరియు ఇతర సంస్కర్తలు లేఖనము ప్రజలందరి కొరకు ఇవ్వబడినది అని గుర్తించారు. వారు మధ్యకాల సంస్కృతి లేఖన బోధనను వ్యతిరేకించింది. లేఖన సత్యముతో వారి సంస్కృతిని ఎదుర్కొనుటకు సంస్కర్తలు తమ జీవితములను పణంగా పెట్టారు.

ఒకవేళ సంస్కృతి లేఖనమునకు వ్యతిరేకముగా ఉంటే, మనము మన సంస్కృతిని తిరస్కరించాలి! దేవుని వాక్యము మన అంతిమ అధికారమైయున్నది; మన చుట్టూ ఉన్న లోకములో మనము స్థానమును పొందుటకు లేఖనము పట్ల నమ్మకత్వము విషయములో మనము రాజీపడలేము. రోమా 12:2 యొక్క సారాంశం ఇలా ఉన్నది, "ఆలోచన

లేకుండా ఈ లోక సంస్కృతిలో కలిసిపోవునట్లు లోక మర్యాదను అనుసరించకుము."[84] లోకము మనలను దాని యొక్క దారిలోనికి తెచ్చునట్లు మనము దానికి అవకాశం ఇవ్వకూడదు.

### చెకప్

మీ ఆరాధన లేఖన నియమములకు విరుద్ధముగా ఉన్న విషయములు ఏవైనా ఉన్నాయా?

## దేవుడు మనలను ఉంచిన సంస్కృతిలోని ప్రజలతో మన ఆరాధన అత్యంత ప్రభావవంతముగా ఎలా మాట్లాడగలదు?

మన లోకమునకు సువార్తను ప్రకటించుటకు ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యమైయున్నది. మనము మన చుట్టూ ఉన్న లోకమునకు సువార్తను ప్రకటించాలి అంటే, మన ఆరాధన వారికి అర్థమైయ్యే భాషలో మాట్లాడాలి.

బొగ్గుగనులలో ప్రకటించుట ఆరంభించినప్పుడు జాన్ వెస్లీ ఇదే ప్రశ్నను ఎదుర్కొన్నాడు. తన ఆంగ్లికన్ సహచరుల వలెనె, ప్రసంగించుటకు సంఘము మాత్రమే ఏకైక సరియైన స్థలము అని వెస్లీ కూడా ఆరంభములో నమ్మాడు. జార్జ్ వైట్ఫీల్డ్ ద్వారా ప్రభావితమై, సంఘము వెలుపల తాను ప్రకటించాలని గొప్ప ఆజ్ఞ కోరుతున్న విషయమును వెస్లీ అర్థము చేసుకున్నాడు.[85] వెస్లీ దీనిని పరిగణించునట్లు బలవంతము చేయబడ్డాడు, "వివాహములు మరియు సమాధి కార్యక్రమాలకు గాక ఇతర సందర్భములలో సంఘములోనికి ప్రవేశించని బొగ్గుగనులలోని ప్రజలకు నేను ప్రభావవంతముగా సువార్తను ఎలా ప్రకటించగలను?" దీనికి జవాబు బొగ్గుగనులలోనికి వెళ్లి సువార్త ప్రకటించుట.

ఏప్రిల్ 2, 1739లో, వెస్లీ పట్టణము వెలుపలకు వెళ్లి, బొగ్గుగనులలో కూడుకొనిన మూడువేల మందికి సువార్త ప్రకటించాడు. పద్దెనిమిదవ శతాబ్దములో ఆంగ్లము-మాట్లాడు లోకమును మార్చిన పరిచర్యను అతడు ఆరంభించాడు.

వెస్లీ బొగ్గుగనులలో ప్రకటించుటను ఎంతగా తిరస్కరించాడు అంటే, "సంఘము వెలుపల ఆత్మల రక్షణ పాపము అని నేను భావించేవాడిని." అతని సాంస్కృతిక పక్షపాతములు సువార్తకు ఆటంకములుగా ఉన్నాయని అతడు గుర్తించినప్పుడు, వెస్లీ తన ఆచారములను మార్చుకొనుటకు ఇష్టపడ్డాడు. తన ఆంగ్లికన్ సహచరులు అనేకమంది ఈ మార్పును తిరస్కరించారు. బయట ప్రకటించుట ఆరంభించిన ఒక నెలకే, ఆంగ్లికన్ సంఘములలో ప్రసంగించుటకు అతనికి అనుమతి లేదని బిషప్ వెస్లీతో చెప్పాడు. మీ సంస్కృతితో మాట్లాడుటను ఆరంభించుటకు మూల్యం చెల్లించవలసిరావచ్చు; వెస్లీని అనేకమంది తోటి ఆంగ్లికన్లు వ్యతిరేకించుట ఆరంభించారు. వెలుగు మరియు ఉప్పుగా ఉండుటకు యేసు ఇచ్చిన పిలుపు వ్యక్తిగత సౌకర్యము కంటే ప్రధానమైన ప్రాముఖ్యత అయ్యున్నది.

---

84 E. H. Peterson, *The Message* (Colorado Springs: NavPress, 2002)

85 ఇది రెండవ ప్రశ్నకు దారితీస్తుంది – "మన సంస్కృతి లేఖనమును వ్యతిరేకిస్తుందా?"

మన ఆరాధన మరియు చుట్టూ ఉన్న సంస్కృతి మధ్య ఉన్న సంబంధమును అర్థము చేసుకొనుటకు మైఖేల్ మూడు ప్రశ్నలను సూచించాడు.[86]

### 1. ఇక్కడ ఎవరు ఉన్నారు?

ఈ ప్రశ్న మన సంఘము వైపుకు చూస్తుంది; "మన ఆరాధన కూడికలకు ఎవరు హాజరవుతారు?" కొన్నిసార్లు మనము లోకమునకు బోధించుటలో ఎంతగా నిమగ్నమైపోతాము అంటే, సంఘమునకు సేవ చేయుటలో విఫలమవుతాము. మనము కానివారముగా అగుటకు ప్రయత్నించినప్పుడు మన ఆరాధన నిజాయితీలేని ఆరాధనగా మారిపోతుంది. ఆరాధన సంఘముతో మాట్లాడాలి కాబట్టి, మనము ఇలా ప్రశ్నించాలి, "ఇక్కడ ఎవరు ఉన్నారు? మన సంఘములోనికి దేవుడు ఎవరిని పంపాడు?"

### 2. ఇక్కడ ఎవరు ఉండేవారు?

ఇది మన స్వాస్థ్యమును చూస్తుంది. విశ్వాసులముగా, మన స్వాస్థ్యం ఆదిమ సంఘములో ఆరంభమై, విశ్వమంతా వ్యాపించింది.

అనగా గత కాలములోని గొప్ప పాటలను మన తరమువారికి పరిచయం చేయుటకు మనము ప్రయత్నిస్తాము. అనగా, నేటి ప్రజలను మనము సంఘ చరిత్రతో జతపరుస్తాము. మనము పుట్టకమునుపే ఆరంభమైన మరియు మనము మరణించిన తరువాత కొనసాగు ఒక స్వాస్థ్యములో మనము భాగమైయున్నాము అని యౌవ్వన క్రైస్తవులు తెలుసుకోవాలి. మనము సర్వ తరముల విశ్వాసులతో చేయబడిన సార్వత్రిక సంఘములో భాగమైయున్నాము.

మన ఆరాధన స్వాస్థ్యం పెంతెకొస్తు దినము నుండి, సీనాయి పర్వతము యొద్ద దేవుడు మోషేకు ఇచ్చిన ప్రత్యక్షత నుండి, మరియు ఏదెను తోటలో దేవుడు ఆదాము హవ్వలకు ఇచ్చిన ప్రత్యక్షత నుండి కలుగుతుంది. మన ఆరాధన ఈ చరిత్రను బట్టి సంతోషించాలి. "మన దేవుడు ఆశ్రయ దుర్గము" అని మనము పాడినప్పుడు, మనము సంస్కరణ కాల ఆరాధనలో చేరుతున్నాము. మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును పలికినప్పుడు, రెండవ శతాబ్దపు ఆరాధనలో మనము చేరుతున్నాము. ఆరాధనలో మనము ఇలా ప్రశ్నిస్తాము, "మన కంటే ముందు ఇక్కడ ఎవరు ఉండేవారు?"

### 3. ఇక్కడ ఎవరు ఉండాలి?

ఈ ప్రశ్న మన సమాజమును గూర్చి మాట్లాడుతుంది, "మన సంఘములో ఎవరు సభ్యులుగా ఉండాలి" అని మనము అడిగినప్పుడు, మనము ఇలాంటి ప్రశ్నలను అడుగుతాము:

- మనము ఎవరికి సువార్తను ప్రకటించుటకు ప్రయత్నిస్తున్నాము?

86 Michael Cosper, *Rhythms of Grace: How the Church's Worship Tells the Story of the Gospel* (Wheaton: Crossway Books, 2013), 176-179

- మన సమాజము సంఘములోనికి వస్తే, మన ఆరాధన కూడిక ఎలా కనిపిస్తుంది?[87]
- మనము సువార్త ప్రకటించుటకు ప్రయత్నించుచున్న ప్రజలతో మాట్లాడు విధముగా ఆరాధన చేస్తూ మన సందేశము పట్ల నిబద్ధత కలిగి మనము ఎలా ఉండగలము?

ఈ ప్రశ్నలు పుస్తకాలలో కంటే నిజ జీవితములో కఠినమైనవిగా ఉంటాయి! నాలుగు సందర్భములను చూడండి. ప్రతి సంఘము సమాజముతో మాట్లాడు విషయములో కష్టములను ఎదుర్కొన్నది.

### సంఘము A: "ఇక్కడ ఎవరు ఉన్నారు?" అను అడుగుటలో విఫలమైన సంఘము

సంఘము A రిటైర్ అయిన ప్రజలు నివసించు సమాజములో ఉన్నది. ఆ సమాజము యొక్క సగటు వయస్సు 70 సంవత్సరములు, మరియు సంఘములోని సగటు వయస్సు కూడా 70 యేండ్లు. రెండు సంవత్సరముల క్రితం, వారి సంఘ కాపరి యౌవ్వనుల కుటుంబములకు సువార్త ప్రకటించాలని నిర్ణయించుకున్నాడు. రెండు-నెలల వ్యవధిలో, అతడు ఆర్గాన్, క్వయర్, మరియు భజనల స్థానములో, గిటార్లు, స్తుతి ఆరాధన బృందం, మరియు ఒక పెద్ద స్క్రీన్లను తీసుకొనివచ్చాడు.

విచారకరముగా, "ఇక్కడ ఎవరు ఉన్నారు?" అను ప్రశ్నను అడుగుటలో సంఘ కాపరి విఫలమయ్యాడు. ఫలితంగా, వందమంది వృద్ధులు ఉండిన సంఘము, వారికి నచ్చని పాటలు పాడు, వారికి నచ్చని స్క్రీన్ ను చూచు, మరియు ఎక్కువ శబ్దము చేయు గిటార్లను గూర్చి సణుగు 35 మంది సంఘముగా తగ్గిపోయింది.

సంఘము A సువార్తను ప్రకటించాలా? ఖచ్చితముగా ప్రకటించాలి! కానీ వారు సువార్తతో ప్రభావవంతముగా చేరగల ఉత్తమమైన ప్రజలు ఆ సమాజములో ఉన్న రిటైర్ అయిన వృద్ధులు. సంఘములో అప్పటికే ఉన్న ప్రజలను నిర్లక్ష్యము చేయుట ద్వారా, స్వయంగా సంఘముతో లేక చుట్టూ ఉన్న సమాజముతో మాట్లాడు విధముగా ఆరాధించుటలో వారు విఫలమయ్యారు. సంఘము A ఈ ప్రశ్నను అడుగుటలో విఫలమైయ్యింది, "ఇక్కడ ఎవరు ఉన్నారు?"

### సంఘము B: "ఇక్కడ ఎవరు ఉండేవారు?" అని అడుగుటలో విఫలమైన సంఘము

సంఘము B వేగంగా ఎదుగుతున్న పట్టణములో యౌవ్వన కుటుంబములతో నిండినదిగా ఉన్నది. సంఘము ఆ సమాజము యొక్క భాష మాట్లాడుతుంది; వారి ఆరాధన ఉత్సాహముగాను, ఆనందబరితముగాను ఉంటుంది.

సంఘము Bకి సువార్త ప్రకటించాలని ఆశ. విచారకరముగా, "ఇక్కడ ఎవరు ఉన్నారు?" అని ప్రశ్నను అడగలేదు. సంఘముగా దాని యొక్క స్వాస్థ్యమును సంఘము B మరచిపోయింది, అది మునుపు శుద్ధ మనస్సు మరియు జయవంతమైన క్రైస్తవ జీవితమును గూర్చి బోధించేది. "ప్రజలు సిద్ధాంతమును వినదలచుకొనుట లేదు; వారికి ఆచరణాత్మక ప్రసంగములు కావాలి" అని ఆలోచన చేస్తూ సంఘ కాపరి సిద్ధాంతమును బోధించుట మానివేశాడు. "కఠినమైన పదములు ఉన్న పాటలు ప్రజలకు ఇష్టం ఉండదు; వారికి సులువైన పాటలు ఇష్టం" అని సంగీత

---

87 జాన్ వెస్లీ ఈ సమస్యను ఎదుర్కున్నాడు. బొగ్గుగనుల కార్మికులు హాజరగు ఆరాధన కూడికలో, మారుమనస్సు పొందిన వేశ్యలు మరియు నిరక్షరాసులైన వ్యాపారులు ఉన్నత-శ్రేణి ఆంగ్లికన్ల కంటే చాలా భిన్నముగా ఉంటారని ఆంగ్లికన్లు గుర్తించారు. తక్కువజాతి ప్రజల ద్వారా వారి ఆరాధనకు ఆటంకము కలుగుటకు అనుమతి ఇవ్వము అని అక్కడ మత గురువులు నిర్ణయించుకున్నారు. ఇది మెథడిస్ట్ సమాజముల స్థాపనకు దారితీసింది.

దర్శకుడు నమ్మాడు కాబట్టి బైబిలు లోతు ఉన్న పాటలను అతడు నివారించాడు. ఫలితంగా, సంఘములో "బాప్తిస్మము పొందిన అన్యుల" తరము ఎదిగింది.[88]

సంఘము B సంఖ్యలో పెరుగుతుంది, కాని ఆ సంఘములో చాలా తక్కువమంది దైవత్వములో పెరుగుతున్నారు. అది తక్కువ నిబద్ధతను కోరు వినోదవంతమైన సంఘము కాబట్టి చాలామంది దానికి హాజరవుతున్నారు. సంఘము Bకి దాని స్వాస్థ్యమును గూర్చి ఎలాంటి ఆలోచన లేదు కాబట్టి, చాలామంది మారుమనస్సుపొందినవారు చాలా వేగముగా ఇతర సంఘములకు మరి ఉత్తమమైన వినోదము కొరకు వెళ్లిపోతారు. "ఇక్కడ ఎవరు ఉండేవారు?" అని ప్రశ్నించుటలో సంఘము B విఫలమైయ్యింది.

## సంఘము C: "ఇక్కడ ఎవరు ఉండాలి?" అని ప్రశ్నించుటలో విఫలమైన సంఘము

సంఘము C సుమారుగా 100 సంవత్సరముల క్రితం ఒక చిన్న గ్రామీణ సమాజములో ఆరంభమైయ్యింది. ఆరాధన, ప్రసంగము, మరియు సంగీతము ఆ గ్రామములో నివసించుచున్న ప్రజలతో మాట్లాడేది. తరువాత కొన్ని సంవత్సరములలో, సమాజము పూర్తిగా మారిపోయింది. సంఘము C ఉన్న స్థలము ఇప్పుడు ఒక పట్టణముగా మారిపోయింది, కాని దాని ఆరాధన మాత్రం గ్రామీణ మధ్య తరగతి కుటుంబములను ఆకర్షించునదిగా ఉన్నది.

విచారకరముగా, సంఘము Cకి దగ్గరలో నివసించు చాలామంది ప్రజలు, సంఘములో వారి యొక్క లోతైన ఆకలికి జవాబు ఉన్నదని తెలుసుకోకుండా వారములను గడుపుతున్నారు. సంఘము Cలో సమాజమునకు అవసరమైన సందేశము ఉన్నది, కాని అది సమాజమునకు ఆ సందేశమును స్పష్టముగా తెలియపరచదు. దేవునితో మరియు అవసరతలో ఉన్న లోకముతో మాట్లాడు విధముగా సంఘము C ఆరాధన చేస్తే, అది సమాజమును మార్చగలదు. బదులుగా, సంఘము C "ఇక్కడ ఎవరు ఉండాలి?" అని అడుగుటలో విఫలమైయ్యింది కాబట్టి నిధానముగా మరణిస్తుంది.

## సంఘము D: సమాజముతో మాట్లాడు సంఘము

సంఘము D మునుపటి మూడు సంఘములకు ఉన్న అనేక లక్షణములను కలిగియున్నది. 40 సంవత్సరముల క్రితం సంఘము స్థాపించినప్పటి నుండి సమాజము చలా మార్పు చెందింది. ఈ సర్వేలోని ఇతర సంఘములకు భిన్నముగా, సంఘము D దాని సమాజముతో చక్కగా సంభాషించుటను నేర్చుకుంది.

ఆదివారము బోధించు సిద్ధాంతమును అనేకమంది యౌవ్వన విశ్వాసులు అర్థము చేసుకోలేకపోతున్నారని సంఘ నాయకులకు అర్థమైనప్పుడు, క్రొత్త విశ్వాసులను పరిపక్వతలోనికి తెచ్చుటకు వారు శిష్యరిక సమూహములను అభివృద్ధి చేశారు. సంగీతము వారి సమాజములోని చాలామందికి అర్థము కాలేదు అని సంగీత దర్శకుడు గ్రహించినప్పుడు, సిద్ధాంతపరముగా నిజమైన మరియు సంగీతపరముగా ఆకర్షించు పాటలను అతడు చేర్చాడు.

సంఘము ఎదుగుచుండగా, చుట్టుప్రక్కల ఉన్న గ్రామములలో వారు బ్రాంచి సంఘములను స్థాపించారు మరియు ఆ సంఘములు వాటి సమాజములోని అవసరతలతో మాట్లాడుటకు వారు అనుమతి ఇచ్చారు. ఈ సంఘములను సంఘము Dలో భాగమైయున్న యౌవ్వన పురుషులు నడిపించారు. ప్రతి బ్రాంచి సంఘము భిన్నమైనది, కాని ప్రతి సంఘము సువార్తకు నమ్మకముగా ఉండినది. సంఘము D "ఇక్కడ ఎవరు ఉన్నారు,

---

88 బైబిలు పునాదులు లేకుండా క్రైస్తవులమని ఒప్పుకొను ప్రజల కొరకు మార్క్ డేవేర్ ఉపయోగించు పదము.

ఇక్కడ ఎవరు ఉండేవారు, మరియు ఇక్కడ ఎవరు ఉండాలి?" అను ప్రశ్నలను అడుగుట నేర్చుకున్నది కాబట్టి, దేవుడు దానిని ఉంచిన సమాజములో బైబిలు సత్యమును పలుకుటను అది నేర్చుకుంది.

### చెకప్

మీ ఆరాధన మీ సంఘమునకు హాజరగు ప్రజలతో మాట్లాడుతుందా? మీ ఆరాధన క్రైస్తవ సంఘము యొక్క స్వాస్థ్యమును ప్రతిబింబిస్తుందా? మీ సంఘము ద్వారా దేవుడు చేరాలని ప్రయత్నించుచున్న ప్రజలతో మీ ఆరాధన మాట్లాడుతుందా?

## సంగీతము విషయం ఏమిటి?

ప్రపంచములోని అనేక చోట్ల సంఘ సంగీతకారులు బైబిలానుసారమైన మరియు సంస్కృతికి అనుగుణంగా ఉండు పాటలను కనుగొను సవాలును ఎదుర్కొంటారు. మనము సువార్త ప్రకటించుటకు ప్రయత్నించుచున్న సమాజము యొక్క హృదయ భాషలో మాట్లాడుటకు ప్రయత్నించు సంగీతమును మనము వెదకుచున్నాము. ఇతర దేశముల సంగీతము సాంస్కృతికముగా ఔచిత్యము కాకపోవచ్చు, మరియు కొన్ని స్థానిక సాంస్కృతిక పాటలు బైబిలానుసారమైనవి కాకపోవచ్చు. లేఖనమునకు నమ్మకముగా ఉండు మరియు సంస్కృతి పట్ల సున్నితము ఉండు సంగీతమును మనము ఎలా ఎన్నుకోగలము? ఈ సమస్యను ఎదుర్కొనుచున్న సంఘ కాపరులు ఇచ్చిన జవాబులు చూడండి:

*సంఘము కొరకు పాటలను ఎన్నుకొను విషయానికొస్తే, ఒకరు బైబిలానుసారముగా ఉండుట మరియు సంస్కృతికముగా సున్నితముగా ఉండుట మధ్య ఎన్నుకోనవసరము లేదు. "బైబిలానుసారముగా ఉండుట" అనగా నిజముగా మరియు స్పష్టముగా ఉండు పాటలు అని నా అభిప్రాయము. "సాంస్కృతికముగా సున్నితముగా" ఉండుట అంటే, సంఘ ప్రజలు పాడగల మరియు పాలుపంచుకోగల పాటలు అయ్యున్నవి.*

*బైబిలానుసారముగా ఉండుట ప్రాధాన్యతను తీసుకుంటుంది, కాని మనము ఆ రెంటి మధ్య ఎన్నుకోవలసిన పని లేదు. పాడుట యొక్క ఉద్దేశ్యములోని ఒక భాగము సంభాషించుట అయితే, మన సంఘము యొక్క సంస్కృతి / [వాతావరణం] కు అనుగుణంగా ఉండు సంగీత భాషను మనము ఎన్నుకోకూడదా? సాంస్కృతిక సున్నితత్వము అవసరము లేదు అని ఆలోచన చేస్తే మనము / [మూర్ఖులము] మరియు మన పాటలు అసత్యములుగా లేక స్పష్టతలేనివిగా ఉంటె మనము ఔచిత్యములేనివారము అవుతాము.*

(ముర్రే కాంప్బెల్, ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ లో సంఘ కాపరి)

*ఆఫ్రికన్ సేవకులను తర్ఫీదు చేయుటలో, అత్యధికముగా లేఖన-ఆధారితమైన, దైవ-కేంద్రీకృతమైన, సువార్త ద్వారా నడిపించబడు, క్షేమాభివృద్ధి కలుగజేయు, పాడదగిన పాటలను, పాత మరియు క్రొత్త పాటలను కనుగొను*

*ముందుకు సాగమని మేము కోరతాము! ప్రతి సంస్కృతిలోను, క్రీస్తు కొరకు మరణించుటను మరియు జీవించుటను వారికి బోధించు పాటలు దేవుని ప్రజలకు కావాలి.*

(టిం కాంట్రెల్, సౌత్ ఆఫ్రికాలోని జోహాన్స్ బర్గ్ లో బోధకుడు)

*వేదాంతపరముగా స్థిరమైన, సాంస్కృతికముగా ఔచిత్యమైన పాటల సంపుటి హిందీ భాషలో చాలా చిన్నది. మంచి వేదాంతశాస్త్రము ఉన్న చాలా పాటలు పురాతన పాశ్చాత్య కీర్తనలు లేక సమకాలీన ఆరాధన పాటల నుండి అనువదించబడినవి. పదములు నమ్మకమైనవి అయినప్పటికీ, సంగీతము సాంస్కృతికమైనది కాదు, మరియు స్థానిక ప్రజలు వాటిని పాడుటను కష్టముగా భావిస్తారు. అలాగే, క్రైస్తవ్యము పాశ్చాత్య మతము అని ప్రజలు కలిగియున్న అనుమానమును ఇట్టి పాటలు నిర్ధారిస్తాయి.*

*మరొక వైపున, సంగీతపరముగా సంస్కృతీకరణ చేయబడిన హిందీ పాటలు వేదాంతశాస్త్ర పరముగా బలహీనముగా, పునరావృతమగునవిగా, మరియు లేఖనములు లేకుండా ఉంటాయి. కొందరు హైందవ మందిరములలో ఉపయోగించు ఆలాపనలను ఉపయోగిస్తారు. మేము ఈ రెండు రకముల పాటలను నివారిస్తారు.*

*పాటలను ఎన్నుకొనునప్పుడు నేను చూచు మొట్టమొదటి విషయం వాటి యొక్క సిద్ధాంతపరమైన బలం. ఒక పాట వేదాంతపరముగా బలహీనముగా ఉంటే, అది ఎంత సంస్కృతీకరణ చేయబడినప్పటికీ, మేము వాటిని పాడము. మాటలు మంచివేగాని, ఆలాపన భారత దేశమునకు చెందినది కాకపోతే, మేము దానిని పాడము. మేము భారతీయ ఆలాపలలు మరియు నమ్మకమైన మాటలుగల పాటలను ఎన్నుకుంటాము. చూడండి, ఇలాంటి పాటల సంఖ్య చాలా తక్కువ, కానీ మేము నిదానముగా వాటి సంఖ్యను పెంచుతున్నాము.*

(హర్షిత్ సింగ్, భారతదేశములోని లుక్నొలో సంఘ కాపరి)

ఒక వ్యక్తి తన హృదయ భాషలో అత్యంత స్వాభావికముగా మాట్లాడు మరియు అత్యంత లోతుగా భావనలను వ్యక్తపరచగల మౌఖిక భాష వలెనె, ఒక వ్యక్తితో లోతుగా మాట్లాడు సంగీత హృదయ భాష కూడా ఉంది.

తాను పరిచర్య చేయు స్థలములోని ప్రజల యొక్క భాషను నేర్చుకొనుటలో విఫలమైన ఒక మిషనరీని గూర్చి ఊహించండి. అతడు (తన సొంత భాషలో) ఇలా అనవచ్చు, "నేను మీ యొద్దకు సువార్తను తీసుకొనివచ్చాను. నేను చెప్పు మాటలు మీకు అర్థము కావు, కానీ నేను మాట్లాడే విషయములను వినండి. తుదకు, నేను ఏమి చెబుతున్నానో మీకు అర్థమవుతుంది, అప్పుడు మీరు శుభవార్తను తెలుసుకుంటారు." ఇది సాధ్యము కాదు! అదే విధముగా, సంస్కృతి యొక్క సంగీత భాషను ఉపయోగించుటలో మనము విఫలమైనప్పుడు, మనము సువార్తను అర్థము చేసుకొనుటకు మరింత కఠినతరము చేస్తున్నాము.[89]

విచారకరముగా, పాస్టర్ సింగ్ వ్రాసినట్లు, కొన్ని సంస్కృతులలో పాశ్చాత్యేతర సంగీత భాషను ఉపయోగించు బైబిలానుసారమైన పాటలు చాలా తక్కువ ఉంటాయి. దీని వలన సంఘముల ఎదుట రెండు వికల్పములు మిగిలిపోతాయి: అన్య ఆలాపనలుగల బైబిలానుసారమైన పాటలు లేక సాంస్కృతిక సంగీతములు గల బైబిలుపరముగా బలహీనమైన పాటలు. ప్రపంచవ్యాప్తముగా సంఘమును కట్టుటకు మీరు సంగీతమును

89 This example is adapted from Ronald Allen and Gordon Borror, *Worship: Rediscovering the Missing Jewel* (Colorado Springs: Multnomah Publishers, 1982), 168.

ఉపయోగించాలని ఆశ కలిగియుంటే, లేఖనానుసారమైన సంగీతమును మరియు ప్రజల యొక్క సంగీత హృదయ భాష ద్వారా మాట్లాడు సంగీతమును అన్వేషించాలి. ప్రతి సంస్కృతిలోను దైవికమైన పాటల రచయితలను దేవుడు కోరుచున్నాడు అని నేను నమ్ముచున్నాను.

నాణ్యమైన ఆరాధన సంగీతము చాలా తక్కువగా అందుబాటులో ఉండు సంస్కృతిలో మీరు సేవిస్తుంటే, మీరు క్రొత్త సంగీతమును ఉపయోగించవచ్చు. ఇది ఇద్దరు ప్రజల మధ్య సహకారమును కోరుతుంది; అద్భుతమైన మాటలను వ్రాయు లేక అనువదించు వ్యక్తి మరియు సంగీతమును వ్రాయు వ్యక్తి.

పైన ఇవ్వడిన 2వ ప్రశ్నను మనము ఎల్లప్పుడూ పరిగణించాలి: "మన సంస్కృతి లేఖనమునకు విరుద్ధముగా ఉందా?" సంగీత సంస్కృతి లేఖనమునకు విరుద్ధముగా ఉంటే, దానిని మనము ఉపయోగించకూడదు. అయితే, యే విధమైన బైబిలు నియమము దానిని గూర్చి లేనప్పుడు, ఆరాధకుల యొక్క సంగీత భాషలో ఆరాధనను నడిపించుటకు మనము ప్రయత్నించాలి.

తన తండ్రి సంఘములో ఆరాధన చేయుచున్నప్పుడు, పరిచర్య కొరకు సిద్ధపడుతున్న ఒక యౌవ్వనుడు, వారు పాడుచున్న పాటలను చాలా తక్కువమంది అర్థము చేసుకొనుచున్నారు అను విషయమును గ్రహించాడు. ఆరాధించుటకు బదులుగా, వారు పాడుచున్న సత్యములను గూర్చి వారు చాలా తక్కువ అవగాహనను చూపారు. యౌవ్వనుడు దీనిని గూర్చి ఫిర్యాదు చేసినప్పుడు, అతని తండ్రి ఇలా జవాబిచ్చాడు, "నీవు ఇంకా మంచిగా చేయగలవేమో చూడు." యౌవ్వనుడైన ఐసేక్ వాట్స్ తండ్రి చేసిన సవాల్ ను స్వీకరించాడు.

ఆంగ్లము మాట్లాడు ప్రజలు నేడు ఐసేక్ వాట్స్ యొక్క పాటలను పాడతారు, ఎందుకంటే ప్రజలకు అర్థమైయ్యే భాషలో బైబిలు సందేశమును తెలుపు పాటలను వ్రాయుటకు యౌవ్వన సేవకుడు నిర్ధారించుకున్నాడు.[90] మన తరములో, ఆంగ్లము మాట్లాడని లోకములోని ప్రజల హృదయములను తాకు భాషలలో బైబిలు సత్యములను గూర్చి వ్రాయు పాటల రచయితలు కావాలి.

## సంగీత శైలిని గూర్చి కొన్ని చివరి ఆలోచనలు

సంగీతము జీవితములో చాలా ప్రాముఖ్యమైన భాగమైయున్నది కాబట్టి, మనలో చాలామందిమి సంగీతమును గూర్చి బలమైన నమ్మకములను కలిగియుంటాము. ఆరాధనలో సంగీత శైలులను గూర్చిన ప్రతి సంభాషణ వివాదమును కలిగించుచున్నట్లు అనిపిస్తుంది.

కొన్ని సంగీత శైలులు చెడ్డవి అని నమ్మువారు ఇలా అంటారు, "ఆరాధనలో కొన్ని రకముల ఆరాధన శైలులను మాత్రమే ఉపయోగించాలి." అయితే, సంగీత శైలుల కొరకు లేఖనము విశేషమైన మార్గదర్శకములను ఇవ్వదు.

సంగీత శైలులు నైతికముగా తటస్థమైనవి అని చెప్పువారు ఇలా అంటారు, "ప్రజలు నచ్చు సంగీతమును కనుగొనిదానిని పాడండి. శైలితో నిమిత్తము ఉండదు; మీకు నచ్చినది పాడండి." అయితే, కాముకత్వ ప్రవర్తనలోనికి నడిపించువాటిని మనము నివారించాలని లేఖనము స్పష్టముగా చెబుతుంది. సాంస్కృతిక మరియు భావనాత్మక ప్రాముఖ్యత వలన, కొన్ని రకముల సంగీతము ఆరాధనకు తగినది కాదు.

90 "జాయ్ టు ది వరల్డ్," "వెన్ ఐ సర్వే ది వండ్రస్ క్రాస్," మరియు "ఓ గాడ్, అవర్ హెల్ప్ ఇన్ ఎజెస్ పాస్ట్"ఐసేక్ వాట్స్ వ్రాసిన 750 పాటలలోని మూడు పాటలు

సంగీత ఎంపికలను గూర్చి వ్రాస్తూ, స్కాట్ అనియోల్ తన సంభాషణను రెండు భాగములుగా విభాగించాడు:[91]

1. **వాక్యభాగములు: తప్పు మరియు ఒప్పు సమస్య.** సంగీత శైలితో నిమిత్తము లేకుండా, దానిలోని మాటలు స్పష్టముగా మాట్లాడని యెడల అది ఆరాధనకు అర్హమైనది కాదు. ఇది తప్పు మరియు ఒప్పుకు సంబంధించిన విషయం. సాంప్రదాయిక సంగీత శైలిని ఉపయోగించు అనేక పాటలు బైబిలు సత్యమును బోధించవు; అవి ఆరాధనలో తగినవి కావు. అనేక సమకాలీన సంగీత శైలులను ఉపయోగించు పాటలు బైబిలు సత్యమును బోధించని మాటలను కలిగియున్నవి; అవి ఆరాధన కొరకు తగినవి కావు.

2. **సంగీత శైలి: అస్పష్టత సమస్య.** సంగీత శైలి అను అంశమును గూర్చి లేఖనము స్పష్టముగా మాట్లాడదు కాబట్టి, మనము రోమా. 14లోని నియమమును అనుసరించాలి. దాని సాంస్కృతిక విషయముల కారణంగా ప్రశ్నార్థకముగా ఉన్న సంగీతమును మనము నివారించాలి. అయితే, భిన్నమైన సంగీత దిశలోనికి వారి మనస్సాక్షి నడిపించు ఇతులకు మనము న్యాయముతీర్చకూడదు.

### చెకప్

మీ లోకమునకు సువార్త ప్రకటించకుండా మిమ్ము్మను పరిమితము చేయు సాంస్కృతిక విషయములు మీ ఆరాధనలో ఏవైనా ఉన్నాయా? మీ లోకమునకు సువార్తను ప్రకటించుట కొరకు మీరు మీ ఇష్టతలను విడిచిపెట్టుటకు సిద్ధముగా ఉన్నారా?

## చప్పట్లు కొట్టుట విషయం ఏమిటి?

ఆరాధనలో చప్పట్లు కొట్టుట విషయం ఏమిటి? అలా చేయవచ్చా, చేయకూడదా? చప్పట్లు కొట్టుట రెండు నేపథ్యములలో జరుగుతుంది, మరియు రెండు విభిన్నమైన అర్థములను కలిగియున్నది.

### ఆరాధనలో భాగముగా చప్పట్లు కొట్టుట

అనేక సంఘములు పాటలలో భాగముగా చప్పట్లు కొడతాయి; చప్పట్లు కొట్టుట వారి సంఘ ఆరాధనలో భాగమైయున్నది. ఇది లేఖనములో వ్యక్తపరచబడిన భౌతిక విషయములో భాగమైయున్నది. "సర్వజనులారా, చప్పట్లు కొట్టుడి జయధ్వనులతో దేవునిగూర్చి ఆర్భాటము చేయుడి." (కీర్తనలు 47:1) యూదా ఆరాధికులు ఉత్సాహముగా ఉండేవారు. యూదుల ఆరాధనలో విభిన్నమైన సంగీత వాయిద్యములు, చేతులు ఎత్తుట, మరియు చప్పట్లు కొట్టుట ఉండేది.

91 Scott Aniol, *Worship in Song* (Winona Lake, IN: BMH Books, 2009), 135-140

చప్పట్లు కొట్టుట మీ ఆరాధనలో భాగమైయుంటే, వారు పాడుచున్న పాటకు అది తగినది అగునట్లు ఆరాధన నాయకుడు చూడాలి. ప్రార్థన పాట సమయములో చప్పట్లు కొట్టుట దాని సందేశమునకు తగినది కాదు. సంతోషముగా స్తుతించు సమయములో చప్పట్లు కొట్టుట తగినదే. నాయకుని కొరకు ప్రశ్న ఎల్లప్పుడూ “చప్పట్లు కొట్టుట సరియైనదేనా లేక సరికాదా?” అనునది కాదుగాని, “ఈ పాటకు చప్పట్లు కొట్టవచ్చా, ఆరాధనలోని ఈ సమయములో చప్పట్లు కొట్టవచ్చా?” అనునది మరి ఉత్తమమైన ప్రశ్న.

## ఆరాధనకు ప్రతిస్పందనగా ప్రశంసలు

ఒక ప్రత్యేకమైన పాట పాడిన తరువాత దానికి ప్రతిస్పందనగా ప్రశంసలు తెలుపుట మరింత కఠినమైన సమస్యగా ఉన్నది. ఆరాధనకు ప్రతిస్పందనగా యూదులు లేక క్రైస్తవ ఆరాధకులు పాడినవారిని ప్రశంసించారు అనుటకు లేఖనములో ఎలాంటి ఆధారము లేదు.

కృతజ్ఞతగా నేడు అనేక సంస్కృతులు ప్రశంసించుటకు త్వరపడతారు. ఈ సంస్కృతులలో, చప్పట్లు కొట్టుట ద్వారా దేవుని స్తుతించుట సాధారణ విషయం. ఇతర సంస్కృతులలో, ప్రశంశ అనునది అనునది మంచి ప్రదర్శనకు గుర్తింపుగా మాత్రమే ఇవ్వబడుతుంది. ఈ సంస్కృతులలో, చప్పట్లు కొట్టుట క్వయర్ లేక సంగీతకారుడు ఆరాధనకు బదులుగా ఒక కన్సర్ట్ వాతావరణమును సృష్టించినప్పుడు జరుగుతుంది.

లేఖనము సూటిగా ఈ విషయమును గూర్చి మాట్లాడదు కాబట్టి, మనము ఖచ్చితమైన వ్యాఖ్యలను నివారించాలి. ప్రశంస అనునది దేవుని స్తుతించుటకు స్వాభావిక ఆనందకరమైన ప్రతిస్పందన అయితే, అది ఆరాధన కార్యము కావచ్చు. ఒకవేళ ప్రశంస “మన వినోదము కొరకు ఈ వ్యక్తి బాగా ప్రదర్శించాడు” అని చెబితే, అది మన ఆరాధనకు ఆటంకం కలిగించవచ్చు.

చప్పట్లు కొట్టుట వెనుక ఉన్న హేతువును సంఘ ప్రజలు మరియు సంగీతకారులు ఇరువురు గుర్తించాలి. సంఘములో ఉన్న ప్రజలు తమను తాము ఇలా ప్రశ్నించుకోవాలి “నేను ఎందుకు ప్రశంసించుచున్నాను? నా ప్రశంస దేవుని స్తుతించుట ద్వారా పురికొల్పబడిందా, లేక ప్రదర్శించిన వ్యక్తిని ప్రశంసించుటకు పురికొల్పబదిందా?”

సంగీతకారుడు ఇలా ప్రశ్నించాలి, “సంఘ ప్రజలు ఎందుకు ప్రశంసించుచున్నారు? నా పాట దేవుని స్తుతించుట అను ఆనందకరమైన కార్యమును ప్రేరేపించిందా, లేక నా పాట నా నైపుణ్యతల వైపుకు దృష్టిని ఆకర్షించిందా? నేను ఆరాధనను నడిపించానా?” ఆరాధన నాయకులముగా మన ఆరాధన మన సామర్థ్యతల తట్టుగాక దేవుని తట్టు చూపునట్లు మనము జాగ్రత్తవహించాలి.

### చెకప్

ఆరాధన సమయములో మీ సంఘము చప్పట్లు కొడితే, అది నిజముగా దేవుని స్తుతించుట అయ్యున్నదా లేక ప్రదర్శించిన వ్యక్తిని కొనియాడు వ్యక్తీకరణ అయ్యున్నదా?

## రోమా. 14 మరియు ఆరాధన శైలులు

» రోమా. 14:1-23ను చదవండి.

లేఖనము స్పష్టముగా మాట్లాడని ప్రశ్నార్థకమైన విషయములకు రోమా. 14 కొన్ని ప్రాముఖ్యమైన మార్గదర్శకములను ఇస్తుంది. మాంసము తినుట లేక ప్రత్యేకమైన దినములను ఆచరించుటలో అసమ్మతి తెలుపు ప్రజలను ఉద్దేశించి పౌలు మాట్లాడుతున్నాడు. అతడు ఈ క్రింది నియమములను ఇచ్చుచున్నాడు.

**1. ప్రశ్నార్థకమైన విషయములను గూర్చి ఇతరులకు తీర్పుతీర్చవద్దు (రోమా. 14:1-13).**

లేఖనము స్పష్టముగా మాట్లాడని విషయములలో, మనము మనతో అసమ్మతి తెలుపువారి విషయములో మనస్సాక్షి యొక్క స్వాతంత్ర్యమును అనుమతించాలి. మనము లేఖనము కంటే ఎక్కువ నిశ్చయముగ మాట్లాడకూడదు!

**2. బలహీనులు పడిపోవుట కారణము కావద్దు (రోమా. 14:13-15).**

ఎక్కువ పరిపక్వతగల విశ్వాసి యొక్క ఎంపికల ద్వారా తక్కువ పరిపక్వతగల విశ్వాసికి హాని కలిగే అవకాశం ఉందని పౌలు గుర్తించాడు. ఇట్టి సందర్భములో, ప్రేమ నియమము ప్రకారం బలహీనుల కొరకు మనము మన స్వాతంత్ర్యమును పరిమితము చేసుకోవాలి. మన స్వాతంత్ర్యముల కొరకు క్రీస్తు మరణించిన వ్యక్తిని నాశనము చేయవద్దు.

పౌలు చేసిన వ్యాఖ్య క్రైస్తవ స్వభావములోని అన్ని విభాగముల కొరకు బలమైన మాదిరిగా ఉన్నది; "కాబట్టి భోజనపదార్థమువలన నా సహోదరునికి అభ్యంతరము కలిగినయెడల, నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను." (1 కొరింథీయులకు 8:13)

**3. విశ్వాసము ద్వారా కార్యములు చేయండి, సందేహముతో కాదు (రోమా 14:23).**

ఇది యౌవ్వన క్రైస్తవుల కొరకు ఒక కీలకమైన నిర్ణయము అయ్యున్నది. "విశ్వాసము ద్వారా కలుగని సమస్తము పాపమైయున్నది." మరొక వ్యక్తిని సంతోషపరచుటకు మనము ఎన్నడును మన మనస్సాక్షిని ఉల్లంఘించకూడదు. "అనుమానించువాడు తినినయెడల విశ్వాసములేకుండ తినును, గనుక దోషి యని తీర్పు నొందును."

ఆరాధన శైలులకు ఈ నియమములను అనువర్తించినప్పుడు, వి మనలను హెచ్చరిస్తాయి:

1. **మీరు అసౌకర్యముగా భావించు శైలిని ఉపయోగించు ప్రజలకు తీర్పుతీర్చవద్దు.** లేఖనము స్పష్టముగా మాట్లాడని పక్షమున మీరు తీర్పు తీర్చుటకు నిదానించాలి.

2. **క్రొత్త విశ్వాసికి ఆటంకమును కలిగించు సంగీతమును ఉపయోగించవద్దు.** కొన్ని సంగీత శైలులు అనైతికతతో ముడిపడియున్న సంస్కృతి నుండి ఒక విశ్వాసి వచ్చుచున్న యెడల, అట్టి శైలి ఆ విశ్వాసికి ఎన్నడును సహాయకరముగా ఉండదు. క్రైస్తవ విశ్వాసి యెడల మీరు కలిగియున్న ప్రేమ అతని ఆత్మీయ ఎదుగుదలకు ఆటంకము కలిగించు ప్రతి విషయమును మీరు నివారించునట్లు మిమ్ముకు ప్రేరేపించాలి.

3. **మీ మనస్సాక్షిలో సందేహములు ఉంటె, మీ స్వాతంత్ర్యమును ఉపయోగించవద్దు**. మీరు పరిమితులను పరీక్షించకూడదు. దేవుని యెడల ప్రేమ, మీ మనస్సాక్షిలో సందేహములను రేపు ప్రతి విషయమును నివారించునట్లు మిమ్ము్మను ప్రేరేపించాలి.

## ఆరాధనలో పిల్లలు మరియు యౌవ్వనులను పాలుపంచుకొనునట్లు చేయుట

*"ఆరాధనలో పిల్లలను మరియు యౌవ్వనులను మనము ఎలా పాలుపంచుకొనునట్లు చేయగలము? పెద్దల సభను వారు అర్థము చేసుకునే వరకు వారి కొరకు వేరొక కూడికను నిర్వహించాలా? నిజముగా ఆరాధించునట్లు మనము పిల్లలను మరియు యౌవ్వనులను ఎలా ప్రేరేపించగలము?"*

అనేక సంఘములు ఆరాధనలో పిల్లలు, యౌవ్వనులు మరియు పెద్దలను వేరు చేస్తారు. దీనికి రెండు కారణాలు ఉన్నాయి: చిన్న పిల్లలు పెద్దలకు ఆరాధనలో ఆటంకము కలిగిస్తారు అని, ఆరాధన కూడికలో జరుగుతున్న విషయములను పిల్లలు మరియు యౌవ్వనులు అర్థము చేసుకోలేరు అను విషయం.

యౌవ్వనులు లేక పిల్లలకు వేరుగా కూడికలను జరిగించుటను నిషేధించునట్లు లేఖనములో ఏమియు లేదు. అయితే, కనీసం మూడు విషయములను పరిగణించాలి.

1. **లేఖనములో, ఆరాధన పలుతరములకు చెందినది.** ఆరాధనలో పిల్లలు మరియు యౌవ్వనులతో భిన్నముగా వ్యవహరించాలని లేఖనము సూచించుటలేదు. దేవాలయ ఆరాధనలో, బలి అను ఆచారమును కుటుంబము కలిసి ఆచరించేది. ఆరాధన సమయములో ఆదిమ సంఘము పిల్లలు లేక యౌవ్వనులను వేరు చేసింది అని సూచించు విషయము క్రొత్త నిబంధనలో ఏదియు లేదు.

2. **పలు తరముల ఆరాధన క్రీస్తు శరీరమును ఐక్యపరుస్తుంది.** సమకాలీన ఆరాధన మరియు సాంప్రదాయిక ఆరాధన కొరకు భిన్నమైన కూడికలను ఏర్పాటు చేయుట శరీరము యొక్క ఐక్యతను తగ్గించు విధముగానే, పిల్లలు మరియు యౌవ్వనుల కొరకు భిన్నమైన కూడికలను నిర్వహించుట సంఘ కుటుంబములో భాగమైయున్నామను అవగాహనను వారిలో తగ్గించుతలు చేసే అవకాశం కలిగిస్తుంది. మరొక వైపున, సంఘ కుటుంబము యొక్క ఆరాధనలో పిల్లలు మరియు యౌవ్వనులను చేర్చినప్పుడు, వారు క్రీస్తు శరీరములో విలువైన భాగమైయున్నారని ప్రతి ఒక్కరు అర్థము చేసుకుంటారు (1 తిమోతి 4:12).

3. **పలుతరముల ఆరాధన ద్వారా, విశ్వాసము తరువాతి తరమువారికి అందించబడుతుంది.** ఆరాధించుట ద్వారా మనము ఆరాధనను నేర్చుకుంటాము. అది జాగ్రత్తగా ప్రణాళిక చేయబడితే తప్ప, పిల్లల కూడిక పిల్లలు పెద్దల కూడికలో జోక్యం చేసుకోకుండా చేయుటకు పిల్లలను ఆహ్లాదపరచే సమయముగా మారిపోతుంది. ఇలా మనము చేసినప్పుడు, మన పిల్లలు ఆరాధనను గూర్చి ఎలా నేర్చుకుంటారు?

## ఐక్య ఆరాధన కూడికలో భాగముగా యౌవ్వనులు మరియు పిల్లలు

యౌవ్వనులు మరియు పిల్లలు అన్ని వయస్సుల వారితో మాట్లాడు ఐక్య ఆరాధన కూడికలో తరచుగా పాలుపంచుకొనవచ్చు. దీనిలో ముఖ్య సందేశ అంశము మీదనే పిల్లల కొరకు చిన్న సందేశము ఇచ్చుట భాగమైయుండవచ్చు.

పిల్లలు లోతైన సత్యమును అర్థము చేసుకోలేరు అని మనము ఊహించినప్పుడు, ఆత్మీయ వివేకము కొరకు వారికి తగినంత విలువను ఇచ్చు విషయములో మనము విఫలమవుతాము. ప్రతి వ్యక్తిని వెలిగించువాడు పరిశుద్ధాత్మ, వారు పెద్దలైనా సరే లేక పిల్లలైనా సరే (1 కొరింథీ. 2:10). పెద్దల కూడికలో కూడా, ఆ చిన్న మనస్సులతో పరిశుద్ధాత్మ సత్యమును మాట్లాడగలడు. పెద్దల ఆరాధనలో పిల్లలను చేర్చుట కొరకు మనము వారికి ఆరాధనను గూర్చి బోధించవలసియుంటుంది. మనము పిల్లలకు ఆరాధనను వివరించవచ్చు. లేఖన పఠనము మరియు పాటలలోని కఠినమైన పదములను మనము నిర్వచించవచ్చు. పెద్దల కొరకు కూడా కొన్నిసార్లు ఆ పదములను నిర్వచించవలసియుంటుంది! ఆరాధనలో పిల్లల కొరకు సమయమును కేతాయించుట ద్వారా, మిగిలిన శరీరముతో కలిసి ఆరాధకులుగ ఎదుగుటకు మనము వారికి అవకాశం ఇస్తాము.

## యౌవ్వనులు మరియు పిల్లల కొరకు వేర్వేరు ఆరాధన[92]

అనేక సంఘములు పిల్లలు మరియు యౌవ్వనుల కొరకు వేర్వేరు కూడికలను నిర్వహిస్తాయి. ఈ కూడికలు ఆరాధనగా ఉండాలిగాని, వినోదముగా కాదు. పిల్లలు మరియు యౌవ్వనులు ఆరాధించుటను నేర్చుకొనకపోతే, వారు ఆత్మీయ పరిపక్వతలోనికి ఎదగలేరు. చాక్లెట్ల ద్వారా ఒక చిన్న బిడ్డ మంచి శారీరిక ఆరోగ్యమును ఎలా పొందుకోలేడో, ఆత్మీయ చిరు తిండి ద్వారా ఒక చిన్న బిడ్డ ఆత్మీయ ఆరోగ్యమును అభివృద్ధి చేసుకోలేడు.

ఒక సంఘము వేరే యౌవ్వనుల / పిల్లల కూడికను నిర్వహిస్తుంటే, అది నిజముగా ఆరాధన కూడికగా ఉండునట్లు మనము చూచుకోవాలి. యౌవ్వనులు మరియు పిల్లల ఆరాధనలో లేఖన అధ్యయనం ఉండాలి. పిల్లలకు, లేఖన సత్యమును పునరుద్ఘాటించుటకు ఆకర్షణీయమైన దృశ్యములను చూపాలి.

కూడికలో ప్రసంగము లేక బైబిలు పాఠము ఉండాలి మరియు అది దేవుని వాక్యమును యౌవ్వనులు మరియు పిల్లల యొక్క అవసరతలకు అనువర్తించాలి. బైబిలును బోధకుడు ప్రేమతో పట్టుకోవాలి. పిల్లలు మరియు యౌవ్వనులు వారు గౌరవించు పెద్దలు దేవుని వాక్యమును ఉపయోగించుటను చూచుట ద్వారా దానిని గౌరవించుటను నేర్చుకుంటారు.

బైబిలు సత్యమును మాట్లాడు పాటలు కూడికలో చేర్చబడాలి. దానిలో ప్రార్థనా సమయము, అనగా స్తుతులు మరియు విన్నపములు ఉండాలి. పిల్లలు తమ బహుమానములను దేవుని యొద్దకు తెచ్చు అర్పణలు దానిలో ఉండాలి. పిల్లలు లేక యౌవ్వనుల కూడికలో ఒక సాధారణ ఆరాధన కూడికలో ఉండు అన్ని విషయములు ఉండాలి.

92 ఈ భాగము హోబే సౌండ్ బైబిల్ కాలేజీలో ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ గా ఉన్న శ్రీమతి క్రిస్టిన బ్లాక్ యొక్క రచనలను ఉపయోగిస్తుంది.

### పిల్లలకు ప్రార్థనను నేర్పుట: "ప్రార్థనా చేయి"

**బొటనవేలు** మనకు సన్నిహితుల (కుటుంబము) కొరకు ప్రార్థించుటను మనకు జ్ఞాపకము చేస్తుంది.

**చూపుడువేలు** ప్రజలను యేసు వైపుకు చూపువారి కొరకు (సంఘ కాపరులు, బోధకులు, మరియు మిషనరీలు) ప్రార్థించాలని మనకు జ్ఞాపకము చేస్తుంది.

**మధ్యవేలు** అన్నిటి కంటే పొడవాటిది. మన దేశము, స్కూల్, సంఘము, మరియు ఇంటి నాయకుల కొరకు ప్రర్తించాలని ఇది మనకు జ్ఞాపకము చేస్తుంది.

**నాల్గవవేలు** అన్నిటి కంటే బలహీనమైనది. కేవలం నాల్గవ వేలును మాత్రమే ఎత్తుటకు ప్రయత్నించుట ద్వారా దీనిని చూపండి. ఇది బలహీనులు మరియు యేసు యొక్క అవసరతలో ఉన్నవారికి కొరకు ప్రార్థించమని జ్ఞాపకము చేస్తుంది.

**ఐదవవేలు** అన్నిటి కంటే చిన్నది. ఇది మిమ్మును గూర్చి మీరు ప్రార్థించుకోవాలని జ్ఞాపకము చేస్తుంది.

**మొత్తం చేతిని ఎత్తుట** దేవుని స్తుతించమని మనకు జ్ఞాపకము చేస్తుంది.

ప్రార్థన చేయి యౌవ్వన అరాధికుల యొక్క ప్రార్థనా స్థాయిని లేవనెత్తగల ప్రార్థనా విధానము అవుతుంది.

## సారాంశం

మన పిల్లలు పరిపక్వతగల విశ్వాసులుగా ఎదగాలని మనము చూడగోరితే, మనము వారికి ఆత్మీయ పోషణ ఇవ్వాలి. ఐక్య కూడికలో లేక వేరే కూడికలో, మనము మన పిల్లలను ఆరాధనలో నడిపించాలి.

### చెకప్

పిల్లు మరియు యౌవ్వనుల కొరకు మీరు ప్రత్యేకమైన కూడికలు కలిగియున్నా లేకపోయినా, మీ పిల్లలు మరియు యౌవ్వనులకు మీరు ఆరాధించుటను నేర్పుతున్నారా?

## ఆరాధనలో భావనలు

*"మా దేశములోని ప్రజలు చాలా భావనాత్మకమైనవారు, మరియు మా ఆరాధన చాలా తరచుగా భావనాత్మక జీవన విధానమును ప్రతిబింబిస్తుంది. మా ఆరాధన సంగీతము సాధారణంగా వేగముగా, బిగ్గరగా, మరియు లయలో ఉంటుంది. అది మేము పాలుపంచుకొనుటకు మరియు భావనలను వ్యక్తపరచుటకు అవకాశం ఇస్తుంది. అయితే, సంగీతము **కేవలం** ఒక భావన మాత్రమే అని నేను భయపడుతున్నాను. మా సంగీతము నిజమైన ఆరాధనగా గుర్తించబడుతుందో లేదో నాకు తెలియదు."*

నిజమైన ఆరాధన ఆత్మతోను సత్యముతోను ఆరాధన అయ్యున్నది. నిజమైన ఆరాధనలో భావనలు ఉంటాయిగాని, అది కేవలం భావన మాత్రమే కాదు. ఆరాధనలో భావనలకు సంబంధించిన రెండు తప్పిదములు మనలను దారిమళ్ళించవచ్చు.

### 1. ఆరాధనలో భావనలను తిరస్కరించుట అను తప్పిదము.

కొందరు ఆరాధకులు ఆరాధనలో భావనలను తిరస్కరిస్తారు. వారు ఆరాధనను దేవునితో జ్ఞానయుక్తమైన సంభాషణ అని చెబుతారు; దేవుని కలుసుకొనుటలోని భావనాత్మక కోణమును గుర్తించుటలో వారు విఫలమవుతారు. నిజమైన ఆరాధన భావనలతో మాట్లాడుతుంది. మన ఆరాధన కూడిక దేవుడు తనను తాను బయలుపరచుకొనినదానికి భావనాత్మక స్పందనను వ్యక్తపరచుటకు ఆరాధకులకు అవకాశముగా ఉండాలి.

> **"పాడుట దేవుని ప్రజలు ఆయన వాక్యమును పట్టుకొని, వారి భావనలు మరియు ఆశలను దేవునికి అనుసంధానము చేయు మాధ్యమం అయ్యున్నది."**
>
> **జోనాథస్ లీమస్ నుండి సేకరించబడినది.**

### 2. ఆరాధనలో భావనలను అతిగా-ఉద్ఘాటించు తప్పిదము.

దీనికి వ్యతిరేకమైన అపాయము ఆరాధనలో కేవలం భావనలతో మాట్లాడు తప్పిదము. జ్ఞానమును నిర్లక్ష్యము చేసి, కేవలం భావనలతో మాట్లాడు ఆరాధన 1 కొరింథీ 14:15ను ఉల్లంఘిస్తుంది, "కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును." ఆరాధనలోని యే విషయమైనా ఈ శోధనలో పడే అవకాశం ఉంది; లేఖనభాగమునకు నమ్మకముగాలేని ఒక నాటకీయమైన ప్రసంగము; బైబిలు సత్యమును మాట్లాడుటలో విఫలమైయ్యే భావనాత్మక సంగీతము; ఆరాధకుల భావనలను వంచించు ఆరాధన అలవాట్లు. కేవలం భావనలతో మాత్రమే మాట్లాడు ఆరాధన నిజమైన ఆరాధన కాదు.

## నిజమైన ఆరాధన: ఆత్మతోను సత్యముతోను ఆరాధన

ఆరాధన కొరకు బైబిలు మాదిరి భావనలను గౌరవిస్తూనే, మనము బోధించు మరియు పాడువాటి యొక్క సత్యమును జాగ్రత్తగా సమీక్షిస్తుంది. సంగీతము ఒక భావనల మాధ్యమం కాబట్టి, మనము పాడు విషయముల యొక్క సత్యమును సమీక్షించుటకు మనము విశేషముగా జాగ్రత్తవహించాలి. అయితే, సరిగా ఉపయోగించిన

యెడల, మనస్సు మరియు భావనలు రెంటితో మాట్లాడు సత్యమును తెలుపుటకు సంగీతము విశేషముగా ప్రభావవంతముగా ఉంటుంది.

జాన్ వెస్లీ ఆరాధనలో భావనకు విలువనిచ్చాడు. అతడు ఒక సంఘమును "రాళ్లవలె చచ్చినవారు – చాలా నిశ్శబ్దముగా, మరియు చాలా పట్టింపులేకుండా ఉన్నారు" అని వర్ణించాడు. సత్యమును ఎదుర్కొనుట భావనాత్మక స్పందనను పురికొల్పాలని అతడు నమ్మాడు. అదే సమయములో, నిజమైన ఆరాధన నుండి దారిమళ్ళిన భావనాత్మక వ్యక్తీకరణలను విమర్శించుటకు అతడు వెనుకాడలేదు.

తీవ్రతలను గూర్చి వెస్లీ హెచ్చరించాడు; భావనలను తిరస్కరించుట లేక మనలను నియంత్రించుటకు వాటికి అవకాశం ఇచ్చుట. "మనము ఒకటి లేక మరొక తీవ్రతలోనికి వెళ్లవలసిన అవసరత ఏమైనా ఉందా?[93] మనము మధ్యలో ఉంటూ, తప్పిదము మరియు ఉత్సాహము అను ఆత్మకు తగినంత దూరముగ ఉంటూ, దేవుని వరము మరియు ఆయన పిల్లలతో సహవాసము అను గొప్ప ధన్యతను విడిచిపెట్టకుండా ఉండలేమా?" ఇది నేడు మన కొరకు మంచి మాదిరి అయ్యున్నది; ఆరాధనలో భావనల యొక్క ప్రాముఖ్యతను గౌరవించుచు, దేవుడు మరియు ఆయన సత్యము మీద నుండి మన దృష్టిని తప్పించు తీవ్రతలను నివారించుట.

## భావోద్వేగము మరియు సత్యము: ఒక క్రైస్తవుని అనుభవము [94]

"స్వాభావికముగా, నేను భావనాత్మకముగా సున్నితమైన వ్యక్తిని. సంగేతము నా భావనల మీద గొప్ప ప్రభావమును చూపగలదు. నా భావనాత్మక స్పందనల మీద ఎక్కువ విశ్వాసము ఉంచుట ద్వారా కొన్ని సంవత్సరముల క్రితం నేను ఒక పాఠం నేర్చుకున్నాను.

"ఒక అందమైన ఆలాపనగల ఒక పాటను నేను వినినప్పుడు, నేను బహుగా కదల్చబడ్డాను. ఆ పాట ముందుకు కొనసాగుచుండగా, నేను ఏడ్చుట ఆరంభించాను. పాట ముగిసే సరికి, నేను ఒక లోతైన ఆత్మీయ అనుభవమును ఎదుర్కొన్నాను అని భావించాను.

"అయితే, నేను రెండవసారి వినినప్పుడు, నేను ఒక నిర్ఘాంతపోయే విషయమును కనుగొన్నాను: ఈ పాట బైబిలులోని దేవుని ఆరాధించు పాట కాదు. అది ఒక అబద్ధ మత దేవతను స్తుతించు పాట. ఆ పాటలోని మాటలు అబద్ధ బోధలు.

"నా భావనలు చాలా సులువుగా వంచించబడవచ్చు, ముఖ్యముగా సంగీతము ద్వారా, అని ఆ రోజు నేను నేర్చుకున్నాను. అనగా సంగీతమునకు ఇవ్వబడు ప్రతి భావనాత్మక ప్రతిస్పందనలు అనర్హమైనవి అని కాదు, కాని నేను పాటల యొక్క మాటలను విశ్లేషించాలని అర్థం. అవి దేవుని యొద్ద నుండి వచ్చినవి అను నిశ్చయతను కలిగియుండుటకు నేను 'ఆత్మలను పరీక్షించాలి'."

93 John Wesley, *John Wesley's Sermons*, "The Witness of the Spirit"

94 Letter from Dr. Andrew Graham. May 29, 2014.

### చెకప్

మీ ఆరాధన మనస్సు మరియు భావనలు రెంటితో మాట్లాడుతుందా? అది లేఖనమునకు నమ్మకముగా ఉన్నదో లేదో చూచుటకు మీరు పాడు మరియు బోధించు విషయములను మీరు జాగ్రత్తగా సమీక్షించుచున్నారా?

## ఆరాధనలో అపాయములు: ఆరాధనను అల్పమైనదిగా చేయుట

ఆరాధనను ఒక వినోదముగా చూచుటను గూర్చి వారెన్ వియర్స్బి ఇచ్చిన హెచ్చరికతో ఈ పాఠం ఆరంభమైయ్యింది.[95] మన కూడికలలో దేవునికొరకుగాక వినోదము కొరకు చూసినప్పుడు మనము ఆరాధనను అల్పమైనదిగా చేస్తాము అని అతడు హెచ్చరించాడు. "సంఘములు నేటికి *ఆరాధన* అను పదమును ఉపయోగించుచున్నారు గాని దాని అర్థము మారిపోయింది. కూడికలో దేవుడు లక్ష్యముగా ఉన్నను లేకపోయినను, వారు సంఘ ప్రజల కొరకు సిద్ధపరచిన విషయములకు మతపరమైన గౌరవమును ఇచ్చుటకు ప్రజలు *ఆరాధన* అను పదమును ఉపయోగిస్తారు." ఇది ఎలా జరుగుతుంది?

## మనము పరిశుద్ధమైన స్థలము నుండి ఒక థియేటర్ లోనికి మారతాము

ఆరాధన ఎక్కడైనా జరగవచ్చు. క్రైస్తవులు హింసకుల నుండి దాగుకొనుచు గుహలలో లేక సంఘ రిట్రీట్ లలో క్యాంపు ఫైర్ యొద్ద ఆరాధించారు. క్రైస్తవులు వ్యక్తిగత గృహములలో లేక గొప్ప భావనములలో ఆరాధించారు. క్రైస్తవులు ఆసుపత్రి పడక మీద, విమాన ప్రయాణములో, లేక పని చేయుచు ఆరాధించారు. ఆరాధన ఎక్కడైనా జరగవచ్చు, అయితే చాలా వరకు సామజిక ఆరాధనలు ఒక విధమైన భవనములో జరుగుతాయి. "సంఘ ప్రజలు ఎక్కడో ఒక చోట సమకూడలి, మరియు ఆ 'స్థలము' అయితే పరిశుద్ధ స్థలము అవుతుంది లేకపోతే థియేటర్ అవుతుంది."

వీటి మధ్య తేడా ఏమిటి? పరిశుద్ధ స్థలము "వారి దేవుని మహిమపరచుట కొరకు మరియు ఆరాధించుట కొరకు ప్రజలు సమకూడు స్థలము." థియేటర్ అనగా, ప్రజలు ప్రదర్శనను చూచుటకు సమకూడు స్థలము. మీ సంఘ భవనము ఒక థియేటరా లేక పరిశుద్ధ స్థలమా?

## మనము సంఘ ప్రజల నుండి వీక్షకులలోనికి మరతాము

"క్రైస్తవ సంఘము యేసు క్రీస్తును ఆరాధించుటకు మరియు ఆయనను మహిమపరచుటకు సమకూడుతుంది. వీక్షకులు ప్రదర్శనను చూచుటకు మరియు వినుటకు సమకూడతారు." సంఘము దేవుని మీద దృష్టిపెడుతుంది.

95 Quotations in this section are adapted from Warren Wiersbe, *Real Worship* (Grand Rapids: Baker Books, 2000), 169-174.

వీక్షకులు ప్రదర్శకుల మీద దృష్టిపెడతారు. సంఘములో పాలుపంచుకొనువారు ఉంటారు; వీక్షకులలో చూచువారు ఉంటారు. మీరు సంఘమును నడిపించుచున్నారా లేక వీక్షకులనా?

## మనము పరిచర్య నుండి ప్రదర్శనలోనికి వెళ్లాము

"మనము ప్రధానముగా దేవుని సత్యమును **వ్యక్తపరచుటకు** పరిచర్య చేస్తాము; మన సామర్థ్యతలను **చూపుకొనుటకు** ప్రదర్శిస్తాము. దేవుడు చూస్తున్నాడు మరియు ఆయన ఆమోదమే సమస్తము అని సేవకునికి తెలుసు; ప్రదర్శకుడు వీక్షకుల యొక్క ప్రశంసను కోరతాడు." పరిచర్య అనేక విధములుగా ఒక ప్రదర్శన కావచ్చు: వినువారి వినోదము కొరకు ప్రదర్శించు సంగీతకారుడు, ఒక విధమైన భావనాత్మక ప్రతిస్పందనను కోరు స్తుతి బృందము, లేక ప్రజల యొక్క ప్రతిస్పందన ద్వారా తన ప్రసంగమును కొలచుకొను ఒక ప్రసంగీకుడు. మీరు పరిచర్య చేయుచున్నారా లేక ప్రదర్శించుచున్నారా?

## ముగింపు: ఒక మిషనరీ యొక్క సాక్ష్యం – ఆచరణలో రోమా. 14

"ఒక మిషనరీ స్నేహితుడు మరియు ఫిలిప్పియన్స్ దేశమునకు చెందిన ఎనిమిదిమంది సంఘ కాపరులతో ఒక నాయకత్వ సెమినార్ కు హాజరైనప్పుడు వారి ఆరాధన శైలులను బట్టి ఇతరులకు తీర్పుతీర్చుటను గూర్చి నేను ఒక విలువైన పాఠమును నేర్చుకున్నాను.[96]

"మేము ఒక పెద్ద కన్వెన్షన్ సెంటర్ కు వెళ్లాము మరియు మా సీట్లు చాలా పైన ఉన్నాయి. కప్పులో నుండి పెద్ద స్క్రీన్లు మరియు లౌడ్ స్పీకర్ లు వ్రేలాడుతున్నాయి. ఆరాధనలో నడిపించు వ్యక్తి ఒక ఫిలిప్పియన్స్ దేశ స్త్రీ మరియు ఆమె వెనుక స్తుతి బృందము ఉన్నది. వారు చప్పట్లు కొట్టుచు ఉత్సాహముగా ఉన్న ప్రజలను 'ఎస్ లార్డ్, ఎస్!" అను పాటలో నడిపిస్తున్నారు. అది నాకు చాలా ఎక్కువ ఉత్సాహముగా అనిపించింది.

"సంగీతమును పునరావృతం చేయుట, బిగ్గరగా పాడుట, శరీర కదలికలు నాకు చాలా ఆందోళన కలిగించాయి. పరిశుద్ధమైన నాయకులుగా ఉండాలని మేము మాతో ఉన్న ఫిలిప్పియన్స్ దేశ సంఘ కాపరులను ప్రేరేపించాము, మరియు ఇప్పుడు మేము వారిని ఇలాంటి ఆరాధనలోనికి తీసుకొని వచ్చాము! ఆ సంఘ కాపరులలో ఆత్మీయులైన ఒకరు తల క్రిందికి దించుకొను నిలబడియున్నాడు. అతడు మౌనముగా ప్రార్థించుచున్నాడు మరియు కూడికలో పాలుపంచుకొనుట లేదు.

"ఇప్పుడు ఏమి చేయాలి?' అని నేను ఇబ్బందిపడుతున్నాను. తరువాత అదే సంఘ కాపరి చప్పట్లు కొట్టుచు బిగ్గరగా హృదయపూర్వకముగా పాడుటను నేను చూశాను. అతని ముఖము ప్రకాశించుచున్నది, మరియు అతడు ఆరాధనలో లీనమైపోయాడు.

"ఆ రోజు సాయంత్రం, కాన్ఫరెన్స్ లో నాయకత్వమును గూర్చి మేము ఏమి నేర్చుకున్నామో పంచుకున్నాము. సంభాషణ మధ్యలో, అతడు ఆ విధముగా మార్పు చెందుటకు కారణం ఏమిటో నేను ఆ నాయకుని అడిగాను. 'నీవు మౌనముగా పాలుపంచుకోకుండా ఉండి, ఒక్కసారిగా పాటలను ఎలా ఆస్వాదించగలిగావు?'

96 ఫిలిప్పీన్స్ దేశమునకు మిషనరీగా ఉండిన రెవ. డేవిడ్ బ్లాక్ యొక్క సాక్ష్యం

"'అతడిచ్చిన జవాబు చాలా బలమైనది. 'నాకు సంగీతము ఇబ్బందిని కలిగించింది. కాని నేను ప్రార్థించినప్పుడు, ఆ కూడికలోని ఆరాధన నాయకుడు మరియు ప్రజలు వారి పూర్ణ హృదయములతో దేవుని ఆరాధించుచున్నారని దేవుడు నాకు చూపాడు. వారికి తెలిసినదానిలో నుండి వారు దేవునికి ఉత్తమమైన దానిని ఇచ్చుచున్నారు. "నీవు వారిని నాకు విడిచిపెట్టగలవా? ఇతరులకు తీర్పుతీర్చకుండా నీవు నన్ను అరాధించగలవా?" అని ప్రభువు అన్నాడు.'"

"తన చుట్టు ఉన్నవారికి తీర్పుతీర్చకుండా తాను ఎల్లప్పుడూ చేయు విధముగా ఆ సంఘు కాపరి దేవుని ఆరాధించుట ఆరంభించాడు. ఇది ఆరాధన పట్ల ఆ సంఘు కాపరి యొక్క ధోరణిని మార్చిందా? లేదు; అతడు తన సంఘమునకు తిరిగివెళ్లిన తరువాత, ఆ రోజు అతడు చూసిన ఆరాధన శైలిని అనుకరించలేదు.

"మా సంఘములలో నాయకునిగా, సంఘు ప్రజలను వంచించకుండా ఆరాధనలో స్వాతంత్ర్యమును ఇవ్వాలని ఈ వ్యక్తి తరచుగా తన తోటి సేవకులను ప్రోత్సహించాడు. రెండు నియమములను సమతుల్యము చేయమని ఇతడు తన తోటి సేవకులను ప్రోత్సహించాడు:

1. మీ సంఘములో ఆరాధన కొరకు బైబిలు నియమములను జాగ్రతగా అనుసరించండి.
2. ఇతర సంఘముల యొక్క ఆరాధన శైలులను విమర్శించుట మానండి."

## పాఠం 9 సమీక్ష

1. ఆరాధన మరియు సంస్కృతి

   - ఆరాధన శైలులను సమీక్షించునప్పుడు, మనము సంస్కృతిని మరియు లేఖనమును సందిగ్ధతలో పెట్టకూడదు.
   - మన సంస్కృతి లేఖనమునకు విరుద్ధముగా ఉన్నప్పుడు, మనము మన సంస్కృతి యొక్క ఆకాంక్షలకు బదులుగా లేఖనములోని ఆజ్ఞలకు లోబడాలి.
   - లోకమునకు సువార్త ప్రకటించుటకుగాను, మన ఆరాధన మన సంస్కృతితో ప్రభావవంతమైన రీతిలో ఎలా మాట్లాడగలదు అని మనము ప్రశ్నించాలి.

2. స్థానిక సంఘు ఆరాధన మరియు చుట్టు ఉన్న సంస్కృతి మధ్య ఉన్న సంబంధమును అర్థము చేసుకొనుటలో మూడు ప్రశ్నలు మనకు సహాయపడతాయి:

   - ***ఇక్కడ ఎవరు ఉన్నారు?*** సంఘములో భాగమైన సంఘు ప్రజల వైపుకు చూస్తుంది.
   - ***ఇక్కడ ఎవరు ఉండేవారు?*** సంఘు స్వాస్థ్యమును చూస్తుంది.
   - ***ఇక్కడ ఎవరు ఉండాలి?*** మనము చేరుటకు పిలువబడిన సమాజమును చూస్తుంది.

3. మన సాంస్కృతిక గుర్తింపుకు సంగీతము కేంద్రమైయున్నది కాబట్టి, సంఘములు బైబిలానుసారమైన నమ్మకమైన మరియు సాంస్కృతికముగా సున్నితమైన సంగీతమును ఎన్నుకోవాలి.

4. చప్పట్లు కొట్టుట ఆరాధనలో భాగము కాని యెడల, మనము ఇలా ప్రశ్నించాలి, "మన ఆరాధనలోని ఏ సమయములో మరియు పాటలో చప్పట్లు కొట్టుట తగినదేనా?"

5. మనము చప్పట్లు కొట్టుట ప్రత్యేకమైన పాటకు ప్రతిస్పందనగా అయితే, మనము ఇలా ప్రశ్నించాలి, "నా ప్రశంస దేవుని స్తుతిస్తుందా లేక ప్రదర్శకుని స్తుతిస్తుందా?"

6. మనము పిల్లలను మరియు యౌవ్వనులను పెద్దల కూడికలో ఉంచితే, అన్ని వయస్సులతో మాట్లాడు ఆరాధనను మనము సిద్ధపరచాలి.

7. పిల్లలు మరియు యౌవ్వనుల కొరకు వేర్వేరు కూడికలు ఉంటే, కూడికలు వినోదముగాగాక ఆరాధనగా ఉండునట్లు మనము చూడాలి.

8. మనము ఆరాధనలో భావనను అతిగా-ఉద్ఘాటించకూడదు మరియు తిరస్కరించకూడదు.

## పాఠం 9 అభ్యాసములు

1. ఈ పాఠములో అనేక "చెకప్" ప్రశ్నలు ఉన్నాయి. ఈ ప్రశ్నలలో ఒకదానికి ఒక పేజీ జవాబు వ్రాయండి: మీ జవాబులో రెండు భాగములు ఉండాలి:

   - మీరు ప్రస్తుతము ఆరాధనలో చేయుచున్న విషయముల యొక్క సమీక్ష.
   - ఆరాధన కొరకు బైబిలు నియమములను విడిచిపెట్టకుండా మీ ఆరాధనను సాంస్కృతికముగా ఔచిత్యముగా చేయునట్లు కొన్ని మార్పుల ప్రతిపాదన.

2. తదుపరి పాఠము యొక్క ఆరంభములో, ఈ పాఠం ఆధారముగా మీరు ఒక పరీక్ష వ్రాస్తారు. పరీక్ష ప్రశ్నలను జాగ్రత్తగా చదివి సిద్ధపడండి.

## పాఠం 9 పరీక్ష

1. మన సాంస్కృతిక ఇష్టతలకు భంగము కలిగించు, కాని బైబిలు నియమములను ఉల్లంఘించని ఆరాధన అలవాట్లకు మనము ఎలా స్పందించాలి?

2. మన సంస్కృతిలో ఆమోదించబడి, లేఖనమునకు విరుద్ధముగా ఉన్న ఆరాధన అలవాట్లకు మనము ఎలా స్పందించాలి?

3. మన సంఘ ఆరాధన మరియు చుట్టు ఉన్న సంస్కృతుల మధ్య సంబంధమును అర్థము చేసుకొనుటకు యే మూడు ప్రశ్నలను మనము అడగాలి?

4. రోమా. 14 నుండి, ఆరాధనకు సంబంధించిన మూడు నియమములను వ్రాయండి.

5. పలుతరముల ఆరాధన కొరకు మూడు పరిగణలను వ్రాయండి.

6. ఆరాధనలో భావనలకు సంబంధించిన రెండు పొరపాట్లను వ్రాయండి.

7. మీరు కంటస్థం చేసిన 1 కొరింథీ. 14:15-17ను వ్రాయండి.

# పాఠం 10

# ఆరాధనా జీవనశైలి

## పాఠ్య ఉద్దేశ్యములు

1. సామూహిక ఆరాధన మరియు ఆరాధన జీవనశైలి మధ్య ఉన్న సంబంధమును గుర్తించుట.
2. ఆరాధన జీవనశైలి ఒక వ్యక్తి యొక్క విలువలను మార్చుతుంది అని అర్థము చేసుకొనుట.
3. దేవుని మహిమ కొరకు జీవించుట కొరకు అన్వేషించుట.
4. రోమా 12:2లో బోధించబడిన ఆరాధన జీవనశైలి పట్ల సమర్పణ కలిగియుండుట.
5. బైబిలు ఆధారిత ఆరాధన వేదాంతశాస్త్రమును తెలియజేయుట.

## ఈ పాఠము కొరకు సిద్ధపాటు.

*1 కొరింథీ. 10:31ని కంటస్థం చేయండి.*

## పరిచయం

ఒక సంవత్సరములో ఒక ఆఫ్రికా దేశము రెండు జాబితాలలో స్థానము సాధించింది: “ఆఫ్రికాలో అతి పెద్ద క్రైస్తవ దేశం” మరియు “ఆఫ్రికాలోనే అత్యంత అవినీతిపరమైన దేశము.”

ఆసియాలోని అతి పెద్ద సంఘములలో ఒకదానికి సంఘ కాపరిగా ఉన్న వ్యక్తి కొన్ని కోట్ల డాలర్ల కుంభకోణంలో నేరస్తుడైయ్యాడు.

వివాహేతర సంబంధమును ఒప్పుకొని అమెరికాలోని ఒక పెద్ద సంఘ నాయకుడు రాజీనామా చేశాడు.

ఏంటి ఇలా జరుగుతుంది? ఇట్టి పరిస్థితులలో అనేక కారణాలు ఉంటాయి, కాని వీటన్నిటిలో ఒక విషయం మాత్రం సాధారణముగా ఉన్నది: ఆదివార ఆరాధన సోమవార జీవితము మీద ప్రభావము చూపదు. ఆదివారము “ఆరాధన”గా పరిగణించబడుతుంది – భావనలు మరియు ఉత్సాహం. సోమవారం నిజజీవితముగా

పరిగణించబడుతుంది – అవినీతిపరమైన వ్యాపార అలవాట్లు మరియు స్వార్థపు ఆశలను నెరవేర్చుకొనుట. చాలామంది ప్రజల జీవితములో, ఆరాధన కార్యకలాపములు జీవితములో మార్పును కలిగించవు.

» ఆరాధన మీ అనుదిన జీవితమును ప్రభావితము చేయు విధానమును చర్చించండి. మీ ఆరాధన కారణంగా మీ వ్యాపారం యే విధముగా భిన్నముగా పని చేస్తుంది? మీ ఆరాధన కారణంగా మీ కుటుంబ సంబంధములు యే విధముగా భిన్నముగా ఉన్నాయి? మీ నైతిక విషయములు? మీ రాజకీయ విషయములు? మీ ఆర్థిక అలవాట్లు? మీరు ఆరాధన జీవనశైలిని జీవించుచున్నారా?

## ఆరాధన: కేవలం ఆదివారము మాత్రమే కాదు

ఈ పాఠము యొక్క పరిచయములో ప్రస్తావించబడిన సమస్య క్రొత్తదేమి కాదు. బలులను తెచ్చి, దేవాలయ ఆచారములను పాటిస్తూ, దైవికమైన జీవితములను జీవించుటలో విఫలమైన ప్రజలతో ఆమోసు మాట్లాడాడు (ఆమోసు 5:21-24). "మందిరము, మందిరము" అని కేకలు వేస్తూ, దేవుని సన్నిధి యొక్క వాస్తవికతను ఎరిగియుండని ప్రజలతో యిర్మీయా మాట్లాడాడు (యిర్మీయా 7:4). ధర్మశాస్త్రములోని ప్రతి వివరమును పాటిస్తూ, చిన్న చిన్న వస్తువులలో కూడా దశమభాగములు ఇస్తూ, ప్రార్థనలో నమ్మకముగా ఉంటూ, విశ్రాంతి దినమును మరియు ఇతర ఆరాధన ఆచారములను పాటిస్తూ, హృదయములు అపవిత్రముగా ఉండిన ప్రజలను యేసు వర్ణించాడు (మత్తయి 23:23). వీరు ఆరాధికులమని ఒప్పుకున్నారుగాని, వారి ఆరాధన అబద్ధపు ఆరాధనగా ఉండెను. నిజమైన ఆరాధన జీవితములోని అన్ని విషయముల మీద ప్రభావము చూపుతుంది.

> **"ఆరాధన నాయకుడు జీవితములోని అన్ని విషయములలో ఆరాధనను చేయు వ్యక్తిగా ఉండాలి; సమస్తముతో దేవుని వెదకువాడైయుండాలి; ఆరాధన జీవనశైలిలో సంఘమును నడుపువానిగా ఉండాలి."**
>
> **స్టీఫెన్ మిల్లర్ నుండి సేకరించబడినది**

విగ్రహములకు అర్పించిన మాంసమును గూర్చిన సమస్యను ఎదుర్కొనిన విశ్వాసులకు పౌలు వ్రాశాడు. ఈ సమస్యను గూర్చి మాట్లాడిన తరువాత, పౌలు ఇలా నిర్ధారించాడు, "కాబట్టి మీరు భోజనముచేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి" (1 కొరింథీయులకు 10:31). పౌలు విగ్రహములకు అర్పించబడిన మాంసమును గూర్చి మాట్లాడుచున్నప్పటికీ, ఈ నియమము జీవితములోని ప్రతి విషయమునకు అనువర్తించబడుతుంది. మనము నిజముగా ఆరాధిస్తే, మన అనుదిన జీవితములు దేవుని మహిమ కొరకు జీవించబడతాయి.

ఆరాధనకు ఒక నిర్వచనము ఏమనగా "...దేవుని సమస్తమునకు మన సమస్తము ఇచ్చు ప్రతిస్పందన."[97] ఆరాధనలో మన జీవితములోని ప్రతి విషయము భాగమైయుంటుంది అని ఈ నిర్వచనము చూపుతుంది. ఆరాధనను నిర్వచించునప్పుడు రెండు నియమములను సమతుల్యము చేయాలి.

## సామూహిక ఆరాధన: ఆదివారము ఆరాధన

సామూహిక ఆరాధన సంఘు శరీరము కూడుకొనుటను సూచిస్తుంది. ఈ కూడిక సంఘు భవనములో జరగవచ్చు, లేక గృహములో, లేక ఇతర చోట్ల జరగవచ్చు. నేపథ్యము ప్రాముఖ్యము కాదుగాని, సామూహిక ఆరాధన కొరకు వేరుచేయబడిన సమయము ప్రాముఖ్యమైయున్నది. సామూహిక ఆరాధన కొరకు సమకూడు ధన్యత మరియు బాధ్యత క్రైస్తవులకు ఇవ్వబడింది (హెబ్రీ. 10:25).

## జీవనశైలిగా ఆరాధన: జీవితమంతటిలో ఆరాధన

ఏదెను తోటలో, "మీరు ఎప్పుడు ఆరాధిస్తారు?" అని ఆదాము హవ్వలను మీరు అడిగియుంటే, "మేము ఎల్లప్పుడూ ఆరాధిస్తాము. మా జీవితమంతా ఆరాధనే" అని వారు జవాబిచ్చియుంటారు. ఇది జీవనశైలిగా ఆరాధన అయ్యున్నది.

ఆరాధన విశ్వాసుల యొక్క సామూహిక కూడిక మరియు దేవుని మహిమ కొరకు జీవించు జీవితము అయ్యున్నది. రెండవ శతాబ్దపు బిషప్ అయిన లయన్స్ కు చెందిన ఐరేనియస్ ఇలా అన్నాడు, "దేవుని మహిమ పరిపూర్ణముగా జీవించు మానవుడు అయ్యున్నాడు." ఇది మనవ-కేంద్రిత మానవవాదం అయ్యున్నది; దేవుని మహిమ కొరకు జీవించుట మానవుని యొక్క అత్యున్నతమైన ఉద్దేశ్యము అని గుర్తించు దేవుని కేంద్రిత గుర్తింపు ఇది. ఇది నిజమైన ఆరాధన అయ్యున్నది.

> **"అనుదినము దేవుని సేవలో మన జీవితములను అర్పించుట మన జీవితకాల పిలుపైయున్నది. అదివార ఉదయ ఆరాధన ఆ పిలుపు యొక్క కొనసాగింపు అయ్యున్నది."**
>
> **బ్యారి లిష్**

క్రైస్తవులముగా మన జీవితములోని ప్రతి విషయమును, సాధారణ వివరములను కూడా, దేవునికి ఇస్తాము. ఆరాధన కేవలం ఆదివారమునకు మాత్రమే పరిమితము కాదు. మన పని, ఆటలు, మరియు సాధారణ పనులన్నీ దేవుని మహిమ కొరకు జరుగుతాయి. ఆరాధనలో మన శరీరమును సజీవ యాగముగా సమర్పించుట భాగమైయున్నదని రోమా 12:1 చూపుతుంది; ఇది మన ఆత్మీయ సేవ అయ్యున్నది. ఆరాధన కొరకు బైబిలు అభిప్రాయము కేవలం వారపు కూడికలకు మాత్రమే పరిమితము కాదు; అది మన జీవితము అంతటిని దేవునికి ఇచ్చుట అయ్యున్నది.

**ఆరాధన యొక్క బైబిలు అభిప్రాయములో సామూహిక మరియు అనుదిన జీవితము రెండు భాగమైయున్నవి.** ఈ రెండు విషయములు ప్రాముఖ్యమైనవే. ఆరాధనలో అనుదిన

97 Warren Wiersbe, *Real Worship.* (Grand Rapids: Baker Books, 2000), 21

జీవితము భాగమైయున్నది అని, మన మిగిలిన జీవితమంతటి మీద ఎలాంటి ప్రభావమును చూడకుండానే మనము ఆరాధన కూడికలలో పాలుపంచుకొను అవకాశం ఉందని మనము మరచిపోకూడదు. దేవునికి అనుదిన విధేయత చూపుతూ జీవించుటలో విఫలమవుతునే సామూహిక ఆరాధనలో పాలుపంచుకొనుటకు ఇది మనలను నడిపిస్తుంది.

అయితే, "ఆరాధనలో జీవితమంతా భాగమైయున్నది" అను విషయమును మాత్రమే మనము ఉద్ఘాటించిన యెడల, గురిగల ఆరాధన కొరకు మనము కేటాయించు అనుదిన సమయము యొక్క ప్రాముఖ్యతను మనము మరచిపోతాము. సామూహిక ఆరాధనలో పాలుపంపులు జీవితములో దేవుని ఉగ్రాణాధిపత్యమును మనకు జ్ఞాపకము చేస్తుంది.

ఉగ్రాణాధిపత్య నియమము దశమభాగములను ఇచ్చుట మరియు విశ్రాంతి దినమును ఆచరించుటలో కనబడుతుంది. క్రైస్తవ ఉగ్రాణాధిపత్యము అనగా మన ధనమంతా దేవునికి చెందినదిగా ఉన్నదని చెప్పుట; ఈ నియమము మీద మనకున్న నమ్మకము మనమిచ్చు దశమభాగములలో కనిపిస్తుంది. సమయమును గూర్చి క్రైస్తవ అభిప్రాయము అనగా, జీవితమంతా దేవునికి చెందినదిగా ఉన్నదని అర్థం; ఆరాధించుటకు మరియు విశ్రాంతి తీసుకొనుటకు వారములో ఒక దినమును కేటాయించుట ద్వారా దీనిని మనము వ్యక్తపరుస్తాము. అదే విధముగా, మన జీవితములోని ప్రతి విషయము ఆరాధనలో భాగమైయున్నది; సామూహిక ఆరాధన కొరకు మన తోటి విశ్వాసులతో సమకూడుట ద్వారా దీనిని మనము కనుపరుస్తాము.

బాబ్ కౌఫ్లిన్ సామూహిక ఆరాధన మరియు జీవనశైలిగా ఆరాధన మధ్య సంబంధమును చూపుతాడు:

> ఆదివారము మన వారములో ఉన్నతమైన సమయము కావచ్చు, కాని ఏకైక సమయము మాత్రం కాదు. వారమంతటిలో, మనము మన కుటుంబములను ప్రేమించినప్పుడు, శోధనను జయించినప్పుడు, అణగద్రొక్కబడిన ప్రజల కొరకు ధైర్యముతో మాట్లాడినప్పుడు, చెడుకు విరోధముగా నిలబడినప్పుడు, మరియు సువార్త ప్రకటించినప్పుడు మనము ఆరాధనతో నిండియున్న జీవితమును జీవిస్తాము. ఈ విషయములన్నిటిలో మనము **చెదరియున్న సంఘమును ఆరాధిస్తాము**.
>
> అయితే లోకము, మన శరీరము, మరియు అపవాదికి విరోధముగా మనము చేయు యుద్ధములో మనము అలసిపోతాము, మరియు దేవుని వాక్యము ద్వారా మరియు ఆయన పరిశుద్ధుల సంరక్షణలో మనము బలపరచబడాలి మరియు ప్రోత్సహించబడాలి. కుమారుని రక్తము ద్వారా దేవుడు మనలను జతపరచిన ప్రజలతో మనము సహవాసము చేయగోరతాము. కాబట్టి మనము **కూడివచ్చిన ఆరాధించు సంఘముగా అగుటకు సమకూడతాము**.[98]

---

98 Bob Kauflin, *Worship Matters* (Wheaton: Crossway Books, 2008), 210

## ఆరాధన: దేవుని మహిమలో జీవించుట

### ఆరాధన మన విలువలను చూపుతుంది

మనము ఆరాధన కొరకు సృజింపబడితిమి, మనమంతా ఏదో ఒక దానిని లేక ఏదో ఒక వ్యక్తిని ఆరాధిస్తాము. మనము ఎక్కువ విలువనిచ్చుదానిని ఆరాధిస్తాము. ఆరాధన ఇలా అంటుంది, "నా జీవితములో దీనికే ప్రధమ స్థానం ఇవ్వబడియున్నది."

చాలామంది ధనములు, ఉద్యోగములను, సంబంధములను, లేక వినోదమును ఆరాధిస్తారు. ఇవి వారి జీవితములో ప్రధమ స్థానమును తీసుకుంటాయి. మీరు దేనిని ఆరాధించుచున్నారో మీకు ఎలా తెలుస్తుంది? మీ జీవితమును చూడండి. దేనికి మీరు ఎక్కువ శక్తిని, సమయమును, మరియు ధనమును ఇచ్చుచున్నారు? దానినే మీ జీవితములో మీరు అత్యంత విలువైనదిగా మీరు ఎంచుకున్నారు; ఇదే మీ ఆరాధన అయ్యున్నది.[99]

మన దేవుడు ఆరాధనకు యోగ్యుడు; మిగిలినవన్నీ తరువాత. ఆరాధన జీవనశైలి ప్రతి విషయములో దేవునికి ప్రధమ స్థానం ఇస్తుంది. నిజమైన ఆరాధకులు వారి జీవితములలో దేవుని సింహాసనము మీద ఉంచుతారు; ఆయన ఉన్నతమైన విలువను కలిగియుంటాడు. అనగా నిజమైన ఆరాధకులు, జీవితములోని ప్రతి భాగమును దేవుని మహిమ కొరకు జీవిస్తారు.

**"ప్రతి ఒక్కరికి ఒక బలిపీఠం ఉంది. మరియు ప్రతి బలిపీఠము మీద సింహాసనము ఉంది. కాబట్టి మీరు దేనిని ఆరాధించుచున్నారో మీకు ఎలా తెలుస్తుంది? చాలా సులభం: మీ సమయము, మే ఆప్యాయత, మీ శక్తి, మీ ధనము, మరియు మీ కట్టుబాట్లను గమనించండి. వాటిని గమనించినప్పుడు మీరు సింహాసనమును, ఆ సింహాసనము మీద ఉన్నవానిని, లేక ఉన్నదానిని కనుగొంటారు, మరియు ఆ వ్యక్తి లేక అది మీ జీవితములో ఉన్నతమైన విలువను కలిగియుంటారు. ఆ సింహాసనము మీద మీ ఆరాధన ఉన్నది."**

**లూయి గిగ్లియో**

### నిజమైన ఆరాధన మన విలువలను మార్చుతుంది

యెషయా 6లో, నిజమైన ఆరాధన మార్పు కలిగించునది అని మనము చూస్తాము.

దేవుని ఆరాధన లేక విగ్రహముల ఆరాధన మనలను మార్చుతుంది. విగ్రహములను ఆరాధించుట మనలో దుష్ట మార్పులు కలిగిస్తుంది అని కీర్తనలు 115:8 చూపుతుంది. "వాటిని చేయువారును వాటియందు నమ్మికయుంచు వారందరును వాటివంటివారై యున్నారు." విగ్రములను ఆరాధించువారు ఆ విగ్రముల వలె మారిపోతారు. ధనమును ఆరాధించువారు ఎక్కువ లోభముతో నిండిపోతారు. వినోదమును ఆరాధించువారు,

99 Adapted from Louie Giglio, *The Air I Breathe: Worship as a Way of Life.* (Sisters, OR: Multnomah Publishers, 2003).

వినోదమునకు అధికముగా బానిసలవుతారు; ఖ్యాతిని ఆరాధించువారు, అధికముగా స్వార్థపరులు అవుతారు. మనము దేనిని ఆరాధిస్తామో, ఆ విధముగానే మారిపోతాము.

అదే విధముగా, దేవుని ఆరాధించువారు ఎక్కువగా ఆయన పోలికలోనికి మార్చబడతారు, "మన మందరమును ముసుకులేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలిక గానే మార్చబడుచున్నాము" (2 కొరింథీయులకు 3:18).

**ఆరాధన మనము చేయునది కాదు; ఆరాధన మనలో ఏదో చేస్తుంది.**

మనము ఆరాధించునప్పుడు, మన విలువలు మారిపోతాయి. ఆరాధకులముగా, మనము ఇలా ప్రశ్నించాలి, "ఆరాధన న జీవితమును మార్చుతుందా?"

## దేవుని మహిమ కొరకు జీవించుటలో సమస్త జీవితము భాగమైయుంటుంది

జీవనశైలిగా ఆరాధన అంటే దేవుని మహిమ కొరకు జీవించుట అయ్యున్నది. అనేకమంది క్రైస్తవులు వారి జీవితములను రెండు సంబంధములేని భాగములుగా విభాగిస్తారు: పవిత్రమైన (ఆదివారము) మరియు లౌకికమైన (ఆదివారము-శనివారము). వారు "ఆదివారపు క్రైస్తవుల" వలె జీవిస్తారు. వారు సంఘమునకు హాజరై, క్రైస్తవ విశ్వాసమును ఒప్పుకుంటారు, అయితే అదివార ఆరాధన వారి సోమవార వ్యాపార విలువలు, బుధవార కుటుంబ సమయము, లేక శనివార వినోదము మీద ఎలాంటి ప్రభావము చూపదు.

*లౌకిక* అను పదము ఈ లోక జీవితమును సూచిస్తుంది. ఒక క్రైస్తవుడు ఈ లోక జీవితమును కూడా దేవుని మహిమ కొరకు జీవించాలి. ఆదివార ఆరాధన యొక్క ప్రభావమును చూపు విధముగా క్రైస్తవుడు సోమవారమున జీవించాలి. ఒక ఆరాధన కూడిక యొక్క ముగింపులో, మనము ఇలా ప్రశ్నించాలి, "నేటి ఆరాధనను ఆచరణలో పెట్టుటకు నేను రేపు ఏమి చేస్తాను?" ఇది దేవుని మహిమ కొరకు జీవించు జీవితము అయ్యున్నది.

## దేవుని మహిమ కొరకు జీవించుట ఎలా కనిపిస్తుంది?

దేవుని మహిమ కొరకు జీవించుట అనగా, జీవితమంతా దేవుని కొరకు ఆసక్తితో నియంత్రించబడుతుంది. ఆయనను సంతోషించు విషయములయందు మనము ఆనందించు స్థాయికి చేరు విధముగా మనము దేవుని ప్రేమించాలని దీని అర్థం. ఒక వ్యక్తిని ప్రేమించిట అంటే ఆ వ్యక్తి తలంపులలో లీనమైపోవుట అని ఎవరో చెప్పారు. "మీరి మిగిలిన యే విషయమును గూర్చి కూడా ఆలోచించనప్పుడు ఒక వ్యక్తి (లేక వస్తువును) గూర్చి ఆలోచిస్తుంటే, మీరు ఆ వ్యక్తితో ప్రేమలో ఉన్నారని అర్థము."


అదే విధముగా, లూయి గిగ్లియో ఇలా సూచిస్తాడు, "మన నోటి మాటల ద్వారా మన ప్రాణములలో ఉన్నత స్థానమును దేనికి ఇచ్చుచున్నామో మనము తెలుసుకుంటాము."[100] మనకు అత్యంత విలువైనదానిని గూర్చి మనము మాట్లాడతాము.

---

100 Louie Giglio, "Psalm 16" in Matt Redman and Friends, *Inside, Out Worship* (Ventura: Regal Books, 2005), 78

ఇది చాలా సులువైన విషయముగా అనిపించవచ్చు, కాని పరిగణించండి. ధనమును ప్రేమించు వ్యక్తి దేనిని గూర్చి మాట్లాడతాడు? ధనము. వారు ధనమును మహిమపరుస్తారు. ఆటల పిచ్చగలావాడు దేనిని గూర్చి మాట్లాడతాడు? ఆటలను గూర్చి. వారు వారికి నచ్చిన ఆటల జట్టును మహింపరుస్తారు.

అనగా క్రైస్తవుడు ప్రతి పరిస్థితిలో బైబిలును గూర్చి మాట్లాడాలని అర్థమా? కాదు; అనగా మనము మాట్లాడు ప్రతి విషయము దేవుని మహిమపరుస్తుంది అని అర్థం. మనము ఒక వ్యాపార నిర్ణయమును తీసుకొనునప్పుడు, మనము మన సహచరులతో ఇలా చెప్పకపోవచ్చు, "ఈ నిర్ణయము దేవుని మహిమపరచాలి," కాని దేవుని మహిమ మన నిర్ణయమును ప్రభావితము చేస్తుంది. మన బిడ్డను క్రమశిక్షణలో పెట్టవలసివచ్చినప్పుడు, మనము సంభాషణను ఇలా ప్రారంభించకపోవచ్చు, "బాబు, నేను నిన్ను కొట్టు దెబ్బలు దేవుని మహిమపరచాలి," కాని మనలను మనము ఇలా ప్రశ్నించుకోవాలి, "ఈ క్రమశిక్షణ దేవుని మహిమపరుస్తుందా లేక నేను కేవలం నా కోపమును వెళ్ళబుచ్చుకొనుచున్నానా? నా పరలోకపు తండ్రి నన్ను ఈ విధముగానే క్రమశిక్షణలో పెడతాడా?"




క్రైస్తవులముగా, దేవుని మహిమ వెలుగులో మనము ప్రతి నిర్ణయమును తీసుకుంటాము. జీవనశైలిగా ఆరాధన అంటే మనము చేయు ప్రతి పనిలో దేవుడు మరియు ఆయన మహిమ కేంద్రముగా ఉన్నదని అర్థం.

మునుపటి పాఠములో, కృపకు వేరుగా, సామూహిక ఆరాధన ధర్మశాస్త్రవాదమవుతుంది అని చెబుతూ, "దేవుని కటాక్షమును పొందు విధముగా మనము ఎలా ఆరాధించగలము?" అని ప్రశ్నించాము. అదే విధముగా, కృప లేకుండా, ఆరాధన జీవనశైలి ఒక ధర్మశాస్త్రవాద భారము అవుతుంది, మరియు "ఈ నిర్ణయము దేవుని మహిమపరచుటకు ఉత్తమమైన మార్గము కాని యెడల ఏమిటి? నేను తప్పు చేస్తే, దేవుడు కోపపడతాడా?" అని ప్రశ్నిస్తాము.

ధర్మశాస్త్రవాద ఆరాధనకు భిన్నముగా, దేవుని కృప వెలుగులో ఆరాధించుట అద్భుతమైన ధన్యత అవుతుంది. దేవుని కృప వెలుగులో సామూహిక ఆరాధన దేవుడు ఎవరు మరియు ఆయన ఏమైయున్నాడు అను విషయములను వేడుకగా జరుపుకొనుటకు ఒక అవకాశం అయ్యున్నది. అదే విధముగా, ఆరాధన జీవనశైలి (దేవుని కృప యొక్క వెలుగులో జీవించినప్పుడు) అనుదిన జీవితములో దేవుని మహిమపరచుటకు ఒక అవకాశం అయ్యున్నది.

సోమవార వ్యాపార నిర్ణయము దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపు ఆనందములేని ప్రయత్నము కాదు; ఆయన స్వభావమునకు అనుగుణంగా ఉన్న నైతిక విలువలతో దేవుని మహిమపరచుటకు అది ఒక ఆనందకరమైన అవకాశం అయ్యున్నది. బిడ్డను క్రమశిక్షణలో పెట్టుట దేవునికి కోపము పుట్టించు ఆనందములేని ప్రయత్నము కాదు; మే బిడ్డ జీవితములో దేవుని ప్రేమగల స్వభావమును చూపుటకు అది ఒక ఆనందకరమైన అవకాశము అయ్యున్నది. కృప ఆరాధన జీవనశైలిని మార్చుతుంది.

## ఆరాధన జీవనశైలి: బైబిలు మాదిరి

రోమా. 12:1లో, క్రైస్తవుడు తనను తాను సజీవయాగముగా, ప్రేమతో మరియు దేవునికి అంగీకరయోగ్యముగా సమర్పించుకోవాలని పిలువబడియున్నాడు. ఇది మన ఆత్మీయ ఆరాధన. ఈ అర్పణ యే విధముగా అర్పించబడాలో రోమా. 12:2 చూపుతుంది. జీవనశైలిగా ఆరాధనను అర్థము చేసుకొనుటకు ఈ వాక్యభాగము విశేషముగా ప్రాముఖ్యమైయున్నది.

11 అధ్యాయముల పాటు, క్రైస్తవ జీవితము కొరకు ఒక వేదాంతశాస్త్ర పునాదిని వేసిన తరువాత, పౌలు అనువర్తన భాగములోనికి వెళ్తాడు. మనము కృప ద్వారా నీతిమంతులముగా తీర్చబడితిమి కాబట్టి (రోమా. 1-11), మనము ఒక విధముగా జీవించవలసియున్నది (రోమా. 12-16). ఆరాధన జీవనశైలికి ఈ అధ్యాయములు మంచి మాదిరిని ఇస్తాయి.

## ఆరాధన జీవనశైలిలోని ప్రతికూల విషయములు

పౌలు ఒక ప్రతికూల ఆజ్ఞతో ఆరంభించుచున్నాడు. "ఈ లోక మర్యాదను అనుసరింపక." మనము ఈ లోక మర్యాదను అనుసరించి జీవించకూడదు. మనము ఈ లోకము మరియు పరలోక రాజ్యము రెంటికి సమర్పించుకొనలేము; మనము దేవుని మరియు ఈ యుగసంబంధమైన దేవతను ఇరువురిని ఆరాధించలేము.

జె.బి. ఫిలిప్స్ పౌలు ఇచ్చిన హెచ్చరికను ఇలా అనువదిస్తాడు, "మీ చుట్టు ఉన్న లోకము మిమ్మును దాని అచ్చులోనికి లాగుటకు అవకాశం ఇవ్వకండి." మట్టిని అచ్చులో పెట్టినప్పుడు, అది ఆ అచ్చు ఆకారములోనికి మారిపోతుంది. లోకము క్రైస్తవులను దాని ఆకారములోనికి మార్చాలని ప్రయత్నిస్తుంది. మనము దాని యొక్క కోరికలకు అనుగుణంగా మార్పుచెందాలని లోకము కోరుతుంది. బదులుగా, మనము ఆరాధన జీవనశైలిని జీవించి, ఈ లోక ప్రభావమును తిరస్కరించాలి.

మనము అచ్చును గూర్చి అసలు అవగాహన లేకుండానే దానిలోనికి అమర్చబడతాము కాబట్టి ఈ శోధన మరింత అపాయకరముగా ఉన్నది. నీటిలో నివసించుచున్న చేప "ఇది నీరు" అని ఆలోచించదు. ఆ నీరు అది జీవించుచున్న లోకమైయున్నది. మట్టిలో పాకు పురుగు "ఇది మట్టి" అని ఆలోచించదు. అది ఆ పురుగు జీవించు లోకమైయున్నది. మనము జాగ్రత్తగా ఉండని యెడల, పతనమైన లోకములో నివసించు క్రైస్తవుడు "ఇది పతనమైన లోకము" అని ఆలోచన చేయడు. అది అతడు జీవించు లోకమవుతుంది.

ఇందువలనే సామూహిక ఆరాధన ప్రాముఖ్యమైయున్నది. మనము సమాజముగా కూడుకొనుటకు నిర్లక్ష్యము చేయకూడదు అని హెబ్రీ పత్రిక రచయిత చెబుతున్నాడు. ఎందుకని? ఎందుకంటే దాని ద్వారానే మనము ఈ ఇతర ఆజ్ఞలను నెరవేర్చగలము:

- "మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములుగలవారమును..." (హెబ్రీ. 10:22)
- "...మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము" (హెబ్రీ. 10:23)
- "...ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము." (హెబ్రీ. 10:24)

ఆరాధనలో, మనము ఈ లోకమునకు చెందనవారము కాము అని మనకు జ్ఞాపకము చేయబడుతుంది. బబులోనులో, మందిరమునకు దూరముగా, ప్రజల యొక్క సామూహిక ఆరాధనలో పాలుపంచుకోలేక, దానియేలు యెరూషలేము తట్టు తన కిటికీని తెరచి రోజుకు ముమ్మారు ప్రార్థించాడు (దాని. 6:10). బబులోనులోని లోక మర్యాదను అనుసరించకుండా ఆరాధన దానియేలును బలపరచింది. అతడు యెరూషలేములో ఎదుర్కొనినట్లు, "నేను బబులోను పౌరుని కాను; నేను యెరూషలేము పౌరుని. నేను మొర్దుక్ ను ఆరాధించను; నేను యెహోవాను సేవిస్తాను" అని దానియేలు జ్ఞాపకము చేసుకున్నాడు.[101]

ఆరాధన జీవనశైలి అనగా, మనము ఈ లోక అచ్చులోనికి పోయబడుటకు మనము నిరాకరించుట అయ్యున్నది. ఇది కేవలం కొన్ని శోధనలను ఎదురించుట మాత్రమే కాదు. ఇది కొన్ని నియమములను పాటించుట మాత్రమే కాదు. ఇది కేవలం ఒక విధమైన వస్త్రములను ధరించుట, ఒక విధమైన ప్రవర్తన, లేక మత సంస్కృతి మాత్రమే కలిగియుండుట కాదు. అది ఆలోచించుటకు మరియు జీవించుటకు పరిపూర్ణమైన మార్గము అయ్యున్నది. దేవుని రాజ్యము విషయములో సమస్తమును సమీక్షించుట అయ్యున్నది.

క్రైస్తవులముగా, మనము ఎన్నడును మన చుట్టు ఉన్న సంస్కృతిలోనికి అమర్చబడలేము. కొండ మీద ప్రసంగము మీద చైనాలో ఒక ఉపదేశము చేసిన తరువాత, ఒక విద్యార్థి ఇలా అడిగాడు, "చైనాలో, యేసు బోధించిన విధముగా జీవించుట కష్టమైన పని." బోధకుడు ఇలా స్పందించాడు, "ఆశ్చర్యపోవద్దు. అమెరికాలో కూడా యేసు బోధించిన విధముగా జీవించుట కష్టమే." సంస్కృతి ఏదైనా, ఆరాధన జీవనశైలి ఈ లోక నియమముతో వివాదములోనే ఉంటుంది.

## ఆరాధన జీవనశైలిలోని అనుకూలమైన విషయము

ప్రతికూల ఆజ్ఞ తరువాత, రోమా 12 అనుకూల ఉపదేశముతో కొనసాగుతుంది: "మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."

ఈ లోక మర్యాదను అనుసరించుటకు వ్యతిరేకము భిన్నముగా ఉండుట లేక మీ వ్యక్తిత్వమును ఉద్ఘాటించుట మాత్రమే కాదు. ఈ లోక మర్యాదను అనుసరించుటకు వ్యతిరేకము, మీరు దేవుని చిత్తమును తెలుసుకొను వరకు రూపాంతరము చెందుట అయ్యున్నది. కొందరు క్రైస్తవులు వారి సంస్కృతికి భిన్నమైన జీవనశైలిని అనుసరించుచున్నారు, కాని వారు దేవుని చిత్తానుసారముగా రూపాంతరము పొందలేదు. బదులుగా, వారు ఒక రాజకీయ అభిప్రాయము, సామాజిక అభిప్రాయము, లేక వస్త్రధారణను ఈ లోక సంస్కృతితో ప్రత్యామ్నాయపరచారు. వారి మనస్సు మారి నూతనమగుటవలన వారు రూపాంతరము పొందలేదు.

జె.బి. ఫిలిప్స్ ఇలా అనువదించాడు, "మీ చుట్టు ఉన్న లోకము మిమ్మును దాని అచ్చులోనికి లాగుటకు అనుమతి ఇవ్వకండి" (ప్రతికూల), "కాని మీ మనస్సు వైఖరి అంతా మార్చబడునట్లు దేవుడు మిమ్మును పునర్నిర్మించుటకు అవకాశం ఇవ్వండి" (అనుకూల). రూపాంతరముపొందిన మనస్సు ఎలా కనిపిస్తుందో రోమా పత్రికలోని మిగిలిన భాగమంతా చూపుతుంది.

---

101 Paraphrased from Tim Keep, Bible Methodist Missions. Chapel sermon at Hobe Sound Bible College, November 2013.

- రోమా 12: రూపాంతరము పొందిన విశ్వాసి ఇతరులను సేవించుటకు తన ఆత్మీయ వరములను ఉపయోగిస్తాడు.
- రోమా 13: రూపాంతరము పొందిన విశ్వాసి పౌర అధికారమును గౌరవిస్తాడు.
- రోమా 14: రూపాంతరము పొందిన విశ్వాసి ఇతర విశ్వాసుల నిశ్చయతలను గౌరవిస్తాడు.

ఆరాధన జీవనశైలి కేవలం ప్రవర్తన మాత్రమే కాదు; ఆరాధన మన ఆలోచన విధానము అంతటిని మార్చివేస్తుంది. ఆరాధన జీవనశైలి యొక్క ప్రభావమును పరిగణించండి:

- క్రైస్తవ వ్యాపారవేత్తలు మరియు రాజకీయ నాయకులు ధనం మరియు అధికారము పట్ల వారికున్న వైఖరి విషయములో మార్పుచెందితే ఆఫ్రికా కాండము ఎలా కనిపిస్తుంది?
- నాయకులు తమను తాము దేవుని ధనమునకు ఉగ్రాణాధిపతులుగా చూసుకుంటే ఆసియాలోని సంఘములు ఎలా ఉంటాయి?
- వివాహేతర సంబంధములను హాలీవుడ్ కన్నుల ద్వారా గాక, దేవుని దృష్టి నుండి చూస్తే అమెరికాలోని వివాహ వ్యవస్థ ఎలా కనబడుతుంది?

ఆరాధన జీవనశైలి విశ్వాసి యొక్క మనస్సును మార్చుతుంది; రూపాంతరము పొందిన మనస్సు రూపాంతరము పొందిన జీవితములో కనిపిస్తుంది; రూపాంతరము పొందిన జీవితములు సమాజమును మార్చుతాయి. ఆరాధన జీవనశైలి తుదకు మన లోకమును మార్చివేస్తుంది.

## ఆరాధనలో అపాయములు: విధేయతలేని ఆరాధన

విధేయతలేని ఆరాధన విషయములో ప్రవక్తలు హెచ్చరించారు. దేవుని మందిరము వారిని బబులోను నుండి కాపాడుతుంది అని యిర్మీయా దినములోని ప్రజలు తలంచారు. యిర్మీయా ఇలా స్పందించాడు, "ఈ స్థలము యెహోవా ఆలయము, ఈ స్థలము యెహోవా ఆలయము, ఈ స్థలము యెహోవా ఆలయము అని మీరు చెప్పుకొనుచున్నారే; యీ మోసకరమైన మాటలు ఆధారము చేసికొనకుడి." (యిర్మీయా 7:4)

> మీ మార్గములను మీ క్రియలను మీరు యథార్థముగా చక్కపరచుకొని
>
> ప్రతివాడు తన పొరుగువానియెడల తప్పక న్యాయము జరిగించి.
>
> పరదేశులను తండ్రిలేనివారిని విధవరాండ్రను బాధింపకయు ఈ చోట నిర్దోషిరక్తము చిందింపకయు, మీకు కీడు కలుగజేయు అన్యదేవతలను అనుసరింపకయు నుండినయెడల
>
> ఈ స్థలమున తమకు నిత్యముగా నుండుటకై పూర్వకాలమున నేను మీపితరులకిచ్చిన దేశమున మిమ్మును కాపురముంచుదును (యిర్మీయా 7:5-7).

వారు విధేయతకు ప్రతిగా ఆచారములను చేయవచ్చని ఇశ్రాయేలు ప్రజలు భావించారు. విధేయత లేని ఆచారములు అర్థరహితములు అని ప్రవక్తలు ప్రకటించారు.

కొన్ని సంప్రదాయములలో, విధేయత స్థానములో సాహిత్య ఆచారములకు స్థానము ఇవ్వబడుతుంది. ఆరాధనలోని మూలకములు ఉంటాయి. పాటలు సత్యము మాట్లాడతాయి. లేఖనము చదవబడి, ప్రకటించబడుతుంది. ప్రార్థనలు చేయబడతాయి. అయితే, దేవుని వాక్యమునకు విధేయత ఉండదు. జీవితములు మారవు. ఇది ఆరాధన కాదు, ఆచారము.

కొన్ని సంప్రదాయములలో, విధేయతకు బదులుగా భావనాత్మక ప్రతిస్పందనలకు స్థానము కల్పించబడుతుంది. కూడిక యొక్క లక్ష్యము కొన్ని భావనలను రేపుట అయ్యుంటుంది. సంగీతము భావనలను రేపుతుంది. ప్రసంగము సమర్పణ చేసుకొనుటకు ఆహ్వానమునిస్తుంది. అయితే, కూడిక మాత్రం దేవుని యెడల విధేయత మరియు సమర్పణను అనుసరించదు. ఇది ఆరాధన కాదు భావన.

మందిరములోని ఆరాధన దేవునితో ఇశ్రాయేలు యొక్క నిబంధనను వేడుక చేసుకున్నది మరియు ఇశ్రాయేలుకు నిబంధన బాధ్యతలను జ్ఞాపకము చేసింది. ఆదిమ సంఘములో, ఆరాధన యేసు మరణము ద్వారా అందించబడిన నూతన నిబంధనను జరుపుకొనుచు, పరిశుద్ధమైన జీవితములను జీవించుటకు క్రైస్తవులకు ఉన్న బాధ్యతను జ్ఞాపకము చేసింది. విధేయతలోనికి నడిపించని ఆరాధన అబద్ధ ఆరాధన.

నిజమైన ఆరాధన ఆరాధకుని మర్చివేస్తుంది. ఎ కోర్సు అంతటిలో, నిజముగా ఆరాధించు ప్రజలు మార్పుచెందారని మనము చూశాము. ఈ కోర్సు యొక్క లక్ష్యము మీరు ఆరాధన కూడికలకు ప్రణాళికను సిద్ధపరచుటలో మరియు నడిపించుటలో వృద్ధి చెందుట మాత్రమే కాదుగాని, ఆరాధన ద్వారా మార్చబడిన ఆరాధకునిగా మీరు మారాలని అయ్యున్నది. అప్పుడు మీరు సంఘములోని ప్రతి సభ్యుని మార్చు ఆరాధనలో మే సంఘమును నడిపిస్తారు.

## ముగింపు: ఒక సంఘ కాపరి యొక్క సాక్ష్యం

నిజమైన ఆరాధన యొక్క ప్రభావం ఎలా ఉంటుంది? ఒక స్పానిష్ సంఘము యొక్క సంఘ కాపరి మాటలు వినండి.

"1991లో, మా సంఘము యొక్క ఆత్మీయ వాతావరణం చాలా బలహీనముగా ఉండినది. మా సభ్యులలో కొందరిని అనైతిక జీవితము పట్టుకున్నది. పడిపోయిన సభ్యులను మేము క్రమశిక్షణలో పెట్టినప్పుడు, సంఘము విడిపోయింది. చివరికి, ఆత్మీయముగా మరియు మానసికముగా పతనమైన స్థితిలో, ఆదివారమున రోజంతా మేమి ఉపవాసముండి ప్రార్థన చేయాలని ఒక క్రొత్త విశ్వాసి సలహా ఇచ్చుట జరిగింది. మేము అలా చేశాము మరియు దేవుడు మా మధ్య కార్యము చేయుట ఆరంభించాడు.

"కొన్ని వారముల తరువాత, మేము మా వార్షిక క్యాంపును ఆరంభించాము. సంఘములో కొన్ని విభజనలు అప్పటికీ ఉండినవి. బుధవారం ఉదయమున సువార్తికుడు ప్రసంగమును ఆరంభించినప్పుడు, 'హౌ గ్రేట్ థౌ ఆర్ట్' అను పాటను పాడమని దేవుడు ప్రేరేపించినట్లు అతడు భావించాడు.

"ఈ గొప్ప పాటను అతడు పాడుచుండగా, ఆకలితో ఉన్న జనము మీద దేవుని మహిమ దిగివచ్చింది. కొందరు స్తుతులతో స్పందించారు; ఇతరులు బలిపీఠము వద్ద దేవుని వెదకుట ఆరంభించారు. సంఘములో వివాదమునకు మూలమైయుండిన స్త్రీ కన్నీరు కార్చుట ఆరంభించింది. 400 మంది ప్రజల ఎదుట నిలబడి, 'హృదయములో క్షమాపణలేమిని పెంచుకొనుచు నేను దేవునికి మరియు ఆయన సంఘమునకు విరోధముగా పాపము చేశాను

కాబట్టి నేను అత్యంత దుఖముతో నిండియున్న స్త్రీని. నన్ను క్షమించమని నేను ప్రభువును కోరుచున్నాను, మరియు సంఘముగా మీరు కూడా నన్ను క్షమించాలని ప్రాధేయపడుతున్నాను.'

"ఆమె నోటి నుండి ఆ మాటలు వచ్చిన వెంటనే, ఇతరులు కూడా సమాధానపడ్డారు. ఆ సాయంకాలమున, మా సంఘములో దేవుడు ఐక్యతను మరలా తీసుకొనివచ్చాడు. దేవుని ప్రజలు ప్రార్థన మరియు ఉపవాసములో తమను తాము దీనులను చేసుకున్నప్పుడు, మరియు పరిశుద్ధాత్మ నడిపింపుకు స్పందించిన దేవుని సేవకుడు విధేయత చూపినప్పుడు, మేము దేవుని సన్నిధిలోనికి తేబడ్డాము. పాపము ఒప్పింపబడింది; ఐక్యత మరలా వచ్చింది. ఇది నిజమైన ఆరాధనకు ఫలితమైయున్నది."[102]

## పాఠం 10 సమీక్ష

1. సమూహిక ఆరాధన ఆదివారమున జరుగుతుంది; ఆరాధన జీవనశైలి అనుదినము కనబడుతుంది. ఆరాధన యొక్క బైబిలు అభిప్రాయములో ఈ రెండు ప్రాముఖ్యమైనవే.

2. నిజమైన ఆరాధన మనము దేనికి నిజముగా విలువనిస్తామో చూపుతుంది.

3. నిజమైన ఆరాధన మనము విలువనిచ్చుదానిని మార్చుతుంది.

4. ఆరాధన జీవనశైలి అనగా దేవుని మహిమ కొరకు జీవించుట. అనగా మన జీవితమంతటికి దేవుడు కేంద్రముగా ఉంటాడు అని అర్థం.

5. ఆరాధన జీవనశైలి కొరకు బైబిలు మాదిరిని రోమా. 12:2లో చూడవచ్చు, దానిలో ఇవి భాగమైయున్నవి

   - ప్రతికూల విషయము: "ఈ లోక మర్యాదను అనుసరింపక."
   - అనుకూల విషయము: "మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."

102 రెవరెండ్ సిడ్నీ గ్రాంట్ యొక్క సాక్ష్యం, హోప్ ఇంటర్నేషనల్ మిషన్స్

## పాఠం 10 అభ్యాసములు

1. “నా ఆరాధన వేదాంతశాస్త్రము” అను శీర్షికగల 3-4 పేజీల వ్యాసమును వ్రాయండి. ఆరాధన లేఖన నియమముల మీద ఆధారపడియున్న విధానమును ఈ వ్యాసం చూపాలి. వ్యాసము బైబిలానుసారముగాను, ఆచరణాత్మకముగాను ఉండాలి.

2. యోహాను 4:23-24 ఆధారముగా నిజమైన ఆరాధనను గూర్చి ఒక ప్రసంగమును చేయండి.

3. మీ కోర్సు ప్రాజెక్టును పూర్తి చేయుట: “ముప్పై-రోజు ఆరాధన ప్రయాణము”లో మీరు నేర్చుకున్న విషయముల సారాంశమును వివరిస్తూ, మీ తరగతి నాయకుని కొరకు ఒక-పేజీ రిపోర్టును వ్రాయండి. మీరు మీ దినచర్యను ఇవ్వనవసరము లేదు.

4. మీ చివరి పరీక్ష కొరకు, మీరు కంటస్థం చేసిన 1 కొరింథీ. 10:31ని వ్రాయండి.

# అనుబంధం A:

## ఆరాధనా కూడికల ప్రణాళికలను సిద్ధపరచుటకు ఆకారములు

| ప్రసంగము మీద ఆధారితమైన ఆరాధనకు ఆకారము | | |
|---|---|---|
| ఉద్దేశ్యము | ఆరాధన కార్యకలాపము | వారపు ప్రణాళిక |
| సత్యము ప్రకటించుట | • పాటలు<br>• లేఖనము<br>• ప్రసంగము | |
| సత్యమునకు ప్రతిస్పందన | • ఆహ్వానము<br>• కానుకలు<br>• చివరి పాట<br>• ఆశీర్వాదము (లేఖనము) | |

| 95వ కీర్తన మీద ఆధారితమైన ఆరాధనకు ఆకారము | | |
|---|---|---|
| **బైబిలు మాదిరి** | **ఆరాధన కార్యకలాపము** | **వారపు ప్రణాళిక** |
| ఆనందముగా కృతజ్ఞతలు తెలుపుతూ ప్రవేశించుట | • ఆరాధన కొరకు పిలుపు<br>• స్తుతి పాటలు | |
| గౌరవనీయమైన ఆరాధనలో కొనసాగుట | • పవిత్రపరచు పాటలు<br>• ప్రార్థన | |
| దేవుని స్వరమును వినుట | • లేఖన పఠనము<br>• ప్రసంగము | |

| ఆరాధనలో దేవుని ప్రజల యొక్క కార్యముల మీద ఆధారితమైన ఆరాధనకు ఆకారము | | |
|---|---|---|
| **కదులుట** | **ఆరాధన కార్యకలాపము** | **వారపు ప్రణాళిక** |
| దేవుని ప్రజలు సమకూడుట | స్తుతి<br>• ఆరాధన కొరకు పిలుపు<br>• స్తుతి పాటలు<br>ఒప్పుకోలు<br>• ప్రార్థన | |
| దేవుని ప్రజలు వాక్యమును వినుట | • లేఖన పఠనము<br>• ప్రసంగము | |
| దేవుని ప్రజలు వాక్యమునకు స్పందించుట | • ప్రతిస్పందన పాట<br>• ప్రార్థన<br>• కానుకలు | |
| దేవుని ప్రజలు పంపివేయబడుట | • చివరి పాట<br>• ఆశీర్వాదము (లేఖనము) | |

| దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య జరుగు సంభాషణను చూపు ఆరాధనకు ఆకారము (యెషయా 6) | | |
|---|---|---|
| కార్యము | ఆరాధన కార్యకలాపము | వారపు ప్రణాళిక |
| దేవుడు తనను తాను బయలుపరచుకొనుట | • ఆరాధన కొరకు పిలుపు (లేఖనములో నుండి) | |
| స్తుతి మరియు ఒప్పుకోలుతో ప్రజలు స్పందించుట | • స్తుతి: పాటలు<br>• ప్రార్థన | |
| దేవుడు తన ప్రజలతో మాట్లాడుట | • లేఖన పఠనము<br>• ప్రసంగము | |
| సమర్పణ చూపుతూ ప్రజలు స్పందించుట | • ఆహ్వానించు పాట<br>• కానుకలు | |
| దేవుడు తన ప్రజలను పంపుట | • ఆశీర్వాదము | |

# అనుబంధం B:

## పాటల ఎవాల్యూయేషన్ ఫారం

| **పాట శీర్షిక:** | | | |
|---|---|---|---|
| | బలహీనమైన | ఫర్వాలేదు | బలమైన |
| మాటలు సిద్ధాంతపరముగా సత్యములేనా? | | | |
| మాటలు క్రైస్తవ అనుభవమునకు అనుగుణంగా ఉన్నాయా? | | | |
| సంఘము పాటలోని మాటలను అర్థము చేసుకుంటుందా? | | | |
| సంగీత శైలి మాటలకు సరిపోతుందా? | | | |
| సంఘము పాడుటకు పాట యొక్క ఆలాపన సులువుగా ఉండినదా? | | | |

# ప్రతిపాదించబడు వనరులు

## పాఠం 1

ఆరాధన యొక్క అర్థమును గూర్చి మరిన్ని విషయములను నేర్చుకొనుటకు, క్రింది వనరులను చూడండి:

**పుస్తకములు:**

Jeremiah, David. *Worship*. CA: Turning Point Outreach, 1995. (See Lessons 1-2.)

Reimers, Gary. *The Glory Due His Name*. Greenville: Bob Jones University Press, 2009.

Segler, Franklin M. and Randall Bradley. *Christian Worship: Its Theology and Practice*. Nashville: B&H Publishing, 2006. (See Chapter 1.)

**ఆన్లైన్ వనరులు:**

"The Langauge of Worship: Seven Minute Seminary,"
At https://www.youtube.com/watch?v=RqDCG_-cbrg

"Sin and Worship in Romans: Seven Minute Seminary,"
At https://www.youtube.com/watch?v=6RyrW3aO0UI

## పాఠం 3

బైబిలులో ఆరాధనను గూర్చి మరిన్ని విషయములను నేర్చుకొనుటకు, క్రింది వనరులను చూడండి:

Peterson, David. *Engaging with God: A Biblical Theology of Worship*. Downers Grove: InterVarsity Press, 1992.

Ross, Allen P. *Recalling the Hope of Glory: Biblical Worship from the Garden to the New Creation*. Grand Rapids: Kregel Publications, 2006.

Webber, Robert. *The Biblical Foundations of Worship*. Nashville: Star Song Publishing Group, 1993.

## పాఠం 5

ఆరాధన యొక్క చరిత్రను గూర్చి మరిన్ని విషయములను నేర్చుకొనుటకు, క్రింది వనరులను చూడండి:

Segler, Franklin M. and Randall Bradley. *Christian Worship: Its Theology and Practice*. Nashville: B&H Publishing, 2006. (See Chapter 3.)

Webber, Robert. *Rediscovering the Missing Jewel: A Study in Worship Through the Centuries*. Peabody: Hendrickson Publishers, 1997.

Webber, Robert. *Twenty Centuries of Christian Worship*. Nashville: Star Song Publishing Group, 1994.

## పాఠం 6

ఆరాధనలో సంగీతమును గూర్చి మరిన్ని విషయములను నేర్చుకొనుటకు, క్రింది వనరులను చూడండి:

Hustad, Donald. *Jubilate II: Church Music in Worship and Renewal*. Carol Stream: Hope Publishing, 1993.

Janvier, George. *Leading the Church in Music and Worship*. Nigeria: Africa Christian Textbooks, 2003.

Lloyd-Jones, D. Martyn. *Singing to the Lord*. Wales: Bryntirion Press, 2003.

Wolf, Garen. *Church Music Matters*. Salem: Schmul Publishing, 2005.

## పాఠం 7

ఆరాధనలో లేఖనము మరియు ప్రార్థనను గూర్చి మరిన్ని విషయములను నేర్చుకొనుటకు, క్రింది వనరులను చూడండి:

Bounds, E. M. *Power through Prayer*. (Many editions are available.)

Drury, Keith. *The Wonder of Worship: Why We Worship the Way We Do*. Fishers: Wesleyan Publishing House, 2002.

Duewel, Wesley. *Mighty Prevailing Prayer*. Grand Rapids: Zondervan, 2013.

Murray, Andrew. *With Christ in the School of Prayer*. (Many editions are available.)

## పాఠం 9

Stauffer, S. Anita, ed. “The Nairobi Statement on Worship and Culture,” in *Christian Worship: Unity in Cultural Diversity*. Geneva: Lutheran World Federation, 1996.

Witvliet, John D. “An Open and Discerning Approach to Culture.” Video lecture. At https://worship.calvin.edu/resources/resource-library/an-open-and-discerning-approach-to-culture

# అభ్యాసముల నివేదిక

## విద్యార్థి పేరు________________________________

క్రింద ఇవ్వబడిన టేబుల్ లో, ప్రతి అభ్యాసము ఎప్పుడు పూర్తిచేయబడినదో వ్రాయండి. విద్యార్థి 70% లేక అంత కంటే ఎక్కువ మార్కులు సంపాదించినప్పుడు ఈ పరీక్షలు పూర్తైనట్లు పరిగణించబడతాయి. షెఫర్డ్స్ గ్లోబల్ క్లాసురూమ్ నుండి సర్టిఫికేట్ పొందుటకు అన్ని అభ్యాసములను విజయవంతముగా పూర్తి చేయవలసియుంటుంది.

| పాఠం | పరీక్ష | అభ్యాసము | | |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | | | | |
| 9 | | | | |
| 10 | | | | |

షెఫర్డ్స్ గ్లోబల్ క్లాసురూమ్ నుండి సర్టిఫికేట్ పొందుటకు అప్లికేషను ఫారంను మా ఈ వెబ్సైటులో పూర్తి చేయవచ్చు www.shepherdsglobal.org. SGC యొక్క అధ్యక్షులు సర్టిఫికేట్లను విద్యార్థుల కొరకు అప్లికేషను పూర్తి చేయు ఉపదేశకులు మరియు అధ్యాపకులకు డిజిటల్ రూపములో పంపుతారు.

# ఉపయోగించబడిన లేఖన భాగములు

**ఆది. 3,** 48, 49
**ఆది. 4,** 47, 52
**ఆది. 5,** 48
**ఆది. 6,** 48
**ఆది. 17,** 48
**ఆది. 18,** 49, 52, 144
**ఆది. 22,** 51
**ఆది. 28,** 49

**నిర్గమ. 15,** 107, 120, 144, 167
**నిర్గమ. 19,** 37
**నిర్గమ. 20,** 12, 13
**నిర్గమ. 24,** 47, 132
**నిర్గమ. 25,** 151
**నిర్గమ. 28-29,** 162
**నిర్గమ. 32,** 47, 144
**నిర్గమ. 39-40,** 19

**లేవీ. 1,** 54
**లేవీ. 1-7,** 53
**లేవీ. 10,** 12, 47
**లేవీ. 19,** 33

**న్యాయాధి. 5** 107

**1 సమూ. 2,** 144
**1 సమూ. 13,** 12
**1 సమూ. 15,** 52

**2 సమూ. 24,** 59, 139

**1 రాజులు 8,** 121
**1 రాజులు 18,** 31, 50, 51

**1 దిన. 29,** 144

**2 దిన. 1-7,** 54
**2 దిన. 5,** 54, 63, 107, 161, 164, 187
**2 దిన. 6,** 142
**2 దిన. 26,** 47, 48

**ఎజ్రా 3,** 107
**ఎజ్రా 9,** 144

**నెహెమ్యా 8,** 77, 133, 137, 141

**యోబు 42,** 90

**కీర్తనలు 1,** 39, 77
**కీర్తనలు 8,** 167
**కీర్తనలు 10,** 56
**కీర్తనలు 15,** 36, 37, 38, 39, 41, 44, 46, 50, 181
**కీర్తనలు 16,** 218
**కీర్తనలు 18,** 142
**కీర్తనలు 19,** 33, 57, 86
**కీర్తనలు 22,** 13, 33
**కీర్తనలు 24,** 36
**కీర్తనలు 32,** 142
**కీర్తనలు 38,** 142
**కీర్తనలు 41,** 142
**కీర్తనలు 42,** 127
**కీర్తనలు 47,** 200
**కీర్తనలు 51,** 142, 144
**కీర్తనలు 66,** 181
**కీర్తనలు 88,** 56, 142
**కీర్తనలు 91,** 120
**కీర్తనలు 95,** 165, 180, 187
**కీర్తనలు 96,** 20, 25, 121, 147, 181, 227
**కీర్తనలు 100,** 89, 104, 181
**కీర్తనలు 103,** 38
**కీర్తనలు 105,** 181
**కీర్తనలు 107,** 181
**కీర్తనలు 111,** 26
**కీర్తనలు 115,** 217
**కీర్తనలు 116,** 142
**కీర్తనలు 120-134,** 43, 53, 56
**కీర్తనలు 133,** 43
**కీర్తనలు 134,** 34, 43
**కీర్తనలు 135-136,** 34
**కీర్తనలు 136,** 137
**కీర్తనలు 147,** 26
**కీర్తనలు 148,** 116
**కీర్తనలు 148-150,** 57
**కీర్తనలు 149,** 112, 181
**కీర్తనలు 150,** 26, 124, 181

**ప్రసంగి 4,** 170

**యెషయా 1,** 58
**యెషయా 6,** 12, 13, 14, 15, 20, 25, 26, 33, 39, 72, 139, 145, 165, 167, 217, 229
**యెషయా 29,** 9
**యెషయా 56,** 142

**యిర్మీయా 7,** 214, 222

**యెహె. 36,** 170

**దాని. 6,** 142, 221
**దాని. 9,** 144

**ఆమోసు 5,** 54, 58, 59, 214

**మీకా 6,** 36, 45, 46, 65

**హగ్గయి 1,** 59

**మలాకీ 1,** 12, 18, 48, 59

**మత్తయి 2,** 13
**మత్తయి 4,** 69
**మత్తయి 5,** 137
**మత్తయి 6,** 70, 131, 145, 147, 149, 159
**మత్తయి 8,** 13
**మత్తయి 9,** 13
**మత్తయి 12,** 59, 70
**మత్తయి 14,** 13
**మత్తయి 15,** 13, 40
**మత్తయి 17,** 37, 85
**మత్తయి 18,** 71
**మత్తయి 21,** 38, 68
**మత్తయి 23,** 70, 139, 214
**మత్తయి 26,** 69, 107, 148, 153
**మత్తయి 28,** 13, 79, 85

**మార్కు 1,** 71, 168
**మార్కు 11,** 68

**లూకా 1,** 78, 144
**లూకా 2,** 68, 78
**లూకా 4,** 69, 133, 168
**లూకా 6,** 69
**లూకా 10,** 24
**లూకా 11,** 69, 144, 145
**లూకా 13,** 70
**లూకా 17,** 145
**లూకా 18,** 69
**లూకా 19,** 68
**లూకా 22,** 71
**లూకా 24,** 134

**యోహాను 2,** 68
**యోహాను 3,** 151, 170
**యోహాను 4,** 7, 8, 9, 17, 20, 21, 25, 28, 36, 68, 225
**యోహాను 5,** 70
**యోహాను 17,** 43, 69

**అపొ. 1,** 73, 85
**అపొ. 2,** 10, 13, 25, 73, 74, 78, 79, 134
**అపొ. 3,** 13, 74
**అపొ. 4,** 13, 74
**అపొ. 5,** 12, 13, 74
**అపొ. 6,** 174
**అపొ. 13,** 74, 77
**అపొ. 14,** 74
**అపొ. 16,** 13, 107
**అపొ. 17,** 17, 74, 75, 88
**అపొ. 18,** 74
**అపొ. 19,** 73, 74
**అపొ. 20,** 151
**అపొ. 26,** 11
**అపొ. 28,** 73

**రోమా. 1,** 15, 16, 25, 69, 82
**రోమా. 1-11,** 220
**రోమా. 12,** 9, 25, 63, 67, 68, 192, 213, 215, 221, 222 220, 224
**రోమా. 12-16,** 220
**రోమా 13,** 222
**రోమా. 14,** 189, 200, 202, 209, 212, 222
**రోమా. 16,** 74

**1 కొరింథీ. 1,** 10
**1 కొరింథీ. 2,** 204
**1 కొరింథీ. 8,** 202
**1 కొరింథీ. 10,** 119, 154, 155, 213, 225
**1 కొరింథీ. 11,** 13, 153, 154
**1 కొరింథీ. 12,** 120
**1 కొరింథీ 14,** 78, 189, 206, 212
**1 కొరింథీ. 16,** 74, 78

**2 కొరింథీ. 3,** 140, 218
**2 కొరింథీ. 8,** 148
**2 కొరింథీ. 9,** 78
**2 కొరింథీ 13,** 11

**ఎఫెసీ. 1,** 144
**ఎఫెసీ. 4,** 17, 43
**ఎఫెసీ. 5,** 78, 109, 117, 120, 121

**ఫిలిప్పీ. 1,** 144
**ఫిలిప్పీ. 2,** 71, 75, 78, 80
**ఫిలిప్పీ. 3,** 36
**ఫిలిప్పీ. 4,** 147

**కొలస్సీ. 2,** 11
**కొలస్సీ. 3,** 78, 105, 107, 108, 113, 117, 120, 121, 130
**కొలస్సీ. 4,** 74, 77, 133

**1 థెస్స. 5,** 77, 119, 133

**2 థెస్స. 1,** 146

**1 తిమోతి 1,** 60, 124
**1 తిమోతి 2,** 13, 78
**1 తిమోతి 4,** 77, 133, 203

**2 తిమోతి 4,** *77*

**తీతుకు 2,** *77*

**ఫిలేమోను,** *74*

**హెబ్రీ. 10,** 10, 215, 220

**హెబ్రీ. 12,** 34

**హెబ్రీ. 13,** 147

**యాకోబు 1,** 11, 25, 145, 175

**2 పేతురు 3,** 133

**1 యోహాను 3,** 149

**ప్రకటన 1,** 13, 80, 85

**ప్రకటన 4,** 9, 20, 25, 26, 32, 33, 44, 82, 86, 107, 144

**ప్రకటన 4-5,** 13, 81

**ప్రకటన 5,** 29, 33, 34, 44, 71

**ప్రకటన 11,** 34

**ప్రకటన 15,** 80, 82

**ప్రకటన 19,** 35

**ప్రకటన 21,** 82, 85

# సూచిక


**ఆరాధనలో అపాయములు**

**నిజమైన ఆరాధనకు ప్రత్యామ్నాయాలు ,** 22

**ఆరాధన అపాయములు**

వేషధారణ, 40

విధేయత, 38

**ఆరాధనలో అపాయములు**

ఆరాధనలో అసమతుల్యత, 62

ఆరాధనలో ఆచారములు, 55

ఆరాధనలో సమతుల్యత, 62

ఆరాధించుటకు కృప, 50

విధేయత, 53, 56

**స్తుతి,** ప్రకటనాత్మక/వివరణాత్మక, 59

**ఆరాధనలోని అపాయములు**

సువార్త ప్రకటనలేని ఆరాధన, *77*

**ఆరాధనలోని మూలకములు,** 79, పాఠము 1; పాఠము 10

**ఆరాధనలో లేఖనము,** *79*

**ప్రభువు బల్ల,** 80

**సువార్త ప్రకటన,** *74,77*

**ఆరాధనలోని అపాయములు**

అర్ధరహితమైన ఆరాధన, 94

మారుతున్న అలవాట్లు మరియు మారని నియమముల మధ్య సందిగ్ధత, 99

**ఆరాధనలోని మూలకములు,** 96,98, పాఠము 1; పాఠము 10

**ఆరాధనలో అపాయములు**

సంఘముగా పాడుట అంతరించిపోవుట, 110

**భావన,** 113

**సంఘముగా పాడుట,** 110,125

**ఆరాధనలోని అపాయములు**

వాక్యము దాని స్థానమును కోల్పోవుట, 144

**ఆరాధనలో లేఖనము,** 138,141

**కానుక,** 151,155

**ప్రసంగము,** 142,144

**ప్రార్థన,** 145,150

**సంస్కారము,** 156,159

**ఆరాధన నాయకుడు,** 166, 178, 181

**ఆరాధనలోని అపాయములు**

"మేము ఇలా ఎందుకు చేస్తాము అంటే...", 186

**ఆరాధనలో సమతుల్యత,** 171,172

**నియంత్రించుట,** 182,184

**ప్రకటనలు,** 185

**ప్రదర్శన,** 178

**ఆరాధనలో అపాయములు**

ఆరాధనను అల్పమైనదిగా చేయుట, 212

**పిల్లలు మరియు యౌవ్వనులు,** 207,208

**భావనలు,** 210,211

**ఆరాధనలో అపాయములు**

విధేయతలేని ఆరాధన, 222

**దేవుని మహిమ,** 218

**విలువలు,** 217

# షెఫర్డ్స్ గ్లోబల్ క్లాసు రూమ్ కోర్సు వర్ణనలు

## సిద్ధాంతిక పునాదుల కోర్సులు

### క్రైస్తవ నమ్మకములు

ఇది క్రమబద్ధమైన వేదాంతశాస్త్ర కోర్సు, ఇది బైబిలు, దేవుడు, మానవుడు, పాపం, క్రీస్తు, రక్షణ, పరిశుద్ధాత్మ, సంఘము, మరియు అంత్యదినములను గూర్చిన క్రైస్తవ సిద్ధాంతములను వర్ణిస్తుంది.

### రోమీయులకు వ్రాసిన పత్రిక

ఈ కోర్సు రోమా పత్రికలో వర్ణించబడిన విధముగా రక్షణ మరియు పరిచర్య వేదాంతశాస్త్రమును బోధిస్తుంది, మరియు సంఘములో వివాదాత్మకముగా ఉన్న అనేక విషయములను చర్చిస్తుంది.

### యుగాంతశాస్త్రము

ఈ కోర్సు దానియేలు మరియు ప్రకటన గ్రంథము అను బైబిలు పుస్తకములను మరియు ఇతర ప్రవచన లేఖన భాగములను బోధించి, క్రీస్తు రాకడ, చివరి తీర్పు, మరియు దేవుని నిత్య రాజ్యము వంటి ప్రాముఖ్యమైన సిద్ధాంతములను ఉద్ఘాటిస్తుంది.

### పరిశుద్ధ జీవితము యొక్క సిద్ధాంతము మరియు ఆచరణ

దేవుడు ఆశించు మరియు క్రైస్తవుని బలపరచు పరిశుద్ధ జీవితమును బైబిలు వర్ణించు విధానమును ఈ కోర్సు తెలియజేస్తుంది.

### సంఘము యొక్క సిద్ధాంతము మరియు ఆచరణ

సంఘము కొరకు దేవుని రూపకల్పన మరియు ప్రణాళికను మరియు బైబిలు అంశములైన సంఘ సభ్యత్వము, బాప్తిస్మము, సహవాసము, దశమభాగము, మరియు ఆత్మీయ నాయకత్వమును ఈ కోర్సు వివరిస్తుంది.

## బైబిల్ సర్వే కోర్సులు

### పాత నిబంధనను విశదీకరించుట

పాత నిబంధనలోని 39 పుస్తకములలోని ప్రాముఖ్యమైన విషయములను మరియు బోధనలను ఈ కోర్సు బోధిస్తుంది.

### క్రొత్త నిబంధన విశదీకరించుట

క్రొత్త నిబంధనలోని 27 పుస్తకములలోని ప్రాముఖ్యమైన విషయములను మరియు బోధనలను ఈ కోర్సు బోధిస్తుంది.

### బైబిలు వ్యాఖ్యాన నియమములు

దేవునితో మన జీవితమును మరియు సంబంధమును సరియైన రీతిలో నడిపించుటకు కావలసిన బైబిలు వ్యాఖ్యాన నియమములు మరియు పద్ధతులను ఈ కోర్సు బోధిస్తుంది.

## సువార్త ప్రకటన మరియు శిష్యరిక కోర్సులు

### అపోలోజిటిక్స్ కు పరిచయం

ఈ కోర్సు క్రైస్తవ దృష్టికోణము కొరకు వైజ్ఞానిక, చారిత్రిక, మరియు తత్వ ఆధారములను బోధించి, క్రైస్తవ విశ్వాసము తర్కము మరియు వాస్తవికతతో ఏ విధముగా అనుగుణ్యత కలిగియున్నదో చూపుతుంది.

### ప్రపంచ మతములు మరియు అబద్ధ బోధలు

ఈ కోర్సు ఇవాంజెలికల్ విశ్వాసికి పద్దెనిమిది మత సమూహముల యొక్క బోధనలు మరియు వాటికి సరియైన ప్రతిస్పందనలను ఇస్తుంది.

### బైబిలానుసారమైన సువార్త ప్రకటన మరియు శిష్యరికము

సువార్త ప్రకటన విధానములను నిర్దేశించు బైబిలు నియమములను ఈ కోర్సు అందిస్తుంది. ఇది సువార్త ప్రకటన విధానములను వర్ణించి, క్రొత్తగా మారుమనస్సుపొందినవారిని శిష్యులను చేయుటకు పాఠములను అందిస్తుంది.

### ఆత్మీయ నిర్మాణం

యేసు వైఖరులను కలిగియుండుటను, యేసు తండ్రితో అనుబంధము కలిగియున్న విధముగా దేవునితో సంబంధము కలిగియుండుటను, యేసు వలె మనలను మనము తగ్గించుకొనుటను, యేసు యొక్క ఆత్మీయ మరియు వ్యక్తిగత క్రమశిక్షణలను ఆచరించుటను, యేసు వలె శ్రమలను సహించుటను, మరియు యేసు రూపొందించిన క్రైస్తవ సమాజములో (సంఘములో) పాలుపంచుకొనుటను ఈ కోర్సులో విద్యార్థులు నేర్చుకుంటారు.

### ఆచరణాత్మక క్రైస్తవ జీవనము

ఈ కోర్సు డబ్బును ఉపయోగించుట, సంబంధములు, పర్యావరణం, ప్రభుత్వముతో సంబంధములు, మానవ హక్కులు, మరియు ఇతర ఆచరణాత్మక జీవన విధానములకు లేఖన నియమములను అనువర్తిస్తుంది.

### క్రైస్తవ వివాహం మరియు కుటుంబము

ఈ కోర్సు జీవితములోని పలు స్థాయిల ద్వారా మానవ అభివృద్ధికి క్రైస్తవ దృష్టికోణమును అందించి, కుటుంబ భూమికలు మరియు సంబంధములకు ఆత్మీయ నియమములను అనువర్తిస్తుంది.

## క్రైస్తవ నాయకత్వ కోర్సులు

### పరిచర్య నాయకత్వము

ఈ కోర్సు క్రైస్తవ ప్రవర్తనను ఉద్ఘాటిస్తూ, విలువలను కనుగొనుట, ఉద్దేశ్యమును గ్రహించుట, దర్శనమును పంచుకొనుట, లక్ష్యములను నియమించుట, చర్యలు తీసుకొనుట, మరియు విజయమును అనుభవించుట అను ప్రక్రియ గుండా సంస్థలను ఎలా నడిపించాలో నాయకులకు బోధిస్తుంది.

### యేసు జీవితము మరియు పరిచర్య

ఈ కోర్సు యేసు జీవితమును 21వ శతాబ్దము యొక్క పరిచర్య మరియు నాయకత్వమునకు మాదిరిగా అధ్యయనం చేస్తుంది.

### సంభాషణా నియమాలు

ఈ కోర్సు సంభాషణా వేదాంతశాస్త్రమును, ప్రభావవంతముగా మాట్లాడుటకు పద్ధతులు, బైబిలానుసారమైన ప్రసంగములను సిద్ధపరచుట మరియు చేయుటకు పద్ధతులను బోధిస్తుంది.

### క్రైస్తవ ఆరాధనకు పరిచయం

ఈ కోర్సు ఆరాధన విశ్వాసి జీవితములోని అన్ని కోణములను ప్రభావితము చేయు విధానమును వివరించి, వ్యక్తిగత మరియు సంఘ ఆరాధనా ఆచారములను నడిపించు నియమములను ఇస్తుంది.

## సంఘ చరిత్ర కోర్సులు

### సంఘ చరిత్ర యొక్క సర్వే I

ఆదిమ సంఘము నుండి సంస్కరణ కాలము వరకు సంఘము దాని యొక్క పనిని నెరవేర్చుచు, ప్రాముఖ్యమైన సిద్ధాంతమును భద్రపరచిన విధానమును ఈ కోర్సు వర్ణిస్తుంది.

### సంఘ చరిత్ర యొక్క సర్వే II

సంస్కరణ కాలము నుండి నేటి వరకు సంఘము వ్యాప్తిచెంది సవాళ్లను ఎదుర్కొనిన విధానమును ఈ కోర్సు వర్ణిస్తుంది.